13-8Pg1exHMNWJQE.qxd:13-8Pg1exHMNWJQE.qxd 01/01/01 9:21 AM Page 1


ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విజయవాడ fb.com/vaartha
Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam
13-8-2024 మంగళవారం సంపుటి: 30 సంచిక: 195 పేజీలు: 10+2 వెల: 6.50

జాతీయ రహదారులు పార్కింగ్ కోసం కాదు: సుప్రీం
వరుసగా ఆరోసారి టాప్‌లో 'ఐఐటి మద్రాస్' 5లో

# ప్రభుత్వ ఆస్పత్రులకు కార్పొరేట్ మెరుగులు

- గత ప్రభుత్వ హయాంలో ఆస్పత్రులు అస్తవ్యస్తం
- మెడ్‌టెక్ జోన్ల ఏర్పాటుతో యేడాదికి రూ. 10 కోట్ల టర్నోవర్
- అందుబాటులో ఫీడర్ అంబులెన్స్‌లు
- సమీక్షలో సిఎం చంద్రబాబు



**విజయవాడ ఆగస్టు 12 ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో వైద్య ఆరోగ్య సేవా రంగాలకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతను ఇస్తోందని సిఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేసారు.గ్రామీణ స్థాయి నుంచి బోధనాస్పత్రుల పరిధిలో అత్యధిక వైద్యసేవలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల్లో పూర్తి ఆధునీక సేవలు అందుబాటులోకి వస్తాయని వివరించారు. ఎపి సచివాలయంలోని అధికారిక కార్యక్రమాల సమీక్షా సమావేశ ప్రాంగణంలో ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వైద్య ఆరోగ్యశాఖ అధికారులతో భేటీ అయ్యారు. ఈ సమీక్ష సమావేశంలో 2019-24 మధ్య అమలు చేసిన అస్తవ్యస్థ విధానాల అమలు రద్దుచేయాలన్నారు. 2014-19 నాటి ,పాత విధానాలు అమలులోకి తీసుకుని రావాలన్నారు. గతప్రభుత్వం ప్రభుత్వ ఆస్పత్రులను భ్రష్టు పట్టించిందన్నారు.ప్రభుత్వ ఆస్పత్రులపై మళ్లీ నమ్మకం కలిగించాలన్నారు.కిడ్నీ సమస్యలను అధ్యయనం చేయాలన్నారు.ఉద్దానం మాదిరిగానే ఇప్పుడు కిడ్నీ సమస్యలు అధికంగా ఉన్న ప్రాంతాలను గుర్తించాలన్నారు.పేదలకు అందుబాటులో ఉండే విధంగా ప్రతి జిల్లా కేంద్ర ఆస్పత్రిలో సిటీ స్కాన్ అందుబాటులో ఉండాలన్నారు. రాష్ట్రంలోని హెల్త్ మెడికల్ అండ్ ప్యామిలీ వెల్ఫేర్ పరిస్థితి గురిం వివరించారు. మెటర్నల్ మోర్టాలిటీ రేషియా, డెలివరీలు, జననాల వివరాలు వెల్లడించారు. జిల్లాలో ఎంసీహెచ్ సర్వీసులు, కమ్యునికేబుల్ డిసీజెస్ అంశాలపై కలెక్టర్లు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు.

2027 నాటికి టిబి నోటిఫికేషన్ 100 శాతం, 2027 నాటికి ఫైలేరియా జీరో కేసులు, 2027 నాటికి లెప్రసీ జీరో కేసులు లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామన్నారు. ఆస్పత్రుల్లో అన్ని మందులు అందుబాటులో ఉంచామని, 13వ తేదీన ప్రత్యేక కార్యక్రమం నిర్వహించబోతున్నామన్నారు. ఎన్సీడీ మేనేజ్ మెంట్, కార్డియాక్ కేర్, ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్ గురించి వెల్లడించారు. జిల్లాల్లో ట్రైబల్ హెల్త్, మెంటల్ హెల్త్ క్వాలిటీ కాంప్లియన్స్ అంశాలపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. 14416 నంబరులతో టెలి మానస్ కాల్ సెంటర్ పెట్టామన్నారు. డి. అడిక్షన్ సెంటర్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. నెన్‌క్యూఎస్ సర్టిఫికేషన్‌లో 760 ఫెసిలిటీస్ సర్టిపై చేయించాం. దేశంలో ఇది అత్యధిక నెంబర్, 2025-26 ఏడాది నాటికి వంద శాతం సెంటర్లను ఎన్‌క్యూఎస్ సర్టిఫికేషన్ చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. పీహెచ్సీలు, సీహెచ్సీల్లో సిబ్బంది హాజరు >>2

## 'శాప్'లో అక్రమాలపై విచారణ జరుపుతాం

### మంత్రి రాంప్రసాద్ రెడ్డి హెచ్చరిక



**విజయవాడ ఆగస్టు 12 ప్రభాతవార్త ప్రతినిధి:** శాప్‌లో అక్రమాలపై విచారణ చేపడతామని క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి వార్నింగ్ ఇచ్చారు. ఎపిని స్పోర్ట్స్ హబ్‌గా మారుస్తామన్నారు. జగన్ ప్రభుత్వంలో రూ.120 కోట్లను ఆడుదాం ఆంధ్ర కోసమని 40 రోజుల్లోనే ఖర్చుపెట్టి అవినీతి అక్రమాలకు పాల్పడ్డారని ఆరోపించారు. శాప్ అధికారులతో సోమవారం నాడు సచివాలయంలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు.

ఈ సందర్భంగా మీడియాతో మంత్రి మండిపల్లి మాట్లాడుతూ గత ప్రభుత్వంలో జరిగిన అవినీతి అక్రమాలపై ఆధారాలను సేకరిస్తున్నామని దీనిపై విచారణ చేపడతామని హెచ్చరించారు. శాప్‌లో గత ప్రభుత్వంలో జరిగిన సర్టిఫికెట్ల కుంభకోణంపై అధికారులో చర్చించామని చెప్పారు. సిఎం చంద్రబాబుతో చర్చించి కమిటీ వేసి శాప్‌లో జరిగిన దొంగ సర్టిఫికెట్ల కుంభకోణంపై తేల్చుతామని స్పష్టంచేశారు. ఎపిని స్పోర్ట్స్ హబ్‌గా తీర్చిదిద్దడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ఈరోజు సాయంత్రం 4 గంటలకు ముఖ్యమంత్రి చంద్రబాబుతో జరిగే సమావేశంపై చర్చించినట్లు తెలిపారు. క్రీడావికాస కేంద్రాలు, గ్రామస్థాయిలో క్రీడల నిర్వహణ, ప్రోత్సాహంపై సిఎంతో చర్చిస్తామని అన్నారు.

గత ఐదేళ్లలో వైఎస్సార్సీ ప్రభుత్వంలో క్రీడల నిర్వహణ పేరిట చేసిన అవినీతి అక్రమాలను సిఎం దృష్టికి తీసుకెళ్తామని వివరించారు. ఆంధ్ర ప్రదేశ్‌కు క్రికెట్ ఐపిఎల్ టీం తీసుకురావాలని ప్రతిపాదన ఉందని సిఎంతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని అన్నారు. రాష్ట్రంలో అనుమతి లేని క్రీడా అకాడమీల అనుమతులు రద్దు చేస్తామని వెల్లడించారు. గత ప్రభుత్వంలో శాప్‌లో అవకతవకలు చాలాజరిగాయని చెప్పారు. క్రీడాకారు లకు ప్రోత్సాహకాలు, ఉద్యోగాలకు >>2



సోమవారం కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో భేటీ అయిన రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్

## నిర్మలా సీతారామన్‌తో పయ్యావుల భేటీ

### రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై చర్చలు

**విజయవాడ.ఆగస్టు12,ప్రభాతవార్తప్రతినిధి:** కేంద్ర ఆర్థికమంత్రి నిర్మాల సీతారామన్‌తో ఎపి ఫైనాన్స్ మినిస్టర్ పయ్యావుల కేశవ్ బేటీ అయ్యారు. రాష్ట్రానికి ఇటీవల ఆర్థిక ప్రణాళికలో నిధులు కేటాయించడం పట్ల ఆమెకు ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర ఆర్థిక వసతుల పరిస్థితి గురించి ఆయన నిర్మలా సీతారామన్‌తో చర్చించారుకేంద్ర ప్రభుత్వం పథకాలకు మార్జిన్ గ్రాంట్లు,గత ప్రభుత్వ హయంలో వినియోగించుకొని నిధులకు సంబంధించిన విషయాలపైనా చర్చలు జరిపారు. ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ పార్లమెంటరీ పార్టీ నేత లావు శ్రీకృష్ణదేవరాయలు పాల్గొన్నారు. పోలవరానికి నిధుల కేటాయింపు,ఇతర ప్రాజెక్టు సత్వర పూర్తికి ఆర్థిక మంత్రి >>2

## టిబి డ్యాంను పరిశీలించిన ఎపి నిపుణుల బృందం

### 19వ క్రెస్ట్ గేట్ అమర్చేందుకు యత్నాలు



టిబి డ్యాంలో 19వ క్రస్ట్ గేట్ కూలిన ప్రాంతాన్ని పరిశీలిస్తున్న ఆంధ్రా నుంచి వచ్చిన ఇంజినీర్ల బృందం

**బళ్లారి, ఆగస్టు12, ప్రభాతవార్త:** తుంగభద్ర జలాశయం క్రస్ట్ గేట్లలో 19వ గేటు కొట్టుకు పోయిన విషయం విధితమే. సాంకేతిక నిపుణుల అభిప్రాయం, మార్గదర్శకం మేరకు హొస్పేటలోని క్రస్ట్ గేట్ నిర్మించేందుకు స్థానిక నారాయణ్ ఇంజనీరింగ్ వర్ క్స్ సంస్థకు అప్పగించిన నేపథ్యంలో క్రస్ట్ గేట్ నిర్మాణ పనులను కొప్పళ జిల్లా ఇన్‌చార్జి మంత్రి శివరాజ్ తంగడిగి సోమవారం సందర్శించి పరిశీలించారు. ఆంధ్రప్రదేశ్ నుంచి నిపుణుల బృందం కూడా సోమవారంనాడు జలాశయాన్ని సందర్శించి కూలిన 19వ క్రస్ట్‌గేట్ ప్రాంతాన్ని పరిశీలించినట్లు తుంగభద్రబోర్డు కార్యదర్శి ఓ.ఆర్.కె.రెడ్డి తెలిపారు. సోమవారం జరిగిన అధికారుల సభలో ప్రస్తుతం కొట్టుకు పోయిన గేట్ కలిగి ఉన్న సామర్థ్యానికి తగినట్లుగా సాంకేతిక నిపుణుల పర్యవేక్షణలో గేటును నిర్మిస్తున్నట్లు, త్వరితగతిన ఈ కార్యాన్ని పూర్తి చేసి క్రస్ట్ గేట్‌ను అమర్చే కార్యక్రమం చేపడతామని చెప్పారు. 60/20, 48 టన్నుల సామర్థ్యంతో కూడిన గేటును నిర్మించేందుకు ఐదు విభాగాల్లో తక్షణమే కార్యాన్ని చేపట్టేందుకు సూచించినట్లు తెలిపిన ఆయన దీనికి ముందుగా ఆంధ్రప్రదేశ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌తో పాటు అనుభవజ్ఞులైన విశ్రాంత ఇంజనీర్ల బృందం తుంగభద్ర బోర్డు అధికారులతో మూడు దఫాల చర్చ >>2



## నేడు షార్‌కు డి.సిఎం పవన్

**శ్రీహరికోట (తడ), ఆగస్టు 12 ప్రభాతవార్త:** తిరుపతి జిల్లా శ్రీహరికోటలోని సతీష్‌ధవన్ అంతరిక్ష కేంద్రంలో మంగళవారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్‌కల్యాణ్ పర్యటించనున్నారు. నేషనల్ స్పేస్ డే సెలబ్రేషన్స్‌లో భాగంగా ఇస్రో, షార్ సంయుక్తంగా నిర్వహిస్తున్న కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించనున్నారు. ఉప ముఖ్యమంత్రి రాక సందర్భంగా శ్రీహరికోటలో పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇటు పోలీసు బలగాలు, అటు సిఐఎస్ఎఫ్ దళాలు షార్‌లోని ప్రధాన గేటుతో పాటు ఇతర ముఖ్య ప్రదేశాలలో జల్లెడపడుతున్నారు. ఆయన హెలికాప్టర్ ద్వారా షార్ కేంద్రానికి వచ్చి మళ్లీ హెలికాప్టర్‌లోనే వెళ్లిపోతున్నప్పటికీ సూళ్లూరుపేట-శ్రీహరికోట రోడ్డులోను, పులికాట్ తీరప్రాంతంలోని రోడ్లపైన కూడా బందోబస్తు ఏర్పాట్లు చేశారు. పవన్ కల్యాణ్ మంగళవారం ఉదయం రేణిగుంట ఎయిర్‌పోర్టు >>2

## విశాఖ-బెంగళూరు ప్రత్యేక రైళ్లు నవంబర్ వరకు పొడిగింపు

**గుంతకల్లు రైల్వే, ఆగస్టు 12 ప్రభాతవార్త:** విశాఖపట్నం-బెంగుళూరు-విశాఖపట్నంల మధ్య తిరుగుతున్న ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని నవంబర్‌వరకు పొడిగించినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. విశాఖపట్నం నుంచి బెంగళూరుకు ప్రతి ఆదివారం బయల్దేరే నెంబర్ 08543 ఎక్స్‌ప్రెస్ నవంబర్ 24 వరకు పొడిగించారు. అలాగే తిరుగుప్రయాణంలో బెంగళూరు నుంచి విశాఖపట్నంకు ప్రతి సోమవారం బయల్దేరే నెంబర్ 08544 ఎక్స్‌ప్రెస్‌ను నవంబర్ 25 వరకు పొడిగించారు.

## టిడిఆర్ బాండ్ల స్కాంపై సిఐడి విచారణ?

**విజయవాడ ఆగస్టు 12 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో టిడిఆర్ బాండ్ల వ్యవహారంపై రాష్ట్ర ప్రభుత్వం సీరియస్‌గా ఉంది. ఈ వ్యవహారంపై లోతుగా విచారణ చేపట్టాలని భావిస్తోంది. గత ప్రభుత్వంలో జరిగిన భారీ కుంభకోణంగా భావిస్తున్న ప్రభుత్వం ఈ వ్యవహారంపై సిఐడి విచారణ జరిపే దిశలో చర్యలు చేపట్టింది. ఇప్పటికే పురపాలక శాఖ అంతర్గత చేపట్టిన విచారణలో టీడీఆర్‌బాండ్ల విషయంలో భారీగా ఆర్థిక దుర్వినియోగం జరిగిందనే స్పష్టమైంది. దాంతో ఈ అంశాన్ని సిఎం చంద్రబాబు దృష్టికి పురపాలక శాఖా మంత్రి నారాయణ తీసుకెళ్లారు. దీనిపై సిఐడి విచారణకు ప్రభుత్వం ఆదేశించే అవకాశముంది. ఆ విచారణతోనే అసలు సూత్రధారులు ఎవరనే అంశం వెలుగులోకి వస్తుందని భావిస్తోంది. టీడీఆర్ బాండ్ల వ్యవహారంలో మాజీ మంత్రి కారుమూరి నాగేశ్వరరావుపై ఆరోపణలు ఉన్నాయి. తణుకులో కుంభకోణం జరిగిన తీరును సీఎంకు మంత్రి వివరించారు. ఆ మున్సి పాలిటీలో రూ.754 కోట్లమేర >>2



సోమవారం దేవాలయాల్లో మౌలిక సదుపాయాలపై మంత్రివర్గ ఉపసంఘం భేటీలో మంత్రులు ఆనం, కొలుసు

## మళ్లీ 'కృష్ణమ్మ హారతి'

### నెల రోజుల్లో కార్యక్రమం పునరుద్ధరిస్తాం
### అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పిస్తాం
### పవిత్ర సంగమాన్ని ఆధ్యాత్మిక కేంద్రంగా రూపుదిద్దుతాం: మంత్రులు ఆనం, కొలను

**విజయవాడ ఆగస్టు 12 ప్రభాతవార్త ప్రతినిధి:** కృష్ణాగోదావరి కృష్ణా సంగమ ప్రాంతమైన విజయవాడ నగర శివారు ఇబ్రహింపట్టణం ఫెర్రీ పవిత్ర సంగమం వద్ద నెలరోజుల్లోగా కృష్ణమ్మ హారతి కార్యక్రమాన్ని పునఃప్రారంభించేందుకు అవసరమైన చర్యలు తీసుకోనున్నట్టు రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయశాఖామాత్యులు ఆనం రామనారాయణ రెడ్డి వెల్లడించారు. ఈ మేరకు సోమవారం రాష్ట్ర సచివాలయంలో కృష్ణమ్మ హారతి కార్యక్రమం పునః ప్రారంభానికి సంబంధించి >>2

## త్వరలో కొత్త పారిశ్రామిక విధానం

### ఇండస్ట్రియలిస్టులతో చర్చలు జరుపుతాం
### 10 ఓడరేవులు, 10 ఎయిర్‌పోర్టులు ఉన్నాయి
### నదుల అనుసంధానం చేస్తాం
### సమీక్షించిన సిఎం చంద్రబాబు, మంత్రి భరత్



నూతన పారిశ్రామిక విధానంపై సమీక్షిస్తున్న సిఎం చంద్రబాబు, పరిశ్రమల మంత్రి టిజి భరత్

**విజయవాడ.ఆగస్టు12,ప్రభాతవార్తప్రతినిధి:** దేశంలోనే అయిదు అగ్రరాష్ట్రాలతో పోటీ పడేలా కొత్త పారిశ్రామిక విధానం ఉండాలని సిఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేసారు.పాలసీని రూపకల్పన చేసే సందర్భంలో నీతి ఆయోగ్ ఆలోచనలను పరిగణనలోకి తీసుకోవాలన్నారు.భారత దేశానికి ఏ పరిశ్రమ వచ్చినా అధి ఏపీకి వచ్చేరీతిలో ఉండాలన్నారుజ15శాతం ఓవర్ ఆల్ గ్రోత్ రేటు సాధనలక్ష్యంగా నూతన పాలసీని తయారు చేయాలన్నారు.పరిశ్రమల స్ధాపనలో ఏపీకి ఉన్న బ్రాండ్ ఇమేజ్‌ను తిరిగి తీసుకుని రావాలన్నారు.100 రోజుల్లోగా పారిశ్రామికాభివృద్ధికి చెందిన ముఖ్యపాలసీలు తీసుకుని రావాలన్నారు.ఈ నెల 16న నూతన పారిశ్రామిక విధానం 2024-29 రూపకల్పనలో లో భాగంగా ఇండస్ట్రియలిస్టులతో కీలక సమావేశం నిర్వహిస్తామన్నారు.సోమవారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో నూతన పాలసీ విధానంపై సమీక్షను నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నితి ఆయోగ్ ఆలోచనలకు మనం ప్రాధాన్యతను ఇవ్వడం వలన కేంద్రానికి మనకు చాలా విషయాల్లో భావసారుప్యత ఉంటుందన్నారు.నూతన పారిశ్రామిక విధానంపై సీఎం చంద్రబాబుకు పరిశ్రమల శాఖామంత్రి టీజీ భరత్ అధికారులు చంద్రబాబుకు వివరించారు.దేశంలో ఏ రాష్ట్రానికి లేని రీతిలో 10 ఓడరేవులు, 10 విమానాశ్రయాలు మెరుగైన రోడ్డు రవాణా సౌకర్యాలు,లాజిస్టిక్ సౌకర్యాలు పూర్తి స్ధాయిలో అందుబాటులో ఉన్నాయన్నారు.

పరిశ్రమల స్ధాపనకు ముందుకు వచ్చే వారికి ఇవి ఎంతో ఆకర్షణీయంగా ఉంటాయని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.అంతే కాకుండా దేశ పశ్చిమ తీరం కంటే తూర్పు ప్రాంతం రోడ్డు రైలు విమానయాన మార్గాలతో మెరుగైన రీతిలో అనుసంధానింబడి ఉందన్నారు.నదుల అనుసంధానం కుడా పరిశ్రమలు ఏర్పాటు చేయగోరే వారికి అన్ని విధాలా అనుకూల అంశాలని పేర్కొన్నారు.ఈ సమావేశంలో పరిశ్రమ శాఖామంత్రి టీజీ భరత్ >>2

## శుకబ్రహ్మాశ్రమంలో బసచేసిన గురుశరణానంద మహరాజ్

### ఆయన కోసం పరుగులు పెట్టిన పోలీసులు

## ప్రశాంతతకోసం వచ్చి సంచలనమైన స్వామీజీ!


**శ్రీకాళహస్తి,ఆగస్టు 12 ప్రభాతవార్త:** తిరుపతి జిల్లా శ్రీకాళహస్తిలోని స్వర్ణముఖి తీరాన వెలసిన శుకబ్రహ్మాశ్రమం సోమవారం పోలీసులతో హడావిడిగా మారింది. ఆశ్రమ పీఠాధిపతి, నిర్వాహకులు విద్యాస్వరూపానందగిరి స్వామి అనుమతితో ఆశ్రమంలోకి ప్రవేశించి ఇక్కడ విశ్రాంతి కోసం తలదాచుకుంటున్న న్యూఢిల్లికి సమీపంలోని మధురకుసంబంధించిన ఉదాసీన ఆశ్రమం పీఠాధిపతి గురుశరణానంద మహా రాజ్‌కు సంబంధించి ఆరాతీయటం మొదల ెట్టారు. మొదట తిరుపతికి చెందిన స్పెషల్ బ్రాంచి సిఐ విశ్వనాథ్ చౌదరి ఆయన >>2



స్వామిజీని తీసుకెళ్తున్న డిఎస్పీ, మధుర పోలీసులు

13-8pg2exHMNWJQE.qxd:13-8pg2exHMNWJQE.qxd 01/01/01 9:17 AM Page 1





వారణాసిలో శ్రావణ సోమవారం సందర్భంగా అధిక సంఖ్యలో విశ్వేశ్వరుని దర్శించుకున్న దృశ్యం

# కార్పొరేట్ మెరుగులు

>> శాతాన్ని ఎప్పటికప్పుడు పరిశీలిస్తున్నామన్నారు. చంద్రన్న రథం కార్యక్రమం ద్వారా పీహెచ్ సీ వైద్యులను గృహ వైద్యసేవలకు పంపిస్తున్నామని, దీనికి ముందు ట్రేస్ చేసిన పిల్లలను పరిశీలించడం, వైద్య సేవలు అందించడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో 1.56 కోట్ల పీఎం జేఏపై ఆయుష్మాన్ భారత్ కార్డులను ఎన్‌రోల్ చేయడం జరిగిందన్నారు. 38 లక్షల మందిని ఎన్‌రోల్ చేయాల్సి ఉందన్నారు. మెడ్‌టెక్ జోన్‌పట్ల పాలకుల నిర్లక్ష్యం వహించారు. ఏడాదికి రూ.10వేల కోట్లు టర్నోవర్ మెడ్‌టెక్ జోన్ ద్వారా జరుగుతుందన్నారు. నియోజకవర్గ స్థాయిలో పిపిపి విధానంలో ఆస్పత్రి ఏర్పాటు చేస్తాం. వికలాంగులకు ఎన్నో సదుపాయాలు కల్పిస్తున్నాం. ఇంకా గిరజన ప్రాంతాల్లోను, శివారు గ్రామాల్లో డోలీ మోతలు వినిపిస్తున్నాయన్నారు. ఆ పరిస్థితి ఇకపై ఉండకూడదప్పారు. ఆరోగ్యశాఖా మంత్రి సత్య కుమార్ యాదవ్, వైద్యఆరోగ్యశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎంటీ కృష్ణబాబు తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

**యువ స్నేహితులందరికీ శుభాకాంక్షలు**

అంతర్జాతీయ యువజన దినోత్సవం. ఈ సందర్భంగా సిఎం చంద్రబాబు సోషల్ మీడియా వేదికగా స్పందించారు. యువ స్నేహితులందరికీ ఇంటర్నేషనల్ యూత్ డే శుభాకాంక్షలు. ఈ సంవత్సరం మన థీమ్ క్లిక్ ల నుంచి పురోగతికి ,సుస్థిర అభివృద్ధి కోసం యూడ్ డిజిటల్ మార్గాలు. డిజిటల్ విప్లవంలో యువత ముందంజలో ఉన్నారు. యువతే మన రాష్ట్ర, దేశ, భవిష్యత్తు, తమ శక్తి, ఉత్సాహం, ఆవిష్కరణలతో ప్రపంచాన్ని ముందుకు నడిపించే ఉత్ప్రేరకాలు. డిజిటల్ పురోగామిపథంలో యువతను కూడా చేర్చి, వారిని శక్తిమంతం చేసి, వారి సామర్థ్యాన్ని పెంపొందించడానికి అంకితభావంతో కృషి చేస్తామని పునరుద్ఘాటిస్తున్నాను. ఈ దిశగా గో ఏపీ చురుగ్గా అడుగులు వేస్తోంది. అని సీఎం చంద్రబాబు ట్వీట్ చేశారు. ఈ రోజు యువజన క్రీడాభివృద్ధి శాఖలపైన సిఎం చంద్రబాబు సమీక్షను నిర్వహించారు. క్రీడా రంగంలో యువతకు ప్రోత్సాహం, యువతకు ఉద్యోగ అవకాశాల కల్పన తదితరంశాలపై ఈ సమీక్షలో చర్చించారు. యువతీ. యువకులు సృజనాత్మక, నైపుణ్యరంగాల్లో అభివృద్ధి చెందే దిశలో చర్యలు చేపట్టాలని నిర్ణయించారు. పేదరికం లేని సమాజం, జనాభా సమతుల్యతపై కసరత్తు చేసి ప్రణాళికలు రూపొందిస్తామని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు పునరుద్ఘాటించారు.

# వారం రోజులు భారీ వర్షాలు!

**న్యూఢిల్లీ, ఆగస్టు 12:** దేశంలోని కొన్ని రాష్ట్రాల్లో వచ్చే వారంరోజులపాటు ఒకమోస్తరునుంచి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖప్రకటించింది. రాజస్థాన్, ఉత్తరప్రదేశ్, తూర్పు రాష్ట్రాలు, ఈశాన్య భారత్‌లో వచ్చే ఏడురోజుల పాటు ఒకమోస్తరునుంచి భారీ, అతిభారీ వర్షాలుంటాయి. అలాగే దక్షిణాదిలోని కేరళ, తమిళనాడు, దక్షిణ కర్ణాటక, రాయలసీమ ప్రాంతాల్లో వచ్చే ఐదురోజుల్లో భారీనుంచి కుంభవృష్టి వర్షాలు కురుస్తాయనిచెపుతున్నారు. పశ్చిమ హిమాలయ ప్రాంతంలో ఒకమోస్తరుగా వర్షాలుంటాయి. హిమాచల్‌ప్రదేశ్, ఉత్తరాఖండ్, ఉత్తరప్రదేశ్, పశ్చిమ రాజస్థాన్‌లలో 12నుంచి 18 వరకూ వర్షాలు భారీగానే ఉంటాయని అంచనావేసింది. ఇక తూర్పు రాజస్థాన్, హర్యానాల్లో 12నుంచి 16వరకూ జమ్ముకాశ్మీర్; లడక్, గిల్గిట్ బాల్టిస్తాన్, ముజఫరాబాద్‌లలో 14నుంచి 16వరకూ వర్షాలుంటాయి. అలాగే పంజాబ్‌లో 14వ తేదీ భారీ వర్షాలుంటాయని వెల్లడించింది. ఇక ఉత్తరాఖండ్, తూర్పు రాజస్థాన్‌లలో ఒకమోస్తరు వర్షపాతం నమోదవుతుందని వాతావరణశాఖప్రకటించింది.

# మళ్లీ 'కృష్ణమ్మ హారతి'

>> మంత్రి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ గతంలో సిఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో పవిత్ర సంఘమం వద్ద కృష్ణమ్మ హారతిని ఒక పవిత్ర ఆధ్యాత్మిక కార్యక్రమంగా నిత్యం నిర్వహించడం జరిగిందని గుర్తు చేశారు. అయితే గత ఐదేళ్ల కాలంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించకుండా గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని మరలా కృష్ణమ్మ హారతిని నెల రోజుల్లోగా పున:ప్రారంభించాలని ముఖ్య మంత్రి నిర్ణయం తీసుకున్నారని పేర్కొన్నారు. కావున కృష్ణమ్మ హారతి నిర్వహణకు గాను పవిత్ర సంఘమం ఇబ్రహీంపట్నం ఫెర్రీ వద్ద అవసరమైన కనీస మౌలిక సదుపాయాలైన రహదార్లు, విద్యుత్, బస్సు రవాణా, పారి శుద్ధ్య నిర్వహణవంటి సదుపా యాలను పూర్తి స్థాయిలో పునరుద్దరించేందుకు సంబంధిత శాఖల అధికారులు యుద్ద ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని చెప్పారు. ముఖ్యంగా ఎన్టీఆర్ జిల్లా యంత్రాంగం, జలవనరులు, సిఆర్డిఏ, దేవాదాయ శాఖ, దుర్గామల్లేశ్వర స్వామి దేవస్థారం, పోలీస్, ట్రాన్సు కో, మున్సిపల్ తదితర శాఖల అధికారులు వారి స్థాయిలో సమన్వయ సమావేశం నిర్వహించుకుని తగు చర్యలు చేపట్టాలన్ని మంత్రి ఆదేశించారు. రానున్న రోజుల్లో పవిత్ర సంఘం వద్ద కేవలం కృష్ణమ్మ హారతికే పరిమితం కాకుండా ఆ ప్రాంతాన్ని ఒక పవిత్ర ఆధ్యాత్మిక మరియు పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు వీలుగా తగిన చర్యలు తీసుకోవాలన్నది ప్రభుత్వ ఉద్దేశ్యమని ఆదిశగా తగిన చర్యలు తీసుకోనున్నట్టు దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి స్పష్టం చేశారు.

ఇందుకు సంబంధించి ఏర్పాటైన మంత్రులు కమిటీ తొలి సమావేశం జరిగిందని అధికారుల స్థాయిలోను, జిల్లా యంత్రాంగం స్థాయిలోను సంబంధిత శాఖల అధికారులతో మరిన్ని సమావేశాలు నిర్వహించి త్వరిత గతిన కృష్ణమ్మ హారతిని పునఃప్రారంభించేలా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.

ఈ సమావేశంలో రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖామాత్యులు కె.పార్థసారధి మాట్లాడుతూ కృష్ణమ్మ హారతి అనేది ఒక పవిత్రమైన ఆధ్యాత్మిక కార్యక్రమమని దానిని నెలరోజుల్లోగా పునఃప్రారంభించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

# నేడు షార్‌కు డి.సిఎం పవన్

>>నుంచి శ్రీహరికోటకు హెలికాప్టర్‌లో వచ్చి ఉదయం 9.25 గంటలకు షార్ హెలిప్యాడ్‌లో దిగుతారు. ఇక్కడ అంతరిక్ష శాస్త్రవేత్తలతో పాటు ఎంపిక చేసిన కొందరు ముఖ్యులు మాత్రమే ఆయనకు స్వాగతం పలుకుతారు. ఆ తర్వాత షార్‌లోని నక్షత్ర అతిథిగృహానికి వచ్చి కొద్దిసేపు విశ్రాంతి తీసుకున్న అనంతరం ఎంఆర్ కురుప్పు ఆడిటోరియంకు రోడ్డు మార్గంలో చేరుకుంటారు. ఉదయం 10 గంటల నుంచి అక్కడ జరుగుతున్న అంతరిక్ష దినోత్సవ కార్యక్రమాల్లో పాల్గొని ప్రసంగించనున్నారు.

ఇటీవల జరిగిన కొన్ని పోటీల విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేస్తారు. పవన్ కల్యాణ్ ప్రసంగం అనంతరం తిరిగి 12 గంటలకు ఎంఆర్ కురుప్పు ఆడిటోరియం నుంచి రాకెట్ ప్రయోగ వేదికలు, మిషన్ కంట్రోల్ సెంటర్లను సందర్శిస్తారు. మధ్యాహ్నం 1.30 గంటలకు నక్షత్ర గెస్ట్ హౌస్‌ను చేరుకొని అక్కడ గంటపాటు విశ్రాంతి అనంతరం షార్‌లోని హెడిప్యాడ్‌కు చేరుకొని అక్కడి నుంచి రేణిగుంటకు బయలుదేరుతారు. ఉప ముఖ్యమంత్రి పర్యటన ఖరారైన తర్వాత శ్రీహరికోటలో అటు బందోబస్తు ఏర్పాట్లు, ఇటు ఈ నెల 15న జరగనున్న ఎస్ఎస్ఎల్‌వి డి3 రాకెట్ ప్రయోగ ఏర్పాట్లలో షార్ అధికారులు నిమగ్నమయ్యారు.

మంగళవారం నాటి కార్యక్రమానికి ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ హాజరు కావడం లేదని తెలిసింది. ఆయన 14న సాయంత్రం ఇక్కడికి వచ్చి 15న ఉదయం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో, రాకెట్ ప్రయోగ వీక్షణలో పాల్గొంటారని చెబుతున్నారు. ఇదిలావుంటే నేషనల్ స్పేస్ డే కార్యక్రమాలు ముగింపు దశకు చేరుకున్నాయి.

ఈ నెల 23న దేశ రాజధాని ఢిల్లీలో మాత్రం ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఆధ్వర్యాన స్పేస్‌డే ఉత్సవాలను అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నారు.

# కొత్త పారిశ్రామిక విధానం

>>రాష్ట్రానికి పెట్టుబడుదారులను ఆకర్షించే రీతిలో మనం తీసుకుంటున్న చర్యలు చాలా ఆశాజనకంగా ఉన్నారు. ఈ నెల 23న నూతన పారిశ్రామిక విధానంపై మరో సారి సమావేశమై చర్చించాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబు ఆలోచనకు అనుగుణంగా చర్యలు తీసుకుంటామన్నారు. అధికారులు డాక్టర్ ఎన్, యువరాజ్, కార్తికేయ మిశ్రా, సిహెచ్ శ్రీధర్, ఎపిఐఐసి ఎండీ అభిషిక్ట్ కిశోర్ తదితరులు పాల్గొన్నారు.



సోమవారం ప్రపంచ బ్యాంకు ప్రతినిధుల బృందం సిఎం చంద్రబాబుతో భేటీ అయిన దృశ్యం

# ప్రపంచ బ్యాంకు బృందంతో సిఎం చంద్రబాబు భేటీ

**విజయవాడ,ఆగస్టు12,ప్రభాతవార్తప్రతినిధి:** సిఎం చంద్రబాబుతో ప్రపంచబ్యాంకు ప్రతినిధుల భేటీ అయ్యారు. సిఎం చంద్రబాబు విజ్ఞప్తి మేరకు అమరావతి నిర్మాణానికి నిధులు ఇస్తామని కీలక హామీ ఇచ్చారు. దాదాపు సోమవారం సాయంత్రం దాటుతున్న సమయంలో ప్రపంచబ్యాంకు ప్రతినిధులు సిఎం చంద్రబాబును కలుసుకున్నారు. రాజధాని అమరాంతి నిర్మాణంపై చంద్రబాబుతో వారు చర్చించారు. గత రెండు రోజులుగా అమరావతిలో పర్యటిస్తున్న ప్రపంచ బ్యాంకు ప్రతినిధుల బృందం ఇప్పటికే ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణను కలిసిది. వరల్డ్‌బ్యాంకు నిర్మాణ ప్రత్యేక నిపుణుడు రఘుకేశన్, లీడ్ ట్రాన్స్‌పోర్టు ప్రత్యేక నిపుణుడు గెర్టాల్ పాల్‌ఆలీవియర్, సీనియర్ అర్బస్పెలిస్టు యున్‌సెన్, సౌత్ ఆసియా అర్బన్ ప్రాక్టీస్ మేనేజర్ అబేదాలిరజాక్ ఎఫ్ ఖలీల్ సీనియర్ పర్యావరణ శాస్త్ర వేత్తలు అవనీష్ కాంత్, పి.సిద్ధార్థల బృందం రాజధాని ప్రాంతంలో భవనాలు, రహదారులను పరిశీలించింది. ప్రపంచంలోనే ఉత్తమ ప్రమాణాలు., అధునీక టెక్నాలజీ ఉపయోగించి అమరావతిని నిర్మిస్తామని సీఎం చంద్రబాబు వారికి వివరించారు. ఈ బేటీలో మంత్రి పొంగూరు నారాయణ, సీఆర్డీఊ కమీషనర్ కాటంనేని భాస్కర్ పాల్గొన్నారు.

# విచారణ జరుపుతాం

>> సంబంధించి పలు అక్రమాలు జరిగాయని చెప్పారు. అవినీతి అక్రమాలపై విచారణ జరుపుతామని అన్నారు. పే అండ్ ప్లే జీవో వల్ల ఇబ్బందులు ఉంటే చర్చించి రద్దుకోసం చర్యలు తీసుకుంటామని మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు.

# సిఐడి విచారణ?

>>బాండ్లు జారీ చేసినట్లు పురపాలక శాఖ, ఎసిబి గుర్తించాయి.

దీనిలో మొత్తం రూ.691 కోట్ల మేర అక్రమాలు జరిగినట్లు ఏసీబీ గుర్తించింది. ఈ అంశం కోర్టులో ఉండటంతో ప్రభుత్వం న్యాయ నిపుణులతో సంప్రదింపులు జరుపుతోంది. బాండ్ల జారీకి అనుసరించిన విధానంపై ప్రభుత్వ వర్గాలు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నాయి. స్థల సేకరణ సమయంలో ఎకరాల్లో గుర్తించి బాండ్ల జారీకి చదరపు గజాల్లో లెక్కించినట్లు ప్రభుత్వం గుర్తించింది. ఎకరా రూ.55 లక్షలకు సేకరించి బాండ్ల జారీకి రూ.10 కోట్లు చూపడంపై అధికారులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే ఈ వ్యవహారంలో మున్సిపల్ కమిషనర్ సహా ముగ్గుర్ని ప్రభుత్వం సస్పెండ్ చేసింది. రాష్ట్రవ్యాప్తంగా 2019-24 మధ్య జారీ చేసిన టీడీఆర్ బాండ్ల పై అంతర్గతంగా విచారణ చేపట్టింది.


THE GOVERNMENT OF BODOLAND
Results of 12/08/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:7
1st Prize Rs.100000/- 741848
2nd Prize Rs.7000/- 56707
3rd Prize Rs.3500/-
12804 42220 42733 54595 55392
66403 68505 74654 88514 95539
4th Prize Rs.200/-
1925 3914 4668 5452 6538
6647 7029 7646 8010 9254
5th Prize Rs.100/-
1691 1820 2405 3500 4820
5359 6830 7974 8894 9034
6th Prize Rs.50/-
0138 1569 3640 5733 6892 8593
0216 1919 3659 5776 6990 8669
0256 1943 3678 5876 6993 8672
0372 2230 4255 5961 7096 8968
0421 2382 4475 6048 7107 9139
0435 2397 4522 6092 7210 9179
0457 2398 4532 6213 7255 9256
0531 2621 4650 6231 7371 9288
0567 2673 4704 6274 7616 9289
0570 2755 4720 6378 7686 9328
0600 2998 4847 6410 7907 9543
0652 3027 5033 6443 7920 9562
0779 3094 5211 6540 8285 9578
1081 3332 5257 6765 8311 9727
1252 3363 5473 6826 8421 9738
1318 3399 5526 6831 8479
1374 3634 5703 6845 8491

SINGAM SERIES Dr No:7
1st Prize Rs.100000/- 349578
2nd Prize Rs.7000/- 97171
3rd Prize Rs.3500/-
19459 22899 23338 27023 30380
33960 37210 40563 48785 75228
4th Prize Rs.200/-
1038 1629 1822 4212 4832
5853 5873 7689 7992 9089
5th Prize Rs.100/-
0156 3549 6300 6498 7333
8298 8830 9621 9638 9727
6th Prize Rs.50/-
0033 1089 2645 4066 6470 8385
0060 1161 2668 4092 6737 8544
0167 1263 2771 4195 6768 8922
0249 1319 2834 4202 7178 8971
0268 1345 2914 4232 7241 8990
0324 1447 2931 4367 7244 9050
0403 1639 3177 4511 7310 9149
0441 1691 3303 4679 7350 9285
0561 1695 3434 4743 7358 9389
0584 1771 3463 4885 7584 9473
0626 1838 3628 5014 7587 9514
0645 1859 3677 5198 7678 9550
0661 2009 3705 5467 7798 9865
0756 2263 3716 5858 8061 9920
0843 2296 3776 5992 8146 9950
0930 2463 3839 6038 8323
0986 2642 3941 6286 8345

KUIL SERIES Dr No:7
1st Prize Rs.100000/- 721573
2nd Prize Rs.7000/- 61020
3rd Prize Rs.3500/-
06735 17374 35839 38059 53788
60985 69006 73142 84180 96877
4th Prize Rs.200/-
0021 3399 4760 5231 6300
6387 8316 8503 8838 9304
5th Prize Rs.100/-
0516 0852 0859 2045 3683
4032 5013 7071 7594 9722
6th Prize Rs.50/-
0201 1866 3397 5686 7126 8532
0358 1962 3483 5742 7156 8569
0383 1990 3572 5901 7233 8641
0415 2096 3726 6009 7286 8687
0441 2395 3777 6012 7394 8801
0682 2475 3779 6054 7457 9109
0996 2599 4176 6132 7469 9127
1100 2679 4314 6248 7491 9257
1176 2761 4682 6294 7507 9277
1212 2786 4765 6297 7728 9343
1238 2824 4824 6346 7782 9656
1250 2932 4851 6377 7993 9731
1344 2971 4864 6442 8102 9749
1412 2990 5151 6507 8151 9907
1443 3186 5250 6628 8194 9954
1496 3286 5340 6640 8198
1645 3365 5478 6773 8340

ROSA SERIES Dr No:7
1st Prize Rs.100000/- 356197
2nd Prize Rs.7000/- 73106
3rd Prize Rs.3500/-
05561 13759 36974 37961 52871
57810 62104 73321 75319 87406
4th Prize Rs.200/-
2248 3185 4172 5103 6593
8510 9109 9343 9545 9999
5th Prize Rs.100/-
2119 2330 3557 5176 5939
6402 6540 7220 7413 8205
6th Prize Rs.50/-
0205 1984 3336 5397 7008 8337
0367 2004 3452 5598 7033 8363
0438 2032 3746 5602 7059 8537
0685 2108 3828 5646 7137 8630
0718 2128 4167 5947 7167 8654
0733 2199 4239 6000 7286 9075
0960 2309 4419 6112 7391 9254
1087 2354 4440 6181 7469 9323
1174 2405 4647 6276 7648 9457
1185 2652 4672 6405 7693 9527
1196 2680 4737 6447 7799 9630
1198 2765 4822 6519 8069 9814
1220 2839 4898 6564 8132 9821
1480 2892 4975 6617 8157 9863
1693 2944 5116 6653 8245 9887
1811 3235 5175 6918 8319
1950 3258 5305 6948 8320

DEAR SERIES Dr No:7
1st Prize Rs.100000/- 961141
2nd Prize Rs.7000/- 64205
3rd Prize Rs.3500/-
20817 28423 33046 38811 45954
48148 67016 74910 84635 95210
4th Prize Rs.200/-
0334 3133 3340 4491 6290
6455 7423 8272 8572 9573
5th Prize Rs.100/-
0187 0833 1205 4815 7334
7624 7730 8532 8899 9905
6th Prize Rs.50/-
0002 2156 3902 5546 7354 9144
0025 2197 3924 5710 7483 9170
0095 2261 3997 5805 7526 9259
0440 2305 4051 6174 7538 9336
0508 2678 4069 6323 7666 9352
0586 2679 4208 6488 7766 9466
0862 2698 4342 6489 7876 9673
1116 2839 4361 6584 8011 9683
1264 2970 4416 6624 8400 9710
1277 3150 4426 6705 8429 9762
1320 3256 4667 6751 8567 9791
1413 3309 4680 6921 8702 9834
1430 3353 4792 7100 8737 9839
1559 3437 4929 7134 8767 9924
1700 3471 5015 7271 8808 9951
2142 3566 5063 7344 9065
2146 3687 5523 7348 9078

THANGAM SERIES Dr No:7
1st Prize Rs.100000/- 822638
2nd Prize Rs.7000/- 29641
3rd Prize Rs.3500/-
43534 57037 62184 64229 64913
67147 68306 68482 77905 94314
4th Prize Rs.200/-
0685 0922 5899 6330 6482
7178 8388 9377 9447 9789
5th Prize Rs.100/-
1027 1139 1272 1502 2371
3987 4242 6016 6474 9387
6th Prize Rs.50/-
0499 1671 2787 4793 6536 8497
0679 1755 2874 4820 6572 8527
0847 1821 3059 4964 6591 8585
0890 1828 3084 5012 6674 8639
0930 1849 3225 5055 6681 8672
0955 1878 3265 5191 6682 8777
0960 1948 3629 5243 6800 8906
1035 2061 3785 5445 6826 9020
1204 2099 3889 5447 6920 9108
1218 2256 4053 5570 6977 9218
1264 2261 4063 5713 7461 9221
1277 2263 4370 5900 7610 9422
1296 2337 4376 6031 7823 9471
1431 2342 4440 6061 7859 9759
1450 2345 4516 6072 7961 9928
1520 2386 4628 6172 8228
1646 2562 4673 6361 8247

THE GOVERNMENT OF BODOLAND
Results of 12/08/2024
M.R.P. ₹.2/-

ABBLE SERIES Dr No:7
1st Prize Rs.100000/- 714726
2nd Prize Rs.7000/- 78521
3rd Prize Rs.3500/-
11594 12991 36622 48398 60176
62342 68400 73775 89728 96310
4th Prize Rs.200/-
1320 1492 2414 2465 2944
3927 5214 8335 8353 8790
5th Prize Rs.100/-
0749 1873 2184 3621 4970
5077 5324 5860 8308 8910
6th Prize Rs.50/-
0057 1405 2945 4968 6565 7889
0105 1416 3148 5053 6676 7993
0149 1557 3151 5148 6707 8332
0227 1570 3590 5246 6960 8712
0296 1590 3626 5348 6973 8786
0315 1621 3627 5549 6995 8894
0367 1769 3659 5640 6996 8896
0385 1784 3963 5813 7227 8971
0424 1860 3965 5929 7232 8979
0510 1958 4121 6107 7277 9463
0594 2088 4183 6220 7492 9670
0791 2245 4267 6275 7551 9722
0887 2532 4492 6364 7559 9756
1003 2653 4547 6400 7568 9825
1165 2682 4713 6487 7743 9979
1214 2715 4815 6525 7815
1242 2783 4908 6540 7844

NALLANERAM SERIES Dr No:7
1st Prize Rs.100000/- 189294
2nd Prize Rs.7000/- 39949
3rd Prize Rs.3500/-
00606 20077 25351 25672 27176
28381 30816 38810 50151 65959
4th Prize Rs.200/-
0887 1694 1893 2807 3119
3316 4141 4591 6506 6887
5th Prize Rs.100/-
0222 0672 2118 4243 7495
7649 8102 9213 9607 9833
6th Prize Rs.50/-
0023 2364 3923 4848 7195 8342
0122 2365 4232 4878 7234 8345
0316 2371 4254 4947 7235 8356
0579 2394 4351 5347 7238 8358
0801 2635 4463 5837 7353 8530
1151 2675 4476 5931 7456 8588
1235 2709 4515 5942 7457 8599
1253 2875 4562 6147 7483 8723
1263 2987 4629 6237 7511 8735
1313 3135 4641 6423 7517 8814
1323 3264 4662 6437 7623 9398
1571 3482 4674 6463 7648 9471
1644 3512 4727 6473 7737 9483
1648 3557 4734 6579 7848 9738
1941 3658 4747 6624 7982 9746
1971 3809 4762 6783 8253
1989 3862 4772 6985 8280

KUMARAN SERIES Dr No:7
1st Prize Rs.100000/- 472212
2nd Prize Rs.7000/- 86541
3rd Prize Rs.3500/-
00660 06667 21356 37178 41372
49978 55713 77685 90935 98078
4th Prize Rs.200/-
0066 0098 2682 3435 4626
5197 5968 6161 8368 9115
5th Prize Rs.100/-
2674 2902 4331 4357 4614
4690 5937 6268 7325 8250
6th Prize Rs.50/-
0149 1610 4075 5237 6424 8164
0191 1749 4246 5282 6515 8431
0335 1846 4354 5343 6593 8517
0359 1874 4454 5538 6659 8548
0617 2196 4460 5613 6921 8608
0624 2329 4576 5642 7001 8798
0789 2618 4623 5743 7086 8823
0955 2663 4696 5865 7116 8933
1083 2768 4781 5965 7324 8971
1261 3009 4822 6026 7629 9186
1293 3010 4823 6126 7765 9230
1320 3077 4857 6148 7913 9386
1354 3390 4964 6223 7942 9387
1387 3489 4984 6262 7993 9476
1429 3688 5056 6287 8056 9748
1479 3927 5139 6333 8096
1481 4019 5204 6362 8127

VISHNU SERIES Dr No:7
1st Prize Rs.100000/- 175518
2nd Prize Rs.7000/- 95421
3rd Prize Rs.3500/-
07690 17686 19464 31038 44141
64001 78306 78440 82884 97094
4th Prize Rs.200/-
1489 2254 2446 2713 2736
2918 4662 7221 8915 8943
5th Prize Rs.100/-
0266 0397 0973 3822 4526
5599 7297 7541 8433 8542
6th Prize Rs.50/-
0039 1248 2779 4230 6841 8250
0059 1549 2799 4266 6862 8332
0060 1552 2854 4710 6911 8396
0088 1555 2891 4799 7004 8496
0215 1559 2947 4987 7065 8800
0249 1574 2967 5024 7128 8851
0306 1611 3005 5247 7151 8969
0357 1852 3220 5305 7411 8973
0528 1854 3245 5315 7729 9019
0547 2089 3433 5391 7907 9024
0729 2187 3472 5682 7944 9036
0791 2252 3616 5766 7955 9255
0957 2264 3650 6229 8038 9552
1024 2323 3712 6695 8073 9854
1165 2480 3725 6702 8087 9928
1199 2526 3848 6781 8095
1217 2622 4106 6826 8234

SWARNALAXMI SERIES Dr No:7
1st Prize Rs.100000/- 351105
2nd Prize Rs.7000/- 51640
3rd Prize Rs.3500/-
16302 16693 27569 49324 62564
73119 73503 73732 84680 95244
4th Prize Rs.200/-
2879 3335 4139 5121 5426
5600 5972 6590 7563 8707
5th Prize Rs.100/-
0473 2036 3232 3857 3867
4478 4880 4944 5246 5266
6th Prize Rs.50/-
0046 1345 3305 5043 6758 8334
0123 1432 3332 5258 6862 8418
0125 1480 3408 5372 6868 8427
0142 1514 3440 5437 6938 8638
0169 1546 3509 5539 6987 8978
0174 1630 3536 5595 7308 9221
0338 1886 3632 5667 7551 9315
0460 2043 3808 5781 7619 9420
0723 2146 3940 5783 7650 9597
0734 2162 4081 5797 7651 9600
0831 2781 4408 5811 7681 9638
0874 2958 4482 5835 7810 9643
0955 3032 4765 6114 7860 9652
1065 3033 4800 6146 8017 9679
1242 3079 4883 6157 8021 9843
1268 3140 4958 6288 8137
1286 3176 4967 6607 8266

LION SERIES Dr No:7
1st Prize Rs.100000/- 583309
2nd Prize Rs.7000/- 72584
3rd Prize Rs.3500/-
15321 15565 26446 26780 37649
48160 48777 59324 59667 61504
4th Prize Rs.200/-
1787 4174 4431 4624 7228
7644 8759 8783 9498 9722
5th Prize Rs.100/-
0651 0815 1484 2041 3123
5071 5484 6338 7515 7976
6th Prize Rs.50/-
0027 2512 4265 5581 7329 8624
0051 2585 4326 5608 7422 8626
0081 2629 4348 5749 7424 8826
0272 2641 4418 5987 7428 8984
0281 2686 4611 6019 7484 9018
0426 2779 4696 6053 7772 9113
0648 2864 4943 6080 7876 9118
0784 2916 4949 6270 7929 9133
0791 3145 4960 6279 7994 9178
0995 3212 4974 6344 8049 9260
1102 3437 5028 6562 8050 9609
1117 3480 5093 6565 8055 9698
1316 3499 5164 6576 8147 9717
1816 3838 5181 6722 8211 9885
1909 3984 5264 6789 8269 9909
1935 4008 5373 6807 8432
1979 4184 5454 7200 8598


# ఎపి నిపుణుల బృందం

>> జరిగినట్లు తెలిసింది. కర్ణాటక రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి డి.కె.శివకుమార్‌కు ఈ మేరకు సమాచారం ఇచ్చినట్లు, గేటు నిర్మాణానికి తక్షణమే ఆయన అనుమతినిచ్చిటన్లు తెలిపిన బోర్డు కార్యదర్శి ఓ.ఆర్.కె.రెడ్డి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల జలాశయంగా ఉన్న తుంగభద్ర డ్యాం అందరి అభిప్రాయాలను తీసుకొని గేటును అమర్చే కార్యాన్ని చేపడతామని చెప్పారు. అనంతపురం జిల్లా రాయదుర్గం ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు, ఆలూరు ఎమ్మెల్యే బి.విరూపాక్షి తదితరులు డి.సి.ఎం. శివకుమార్‌ను కలిసి చర్చించడం కనిపించింది. మరొకవైపు శాశ్వతంగా గేటు నిర్మించే బదులు అత్యవసరంగా స్టాప్ లాక్ గేటును తక్షణమే అమర్చి నదిలోకి అపారంగా వదులుతున్న నీటిని అరికట్టాలన్న సూచన కూడా ఆంధ్ర నుంచి వచ్చిన నిపుణుల బృందం సూచించినట్లు తెలిసింది. స్టాండర్డ్‌గా క్రస్ట్ గేటు నిర్మాణానికి చాలా సమయం పడుతున్నందున జలాశయంలో సగం నీటినైనా కాపాడుకునేందుకు కొట్టుకుపోయిన 19వ గేటును పూర్తిగా మూసివేసి, అక్కడనీరు పారకుండా నియంత్రించేలా స్టాప్ లాక్ గేట్‌ను అమర్చే నిర్ణయం తీసుకున్నట్లు తుంగభద్ర బోర్డు అధికార వర్గాలు తెలిపాయి. కాగా ఆదివారంనాడు లక్ష క్యూసెక్కులకు పైగా డ్యాం నుంచి దిగువకు అన్ని క్రస్ట్ గేట్ల నుంచి నీరు వదలగా సోమవారంనాడు 1.45 లక్షలకు పైగా క్యూసెక్కుల నీటిని నదిలోకి వదిలారు. దీంతో సోమవారం ఒక్కరోజే 8 టీఎంసీల నీరు నదిలోకి వృథాగా పారింది. తుంగభద్ర నదీ పరివాహక ప్రాంతంలో ప్రజలకు హెచ్చరికలు జారీ చేశారు. డ్యాం అవుట్ ఫ్లో ప్రమాణాన్ని మరింత పెంచే అవకాశం లేకపోలేదు. సోమవారం రాత్రి నుంచి 1.50 లక్షల క్యూసెక్కులు నదిలోకి వదిలే అవకాశం ఉంది.

# పయ్యావుల భేటీ

>>పయ్యావుల సంబంధిత ఉన్నతాధికారులతోనే బేటీ అయ్యే అవకాశం ఉంది. మరో పక్క రాష్ట్ర ఎక్సైజ్., భూగర్భగనుల శాఖామంత్రి ఢిల్లీలో పర్యటిస్తున్నారు. ఆయన రాష్ట్రానికి చెందిన కేంద్రమంత్రి కింజరపు రామ్మోహననాయుడిని, భూగర్భగనుల శాఖా మంత్రిని కలిసారు. ఆయా శాఖల మంత్రులను కేంద్రమంత్రులతోను, అధికారులతోను స్వయంగా కలిసి సమన్వయం చేసుకోవాలని సీఎం చంద్రబాబు ఆదేశించిన నేపథ్యంలోనే మంత్రుల ఢిల్లీ పర్యటనలు జరుగుతున్నాయి.

# సంచలనమైన స్వామీజీ!

>>శాఖకు చెందిన ఎస్ఐ శ్రీకాళహస్తి డివైయస్‌పి పరమేశ్వరరెడ్డి, సిఐ గోపి వారి సిబ్బంది జిల్లా ఎస్‌పి ఆదేశాలతో విచారణ జరిపారు. అయితే 9 రోజుల క్రితం ఆశ్రమం నుంచి నిష్క్రమించిన స్వామిజి శనివారం తిరుమలేశుని దర్శించుకొని తలనీలాలు సమర్పించుకున్నారు. తరువాత పవిత్ర జీవనది స్వర్ణముఖి తీరాన వెలసిన శుక్రబ్రహ్మాశ్రమంలో విడిది చేసారు. అయితే మొదట ఆయనకు ఆశ్రయం కల్పించిన పీఠాదిపతి విద్యాస్వరూపానందగిరి స్వామి సోమవారం పోలీసుల హల్ చల్, సోషల్ మీడియాలో సమాచారంతో వాస్తవాలేమిటో తెలుసుకున్నారు. గురూజీ మహారాజ్ ఇక్కడ బస చేయటానికి కారణాలు తెలుసుకున్నారు. శుక్రబ్రహ్మాశ్రమ పీఠాధిపతి జెనారస్ యూనివర్శిటీలో చదివే సమయంలో గురుశరణానంద మహారాజ్ క్లాస్‌మెట్ అని గుర్తించారు. కారణాలు తెలుసుకున్న ఆశ్రమ పీఠాధిపతి విశ్రాంతి కోసం ఇక్కడే ఉండాలని సూచించారు.

**పోలీసు వర్గాల్లో ఉత్కంఠ:**

దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఉదాసీన ఆశ్రమం పీఠాధిపతి గురుశరణానంద మహారాజ్ శ్రీకాళహస్తి శుక్రబ్రహ్మాశ్రమంలో బస చేసారని తెలుసుకున్న పోలీసు వర్గాల్లో ఉత్కంఠత చోటు చేసుకుంది. సోమవారం సాయంత్రానికి స్వామి ఆశ్రమంలో మధుర స్వామి బస చేసి ఉన్నారని తెలుసుకున్న ఢిల్లి, తిరుపతి జిల్లా పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు. ఇక్కడ పరిస్థితిని డివైయస్‌పి ఉమామహేశ్వరరెడ్డి, సిఐ గోపి వారి సిబ్బంది ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసారు.

**గురూజీ మహారాజ్ తిరుగుపయనం**

శ్రీకాళహస్తిలోని శుక్రబ్రహ్మాశ్రమంలో మానసిక ప్రశాంత కోసం తలదాచుకున్న గురుశరణానంద మహారాజ్ వివిధ వత్తిడులతో తమ సొంత ఆశ్రమానికి తిరుగుపయనమయ్యారు. సోమవారం ఉదయం నుంచి ఆశ్రమంలో ఉత్కంఠత చోటు చేసుకుంది. పోలీసుల హైరానాలతో సాగింది. అంతేకాక మధురలోని వారి ఆశ్రమంలో కూడా గందరగోళ పరిస్థితి చోటు చేసుకోవటంతో మహారాజ్ శిష్యబృందం ఒప్పించారు. దాంతో ఆశ్రమ ఆవరణలోని కృష్ణుని గుడిలో స్వామి విగ్రహాన్ని దర్శించుకున్నారు. అలాగే శ్రీకాళహస్తీశ్వరుని దర్శించుకున్న ఆయన చివరికి అన్యమనస్కంగానే తిరుగు పయనమయ్యారు. వారు చెన్నై వెళ్లి అక్కడ నుంచి మధురకు వెళ్లటానికి నిర్ణయించారు. సోమవారం నుంచి చోటు చేసుకున్న ఉత్కంఠతకు కొసమెరుపుగా తెర పడింది. కాగా శ్రీకాళహస్తీశ్వం స్వామిఅమ్మవార్లను దర్శించుకున్నారు.

## వారం - వర్జ్యం

తేది : 13-08-2024, మంగళవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
శ్రావణమాసం, దక్షిణాయనం,
వర్ష ఋతువు, శుక్లపక్షం,
అష్టమి ఉ.9.31,
విశాఖ ఉ.10.43
వర్జ్యం మ.2.58-4.40,
దు.ఉ.8.31-9.22,
2) రా.11.49-12.40
రాహుకాలం - మ.3.00-4.30

## వార్తాఫలం

**మేషం :** శ్రమకు తగ్గ ఫలితం లభిస్తుంది. వివాదాలకు, కోపతాపాలకు చాలాదూరంగా ఉండండి.

**వృషభం :** పారిశ్రామిక, రాజకీయ వర్గాలవారు విదేశీ పర్యటనలు పొందుతారు. ఆకస్మిక ధనలాభం.

**మిథునం:** భాగస్వామ్య వ్యాపారాలను సమర్థవంతంగా నిర్వహిస్తారు. కాంట్రాక్టులు దక్కుతాయి.

**కర్కాటకం :** పెట్టుబడులకు తగిన లాభాలు పొందుతారు. వృత్తి - వ్యాపారాలు విస్తరిస్తారు.

**సింహం:** ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న అవకాశాలు పొందుతారు. ప్రయాణాలు చేస్తారు.

**కన్య :** ఋణబాధలనుండి బయటపడతారు. మానసిక ప్రశాంతత పొందుతారు.

**తుల :** ముఖ్యమైన పనులలో అవాంతరాలు ఎదురై చికాకు కలిగిస్తాయి. బంధువుల కలయిక.

**వృశ్చికం:** అదనపు బాధ్యతలు మీదపడతాయి. సంఘంలో గౌరవం పొందుతారు.

**ధనుస్సు:** పరపతి కలిగిన వ్యక్తులతో పరిచయాలు పెరుగుతాయి. విలువైన వస్తువులు కొనుగోలు.

**మకరం:** ఆర్థిక పరిస్థితి సంతృప్తికంగా వుంటాయి. వివాదాలకు దూరంగా వుండండి.

**కుంభం:** ఆత్మీయులనుండి వచ్చిన ఆహ్వానాలవల్ల ఆనందం కలుగుతుంది. వస్తు లాభం.

**మీనం :** మానసిక ప్రశాంతత. వృత్తి - వ్యాపారాలు అభివృద్ధిచెందుతాయి. వాహనయోగం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

13-8Pg3exHMNWJQER.qxd:13-8Pg3exHMNWJQER.qxd 01/01/01 9:00 AM Page 1



## అమరావతి నిర్మాణానికి యువజన క్రీడా మంత్రి
# రాంప్రసాద్ భారీ విరాళం


అమరావతి నిర్మాణానికి భారీ విరాళాన్ని చెక్ రూపంలో ముఖ్యమంత్రి చంద్రబాబుకు అందిస్తున్న మంత్రి రాంప్రసాద్

**విజయవాడ,ఆగస్టు12,ప్రభాతవార్తప్రతినిధి:**అమరావతి నిర్మాణానికి రవాణా,యువజన క్రీడాశాఖ మంత్రి మండిపల్లి ప్రసాద్ భారీ విరాళం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడికి అందజేసారు.సోమవారం ఆయన యువజన సర్వీసులపై సీఎం చంద్రబాబు సమీక్షను నిర్వహించిన అనంతరం రూ.3,01,116 చెక్కును ముఖ్యమంత్రికి అందజేసారు. అమరావతి అభివృద్ధికి సీఎం చంద్రబాబు చేస్తున్న కృషి అపూర్వమని ఈ సందర్భంగా మంత్రి రాంప్రసాద్ అన్నారు.ఆయన కృషికి తాను కుడా అండగా ఉండాలనుకుంటున్నట్లు తెలిపారు.ఇది పౌరునిగా తన స్పందన అన్నారు.అందుకే ఈ మొత్తం ఆయన మొదటి నెల జీతం అమరావతి నిర్మాణానికి ఇస్తున్నట్లు తెలిపారు.అమరావతి నగర నిర్మాణానికి నేడు యువజనోత్సవం సందర్భంగా ఉన్నత స్థానాల్లో ఉన్న ఎన్ఆర్ఐ యువత,జాతీయంగా ఉన్నత స్థాయిలో ఉద్యోగాల్లో,వ్యాపారాల్లో ఉన్న వారు సహకరించాలని విజ్ఞప్తి చేస్తున్నానన్నారు. అమరావతి, పోలవరం ప్రాజెక్టులు ఏపీకి కీ హర్ట్స్ లాంటివని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు.ఈ రెండింటి నిర్మాణం మన ప్రభుత్వ లక్ష్యమన్నారు. అమరావతి నిర్మాణంలో ప్రజా భాగస్వామ్యం ముందుకు రావాలన్నారు.రాష్ట్రంలో యువజన క్రీడలను వృద్ధి చేసేందుకు,ప్రతిభావంతులైన క్రీడాకారులను ప్రోత్సహించేందుకు చర్యలు తీసుకుంటామని అంతకు ముందు సీఎం చంద్రబాబు రవాణా,యువజన క్రీడాశాఖపై నిర్వహించిన సమీక్షలో వ్యాఖ్యానించారు. బస్సులో స్త్రీలకు ఉచిత ప్రయాణంపై స్పష్టమైన విధానం అమలు చేస్తామన్నారు. జాతీయ రహదారులన్నింటిని అమరావతికి అనుసంధానం చేసే దిశలో చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

అమరావతికి నేరుగా ఏ ప్రాంతం నుంచైనా సులభంగా చేరు మార్గాలు అందుబాటులోకి వస్తాయన్నారు.

# రాష్ట్రంలో మద్యం ధరల తగ్గింపు

**విజయవాడ ఆగస్టు 12 ప్రభాతవార్త ప్రతినిధి:** నూతన మద్యం విధారం రూపొందిస్తున్న ఏపీ ప్రభుత్వం ధరలు భారీగా తగ్గించే దిశగా చర్యలు చేపట్టనున్నది.మద్యం ధరలు తగ్గించడం ద్వారా అక్రమంగా ఇతర రాష్ట్రాల నుంచి లిక్కర్ అక్రమ రవాణాను అరికట్టాలనుకుంటుంది.ఈ క్రమంలో తక్కువ ధర కేటగిరీలో ప్రముఖ బ్రాండ్ల క్వార్టర్ బాటిల్‌ను రూ.80 నుంచి రూ.90కే విక్రయించాలని ప్రభుత్వం భావిస్తోంది. ధర తగ్గినా నాణ్యత మాత్రం బాగుండేలా అధికారులు చర్యలు తీసుకుంటూన్నరు. తక్కువ ధర కేటగిరిలో గత ప్రభుత్వం క్వార్టర్ బాటిల్‌ను రూ.200 కు విక్రయించింది. అప్పట్లో అధిక ధరలకు మద్యం కొనలేక యువత గంజాయి, ఇతర మత్తు పదార్థాలకు అలవాటు పడ్డారు. గత ప్రభుత్వ విధానాల వల్లే రాష్ట్రంలో గంజాయి వినియోగం పెరిగిందని అధ్యయంలో తేలినట్లు ప్రభుత్వం చెబుతోంది. అక్టోబర్ నుంచి నూతన మద్యం విధానాన్ని అమల్లోకి తీసుకురానున్న ప్రభుత్వం ఈ మేరకు కార్యాచరణ సిద్ధం చేస్తోంది. ఇప్పటికే ఆరు రాష్ట్రాల్లో పర్యటించిన అధికారులు ఆయా చోట్ల అమలు చేస్తున్న మద్యం విధానాలను అధ్యయనం చేశారు. ఒకట్రెండు రోజుల్లో ప్రభుత్వానికి నివేదిక సమర్పించనున్నారు. మద్యం కొనగోళ్లపై ఆయా కంపెనీలతో ఎక్సైజ్ శాఖ అధికారులు చర్చించారు. అన్ని రకాల ఎంఎన్‌సీ బ్రాండ్లకు అనుమతులు ఇవ్వాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ నెలాఖరు లేదా వచ్చే నెల మొదటి వారంలో ప్రముఖ బ్రాండ్లుక అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంది.

# విజయవాడలో వివాహిత అనుమానాస్పద మృతి


మృతురాలు హైమవతి

**విజయవాడ ఆగస్టు 12 ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ నున్న పీఎస్ పరిధిలో ఓ మహిళ అనుమానాస్పద స్థితిలో చనిపోయింది. మహేశ్వరి టవర్స్ ఐదో అంతస్తు నుంచి దూకి స్పాట్‌లోనే చనిపోయింది. మృతురాలు కంద్రిక కు చెందిన హైమావతి గా గుర్తించారు. పోలీసులు. భర్తతో విభేదాల కారణంగా దూరంగా ఉంటోంది హైమావతి. మహేశ్వరి టవర్స్ మహేష్ అనే యువకుడితో కలిసి సహజీవనం సాగిస్తున్నట్లు తెలుస్తోంది. ఇదే సమయంలో మహేష్ వేరే అమ్మాయితో మాట్లాడుతూన్నడని ఇద్దరి మధ్య గొడవ జరిగింది. ఈ విషయం శ్రీ నగర్ కాలనీకి చెందిన భవాని అనే స్నేహితురాలికి చెప్పుకుని బాధపడింది హైమావతి. భవానితో కలిసి మహేష్‌ను అడిగేందుకు వచ్చిన మహేశ్వరి టవర్స్ కు వెళ్లింది. కాసేపటికి తాము చూస్తుండగానే కిందకు దూకిందని హైమావతి కిందకు దూకిందని స్నేహితురాలు భవాని చెబుతోంది. అయితే ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఈ కేసులో పలు అనుమానాలు వ్యక్తమవుతుంది.

# విక్రమ్ సారాభాయ్ జీవితం స్ఫూర్తి దాయకం
### డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్



**విజయవాడ ఆగస్టు 12 ప్రభాతవార్త ప్రతినిధి:** భారత అంతరిక్ష పితామహుడు విక్రమ్ సారాభాయ్ జీవితం స్ఫూర్తిదాయకమని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. సారాభాయ్ జయంతి సందర్భంగా ఆయనకు నివాళులర్పించారు. శాస్త్రవేత్తల ఆలోచనలు సమాజానికి ఎంతో మేలు చేస్తాయని చెప్పారు. అంతరిక్షంలో గణనీయమైన విజయాలకు విక్రమ్ సారాభాయ్ కృషే కారణమని, ఆయన స్ఫూర్తితో మరిన్ని పరిశోధనలు ఆవిష్కృతం కావాలని పవన్ ఆకాంక్షించారు.

# అన్యాక్రాంతమైన భూముల సమస్యలు పరిష్కారం
### - 45రోజులుపాటు రెవెన్యూ సదస్సులు: మంత్రి సత్యప్రసాద్



**తిరుమల,ఆగస్ట్ 12ప్రభాతవార్తప్రతినిధి:** గత ఐదేళ్ళలో వైసిపి ప్రభుత్వంలో రాష్ట్రంలోఅన్యాక్రాంతమైన భూములకు సంబంధించి రెవెన్యూ సమస్యల పరిష్కారం కోసం ఈనెల 16నుండి రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు రాష్ట్రరెవెన్యూశాఖమంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. 16వతేదీ నుండి 45రోజులు పాటు రెవెన్యూసదస్సులు నిర్వహించి, అందులో ప్రజలు ఎదుర్కొంటున్న భూ సమస్యలను పరిష్కరించడం జరుగుతుందన్నారు. గ్రామాల్లో ఉన్న ప్రజలు ఫిర్యాదులు ఇవ్వడానికి భయపడుతున్నారని, ఆ సమాచారం తన వద్దకు వచ్చిందన్నారు. ప్రజలను ఎవరైనా భయభ్రాంతులకు గురిచేస్తే అట్టివారిపై చర్యలు తీసుకుంటామని మంత్రి హెచ్చరించారు. అలాంటి వారికోసం ప్రత్యేకంగా కాల్‌సెంటర్ ఏర్పాటుచేసి వారి నుండి ఫిర్యాదులను తీసుకుని ,పరిష్కరించే దిశగా ముందుకు వెళతామని తెలిపారు. వందల సంవత్సరాలుగా అన్యాక్రాంతమైన అసైన్‌మెంట్ భూములును పరిశీలించి, వాటికి పరిష్కారం చూపే దిశగా ప్రతి పేదవాడికి న్యాయం జరిగేలా ప్రభుత్వం ,ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కృషి చేస్తారని మంత్రి తెలిపారు. 2047 విజన్‌తో రాష్ట్రమేగాక దేశం కూడా అన్ని విధాలా అభివృద్ధిచెందాలని, నంబర్‌వన్‌గా ముందుకెళ్ళాలని ముఖ్యమంత్రి ఒక లక్ష్యంతో పనిచేస్తున్నారన్నారు. ఆయన లక్ష్యం, ఆశయం నెరవేరేలా మంత్రులు కలసికట్టుగా పనిచేస్తున్నామన్నారు. రాష్ట్రమేగాక దేశం కూడా మున్ముందు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ముఖ్యమంత్రి అడుగులు వేస్తున్నారని మంత్రి సత్యప్రసాద్ తెలిపారు. విద్యుత్‌శాఖమంత్రి రవికుమార్ మాట్లాడుతూ ప్రజలునచ్చే మెచ్చే విధంగా పాలన సాగిస్తున్నామని, గత ఐదేళ్ళలో ఒక మెగావాట్ విద్యుత్ ఉత్పత్తి జరగలేదన్నారు. రాష్ట్రప్రజలపై తొమ్మిదిసార్లు ఛార్జీల భారం మోపిన వైసిపి ప్రభుత్వం కొట్టుకుపోయేలా ప్రజలు బుద్ధిచెప్పారన్నారు.

# సెంట్రల్ జైలు సిబ్బందికి ఆరోగ్య భద్రత
### - గంజాయి కేసులపై దృష్టి సారిస్తున్నాం - సైకియాట్రిస్టులను అందుబాటులో ఉంచుతాం: హోం మంత్రి వంగలపూడి అనిత



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, ఆగష్టు 12, (ప్రభాతవార్త) :** క్షణికావేశంలో చేసిన తప్పులలకు జైలు జీవితం గడుపుతున్న ఖైదీలు బయటకు వెళ్లాక నేర ప్రవృత్తి వైపు వెళ్లకుండా ఉండేందుకు ఫ్యూయల్ అవుట్ లెట్స్, ప్రిజన్స్ కేఫ్స్ వంటివి ఏర్పాటు చేస్తున్నామని రాష్ట్ర విపత్తుల నిర్వహణ మరియు హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత పేర్కొన్నారు. సోమవారం స్థానిక ఇన్నిస్‌పేట సమీపంలో ఉన్న సబ్ జైలు ఆవరణలో ఏపి ప్రిజన్స్ శాఖ ఆధ్వర్యంలో పెట్రోల్ బంకు ప్రారంభించిన అనంతరం సెంట్రల్ జైలు, మహిళా జైలును సందర్శించారు. ఈ సందర్భంగా సెంట్రల్ జైలు ఎదురుగా ఏర్పాటు చేసిన ప్రిజన్స్ కేఫ్‌ని మంత్రి అనితి ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో హోం మంత్రి అనిత మాట్లాడారు. మానవతా దృక్పదంతో ఖైదీలకు మంచి ప్రవర్తన కలిగించడంలో భాగంగానే ప్రిజన్స్ కేఫ్, పెట్రోలు బంకు ప్రారంభించినట్లు తెలిపారు. రాష్ట్రంలో 16 సబ్ జైళ్లు, రెండు సెంట్రల్ జైళ్లు, ఒక స్పెషల్ జైలు ఉండగా, ఒక బోస్టన్ జైలు కడుతున్నట్లు వివరించారు. జైళ్లలో మొత్తం 3వేల 483 మంది ఖైదీలు ఉన్నారని,, ఉండాల్సిన సంఖ్య కంటే అధికంగా 700 మంది ఉన్నారని మంత్రి తెలిపారు. రాజమండ్రిలో 1200 మంది సామర్థ్యానికి అదనంగా 50 మంది ఉన్నారన్నారు. తమ ప్రభుత్వం వచ్చిన తర్వాత గంజాయి కేసులపై ఎక్కువ దృష్టి పెట్టామని, రాష్ట్రంలో 1700 మందిని అరెస్టు చేయగా, అందులో ఒక్క విశాఖలోనే వెయ్యి మందది వరకు ఉన్నారని అలాగే రాజమండ్రి జైలులో 376 మంది ఉన్నారని హోం మంత్రి అనిత చెప్పారు. గంజాయి కేసుల్లో అరెస్టయిన వారి కోసం సైకిట్రిస్టులను ఏర్పాటు చేసి. అవగాహన కల్పించడంతో పాటు డి ఎడిక్షన్ సెంటర్స్ కూడా పెట్టాలని భావిస్తున్నట్లు ఆమె చెప్పారు. సెంట్రల్ జైలు, మహిళా జైలు చూశాక అక్కడి ఇబ్బందులు, సౌకర్యాలు గురించి తెలుసుకున్నామని ఆమె తెలిపారు. స్నేహా బ్లాక్ చూసిన తర్వాత భావోద్వేగానిక గురయ్యామని హోం మంత్రి అనిత చెప్పారు. ఈ రాష్ట్రాన్ని సుదర్ఘీకాలం పాలించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడిని చేయని నేరానికి 53 రోజుల పాటు జైలులో ఉంచడం దారుణమని అందుకే ఆయనని పెట్టిన స్నేహ బ్లాక్‌ని చూడగానే తట్టుకోలేక పోయానని చెప్పారు.

# హుండీ లెక్కింపుల్లో రూ.2కోట్ల 97లక్షలు

**ఇంద్రకీలాద్రి, ఆగస్టు 12, ప్రభాత'వార్త' :** దుర్గమ్మకు భక్తులు రు.2కోట్ల 97లక్షల 47వేల 668లను కానుకలుగా సమర్పించుకున్నారు. సోమవారం జరిగిన హుండీలెక్కింపులను ఇఒ కెఎస్ రామారావు పర్యవేక్షించారు. ఈ సందర్భంగా వచ్చిన కానుకల వివరాలను ఆయన తెలిపారు. బంగారం 410 గ్రాములు, వెండి 5కెజిల 280 గ్రాములు, విదేశీ కరెన్సీ అయిన యుఎస్ఎ డాలర్లు 971 పౌండ్లు, ఆస్ట్రేలియా డాలర్స్ 875, ఇంగ్లాండ్ 20 పౌండ్లు, ఒమన్ 3.5 రియాల్స్, 9బైెంసాలు, కెనడా 35 డాలర్లు, యూరప్ 30 యూరోలు, మలేషియా రింగెట్స్ 62, సౌదీ రియాల్స్ 107, సౌతాఫ్రికా 50 గ్రాండ్స్, 280 థాయిలాండ్ భట్స్, 17 కతార్ రియాల్స్ తో పాటు ఆన్‌లైన్ ద్వారా రు.56,320ల ను భక్తులు కానుకలుగా సమర్పించుకున్నారు. ఈ లెక్కింపుల్లో వన్‌టౌన్ పోలీస్ అధికారులు, సిబ్బంది, ఎస్‌పిఎఫ్ సిబ్బంది, శ్రీ అమ్మవారి సేవాదారులు, ఆలయ డిప్యూటి ఈఓ లీలాకుమార్‌లు పాల్గొన్నారు. దుర్గ మ్మ ఆలయంలో జరుగుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలను దేవదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, కమీషనర్ ఎస్ సత్యనారాయణ పరిశీలించి పలు ఆదేశాలిచ్చారు. ముఖ్యంగా నిత్యాన్నదానం, ప్రసాదాలు తయారుచేసే పోటును పరిశీలించిన కమీషనర్ పలు వివరాలు ఇఒ కెఎస్ రామారావును అడిగి తెలుసుకున్నారు. అభివృద్ధి పనులపై పలు ఆదేశాలను ఇచ్చారు. అలాగే భద్రతా ఏర్పాట్లపై భక్తులకు ఆలయంలో అందుతున్న సేవలను ఇఓ ఆలయాధికారులు, సిబ్బందితో కలిసి పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. వారికి పలు సూచనలు చేశారు. దుర్గమ్మ ఆలయంలో జరుగుతున్న స్వర్ణతాపడం పనులకు సికింద్రాబాద్‌కు చెందిన బి భానుప్రసాద్, బి సత్యవతి దేవి, కుటుంబసభ్యులు రు.1,11,116ల విరాళాన్ని సోమవారం అందించారు. వారికి దుర్గమ్మవారి దర్శనం ఏర్పాట్లు చేసిన అనంతరం వారికి దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమెంటోలు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు అందించారు. దుర్గమ్మ ఆలయంలో ధర్మపథంలో భాగంగా సోమవారం ద్విభాష్యం కళ్యాణి శిష్యబృందం వారి సంగీత విభావరి ఆద్యంతం రసభరితంగా కొనసాగింది. దుర్గమ్మను కీర్తిస్తూ వారు గణగణమునకు పతియైన గణపతి దొరకు జయం, ఎట్లా నిన్నెత్తు కొందునమ్మ వరలక్ష్మి నిన్ను, లక్ష్మి రావే మా యింటికి, భవానీ శంకరీ పార్వతి, మహిషాసుర మర్ధని భువనామన మోహిని, కృష్ణలాలి నందుని కృష్ణలాలి, వరలక్ష్మి మాయమ్మ సిరులీయమ్మ అంటూ ఆలపించిన కీర్తనలు డోలలాడించాయి.

# తిరుమల సమాచారం

## 16న తిరుచానూరు పద్మావతి ఆలయంలో వరలక్ష్మీవ్రతం



**తిరుమల,ఆగస్ట్ 12ప్రభాతవార్తప్రతినిధి:** పవిత్రమైన శ్రావణమాసంలో వచ్చే రెండవశుక్రవారం వరలక్ష్మీవ్రతం జరుపుకోవడం ఆనవాయితీ. ఈనెల 16వతేదీ తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలోని తిరు చానూరు పద్మావతి అమ్మవారి ఆలయంలో వరలక్ష్మి వ్రతాన్ని వైభవంగా జరిపించేందుకు ఆలయాన్ని సిద్ధం చేస్తున్నారు. తిరు చానూరులోని ఆస్థాన మండపంలో 16న ఉదయం 10గంటల నుండి మధ్యాహ్నం 12గంటల వరకు ఈ వ్రతం జరగనుంది. పద్మావతి అమ్మవారు స్వర్ణ రథంపై ఆలయ నాలుగు మాఢవీధుల్లో ఊరేగి భక్తులకు దర్శనమిస్తారు. ఈ వరలక్ష్మీవ్రతం కరపత్రాలను సోమవారం టిటిడి ఇఒ జె.శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, జెఇఒలు గౌతమి, వీరబ్రహ్మం, సివిఎస్ఒ శ్రీధర్ ,ఆలయ డిప్యూటీ ఇఒ గోవిందరాజన్ పాల్గొన్నారు.

## మొదటిఘాట్ రోడ్డుపైనే వన్యప్రాణుల సంచారం!
### - కాలినడక మార్గాల్లోనూ అలర్ట్ అయిన టిటిడి



**తిరుమల,ఆగస్ట్ 12ప్రభాతవార్త ప్రతినిధి:** దట్టమైన శేషాచలం కొండల మధ్యలో తిరుమలకు ఉన్న రెండు ఘాట్‌రోడ్లలో మొదటిఘాట్ రోడ్డుపైనే చిరుత పులులు, ఏనుగులు, ఎలుగు బంట్లు సంచారం ఎక్కువగా ఉంటుంది. తరచూ ఈ ఘాట్‌లో అటు వాహనదారులు,ఇటు కాలి నడక భక్తులు కలిసే ఏనుగుల ఆర్చి వద్ద, ఏడవమైలు ఆంజనేయస్వామి విగ్రహం సమీపంలో చిరుతపులులు రోడ్డుదాటుతూ కనిపిస్తుండటం జరుగుతుంది. తిరుమల పుణ్యక్షేత్రం కావడంతో ఉదయం నుండి రాత్రి వరకు తిరుమలకు టిటిడి ఉద్యోగులు, స్థానికులు, వ్యాపారులు, ఇతరత్రా పనులపై ద్విచక్రవాహనాలపై అత్యధికంగా ఘాట్‌రోడ్లపై రాకపోకలు సాగిస్తుంటారు.ఈ సమయాల్లో చిరుతపులులు తరచూ వాహనదారులకు కంటపడుతున్నాయి. అయితే సమాచారం అందుకుని టిటిడి అటవీశాఖ, విజిలెన్స్ అధికారులు శబ్ధాలు చేస్తూ వాటిని అడవిలోకి మళ్ళించేస్తారు. ఇదిలా ఉండగా ప్రస్తుతం వన్యప్రాణులు సంతానోత్పత్తి జరుపుకునే సమయం కావడంతో ఆగస్ట్, సెప్టెంబర్‌మాసాల్లో వన్యప్రాణులు, చిరుత పులులు, ఎలుగుబంట్లు, అడవిలో ఒకచోట నుండి మరోచోటుకు సంచరిస్తూ కాలినడక మార్గాల్లో, ఘాట్‌రోడ్లపై కనిపిస్తున్నాయి. దీంతో ఇప్పుడు ఏకంగా ద్విచక్రవాహన దారులను రాత్రి 9గంటల వరకే అనుమతించాలని టిటిడి నిర్ణయించింది. భక్తులేగాక స్థానికులు, వ్యాపారులు, టిటిడి ఉద్యోగులు విధులు ముగించుకుని సాయంత్రం తరూవాత ఘాట్‌లో ద్విచక్రవాహనాలపై తిరుపతికి దిగుతుంటారు. రాత్రి 11గంటల వరకు ఇలా వాహనాల్లో దిగుతుంటారు. వీరికి పూర్తిరక్షణ కల్పించేందుకు తిరుమల తిరుపతి దేవస్థానం కార్యాచరణ అమలుచేసింది. ఉదయం 6గంటల నుండి రాత్రి 9గంటల వరకు మాత్రమే ద్విచక్రవాహనాలను ఘాట్‌లో అనుమతిస్తామని ప్రకటించింది. అలాగే అలిపిరి నడకమార్గంలో గాలిగోపురం వద్ద నుంచి ఏడవమైలు మీదుగా లక్ష్మీనరసింహస్వామి ఆలయం వరకు మెట్లమార్గంలో వందమంది వరకు భక్తులను గుంపుగా పంపుతున్నారు. ఇదే సమయంలో అడవిలో నడకమార్గాల సమీపంలో సంచరిస్తూన్న క్రూరమృగాలు చిరుతపులులు, ఎలుగుబంట్లు కదలికలను గమనించేలా మరిన్ని సిసి ట్రాఫ్ కెమెరాలు ఏర్పాటుచేసి నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. శేషాచలంలో 200కుపైగా చిరుతపులులు, వందకుపైగా ఏనుగులు సంచారంఉందని తెలుస్తోంది. ఈ రెండు నెలలు కీలకం కావడంతో మొదటిఘాట్‌లో మరింత అప్రమత్తంగా ఉండాలని వాహనదారులను హెచ్చరించింది.

## 18న కల్యాణోత్సవసేవ రద్దు



**తిరుమల,ఆగస్ట్ 12ప్రభాతవార్త ప్రతినిధి:** నిత్యకల్యాణం పచ్చ తోరణంగా విరాజిల్లుతున్న తిరుమలలో స్వామివారి ఆల యంలో ఈనెల 18వతేదీ ఆదివారం కల్యాణోత్సవం సేవ రద్దుచేసినట్లు టిటిడి ప్రకటించింది. ఈనెల 15వతేదీ నుండి 17వరకు మూడురోజులు స్వామివారి ఆలయంలోపల కల్యాణోత్సవమండపంలో పవిత్రోత్సవాలు జరగనున్నాయి. 17వతేదీ రాత్రివరకు వైదిక కార్యక్రమాలు సంపంగిప్రాకారంలో జరుగుతాయి. ఈ కారణంగా 18వతేదీ ఆదివారం కల్యాణోత్సవాన్ని టిటిడి రద్దుచేసింది. భక్తులు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని కోరింది.

# 2019 ఎన్నికల కేసుల్లో టిడిపి నేతలు కోర్టుకు హాజరు



**తిరుపతి,ఆగస్ట్ 12ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతి నియోజకవర్గంలో అసెంబ్లీ పరిధిలో 2019లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో జరిగిన గొడవలకు సంబంధించిన కేసులో తిరుపతి టిడిపి నేతలు సోమవారం కోర్టుకు హాజరయ్యారు. ఈ కేసులో అప్పటి తిరుపతి తూర్పుపోలీసులు నమోదు చేసి ఇందులో టిడిపి ఇన్‌ఛార్జి సుగుణమ్మ, నరసింహయాదవ్, ఆర్‌సి మునికృష్ణ, పుష్పావతియాదవ్, కృష్ణయాదవ్, డాక్టర్ ఆశాలత, డాక్టర్ సుధారాణి, సూరాసుధాకర్‌రెడ్డి తదితరులు కోర్టుకు మొదటి వాయిదాకు హాజరయ్యారు.


**SMFG INDIA CREDIT COMPANY LIMITED**
**(Formerly Fullerton India Credit Company Limited)**

కార్పొరేట్ కార్యాలయం: 10వ అంతస్తు, కార్యాలయం నం. 101, 102 & 103, 2 నార్త్ ఎవెన్యూ, మేకర్ మేక్సిటీ, బాంద్రా కుర్లా కాంప్లెక్స్, బాంద్రా (E), ముంబై-400051.

**స్థిరాస్తుల అమ్మకానికి విక్రయ ప్రకటన**

ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ చట్టం 2002 మరియు ఏర్పాట్లు అనుసరించి నిబంధన 8 మరియు 9తో చదువబడే మరియు సెక్యూరిటీ ఇంటరెస్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు 2002 క్రింద సిరాస్తి(లు) యొక్క అమ్మకం కొరకు 30 రోజుల యొక్క ఇ-వేలం విక్రయ ప్రకటన. ఇందుమూలముగా సాధారణ ప్రజానీకానికి మరియు ప్రత్యేకించి రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)లకు తెలియచేయునది ఏమనగా సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టబడిన/ఛార్జ్‌డ్ అయిన క్రింద పేర్కొనబడిన స్థిరాస్తులు SMFG ఇండియా క్రెడిట్ కంపెనీ లిమిటెడ్ (పూర్వపు ఫుల్లెర్టన్ ఇండియా క్రెడిట్ కంపెనీ లిమిటెడ్)/యొక్క అధీకృత అధికారి/సెక్యూర్డ్ క్రెడిటార్ నిర్మాణాత్మకంగా స్వాధీనం చేసుకొని "ఏది ఎక్కడ ఉందో అక్కడే" "ఏదైతే ఎలా ఉందో అలా" మరియు "ఏది ఉందో దానినే" ప్రాతిపదికన క్రింద పేర్కొన్న తేదీన మరియు సమయంలో క్రింద పేర్కొన్న బకాయి మొత్తం తిరిగి వసూలు నిమిత్తం రాబట్టుకోవడానికి విక్రయిస్తున్నారు. మరియు తదుపరి వడ్డీ రియలైజేషన్ యొక్క తేదీ వరకు అపై ఇతర ఖర్చులు SMFG ఇండియా క్రెడిట్ కంపెనీ లిమిటెడ్ (పూర్వపు ఫుల్లెర్టన్ ఇండియా క్రెడిట్ కంపెనీ లిమిటెడ్) /సెక్యూర్డ్ క్రెడిటార్‌కు బకాయి మొత్తాన్ని రుణగ్రహీతలు మరియు హామీదారు(లు) నుండి క్రింద పేర్కొన్న ప్రకారం తిరిగి రాబట్టుకోవడానికి విక్రయిస్తున్నారు. రిజర్వ్ ధర, బయానా (EMD) బయానా డిపాజిట్ యొక్క చివరి తేదీ కూడా క్రింద పేర్కొనబడినది.

| రుణగ్రహీత(లు)/ హామీదారు(లు) /రుణ అకౌంట్ | డిమాండ్ నోటీసు తేది మరియు మొత్తం | రిజర్వ్ ధర బయానా మరియు బయానా దాఖలు చివరి తేది | ఇ-వేలం తేది మరియు సమయం |
|---|---|---|---|
| 1. శ్రీ శ్రీనివాసా ట్రేడింగ్ కార్పొరేషన్ 2. మంగం శ్రీనివాసరావు 3. మంగం హేమలత రుణ ఖాతా నం : 192401311222980 | 23.06.2023 రూ.1,72,75,591/- (రూపాయలు ఒక కోటి డెబ్బై రెండు లక్షల, డెబ్బై అయిదు వేల అయిదు వందల తొంభై ఒకటి మాత్రమే) 13.06.2023 నాటికి | రిజర్వ్ ధర : ఐటమ్-1కు, రూ.29,25,600/- (రూపాయలు ఇరవై తొమ్మిది లక్షల, ఇరవై- అయిదు వేల ఆరు వందలు మాత్రమే) మరియు బయానా రూ.2,92,560/- (రూపాయలు రెండు లక్షల, తొంభై-రెండు వేల, అయిదు వందల అరవై మాత్రమే) మరియు ఐటమ్-2కు రిజర్వ్ ధర : రూ.1,41,72,000/- (రూపాయలు ఒక కోటి నలభై ఒక్క లక్షల డెబ్బై రెండు వేలు మాత్రమే) మరియు బయానా రూ.14,17,200/- (రూపాయలు పధ్నాలుగు లక్షల, పదిహేడు వేల, రెండు వందలు మాత్రమే) బయానా డిపాజిట్‌కు చివరి తేదీ: 16.09.2024 | తేది: 17.09.2024 సమయం : ఉ.11.00గం. నుండి మ.2.00కు (ఒక్కొక్క 5 నిమిషం యొక్క అపరిమిత పొడిగింపుతో) |

స్థిరాస్తి యొక్క వివరణ

ఐటమ్ నెం.1: కంచికచర్ల, సబ్ రిజిస్ట్రార్ యొక్క పరిధిలో, NTR జిల్లా కంచికచర్ల మండలం, కంచికచర్ల గ్రామంలో వున్న ఇం.నం.2-117కు అతి దగ్గర, Rs.No.633/1A2 కలిగివున్న 326.03 చ.గజాలు లేదా 274.09 చ.మీటర్లు యొక్క విస్తీర్ణం గల ఒక ఖాళీ స్థలం కంచికచర్ల SRO, డాక్యుమెంట్ నం.4099/2008కు చెందినది. సరిహద్దులు ఈ విధంగా : తూర్పు: R&B తారురోడ్, దక్షిణం : 33-0" వెడల్పు రోడ్. పడమర: 33-0" అడుగుల వెడల్పు డొంక రోడ్, ఉత్తరం: ప్లాట్ నం.6. ఐటమ్ నెం.2: ఆంధ్రప్రదేశ్, NTR జిల్లా, విజయవాడ, SRO- గుణదల, విజయవాడ, విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్, జవహర్‌నగర్, ఇం.నం.54-6-87, ప్లాట్ నం.10, Asst No.41033, RS No.490 కలిగిన అందులోని ACC షెడ్‌తో సహా స్థలం యొక్క 250 చ.గజాలు లేదా 209 చ.మీటర్లు విస్తీర్ణం కలిగి, గుణదల- SRO, నెం.1274/2016 డాక్యుమెంట్‌కు చెందినది. సరిహద్దులు ఈ విధంగా: తూర్పు: 60 అడుగుల వెడల్పు రోడ్- అడుగులు 25-0, దక్షిణం: వి.శివశంకర్ యొక్క ఆస్తి-90-0 అడుగులు. పడమర: ప్లాట్ నం.63,25-0 అడుగులు. ఉత్తరం : ప్లాట్ నం.11,90-0 అడుగులు.

విక్రయం యొక్క సవివర నియమాలు మరియు నిబంధనలకు దయచేసి వీరిని సంప్రదించండి. 1) శ్రీ రఘు BS: +91-9886273806. 2) శ్రీ వినాయక్. కె: + 91-9900817064. 3) శ్రీ M.A.S. నాగేంద్ర: + 91-8374702629. 4) ఎ. సురేష్: + 91-9848525928 లేదా SMFG ఇండియా క్రెడిట్ కంపెనీ లిమిటెడ్/సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క వెబ్‌సైట్ i.e. www.smfgindiacredit.com లో ఏర్పాటు చేయబడిన లింక్‌కు సంప్రదించండి.

తేది : 13/08/2024
ప్రదేశం : విజయవాడ
సం/- అధీకృత అధికారి-
SMFG ఇండియా క్రెడిట్ కంపెనీ లిమిటెడ్ (పూర్వపు ఫుల్లెర్టన్ ఇండియా క్రెడిట్ కంపెనీ లిమిటెడ్)


# ఆటో పార్కు ఏర్పాటుచేయాలి
### - 24వ రోజు మంత్రి నారా లోకేష్ 'ప్రజాదర్బార్'కు తరలి వచ్చిన ప్రజలు

**మంగళగిరి,ఆగస్టు 12,ప్రభాతవార్త :** కష్టాల్లో ఉన్నామంటే చాలు...క్షణం ఆలోచించకుండా ప్రజా సమస్యలను పరిష్కరిస్తున్నారు విద్య,ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్. ఉండవల్లిలోని నివాసంలో 24వ రోజు "ప్రజాదర్బార్" కు మంగళగిరితో పాటు రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చారు. తమ సమస్యలను మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. ప్రజల నుంచి వచ్చిన పలు విజ్ఞప్తుల తక్షణ పరిష్కారానికి సిబ్బందికి మంత్రి ఆదేశాలు జారీ చేశారు.దీంతో తమ కష్టాలు విన్నవించుకునేందుకు "ప్రజాదర్బార్"కు వచ్చిన ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఆటో కార్మికుల సంక్షేమం కోసం మంగళగిరిలో ఎంఎస్ఎంఈ ఆటోపార్కు ఏర్పాటుచేయాలని మోటార్ టెక్నిషియన్ వర్కర్స్ యూనియన్ ప్రతినిధులు మంత్రి లోకేష్‌ను కలిసి కోరారు.మంచానికి పరిమితమైన తనకు పెన్షన్ మంజూరు చేసి ఆదుకోవాలని మంగళగిరిక చెందిన పిల్లి శివమ్మ విజ్ఞప్తి చేశారు.భర్తలేని తాను ముగ్గురు పిల్లలతో 26 ఏళ్ళుగా అద్దె ఇంట్లో జీవనం సాగిస్తున్నానని,ఇల్లు మంజూరు చేసి ఆదుకోవాలని మంగళగిరి నియోజకవర్గం ఆత్మకూరుకు చెందిన చింతలచెరువు మరియమ్మ కోరారు.విద్యుత్ బిల్లు అధికంగా వచ్చిందనే నెపంతో గత ప్రభుత్వం తొలగించిన దివ్యాంగ పెన్షన్ పునరుద్ధరించాలని తాడేపల్లికి చెందిన ఎన్.కేశవరావు విజ్ఞప్తి చేశారు.హత్యకు గురైన తన సోదరుడి డెత్ సర్టిఫికేట్ మంజూరుకు ఆదేశాలు ఇవ్వాలని తాడేపల్లికి చెందిన జి.ప్రసాదరావు కోరారు. ఎంసిఏ చదివిన తనకు ఉద్యోగం కల్పించాలని మంగళగిరి నియోజకవర్గం పెదవడ్లపూడికి చెందిన జే.మానస విజ్ఞప్తి చేశారు.ఆయా విన్నపాలను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి భరోసా ఇచ్చారు. గత ప్రభుత్వ హయాంలో విశాఖ జిల్లాలో జరిగిన భూఅక్రమాలపై విచారణ చేసి సామాన్యులమైన తమకు న్యాయం చేయాలని విశాఖజిల్లా ఆనందపురం మండలం గొట్టిపల్లికి చెందని కె.అప్పారావు,కె.శ్రీను,కె.అప్పలరాజు మంత్రిని కలసి విజ్ఞప్తి చేశారు.వంశపారంపర్యంగా తమకు సంక్రమించిన భూములను గత ప్రభుత్వ అండతో వైసిపీ నేతలు కబ్జా చేశారని,అధికారులకు ఫిర్యాదుచేసిన పట్టించు కోలేని ఆవేదన వ్యక్తంచేశారు.

విచారణ జరిపించి కబ్జాదారులను తరిమికొట్టాలని కోరారు.

వార్త

తమ పూర్వీకులందరూ సాధించిన ఘన విజయాలను గురించి గర్వపడని వారు, ముందు తరాల వారు తమని గుర్తించగల ఏ కార్యాన్నీ సాధించలేరు.

-మెకాలే

# బంగ్లా పరిస్థితులు ఎటుమారుతాయి?

**హిందువులను, మైనార్టీలనూ, బౌద్ధమతస్థులను నిర్దాక్షిణ్యంగా హింసిస్తున్న తరుణంలో ఏమాత్రం కొత్త ప్రభుత్వానికి భారతప్రభుత్వం దగ్గర కావడానికి ప్రయత్నించినా భారతదేశంలో చాలా మందికి మింగుడుపడదు. అదీకాకుండా అదును చూసుకొని పాకిస్థాన్, చైనాలు ఈ సందర్భంగా గిల్లికజ్జాలు పెట్టుకోవడానికి ప్రయత్నించే అవకాశాలే ఎక్కువగా ఉన్నాయి. దౌత్య పరంగా కరెక్టు సంబంధాలు కొనసాగించడంవేరు, హసీనా ప్రభుత్వంతో ఉన్నంత సన్నిహితంగా కొత్త ప్రభుత్వంతో ఉండటానికి ప్రయత్నించడం వేరు. భారతదేశం కత్తిమీద సాము చేయక తప్పదు. అయితే రాజకీయాలు ఎప్పుడూ ఒకేతీరుగా ఉండవు. అంతర్జాతీయంగా అనేక కారణాలవల్ల అనేక మార్పులు సంభవించవచ్చు. హసీనా పట్ల సానుభూతి పవనాలు క్రమేపీ ఆమె దేశంలోనే కాకుండా, గ్లోబల్ పరిస్థితులను బట్టి ఇతరదేశాలలో కూడా సంభవించవచ్చు. మార్పుకాలానికి సహజం. బంగ్లాదేశ్ భవిష్యత్తు ఏవిధంగా ఉంటుందో, వేచి చూడక తప్పదు.**



రావులపాటి సీతారాంరావు

హసీనా బంగ్లాదేశ్‌లో పదవీచ్యుతురాలు కావటంవల్ల భారత దేశానికి ఏం జరగబోతున్నదని చాలా మంది జర్నలిస్టులతోపాటు పేరుగల మీడియా ప్రతినిధులు కూడా దీర్ఘంగా ఆలోచిస్తున్నారు. అంతర్జాతీయ స్థాయిలోని దౌత్యనిపుణులు సమస్య జటిలతను బేరీజు వేస్తూ సరైన అంచనాలకు ఇప్పటివరకూ రాలేకపోతున్నారు. ఆమె భవిష్యత్తు ఎలా ఉండబోతున్నదీ అన్న ప్రశ్నకు జవాబు చిక్కటం లేదు. భారతదేశం ఆమెకు ఉండటానికి వీలు కల్పించడం కూడా కొన్ని దేశాలు తప్పుపడ్తున్నాయి. అసలు బంగ్లాదేశ్‌లోని ప్రభుత్వంతో ఏవిధమైన సంబంధాలు భారతదేశం కలిగి ఉండాలన్నది కూడా దౌత్యనిపుణులు ఇప్పటివరకూ నిర్ధారించలేకపోతున్నారు. హసీనా బంగ్లాదేశ్ వదిలి వెళ్లడం, భారత దేశానికి రావటం పెద్ద సమస్యగానే భావించక తప్పదు. ఆర్థికరంగంలో బార్డర్ సెక్యూరిటీపరంగా, డిఫెన్సు, వాణిజ్యం, ప్రజల మధ్య సత్సంబంధాలు నెలకొల్పే విషయంలో ఇలా ఎన్నిరంగాలలోనూ ఈ మధ్యకాలంలో ఇరు దేశాలు మంచి ప్రగతిని సాధించాయి. 2009లో బంగ్లాదేశ్ ప్రధానమంత్రిగా పగ్గాలు చేతపట్టిన తర్వాత మనదేశంతో మంచి సంబంధాలు పెంచుకోవాలని ఆమె అభిలషించింది. టెర్రర్ కాంప్స్ (ఆమె దేశంలోనివి- బార్డర్స్‌లో ఉన్నవి) నిర్దాక్షిణ్యంగా తొలగించడంలో కృతకృత్యురాలైంది. భారత దేశం పట్ల నేరపూరిత చరిత్రగల వారిని ముఖ్యంగా 20 మందిని దేశం నుంచి బహిష్కరించింది. అంతకుమునుపు ఉన్న ప్రధానమంత్రి ఖలీదా జియా గవర్నమెంట్‌లాకాకుండా హసీనా బార్డర్ టెన్షన్స్, ఇల్లీగల్ ఇమ్మైగ్రంట్స్ వల్ల ఏర్పడిన ఇబ్బందులు విజయవంతంగా డీల్ చేసింది. పెట్రోలింగ్ (బార్డర్ల దగ్గర) ఒప్పందం 2015 చారిత్రాత్మక ఒప్పందం (లాండ్ బెండరీకి సంబంధించినది) భారతదేశంతో హసీనా ప్రభుత్వం చేసుకుంది. మోడీ -మన్మోహన్‌సింగ్ ప్రభుత్వాలు బంగ్లాదేశ్‌కు అరమరికలు లేకుండా వాణిజ్యపరంగా కన్సెషన్స్, తక్కువ రేట్ ఆఫ్ ఇంట్రెస్టుతో ఆర్థిక సహకారం ఇవ్వడం వల్ల ఆర్థిక పురోభివృద్ధి బంగ్లా సాధించగలిగింది. మన సహకారం వల్ల ఆ పొరుగు దేశాల కంటే మిన్నగా ఆర్థికాభివృద్ధి సాధించిన దేశంగా అంతర్జాతీయ ఖ్యాతిని బంగ్లాదేశ్ గడించగలిగింది. రెండు దేశాలూ వాణిజ్యాన్ని పరస్పర సహకారం వల్ల కనెక్టివిటీ బాగా వృద్ధి చేసుకోగలిగాయి. డిఫెన్స్ పరంగా సహకారాన్ని ఇద్దరు అధినేతలు ఇరు దేశాల మధ్య ఉండేట్లు ఒక నిర్ణయాన్ని తీసుకొని ఆచరణ సూత్రాలు రూపొందించారు. ఒక విధంగా హసీనా దేశంలో కఠినంగా వ్యవహరించే విధానంతోపాటు మీడియాను కంట్రోల్ చేయడం, అథారిటీని చెలాయించడం, సివిల్ సొసైటీ గ్రూప్స్ మీద వందల కొద్ది కేసులు పెట్టడం లాంటివి చేసినా అంతర్గత వ్యవహారంగానే భావించిన భారతదేశం సపోర్టు ఇవ్వడం మానుకోలేదు. అంతర్జాతీయ విషయాల్లో భారతదేశంతోపాటు బంగ్లా ఉండడం ఆనవాయితీగా మారింది. సార్క్ బాయ్‌కాట్‌తోసహా (పాకిస్థాన్‌కు వ్యతిరేకంగా) అన్నిట్లోనూ బంగ్లా అప్పట్లో ఇండియాతోపాటు నిలవటం విశేషం. అయితే ఈమధ్య జరిగిన పవర్ ఒడంబడికతోసహా చాలా ఒడంబడికలు ఈ కొత్త ప్రభుత్వం ఆచరిస్తుందో లేదో చూడాల్సిన పరిస్థితి మనదేశానికి కలగటం నిజంగా దురదృష్టకరం. ప్రధానమంత్రిగా మహమ్మద్ యూనస్ ప్రమాణస్వీకారోత్సవాన్ని ఇండియన్ హైకమిషనర్



ఢాకాలో హాజరై మోడీప్రభుత్వం ఏ విధంగా కొత్త ప్రభుత్వాన్ని డీల్ చేస్తుందో చెప్పకనే చెప్పారు. అయితే మోడీ ప్రభుత్వం కొత్త ప్రభుత్వంతో నార్మల్ సంబంధాలు ఏర్పరుచుకోవడానికి కొన్ని అవరోధాలున్నాయి. హసీనా మన దేశంలో ఉండడం ఢాకాలోని కొత్త ప్రభుత్వానికి సహజంగానేనచ్చదు. అందుకనే అనుమానాస్పద రీతిలోనే మన దేశం దౌత్యపరంగా వేసే ప్రతి అడుగునూ బంగ్లా గమనిస్తూ చర్యలు తీసుకుంటుంది. జయశంకర్ మన విదేశాంగశాఖ మంత్రి పార్లమెంట్‌లో ఇచ్చిన ప్రకటనలో హసీనా ఇండియాకు రావటం 'ఆ క్షణం'లో జరిగింది. బంగ్లాదేశ్‌లో హసీనా మీద ఉన్న కోపం తగ్గేంతవరకు ఉన్న తర్వాత మరో చోటికి వెళ్లవచ్చు అని నర్మగర్భంగా చెప్పినట్లయింది. హసీనా కూడా ఒక ఆంగ్ల పత్రికకు ఇచ్చిన ప్రకటనలో తన పదవి పోవడానికి అమెరికా కుట్ర చేసిందని, బంగ్లాదేశంలోని సెయింట్ మార్టిన్ ద్వీపాన్ని హస్తగతం చేసుకోవడానికి బంగాళాఖాతంలో పట్టు కోసం శతవిధాల ప్రయత్నించిందని, కాని ఒప్పుకోకపోవడం వల్ల తన సార్వభౌమాధికారాన్ని తాకట్టుపెట్టకపోవడం వల్ల ఈ పరిణామం సంభవించిందని స్పష్టపర్చారు. పరిస్థితులు త్వరలోనే చక్కబడుతాయని, తాను మళ్లీ బంగ్లాదేశానికి వెళ్తానని కూడా చెప్పారు. ఒకవేళ కొత్త గవర్నమెంట్ ఆమెను ఇండియానుంచి బహిష్కరించాలని కోరితే పరిస్థితులుఇబ్బందికరంగా మారే అవకాశం ఉంది. బంగ్లాదేశ్‌లో కొత్త ప్రభుత్వం ఎన్నికలు జరుపుతే ఫలితాలు ఎలా ఉంటాయో చెప్పలేం. ఒకవేళ బి.యస్.పి గెలుస్తే జియాతో ఇండియా డీల్ చేయడం అంత తేలిక కాదు. ఆమె పరిపాలన ఉన్న 2001-2006 సంవత్సరాల కాలంలో హింసావాదం పెచ్చరిల్లింది. ముఖ్యంగా ఏంటీ ఇండియా వాదులు రాజ్యమేలారు. చైనా, పాకిస్థాన్ ప్రభుత్వాలు జియాతో సన్నిహితంగా మెలిగాయి. కొత్త ప్రభుత్వం ఏవిధమైన విధానాలతో భారత దేశంతో సంబంధాలు నెరుపుతుందో చూడాలి. మోడీ భారతీయులకు ముఖ్యంగా మైనార్టీలకు హిందువులకు పూర్తి రక్షణ కల్పించాలని కొత్త ప్రభుత్వాన్ని కోరటం, ఢాకాలోని వారికి నచ్చినట్లు లేదు. వందల కొద్ది చంపబడ్డారు. మోడీ అయిదుగురు సభ్యులతో ఈ సమస్యను విశ్లేషించడానికి, నియమించడం కూడా ఢాకాకు రుచించినట్లు లేదు. హసీనా గవర్నమెంట్‌తో సఖ్యత లేని అమెరికా ఏవిధంగా ఈ పరిస్థితులలో వ్యవహరిస్తుందో వేచి చూడాలి. హసీనా స్పష్టంగా అమెరికాయే తన పదవి కోల్పోటానికి కారణం అని చెప్పటంతో మరింతగా క్లిష్ట పరిస్థితులు అమెరికాతో హసీనాకు ఏర్పడ్డాయి. బహుశా కొత్త ప్రభుత్వంతో అమెరికా సన్నిహితంగా మెలగవచ్చు. పాకిస్థాన్ కూడా కొత్త ప్రభుత్వానికి దగ్గరవుతుంది. హసీనా చైనాతో మంచి సంబంధాలనే ఏర్పరుచుకుంది. చైనా ప్రెసిడెంట్ జిన్‌పింగ్‌తో కలవడం, బెల్ట్ అండ్ రోడ్ ప్రతిపాదనను పరిశీలించడం హసీనా చైనాకు దగ్గరవడానికి ప్రధాన మంత్రిగా ఉన్నప్పుడు చేశారు. అయినా సరే, చైనా కొత్త ప్రభుత్వంతో సఖ్యతగా ఉండే అవకాశాలే మెండుగా ఉన్నాయి. బంగ్లాదేశ్‌లో కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత భారతదేశం సఖ్యతతో గడపడానికి చాలా ఇబ్బందులు పడాల్సివస్తుంది. మనవారిని ముఖ్యంగా హిందువులను, మైనార్టీలనూ, బౌద్ధమతస్థులను నిర్దాక్షిణ్యంగా హింసిస్తున్న తరుణంలో ఏమాత్రం కొత్త ప్రభుత్వానికి భారతప్రభుత్వం దగ్గర కావడానికి ప్రయత్నించినా భారత దేశంలో చాలా మందికి మింగుడుపడదు. అదీకాకుండా అదును చూసుకొని పాకిస్థాన్, చైనాలు ఈ సందర్భంగా గిల్లికజ్జాలు పెట్టుకోవడానికి ప్రయత్నించే అవకాశాలే ఎక్కువగా ఉన్నాయి. దౌత్యపరంగా కరెక్టు సంబంధాలు కొనసాగించడం వేరు, హసీనా ప్రభుత్వంతో ఉన్నంత సన్నిహితంగా కొత్త ప్రభుత్వంతో ఉండటానికి ప్రయత్నించడం వేరు. భారతదేశం కత్తిమీద సాము చేయక తప్పదు. అయితే రాజకీయాలు ఎప్పుడూ ఒకే తీరుగా ఉండవు. అంతర్జాతీయంగా అనేక కారణాల వల్ల అనేక మార్పులు సంభవించవచ్చు. హసీనా పట్ల సానుభూతి పవనాలు క్రమేపీ ఆమె దేశంలోనే కాకుండా, గ్లోబల్ పరిస్థితులను బట్టి ఇతర దేశాలలో కూడా సంభవించవచ్చు. మార్పు కాలానికి సహజం. బంగ్లాదేశ్ భవిష్యత్తు ఏవిధంగా ఉంటుందో, వేచి చూడక తప్పదు. •

# ఒలింపిక్స్‌లో భారత్‌కు నిరాశే!

ఒలింపిక్స్ క్రీడల్లో భారత సత్తా చాటిచెపుతారనుకున్న మన క్రీడాకారులను దురదృష్టం వెంటాడింది. అనుకోని పరిస్థితులు, రెజ్లింగ్‌లో ఎదుర్కొన్న అనుభవాలు వెరసి మన క్రీడాకారుల్లో క్రీడోత్సాహాన్ని దెబ్బతీసాయని చెప్పాలి. మొదటిపది స్థానాల్లో అయినా నిలుస్తుందని భావించిన భారత్ క్రీడాభిమానులకు తీవ్ర నిరాశే ఎదురయింది. ఏకంగా 71వ స్థానానికి భారత్ పరిమితం అయింది. మొదటి ఐదు స్థానాల్లో అయితే అమెరికా, చైనా, జపాన్, గ్రేట్‌బ్రిటన్, ఫ్రాన్స్‌లే నిలిచాయి. వాస్తవానికి ఫ్రాన్స్‌లో జరిగిన ఈ ఒలింపిక్స్ క్రీడల్లో నిబంధనల చట్రంలో మన క్రీడాకారులు కూరుకుపోయారన్నది అంగీకరించాల్సిందే. కొందరు నిబంధనలు అతిక్రమించారనో, బరువు ఎక్కువ ఉన్నారనో ఇలా అనర్హత వేటుకు గురై తీవ్ర నిరుత్సాహానికి గురయ్యారనే చెప్పాలి. చావుతప్పి కన్ను లొట్టబోయి అన్నట్లు ఆరు పతకాలతోనే తృప్తిపడాల్సి వచ్చింది. టోక్యో ఒలింపిక్స్‌లో స్వర్ణపతకంతో భారత ప్రతిష్టను దశదిశలా వ్యాపించిన క్రీడాకారుడు నీరజ్‌చోప్రా. మన దేశమే కాకుండా ప్రపంచదేశాలు కూడా అతని క్రీడా పటిమకు నోరెళ్లబెట్టాయి. అలాంటిది ఈసారి ఒలింపిక్స్‌లో కేవలం రజతపతకానికే పరిమితంకావాల్సి వచ్చింది. ఫైనల్‌స్థాయికి చేరుకునే దశలో ఇక కుస్తీలో భారత్‌కు స్వర్ణం ఖాయం అని అందరూ భావించారు. ఆ దశలో కేవలం 100 గ్రాములు బరువు ఎక్కువ ఉన్నారంటూ అనర్హత వేటు వేయడంతో స్వర్ణం సాధిస్తామన్న కోటి ఆశలతో ఉన్న ఈ క్రీడాకారిణి మనోధైర్యం పూర్తిగా దెబ్బతిన్నది. ఏకంగా క్రీడలకే గుడ్‌బై చెపుతున్నానంటూ మాటలకందని మనోవేదనతో వెల్లడించింది. దేశం మొత్తం ఆమెవైపు నిలిచింది. భారతప్రభుత్వం కూడా ప్రత్యేక న్యాయకోవిదుడిని నియమించి ఆమె తరపున చేయాల్సినంతా చేసింది. అయినా కూడా పతకం ఆమెను వరించలేదు. క్రీడలు ముగిసాయి. పతక విజేతలు తమతమ దేశాలకు పెట్టేబేడా సర్దుకుని వెళ్లిపోతున్నారు. ఈతరుణంలో కూడా మూడురోజుల తర్వాత వెల్లడిస్తామని క్రీడా ట్రిబ్యునల్ స్పష్టంచేయడం అందరినీ నివ్వెరపోయేలా చేసింది. ఇక పతకాల పరంగాచూస్తే భారత్‌కు హాకీలో కాంస్యం, అథ్లెటిక్స్ అంటే జావెలిన్‌త్రోలో రజతపతకం. ఇక షూటింగ్‌లో అయితే మూడుపతకాలు కూడా కాంస్య పతకాలే లభించాయి. కుస్తీపోటీల్లో చివరివరకూ పోరాడినా మనకు కాంస్యంతోనే సరిపెట్టుకోవాల్సి వచ్చింది. గత ఒలింపిక్స్‌లో ఉగ్రరూతలూగించిన క్రీడాకారులను ఈసారి క్రీడల్లో నిరాశా నిస్పృహలు వెంటాడాయి. టోక్యోలో జరిగిన ఒలింపిక్స్ క్రీడల్లో అయితే లవ్లీనా బోర్గోహైన్ కాంస్యం సాధించింది. మీరాబాయి చాను రజతపతకం సాధించి పతకాలను బోణీ చేసింది. అలాగే బ్యాడ్మింటన్‌లో కూడా పివి సింధు కాంస్యపతకం సాధించింది. రెజ్లింగ్‌లో రవికుమార్ దహియా, భారత హాకీటీమ్ కాంస్యపతకాలు సాధించి భారతప్రతిష్టను ఇనుమడింపచేసారు. నీరజ్‌చోప్రా బెల్లంవీరుడిగా పసిడిపతకం ఒడిసిపట్టుకున్నాడు. భజరంగ్‌పూనియా అయితే ఒలింపిక్స్‌లో ఆరో పతకంచేతపట్టుకున్నాడు. గతంకంటే మెరుగుపడి పతకాలు మరిన్నిసాధిస్తారని భావించిన క్రీడాభిమానులకు మన క్రీడాకారులు ఝలక్ ఇచ్చారు. కేవలం ఆరే ఆరు పతకాలతో వెనుదిరగాల్సి వచ్చింది. బ్యాడ్మింటన్‌లోమనకు పతకం ఖాయం అనుకున్న తరుణంలో పివి సింధుకూడా క్రీడా ప్రపంచాన్ని నిరాశపరిచింది. మొత్తంగాచూస్తే భారత్‌లోజరిగిన కొన్ని సంఘటనలు కూడా మనం మరిచిపోకూడదు. ఇవన్నీ పక్కనపెడితే ఫ్రాన్స్ ఒలింపిక్స్‌లో వినేశ్ ఫొగట్‌పై పడిన వేటు అన్నివర్గాలకు ఆందోళన కలిగించింది. ఫైనల్స్‌కు చేరి పసిడిపతకం వచ్చేస్తుందని ఫొగట్ తోపాటు రెజ్లింగ్ అభిమానులు అందరూ కూడాగట్టినమ్మకంతో ఉన్నారు. ఫైనల్స్‌కు ముందు శరీరకొలతలు, బరువు, ఇతర కొలమానాలన్నింటినీ తీసుకోవడం అనేది ఒలింపిక్స్ నిబంధనల్లో సాధారణమే. అంతకుముందురోజు వరకూ నిద్రాహారాలు మాని బరువు తగ్గిన ఫొగట్ తీరా కొలతలు తీసుకునే సమయంలో 100 గ్రాములు ఎక్కువ ఉందని పక్కన పెట్టేసారు. రియో ఒలింపిక్స్‌లో గాయంతో పోటీలనుంచే వైదొలిగిన ఫొగట్ టోక్యో ఒలింపిక్స్‌లో మాత్రం ఆస్థాయికి తగినట్లు రాణించలేకపోయింది. అందుకు ఆమె శారీరక పరిస్థితులే కారణం. కానీ ప్యారిస్ ఒలింపిక్స్‌లో అర్హత సాధించేందుకు ముందు రోడ్డెక్కాల్సి వచ్చింది. ఆ తర్వాత న్యాయస్థానం ఆశ్రయించి పెద్ద పోరాటమే చేసింది. ఇవన్నీ కూడా ఆమె మానసికస్థితిపై ప్రభావం చూపించాయని క్రీడా నిపుణులవాదన. మొక్కవోని దీక్షతో మోకాలికి శస్త్రచికిత్సను కూడా చేయించుకున్నప్పటికీ తగ్గని క్రీడాస్ఫూర్తితో 50 కిలోల విభాగంలో పోటీకి అర్హత సాధించి అహరహం శ్రమించింది. చివరకు ఫైనల్స్‌కు చేరుతున్న తరుణంలోనే ఆమె పగలు రాత్రి పడిన కష్టం ఆవిరైపోయింది. 53 కిలోల విభాగంలో కష్టమని భావించి పగలు రాత్రికష్టపడి నిరంతర వ్యాయామంతో బరువు తగ్గి 50 కిలోలకు అర్హత సాధించింది. జపాన్, ఉక్రెయిన్, క్యూబా బాక్సర్లను చిత్తుచేసి ఫైనల్‌లోకి ప్రవేశించింది. రెజ్లింగ్ రింగ్‌లోకి వెళ్లే ముందే ఎక్కువ బరువు రూపంలో ఆమెను దురదృష్టం వెంటాడింది. గంపెడాశలతో పారిస్‌కు వెళ్లిన వినేశ్‌చివరకు అంతులేని నిరాశతో వెనుదిరిగింది. ఇప్పుడు మూడురోజుల తర్వాతకాంస్యం నీదేనని పారిస్ ఒలింపిక్స్ క్రీడాట్రిబ్యునల్ చెప్పినావినేశ్‌కు తీసుకునేందుకు మనస్కరించదనే చెప్పుకోవచ్చు. మొత్తంగా చూస్తే ఈసారి ఒలింపిక్స్‌లో మనక్రీడాకారులు రాణించలేకపోవడానికి కారణం వారిప్రతిభ ఒక్కటేకాదని చెప్పాలి. వారిని వెంటాడిన పరిస్థితులు, మానసిక నైరాశ్యంకూడా కొంత తోడయిందని నిస్సందేహంగా చెప్పుకోవచ్చు.

ఉపన్యాసకుడైనా, రచయిత అయినా తనభావాల్ని సంక్షిప్తీకరించడం నేర్చుకోగలిగేంతవరకూ విజయం సాధించలేడు.



ఎమర్సన్

ఐకమత్యం ద్వారా చిన్నచిన్న రాజ్యాలు అభివృద్ధి చెందుతాయి. కానీ విభేదాలు జనిస్తే పెద్దపెద్ద దేశాలే సర్వనాశనం అవుతాయి.



సాలస్ట్

# ‘తల్లికి వందనం’ ప్రభుత్వ బడులకే ఇవ్వాలి

వాసిలి సురేష్

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రభుత్వపాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య ప్రతీ సంవత్సరం తగ్గిపోతున్నది. గత ప్రభుత్వం ఉపాధ్యాయ పోస్టులు భర్తీచేయకుండా ఉన్న ఉపాధ్యాయులనే రేషనలైజేషన్ పేరుతో సర్దుబాటు చేసింది. దీంతో ఉపాధ్యాయులపై విపరీతమైన పనిఒత్తిడి ఏర్పడింది. ప్రైమరీ స్కూళ్లలోని 3,4,5 తరగతులను విలీనం పేరుతో సమీపంలోని ఉన్నత పాఠశాలలో కలపడం వల్ల ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల సంఖ్య తగ్గిపోయింది. ప్రాథమిక పాఠశాలలు దాదాపు 15వేల వరకు పిల్లలు లేక ఏకోపాధ్యాయ పాఠశాలలుగా మారాయి. దీంతో గత ప్రభుత్వం ప్రాథమిక విద్యను నిర్వీర్యం చేసింది. విద్యార్థులకు ప్రతీ సంవత్సరం ఉచితంగా పుస్తకాలు, షూస్, నోట్‌బుక్స్, సాక్స్, బెల్ట్స్, బ్యాగులు ఇచ్చినప్పటికీ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరగడం లేదు. స్కూళ్లలో చదివే పిల్లలున్న తల్లులకు అమ్మఒడి పేరుతో నగదు బదిలీ చేస్తే ఆ డబ్బులను తల్లిదండ్రులు ప్రైవేట్ స్కూళ్లల్లో ఫీజులుగా చెల్లించారు. దీంతో ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పిల్లలు కూడా ప్రైవేట్ స్కూళ్ల వైపు తరలిపోయారు. పరోక్షంగా అమ్మఒడి పథకం ప్రభుత్వ పాఠశాలలను నిర్వీర్యం చేసింది. గత ప్రభుత్వం తీసుకొచ్చిన విలీన ప్రక్రియ కూడా సర్కారు బడికి శాపంగా మారింది. ప్రాథమిక పాఠశాలల్లోని 3,4,5 తరగతులను సమీపంలోని ఉన్నత పాఠశాలల్లో కలిపారు. దీనివల్ల ప్రాథమిక పాఠశాలల్లో 1,2 తరగతుల విద్యార్థులు 20 మందిలోపే ఉంటున్నారు. దీంతో ఒక్క ఉపాధ్యాయులే ఈ పాఠశాలల్లో ఉంటున్నారు. ఫలితంగా పిల్లలను ప్రభుత్వ బడికి పంపడానికి తల్లిదండ్రులు ఆసక్తి చూపడం లేదు. గత మూడేళ్లకాలంలో ప్రభుత్వం బడికి వెళ్లే విద్యార్థులు దాదాపు పది లక్షల మంది తగ్గిపోయారు. 2021-22 విద్యాసంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలల్లో 45,60,041 మంది చదివారు. 2022-23 నాటికి 39,96,0645 పడిపోయింది. 2023-24 విద్యా సంవత్సరంలో మరింత తగ్గి 38లక్షలకు పడిపోయింది. ప్రస్తుతం విద్యాసంవత్సరం ప్రభుత్వ బడుల్లో 35.20లక్షల మంది విద్యార్థులే ఉన్నారు. ఇలా ప్రతిసంవత్సరం సుమారు నాలుగు లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల నుంచి దూరమవుతున్నారు. స్కూళ్ల మెర్జింగ్ వల్ల ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు చేరడం లేదని గతంలో ఉపాధ్యాయ సంఘాలు ప్రభుత్వానికి మొరపెట్టుకున్నా ఫలితం కనిపించలేదు. కానీ ప్రస్తుత విద్యాశాఖ మంత్రి లోకేష్ ఎన్నికల ప్రచారం సందర్భంలో స్కూళ్ల మెర్జింగ్ జీఓ 117ను రద్దు చేసి ప్రతి ప్రాథమిక పాఠశాలల్లో ఒకటి నుంచి ఐదు తరగతులను ఉండేలా చూస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా ప్రస్తుతం ప్రభుత్వం ఇస్తామంటున్న తల్లికి వందనం ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు మాత్రమే అమలయ్యేలా చూడాలి. తద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెరిగే అవకాశం ఉంటుంది. ఉపాధ్యాయులు పోస్టులుకూడా పెరిగేందుకు దోహదం చేస్తుంది. ఇటీవల ప్రభుత్వం జూన్ నెలలో విద్యాప్రవేశం పేరుతో ప్రతీ ప్రభుత్వ పాఠశాలల నుంచి డేటా సేకరించింది. ఇందులో గత ఐదు సంవత్సరాలుగా రాష్ట్రంలోని ప్రతీ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదుతగ్గడానికి కారణాలు, ప్రభుత్వం, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు తీసుకోవాల్సిన చర్యలపై విశ్లేషణ చేసి దీక్షా యాప్‌లో నమోదుచేశారు. ఇందులో స్కూల్ ప్రధానోపాధ్యాయులు, పంచాయతీ సెక్రటరీ, ఎడ్యుకేషన్ వెల్ఫేర్ అసిస్టెంట్, తల్లిదండ్రులు కమిటీ సభ్యులుంటారు. అయితే పేరుకే కమిటీలు ఏర్పాటు చేయడం వల్ల కలిగే ప్రయోజనాలు కలుగవు. ప్రభుత్వం దృఢ సంకల్పంతో స్కూళ్లల్లో నమోదు పెంచడానికి కృషి చేయాలి. రాష్ట్ర స్థాయిలో ఉపాధ్యాయ సంఘాలతో ప్రభుత్వం చర్చించి వాటికి తగిన కార్యాచరణ ప్రణాళిక, చర్యలు చేపట్టాల్సి ఉంటుంది. తల్లికి వందనం పథకాన్ని ప్రభుత్వపాఠశాలలలో చదివేవారికీ మాత్రమేఅమలు పరచాలి. నెలవారిప్రైవేట్ పాఠశాల ఫీజులు కట్టడానికి సిద్ధపడి ప్రైవేట్ పాఠశాలల్లో చేర్పించినవారికి ప్రభుత్వ ప్రోత్సాహం ఇవ్వడం అనేది ఓట్ల రాజకీయం మాత్రమే అవుతుంది. తల్లికి వందనం అదికూడా ఒకసారి ఇవ్వకుండా ప్రభుత్వ పాఠశాలల్లో నెలవారీ విద్యార్థుల హాజరు ఆధారంగా వారి ఖాతాలకు జమ అయ్యే విధానంలో అమలు చేయాలి. •

# ప్రజావాక్కు



## సమయం వృథా చేయకండి

సమయం ఎంతో అమూల్యమైనది. టైంవిలువ తెలిసిన వాళ్లు శ్రమ, పట్టుదలతో సద్వినియోగం చేసుకొని, ఉన్నత స్థానానికి చేరుకొని ఇతరులకు ఆదర్శనీయులవుతారు. అందుకే నిపుణులు కాలాన్ని వృథా చేయకండి, గడిచిన కాలం తిరిగిరాదు, ఏదో ఒకటి చేస్తూ ఉండండి అని అంటుంటారు. గతాన్ని తలుచుకోని వారుండరు. ఆ తీపిజ్ఞాపకాలతో ఆనందానికి లోనవుతుంటారు. జీవితమంటే సుఖదుఃఖాల సంగమం. అపజయానికి కుంగిపోకుండా విజయానికి తొలిమెట్టుగా భావించాలి. వ్యసనాలను పాతిపెట్టాలి. కృషిని ఎక్కువపెట్టాలి. క్రమశిక్షణకు అలవాటు పడిన వారికి లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్‌గా ఉంటుంది.

-ఆర్.వెంకటేష్ చరన్, బెంగళూరు

## తల్లిదండ్రులే మానసిక నిపుణులవ్వాలి

నేటి సమాజంలో తల్లిదండ్రులు కేవలం పిల్లల సంరక్షకులుగా మాత్రమే కాకుండా, వారి మానసిక నిపుణులుగా కూడా మారవలసిన అవసరంఉంది. పిల్లల శారీరక, మానసిక, ఆరోగ్యంపట్ల ప్రత్యేకశ్రద్ధ చూపడంతల్లిదండ్రుల ప్రధాన బాధ్యత. సమాజంలో వచ్చిన మార్పుల నేపథ్యంలో పిల్లల ప్రవర్తన, భావోద్వేగాలు, ఆలోచనా విధానం సరిగ్గా అర్థం చేసుకోవడం చాలా ముఖ్యం. తల్లిదండ్రులు తమ పిల్లల ఆహారపుఅలవాట్లు, ప్రవర్తన, డబ్బులవినియోగం, ఆరోగ్యం, స్నేహితులు, ఇంటర్నెట్ వాడకం వంటి అంశాలను జాగ్రత్తగా గమనించాలి. ధూమపానం, మద్యపానం లేదా ఇతర మత్తుపదార్థాల వినియోగంవల్ల నోటిలో తారసపడే మార్పులను, తల్లిదండ్రులు సకాలంలో గుర్తిస్తే, పిల్లల జీవనశైలిలోని చెడు అలవాట్లను గుర్తించాలి.

-బడగల సురేష్, శ్రీకాకుళం జిల్లా

## భవిష్యత్ ఒలింపిక్స్‌పై దృష్టిపెట్టాలి

అంతర్జాతీయ స్థాయిలో జరిగే ఒలింపిక్స్‌లలో మనదేశం ఆశించిన విధంగా పతకాలు సాధించలేకపోయింది. దేశంలో క్రీడా రంగంలో ప్రతిభ కలిగిన వారు చాలా మంది ఉన్నారు. వారికి ఆదాయ రాష్ట్రప్రభుత్వాలు, కేంద్ర ప్రభుత్వం గుర్తించి ప్రోత్సహించి వారికి సరైన సౌకర్యాలు కల్పిస్తే భవిష్యత్తులో మరిన్ని పతకాలు సాధించే అవకాశం ఉంటుంది. ఇకనైనా క్రీడలలో నైపుణ్యం ఉన్న వారిని ప్రోత్సహించాలి. ఇది ప్రభుత్వాల బాధ్యత.

-మిద్దె సురేష్, నాగర్ కర్నూల్ జిల్లా

## విద్యార్థుల బాధ్యత ఉపాధ్యాయులదే

ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని పనులు ఒకే టీచర్ చేయాలి. అందరికీ ఒకే టీచర్ చెప్పాలి. విద్యార్థినీ విద్యార్థులను క్లాసిఫికేషన్ చేయడానికి ప్రతిభగలవారు ప్రతిభాహీనులుగావిభజించి చూడడానికి ప్రభుత్వ పాఠశాలలో అవకాశం ఉండదు. ఒక డాక్టర్ తప్పు చేస్తే ఒక ప్రాణం పోతుంది. ఒక ఇంజినీర్ తప్పు చేస్తే కొన్ని కట్టడాలు కూలిపోతాయి. ఒక టీచర్ తప్పు చేస్తే కొన్ని తరాలు నాశనం అవుతాయి. డాక్టర్లు, ఇంజినీర్లు, టీచర్లు ప్రతిభగలవాలై ఉండాలి. ప్రతిభగల టీచర్లే ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తారు. అయినా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థినీ విద్యార్థులనుచదివించడానికి తల్లిదండ్రులు ఇష్టపడటంలేదు. పిల్లల ఆలనాపాలనాపాఠశాలల్లో ఉపాధ్యాయునీ ఉపాధ్యాయులేదే.

-వీరగంట భాస్కర్‌రావు, బొబ్బిలి

## స్థిర ఆదాయ దేశంగా మారాలి

ఇటీవల విడుదలైన ఒక ప్రఖ్యాత రిపోర్టులో భారత్ మధ్యాదాయా దేశం హోదానుండి అల్పాదాయా దేశం వైపుగా ప్రయాణించేస్తుంది అనే ప్రమాదఘంటిక భారత ఆర్థికవృద్ధి ప్రయాణంలో ఒక గట్టిహెచ్చరిక. అసంఘటిత రంగ కార్మికుల నిజాదాయాలు పెరగకపోవడం, అసంఘటిత రంగంపైన దృష్టిపెట్టకపోవడం, దానికి అనుగుణంగా విధానాల రూపకల్పన జరగకపోవడం మూడు గ్రామీణ ఆర్థికాన్ని నిలబెట్టే ప్రత్యేక ప్రణాళిక లేకపోవడం ఒక కారణంగా కూడా తోస్తోంది. ప్రభుత్వం ఇటీవల బడ్జెట్‌లో ప్రతిపాదించిన ప్రధానమంత్రి ప్యాకేజీ పథకంలో కూడా స్పష్టత లోపించింది. గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతంచేయాలి. చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు ప్రోత్సాహకాలే ఇవ్వడం ఉపాధి హామీని మరింత బలోపేతం చేయడం ద్వారా నిజ ఆదాయం పెంచడం సాధ్యం.

-భారత అవినాష్, జనగామ

## మెరుగైన సౌకర్యాలు కల్పించాలి

భారత రైల్వేశాఖలో దక్షిణ మధ్యరైల్వే అన్నివిషయాల్లో ఎంతో సమర్థవంతంగా పనిచేసేది. ప్రత్యేకంగా సికింద్రాబాద్ నుండి బయలుదేరే ఏసి భోగిల్లోని లావేటరీలో నీరు వచ్చే పుష్‌బటన్‌లు, కింది వాషర్లు కూడా ఏమాత్రం నీరు రాకుండా ఉండే పరిస్థితి అతిబాధాకరం. ఇప్పటికే ప్రజలు మూడవ ఎసినీ తప్పని పరిస్థితుల్లో తీస్తున్నారు. క్లీన్ ట్రెయిన్ స్టేషన్ అనే నినాదం రాబడి వచ్చే రైల్లో కనీసం నీరు లేని బోగీలను సిద్ధం చేయకుండా తనిఖీ చేయడం అన్ని స్థాయిలను చేపట్టాలి.

-బొల్లోజు మేఘనాథం, విశాఖపట్నం

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# అవయవదానంతో అమరజీవులవుదాం



ఐ.ప్రసాద రావు

మానవాళి అంతా అవయవ దానానికి ముందుకువస్తే, మానవులు మరణాన్ని జయించినట్లే అన్న శ్రీశ్రీ వాస్తవ రూపం ధరిస్తే, యేటా మన దేశంలో ఐదు లక్షల అవయవాల లోపాలతో మరణించే వారిని సజీవంగా నిలపగలం. మనదేశంలో రెండు లక్షల 20వేల మంది మూత్ర పిండాలు, కాలేయం పాడై, గుండె సమస్యలతో 50వేలు, ఊపిరితిత్తుల సమస్యలతో 20వేలు, కళ్లు, ఇతర అవయవాలు సక్రమంగా పనిచేయక, పాడై సుమారు ప్రతీ సంవత్సరం ఐదు లక్షల మంది అకాల మరణం పొందుట బాధాకరం. ఇటువంటి వారికి సహాయం చేయడానికి, అవయవాల దానం చేయుటకు వీలుకల్పిస్తూ 1994లో మరి కొన్ని మార్పులతో 2011లో ప్రభుత్వాలు చట్టాలు చేశారు. అవగాహన కలిగి, అందరూ అవయవాల దానానికి ముందుకు రావాలనే ప్రపంచవ్యాప్తంగా ఈ అవయవ దానం దినోత్సవం జరుపుకుంటారు. 1954లో తన సోదరుడికి ‘మూత్ర పిండం’ ఇచ్చుట ద్వారా ‘రోనాల్డ్ లీ హెరిక్’ ప్రపంచంలో మొట్టమొదటి అవయవదానం చేసిన వ్యక్తిగా చరిత్ర పుటల్లో నిలిచాడు. 79 సంవత్సరాల వయస్సువచ్చేవరకు జీవించి, ఇటీవలే మరణించాడు. ఈయనకు ఆపరేషన్ చేసిన వైద్యుడు ‘జోసెఫ్ ముర్రే’. 1990లో నోబెల్ బహుమతి అందుకున్నారు. 107 సంవత్సరాల వయసులో ‘కార్నియా’ దానం చేయడం ద్వారా ఆదర్శంగా నిలిచిన స్కాట్లాండ్ మహిళ ఎల్లప్పుడూ చరిత్రలో నిలిచిపోతుంది. అర్జెంటీనా దేశంలో 18 సంవత్సరాలు నిండిన వారు అవయవదానం చేయవచ్చు అని చట్టంచేశారు. ఎక్కువగా స్పెయిన్, ఆస్ట్రేలియా, బెల్జియం దేశాల్లో అవయవదానం చేసేవారు ఉన్నారు. అయితే ప్రతీ పది లక్షల మందిలో 46.91 శాతంతో ‘స్పెయిన్’ దేశం అవయవాల దానంతో మొదటిస్థానంలో ఉండుట ఆదర్శనీయం. అమెరికా 36.88 శాతం క్రొయేషియా 34.63 శాతం, పోర్చుగల్ 33.8 శాతం, ఫ్రాన్స్ 33.25 శాతం మంది ప్రతీ మిలియన్ జనాభాలో అవయవదానం చేయడానికి ముందుకు వచ్చుట ఆహ్వానించదగ్గ పరిణామం. మన ఉపనిషత్తుల ప్రకారం ‘పరోపకారం ఇదం శరీరం’ అనేవాక్యం ఉన్నది. దీనిని పాటించాలి. మాటలకే పరిమితం అవుతూ, క్రియారూపంలో దూరంగా ఉండటం జరుగుతుంది. అందుచేతనే భారతదేశంలో అవయవాల దానం చేసేవారు ప్రతీ ఒక మిలియన్ జనాభాలో కేవలం 0.86 శాతంగా ఉండుట అత్యంత శోచనీయం. కనీసం ఒక శాతంగా మనదేశంలో దాతలు ముందుకువస్తే, ప్రస్తుతం ఉన్న మరణాలను తగ్గించవచ్చు అని వైద్యులు తెలుపు



తున్నారు. ప్రతీ సంవత్సరం మూత్రపిండాలు మార్పిడి ఐదువేల మందికి, వెయ్యి మందికి లివర్, 50పైబడి గుండె మార్పిడి చేస్తూ ప్రాణాలు కాపాడుతున్నారు. దేశంలో తమిళనాడు మొదటిస్థానంలో తెలంగాణ రాష్ట్రం అవయవదానంలో తదుపరి స్థానంలో నిలుచుట ఆనందదాయకం. అవయవ దానం ఒక సామాజిక ఉద్యమంగా మొదలవ్వాలి. ప్రభుత్వాలు, స్వచ్ఛంద సంస్థలు, మతసంస్థలు కూడా ప్రజలను చైతన్యవంతులను చేసి, అవయవదానంపై అవగాహన పెంచాలి. ఒక వ్యక్తి తన అవయవాలు దానం చేయడం ద్వారా ఎనిమిది మందిని బతికించగలడు అనేసత్యాన్ని తెలియచేయాలి. ముఖ్యంగా బ్రెయిన్‌డెడ్ వారి కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించుట ద్వారా ఎక్కువ ప్రయోజనాలు సమకూరుతాయి. యేటా మనదేశం రోడ్డు ప్రమాదాలతో 1,50,000 ఒక లక్షా యాభైవేల మంది మరణిస్తున్నారు. ఇటువంటి వారి నుండి కూడా వారి కుటుంబ సభ్యుల అనుమతితో అవయవాలు సేకరించి, అవసరతతో ఉన్న వారికి అమర్చి ప్రాణాలు కాపాడేందుకు పలు చర్యలు చేపట్టాలి. ఈ అవయవదానం రెండు రకాలుగా ఉంటుంది. లైవ్ డొనేషన్' బతికి ఉండగా తనలోని ఒక కిడ్నీ, లివర్ భాగం వంటివి వైద్యుల పర్యవేక్షణలో ఇచ్చుట. కేడెవర్ డొనేషన్ అనగా బ్రెయిన్ డెడ్ కేసుల్లో కుటుంబ సభ్యుల అంగీకారంతో తీసుకొనేవి. ఇవి అవయవదానాలన్నీ చట్ట ప్రకారంగా, వ్యక్తులు, కుటుంబ సభ్యులు అంగీకారంతోనే జరగాలి. తీవ్రంగా గుండె, కిడ్నీ, లివర్, హెచ్ఐవి, డయాబెటిస్, క్యాన్సర్ తదితర సమస్యలు ఉన్నవారు అవయవదానం చేయరాదు. వైద్యుల సూచనలు మేరకు జరగాలి. అదే సమయంలో ప్రలోభాలకు, మోసాలకు గురికాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి. అక్రమార్కుల పట్ల మరింత జాగ్రత్తగా ఉండాలి. మనదేశంలో ప్రతీరోజూ వివిధ అవయవాల సమస్యలతో 300 మంది ప్రాణాలు కోల్పోతున్నారు. సంవత్సరానికి 9.5 లక్షల మంది మరణిస్తున్నారు అని గణాంకాలు చెబుతున్నాయి. ఈ మరణాలు అరికట్టేందుకు కేవలం ఒక లక్ష మంది డొనర్స్‌గా ముందుకు వస్తే ఎన్నో లక్షల మంది ప్రాణాలను నిలపవచ్చు. పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి జ్యోతిబసు తన మరణాంతరం శరీరాన్ని మెడికల్ కాలేజీకి అప్పచెప్పే విధంగా చేశారు. ఈ 2024 సంవత్సరం ‘డోన్ట్ లీవ్ యువర్ లవ్డ్ వన్స్ ఇన్ డవుట్’ అనే థీమ్‌తో జరుపుతున్నారు. కావున ఈ ఆధునిక కాలంలో విద్య ద్వారా అవగాహన పెంచుకుని, శాస్త్రీయంగా ఆలోచన చేసి, ఎంతో మంది ప్రాణాలు నిలబెట్టడంలో ఆరోగ్యవంతులుగా ఉన్న మనలో కొందరు దానం చేస్తే మరణించినసూ, సజీవంగా అమరత్వం కలిగి ఉంటామని తెలియచేయటమే ఈ దినోత్సవం ప్రాధాన్యత. సమీపంలో ఉన్న అవయవదాన కేంద్రాలు, వైద్యులను సంప్రదించి అవసరతలో ఉన్నవారికి పునర్జన్మ ప్రసాదిద్దాం. •

## పత్తి పసుపు పంటలను పర్యవేక్షించిన వ్యవసాయ శాస్త్రవేత్తలు

**వత్సవాయి ఆగస్టు 12 (ప్రభాతవార్త):** డాక్టర్ కే.ఎల్.రావు కృషి విజ్ఞాన కేంద్రం గరికపాడు శాస్త్రవేత్తలు వత్సవాయి మండలంలోని అల్లూరుపాడు మరియు వేమవరం గ్రామాలలో పత్తి, పత్తి, పసుపు, నాట్లు వేస్తున్న మిరప పంటలను పర్యవేక్షించారు. పసుపు పంటలో పోషకాల యాజమాన్యం, తెగుళ్ల నివారణ చర్యల గురించి రైతులకు వివరించారు. ఆరుద్ర మిరపరకం నాట్లు వేసే విధానాన్ని పర్యవేక్షించి రైతులు కృషి విజ్ఞాన కేంద్రాన్ని సంప్రదించి సలహాలను ఎప్పటికప్పుడు తీసుకోవాలసినదిగా కోరారు. పత్తి పంటలో ఎందు తెగులును గుర్తించారు.నివారణ కొరకు ట్రైకోడెర్మా విరిడే రెండు కేజీలను 100 కిలోల పశువుల ఎరువుతో కలిపి భూమిపై చల్లాలని సూచించారు. బేసిమొదల కార్బెండజిమ్ మాంకోజెబ్ మిశ్రమ శిలీంద్ర సంహారిణి నీ రెండు మొక్కల ప్రదేశంలో మరియు చుట్టుపక్కల నేల తడిసే విధంగా పిచికారి చేయడం వలన తద్వారా తెగులును వ్యాప్తిని నివారించాలని సూచించారు. అధిక తేమ వలన ఎర్రబడిన పొలాలలకు తగిన సూచనలు తెలియజేశారు. ఈ సందర్భంగా కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రామ్ కో ఆర్డినేటర్ డాక్టర్ ఎస్.కృష్ణం రాజు ,డాక్టర్ కె.లక్ష్మీ కళ, డాక్టర్ ఎన్.రాజశేఖర, సస్య రక్షణ విభాగం శాస్త్రవేత్తలు మరియు రైతులు పాల్గొన్నారు.



## పలువురు పంచాయతీ వార్డు సభ్యులు తెదేపాలో చేరిక

**కంచికచర్ల ఆగస్టు 12, (ప్రభాతవార్త):** కంచికచర్ల పంచాయతీ 12,13,16 వార్డులకు చెందిన పంచాయతీ వార్డు సభ్యులైన ఉప్పు స్వామి, దాసరి పుణ్యవతి, దాసరి రాజా, చెన్నం శెట్టి కుమారిలు సోమవారం టిడిపి మండల పార్టీ అధ్యక్షులు కోగంటి బాబు ఆధ్వర్యంలో సోమవారం టిడిపి పార్టీలోకి చేరారు. టిడిపి మండల పార్టీ అధ్యక్షులు కోగంటి బాబు వీరికి పార్టీ కండువా కప్పి పార్టీలో ఆహ్వానించారు. ఈ సందర్భంగా కోగంటి బాబు మాట్లాడుతూ గత రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి రాష్ట్రంలోని ఉన్న అన్ని పంచాయతీలను అభివృద్ధి చేయాల్సింది పోయి నిధులు కూడా పక్కదారులు పట్టించి ఆ నిధులను దుర్వినియోగం చేసిన నాయకుడు జగన్మోహన్ రెడ్డి అని కోగంటి ఎద్దేవా చేశారు. రాష్ట్రాన్ని సుపరిపాలన అందించేందుకు రాష్ట్ర ముఖ్య మంత్రి గా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి పగ్గాలు చేపట్టడం జరిగిందని అన్నారు. వారి హయాంలో రాష్ట్ర అభివృద్ధితో పాటు ప్రజా సంక్షేమమే ప్రధాన ధ్యేయంగా పనిచేస్తున్నారని అన్నారు. నూతనంగా పార్టీలోకి జాయిన్ అయినా పంచాయతీ వార్డు సభ్యులు పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలని కోగంటివారికి సూచించారు. నూతనంగా జాయిన్ అయిన వార్డు సభ్యులు ఉప్పు స్వామి దాసరి పుణ్యవతి చెన్నం శెట్టి కుమారిలు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు చేస్తున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలను చూసి టిడిపి పార్టీకి చేరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ నన్నపనేని లక్ష్మీనారాయణ గుత్తా రత్నం తాడవనేని లక్ష్మణరావు నన్నపనేని నరసింహారావు నన్నపనేని సాంబశివరావు టౌన్ పార్టీ అధ్యక్షులు వేమా వెంకటరావు టిడిపి మండల పార్టీ ఉపాధ్యక్షులు పంచాయతీ వార్డు మెంబర్ గుత్తా ఓంకార్ పుల్లగూర బాబు దాసరి రాము వేమ కిషోర్ వెల్లంల శ్రీనివాసరావు దమ్మాలపాటి కోటి బాబు నన్నపనేని సీతారామారావు నన్నపనేని బాబు కొండూరు శరత్ నరసింహారావు ఏసోబు జల్లి ఏసోబు జల్లి విల్సన్ పత్తిపాటి కిరణతోట మల్లికార్జునరావు వార్డు సభ్యులు ఒర్సు నరసింహారావు టిడిపి మండల తెలుగు మహిళా అధ్యక్షులు లక్ష్మి నాగలు అరుణ షేక్ జానీ వాసు బత్తి రాంప్రసాద్ శ్యామ విజయవాడ పార్లమెంటరీ ఎస్టీ సెల్ కార్యదర్శి బాణావత్ సుదాకర్ మండల ఎస్టీసెల్ బీ అధ్యక్షులు బాణావత్ సైదులు నంబూరు దుర్గారావు చాప మోహన్ ప్రతీప్ షేక్‌మస్తాన్ మున్ని పఠాన్ బాజికాన్ చింతల చంద్రకళ ఓర్సు రాజేష్ బాణావత్ సురేష్ తదితర నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.




## త్రిపురలో ఆయిల్‌పామ్ ప్రాసెసింగ్ మిల్లింగ్ ఏర్పాటు

**విజయవాడ, ఆగస్టు 12, ప్రభాత'వార్త' :** త్రిపురలో ఆయిల్‌పామ్ మిల్లింగ్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు గోద్రేజ్ ఆగ్రోవెట్ లిమిటెడ్ ప్రతినిథులు ప్రకటించారు. ప్రస్తుతం సంవత్సరానికి మూడు లక్షల సామర్థ్యంతో నిర్వహిస్తున్న నర్సరీని 5 లక్షల సామర్థ్యంకు పెంచుతామని, వీటితోపాటు ఆయిల్‌పామ్ కోసం ఆయిల్‌పామ్ రైతులకు సమగ్ర సహాయాన్ని అందించే వన్‌స్టాప్ సొల్యూషన్ సెంటర్, సమాధాన్ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. ఈ ప్రారంభోత్సవంలో త్రిపుర రాష్ట్ర వ్యవసాయ మంత్రి రతన్‌లాల్, మలేషియాలోని ఎస్‌డి గుత్రీ ప్లాంటేషన్స్, రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ హెడ్ డా హరికృష్ణ కులవీరసింగం పాల్గొన్నారన్నారు.

## శాంసంగ్ సాల్వ్‌ఫర్ టుమారో విజేత

**విజయవాడ, ఆగస్టు 12, ప్రభాతవార్త :** ఒలింపిక్ పారాలింపిక్ గేమ్స్ అభిమానులతో సహా ప్రజల కోసం ఒక కొత్త డిజిటల్ కమ్యూనిటీని ప్రారంభించడానికి ప్రోత్సహించడానికి ప్రపంచ వ్యాప్త ఒలింపిక్ పారాలింపిక్ స్మార్ట్‌ఫోన్ భాగస్వామి అయిన శాంసంగ్ ఎలక్ట్రానిక్స్ పారిస్‌లో అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీతో కలిసి టుగెదర్ ఫర్ టుమారో ఎనేబ్లింగ్ పీపుల్ అనే కార్యక్రమంలో శాంసంగ్ సాల్వ్‌ఫర్ టుమారో అనేది యువతకు వినూత్నమైన పరిష్కారాల ద్వారా సానుకూల మార్పును ప్రభావితం చేస్తుందని భారతదేశానికి గ్లోబల్ అంబాసిడర్‌గా ప్రాతినిధ్యం వహించిన టీమ్ స్పుత్నిక్ బ్రెయిన్‌కు చెందిన శంకర్ శ్రీనివాసన్ అన్నారు.

## మార్కెట్లోకి ఎబ్లూ శ్రేణి ఎలక్ట్రిక్ వాహనాలు

**అమరావతి, ఆగస్టు 12, ప్రభాత'వార్త' :** భారతదేశపు మొదటి ఫ్యామిలీ ఇ స్కూటర్ ఎబ్లు ఫియో ఎక్స్ కొత్త వేరియంట్‌ను మార్కెట్లోకి ప్రవేశపెడుతున్నామని గోదావరి ఎలక్ట్రిక్ మోటార్స్ సిఇఒ హైదార్‌ఖాన్ ప్రకటించారు. భారతదేశంలోని ఈవి ద్విచక్రవాహన విభాగంలో కంపెనీకి ఇది రెండవ వుత్పాదన అన్నారు. 2024 భారత్ గ్లోబల్ మొబిలిటి ఎక్స్‌పోలో ఆవిష్కరించామన్నారు. 28 లీటర్ల స్టోరేజ్, 2.36 డబ్ల్యు బ్యాటరీ, 110 కిమి పరిధితో అందిస్తున్నామన్నారు.

## విద్యాశాఖ అధికారికి ఫ్యాప్టో తరుపున మెమోరాండం సమర్పన

నందిగామ ఆగస్టు 12 ,ప్రభాతవార్త: ఫ్యాప్టో రాష్ట్ర సంఘం పిలుపుమేరకు అసంబద్ధమైన వర్క్ అడ్జస్ట్మెంట్ లో ఉపాధ్యాయులకు జరుగుతున్న అన్యాయనం పై రాష్ట్ర వ్యాప్తంగా నిరసన కార్యక్రమం ఫ్యాప్టో తరపున నిర్వహించడటం జరిగింది. అందులో బాగంగా నందిగామం మండల విద్యాశఖ అధికారి కి ఫ్యాప్టో తరపున మెమోరాండం సమర్పించడం అయినది ఈ కార్యక్రమంలో ఎం నాగేశ్వరావు ఎం వి ఎస్ ఎన్ బెనర్జీ బి రమణయ్య సిహెచ్ నరసింహారావు ఎలమందయ్య నాగుల మేర శ్రీధర్ కిషోర్ మౌలాలి జిలాని లక్ష్మీనారాయణ రావూఫ్ మొదలగువారు పాల్గొనడం జరిగింది.



## వేదాద్రి కంచల ఎత్తిపోతల పథకానికి వెంటనే మరమ్మతులు చేపట్టి రైతులకు సాగునీటి వసతి కల్పించాలి

**నందిగామ ఆగస్టు 12 ప్రభాతవార్త:** ఈరోజు రైతు సంఘం కౌలు రైతుల సంఘాల ఆధ్వర్యంలో వేదాద్రి కంచల ఎత్తిపోతల పథకాన్ని పరిశీలించడం జరిగింది. అనంతరం నందిగామ ఆర్డీవో కార్యాలయం వద్దధర్నా నిర్వహించి ఆర్డీఓకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కౌలు రైతుల సంఘం జిల్లా కార్యదర్శి పివి ఆంజనేయు లు కౌలు రైతుల సంఘం జిల్లా కార్యదర్శి చనుమూలు సైదులు మాట్లాడుతూ 2004 లో ప్రారంభమైన వేదాద్రి కంచల ఎత్తిపోతల పథకం రాష్ట్రంలోనే రెండవ అతిపెద్ద పంపింగ్ స్కీమ్ అని అన్నారు. ఈ స్క్రీన్ కింద నాలుగు మండలాలు పరిదిలోల 17,866 ఎకరాల సాగు భూమి విస్తీర్ణంలో ఉన్నది. ఈ స్కీము 2018 నుండి మోటర్లు పాడైపోయి పనిచేయడం లేదని అన్నారు. సాగునీటి వసతి లేక రైతులు, కౌలు రైతులు తీవ్రంగా నష్టపోతునానరని అన్నారు. అప్పటి ప్రభుత్వం మరమ్మత్తుల కొరకు ఏడు కోట్లు అంచనా వేయడం జరిగింది.



# విజయవాడ వార్త

## లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ నుండి నీటిని విడుదల చేసిన శ్రీరామ్‌తాతయ్య

వత్సవాయి ఆగస్టు 12, (ప్రభాతవార్త): వత్సవాయి మండలం పోలంపల్లి లిఫ్ట్ స్కీమ్ వద్ద పోలంపల్లి, పెంట్యాల వారిగూడెం ఎత్తిపోతల పథకం ద్వారా జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరామ్ తాతయ్య నీటిని విడుదల చేశారు. ఈ ఎత్తిపోతల పథకం ద్వారా ఆంధ్ర తెలంగాణ రైతులకు సుమారు మూడువేల ఎకరాలకి సాగునీరు అందుతుందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ ప్రభుత్వం సాగునీటి రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని పేర్కొన్నారు. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా ప్రాజెక్టుల్లో జలకళ నెలకొని ఉందని, ప్రతి నీటి బొట్టు నిని వినియోగించుకోవడానికి ప్రభుత్వం తగు ప్రణాళికలను సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. పోలంపల్లి ఆనకట్ట కూడా శాశ్వత పరిష్కారం కనుగొని రైతులకు పూర్తిస్థాయిలో ఉపయోగపడేలా తగు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రాజెక్టులన్నీ నిండటం రైతాంగానికి ఆనందం దాయకం అని దీంతో రైతులు తమ సంతోషం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎత్తిపోతల పథకం చైర్మన్ పెంటెల వెంకటేశ్వరరావు, వత్సవాయి మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు వడ్లమూడి రాంబాబు, సిపిఎం జిల్లా నాయకులు చిరుమామిళ్ల హనుమంతురావు, అధికారులు ఇంకా వివిధ హోదాల్లో ఉన్న నాయకులు రైతులు పాల్గొన్నారు.

## జగ్గయ్యపేట ప్రాంతంలో ఎన్ఎస్‌సి సాగునీటి విడుదల

జగ్గయ్యపేట, ఆగస్టు 12, ప్రభాతవార్త : జగ్గయ్యపేట ప్రాంతంలో ఆయకట్టు భూములకు ఎన్ఎస్‌సి సాగునీటిని స్థానిక ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) విడుదల చేశారు. జగ్గయ్యపేట మండలంలోని గౌరవరం సాగర్ కాల్వవద్ద సోమవారం గంగమ్మకు జలహారతిపట్టి పసుపు-కుంకుమలతో పాటు చీర సారెలను తాతయ్య సమర్పించి గేట్లు ఎత్తారు. గత కొన్ని సంవత్సరాల కాలంగా ఖరీఫ్ సాగుకు నీరు అందక రైతులు అవస్థలు పడ్డారని, నేడు సమస్యలు తొలగిపోయాయని అన్నారు. అలాగే వత్సవాయి మండలంలోని పోలంపల్లి లిఫ్ట్ స్కీమ్ వద్ద పోలంపల్లి పెంట్యాలవారి గూడెం ఎత్తిపోతల పథకం ద్వారా నీరు



పోలంపల్లి ఎత్తిపోతల పథకం నుండి నీటిని విడుదలచేస్తున్న ఎంఎల్ఏ శ్రీరాం తాతయ్య

## శంకరబాబును పరామర్శించిన కొల్లురవీంద్ర

**పెనమలూరు ఆగస్టు 12 ప్రభాతవార్త :** జిల్లా తెలుగుదేశంపార్టీ ఉపాధ్యక్షులు వెలగపూడి శంకరబాబుకు కొద్ది రోజుల క్రితం గుండె సంబంధిత అస్వస్థత ఉండగా సోమవారం ఆయన స్వగృహానికి రాష్ట్ర గనులు భూగర్భగనుల ఎక్సైజ్ శాఖా మంత్రి కొల్లు రవీంద్ర,మాజీ మచిలీపట్నం మంత్రివర్యులు కొనకళ్ళనారాయణ విచ్చేసి మర్యాద పూర్వకంగా కలసి పరామర్శించారు. మేమున్నాం అంటూ ఆయనకు మనోధైర్యాన్ని కలుగజేసారు.కుటుంబానికి ధైర్యం చెప్పారు. పెనమలూరు లో పార్టీకి వెన్నుముఖ వెలగపూడి అని కొనియాడారు.కృతజ్ఞతగా శంకరబాబు వారిని సన్మానించారు.



## జగ్గయ్యపేట-వత్సవాయి టీచర్స్ కో-ఆపరేటివ్ సొసైటీ అధ్యక్షునిగా కృష్ణయ్య ఎన్నిక

**జగ్గయ్యపేట, ఆగస్టు 12 ప్రభాతవార్త :** జగ్గయ్యపేట, వత్సవాయి మండలాల టీచర్స్ కో-ఆపరేటివ్ సొసైటీ ఎన్నికలు రసవత్తరంగా జరిగాయి. ఏడుగురు సభ్యులతో కూడిన ఈసొసైటీలో ఐదుగురు ఒక ప్యానల్ నుండి విజయం సాధించగా, వీరిలో మన్నె కృష్ణయ్య సొసైటీ అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సొసైటీ ఉపాధ్యక్షులుగా సిహెచ్ఎస్ఎన్ మూర్తి, కార్యదర్శిగా అజ్మీరు శ్రీను కూడా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు

**తిరువూరు, ఆగస్టు 12, ప్రభాతవార్త :** రాజుపేట అష్టలక్ష్మీ గుడి బోర్డర్ చెక్‌పోస్టులో సెక్టార్ వన్ ఎస్సై కెవిజివి సత్యనారాయణ వాహనదారులకు డ్రంక్ అండ్ డ్రైవ్ తనికీలు నిర్వహించి, వాహనదారులకు డ్రంక్ అండ్ డ్రైవ్‌పై అవగాహన కల్పించారు.

## విద్యార్థి సంఘాల ఎన్నికలు నిర్వహించరా...

**మైలవరం, ఆగష్టు 12, ప్రభాతవార్త :** అఖిల భారత విద్యార్థి సమైక్య ఎఐఎస్ఎఫ్ 89వ వార్షికోత్సవం సందర్భంగా మైలవరంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థుల సమస్యలను అడిగి విద్యార్థి సంఘం ఆవశ్యకతను గురించి సోమవారం మధ్యాహ్నం విద్యార్థులకు వివరించిన జిల్లా ఎఐఎస్ఎఫ్ కన్వీనర్‌కే కార్తీక్, ఉమ్మడి కృష్ణాజిల్లా ఎఐఎస్ఎఫ్ మాజీ అధ్యక్షులు బుద్ధవరపు వెంకట్రావు 1936 ఆగష్టు 12వ తేదీన



ఉత్తరప్రదేశ్ రాజధాని లక్నోలో అఖిల భారత విద్యార్థి సమైక్య ఆవిర్భవించిందని నాటి నుండి నేటి వరకు నిరంతర విద్యార్థి సమస్యలు, స్థానిక సంస్థలపై పోరాటాలు నిర్వహించిందని, విశాఖ ఉక్కు ఆ ంధ్రుల హక్కు ఉద్యమంలో 32 మంది ఎఐఎస్ఎఫ్ విద్యార్థులు అసువులు బాసారని, స్థానిక సంస్థల ఎన్నికల నుండి అసెంబ్లీ లోక్‌సభ సార్వత్రిక ఎన్నికలు నిర్వహిస్తూ, కాలేజీ విశ్వ విద్యాలయాల విద్యార్థి సంఘాల ఎన్నికలు నిర్వహించకపోవడం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అసమర్థత అని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. సభ్యత్వ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో తాత్కాలిక కన్వినింగ్ కమిటీ కన్వీనర్‌గా తమ్మిశెట్టి శ్రీనివాసరావు, కో కన్వీనర్‌గా కె.రేవంత్ కుమార్‌లను ఎన్నుకున్నారు. తోమండ్రు సతీష్ కలపాల వేణు, నరేష్, విజయ్, జరబల రాజు తదితరులు పాల్గొన్నారు.

## సమన్వయంతో ప్రజాసమస్యల పరిష్కారం

**విజయవాడ, ఆగస్టు 12, ప్రభాత'వార్త' :** విజయవాడ మున్సిపల్ పరిధిలోని ప్రజల సమస్యలను మున్సిపల్ అధికారులు, సిబ్బంది స్వయంగా పరిశీలించి అవసరమైతే పలు శాఖలతో సమన్వయం చేస్తు పరిష్కరిస్తున్నారని విజయవాడ మున్సిపల్ కమీషనర్ ధ్యానచంద్ర అన్నారు. సోమవారం ఆయన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో వచ్చిన ప్రజా సమస్యలను విని పరిష్కారాలను సంబంధిత అధికారులకు సూచించి వెంటనే అమలు చేయాలని ఆదేశాలిచ్చారు. పట్టణ ప్రణాళికపై 9, ఇంజనీరింగ్ విభాగానికి సంబంధించి 4, రెవెన్యూ, ఎస్టేట్, ప్రజారోగ్య సంబంధ సమస్యలు ఒక్కోటి చొప్పున మొత్తం 16 వినతులు కమీషనర్‌కు సోమవారం అందాయి. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమీషనర్‌లు డా ఏ మహేష్, కెవి సత్యవతి, ఛీఫ్ ఇంజనీర్ ఎం ప్రభాకర్‌రావు, హెల్త్ ఆఫీసర్ డా పి రత్నావళి, డిప్యూటీ కమీషనర్ జి సృజన, డిప్యూటి డైరెక్టర్ హార్టికల్చర్స్ రామ్మోహన్, వెటర్నరి అసిస్టెంట్ సర్జన్ డా బి సోమశేఖర్‌రెడ్డి, డా సూర్యకుమార్, డైరెక్టర్ ఆఫ్ స్పోర్ట్స్ మాల్యాద్రి, జాయింట్ డైరెక్టర్ డా లత తదితరులు పాల్గొన్నారు.



## విదేశీ విద్యకు సాయం అందించండి

### -24వ రోజు మంత్రి నారా లోకేష్ "ప్రజాదర్బార్"కు తరలి వచ్చిన ప్రజలు

**మంగళగిరి,ఆగస్టు 12,ప్రభాతవార్త :** కష్టాల్లో ఉన్నామంటే చాలు...క్షణం ఆలోచించకుండా ప్రజా సమస్యలను పరిష్కరిస్తున్నారు విద్య,ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్.ఉండ వల్లిలోని నివాసంలో 24వ రోజు "ప్రజాదర్బార్" కు మంగళగిరితో పాటు రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చారు.తమ సమస్యలను మంత్రి దృష్టికి తీసుకొచ్చారు.ప్రజల నుంచి వచ్చిన పలు విజ్ఞప్తుల తక్షణ పరిష్కారానికి సిబ్బందికి మంత్రి ఆదేశాలు జారీ చేశారు.దీంతో తమ కష్టాలు విన్నవించుకునేందుకు "ప్రజాదర్బార్"కు వచ్చిన ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

**-ఆటో కార్మికుల కోసం ఎంఎస్ఎంఈ ఆటో పార్కు ఏర్పాటుచేయాలి :** ఆటో కార్మికుల సంక్షేమం కోసం మంగళగిరిలో ఎంఎస్ఎంఈ ఆటోపార్కు ఏర్పాటుచేయాలని మోటార్ టెక్నిషియన్ వర్కర్స్ యూనియన్ ప్రతినిధులు మంత్రి లోకేష్‌ను కలిసి కోరారు.మంచానికి పరిమితమైన తనకు పెన్షన్ మంజూరు చేసి ఆదుకోవాలని మంగళగిరిక చెందిన పిల్లి శివమ్మ విజ్ఞప్తి చేశారు.భర్తలేని తాను ముగ్గురు పిల్లలతో 26 ఏళ్ళుగా అద్దె ఇంట్లో జీవనం సాగిస్తున్నానని,ఇల్లు మంజూరు చేసి ఆదుకోవాలని మంగళగిరి నియోజకవర్గం ఆత్మకూరుకు చెందిన చింతలచెరువు మరియమ్మ కోరారు.విద్యుత్ బిల్లు అధికంగా వచ్చిందనే నెపంతో గత ప్రభుత్వం తొలగించిన దివ్యాంగ పెన్షన్ పునరుద్ధరించాలని తాడేపల్లికి చెందిన ఎన్.కేశవరావు విజ్ఞప్తి చేశారు.హత్యకు గురైన తన సోదరుడి డెత్ సర్టిఫికేట్ మంజూరుకు ఆదేశాలు ఇవ్వాలని తాడేపల్లికి చెందిన జి.ప్రసాదరావు కోరారు.ఎంసిఏ చదివిన తనకు ఉద్యోగం కల్పించాలని మంగళగిరి నియోజకవర్గం పెదవడ్లపూడికి చెందిన జే.మానస విజ్ఞప్తి చేశారు.ఆయా విన్నపాలను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి భరోసా ఇచ్చారు.

**-విదేశీ విద్య సాయం అందించండి**

-గత వైసీపీ ప్రభుత్వ హయాంలో విశాఖజిల్లాలో జరిగిన భూఅక్రమాలపై విచారణ చేసి సామాన్యులమైన తమకు న్యాయం చేయాలని విశాఖజిల్లా ఆనందపురం మండలం గొట్టిపల్లికి చెందని కె.అప్పారావు,కె.శ్రీను,కె.అప్పలరాజు మంత్రి నారా లోకేష్‌ను కలిసి విజ్ఞప్తి చేశారు.వంశపారంపర్యంగా తమకు సంక్రమించిన భూములను గత ప్రభుత్వ అండతో వైసీపీ నేతలు కబ్జా చేశారని,అధికారులకు ఫిర్యాదుచేసిన పట్టించుకోలేని ఆవేదన వ్యక్తంచేశారు.విచారణ జరిపించి కబ్జాదారులను తరిమికొట్టాలని కోరారు.

-విదేశీ విద్య పథకం కింద కెనడాలో చదువుతున్న తమ కుమారుడికి ఆర్థికసాయం మంజూరు చేయాలని ఏలూరు జిల్లా బాపిరాజుగూడెంకు చెందిన బి.శ్రీనివాసరావు మంత్రి లోకేష్‌ను కోరారు.

-అన్ని అర్హతలు ఉన్న తనకు గత ప్రభుత్వ హోంగార్డు ఉద్యోగం కల్పిస్తామని ఆశ చూపి వంచించిందని ,తగిన న్యాయం చేయాలని కాకినాడ జిల్లా సూరంపాలెంకు చెందిన నల్లల మణికంఠ విజ్ఞప్తి చేశారు.పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.

-కాకినాడ జిల్లా గండేపల్లి మండలం సూరంపాలెంకు చెందిన నల్లల త్రిమూర్తులు అనే రైతు మంత్రి నారా లోకేష్‌ను కలిశారు.ఈ ఏడాది ఏప్రిల్‌లో సేంద్రీయ పద్దతిలో సాగుచేసి,150 బస్తాలకు పైగా ఉండే తన ధాన్యపు కుప్ప దగ్ధమై ఆపారనష్టం సంభవించిందని కన్నీటీ పర్యంతమయ్యారు.నష్టపరిహారం కోసం గత ప్రభుత్వ హాయాలో అధికారులకు ఎన్నిమార్లు విన్నవించినా ఫలితం లేదని వాపోయారు.తన విజ్ఞప్తిని పరిశీలించి నష్టపరిహారం అందేలా చూడాలని కోరారు.పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి భరోసా ఇచ్చారు.

-తిరుపతి జిల్లా గూడూరు మండలం రెడ్డిగుంటలో తాను కొనుగోలు చేసిన 1.60ఎకరాలకు పాస్‌బుక్,పట్టా ఇప్పించాలని మెండా రామచంద్రయ్య విజ్ఞప్తి చేశారు.

-కరోనా సమయంలో ప్రాణాలకు తెగించి వైద్యసేవలు అందించిన తమను 2021సెప్టెంబర్‌లో ఉద్యోగాల నుంచి తొలగించారని,తగిన న్యాయం చేయాలని కాకినాడ ప్రభుత్వ ఆస్పత్రిలో పనిచేసిన సిబ్బంది మంత్రి నారా లోకేష్‌ను కలిసి విజ్ఞప్తి చేశారు.

-లివర్,కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న తన భర్తకు మెరుగైన వైద్యం అందేలా సాయం చేయాలని విజయవాడ పోరంకి గ్రామానికి చెందిన షేక ఆయేషా మంత్రిని కలిసి విజ్ఞప్తి చేశారు.



-గత ప్రభుత్వ అండతో ఇంటి స్థలాన్ని కబ్జా చేసి భయభ్రాంతులకు గురిచేస్తున్న వైసీపీ నేత నాదెండ్ల చంద్రమౌళిపై విచారణ జరిపించి తగిన చర్యలు తీసుకోవాలని ప్రకాశం జిల్లా మార్కాపురానికి చెందిన పెరుమాళ్ళ మోహనరావు మంత్రి లోకేష్‌ను కలిసి విజ్ఞప్తి చేశారు.నాదెండ్ల సుబ్రహ్మణ్యం రాష్ట్రవ్యాప్తంగా వందలాది ఎకరాల అసైన్డ్ ,దేవాలయ భూములు కూడా కాజేశారని ఫిర్యాదు చేశారు.ఇరువురి భూఅక్రమణలపై విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. పరిశీలించి తగిన న్యాయం చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు.

-గత ఐదేళ్ళుగా అనారోగ్యంతో బాధపడుతున్న తన కుమారుడికి పెన్షన్ మంజూరు చేసి ఆదుకోవాలని ఒంగోలుకు చెందిన బి.వెంకాయమ్మ విజ్ఞప్తి చేశారు.పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి నారా లోకేష్ భరోసా ఇచ్చారు.

## శ్రీకాశీ అన్నపూర్ణేశ్వరీ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం

**మంగళగిరి,ఆగస్టు 12,ప్రభాతవార్త :** శ్రీకాశీ అన్నపూర్ణేశ్వరీ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో భక్తుల సహాకారంతో ప్రతినెలా అమావాస్య తర్వాత మంగళగిరి శ్రీగంగా భ్రమరాంభ సేమత మల్లేశ్వరస్వామి దేవస్థానంలో జరిగే అన్నదాన కార్యక్రమం ట్రస్ట్ చైర్మన్ పందేటి సాంబశివరావు ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా శివాలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించి ట్రస్ట్ చైర్మన్ పందేటి సాంబశివరావు అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. భక్తులు అధికసంఖ్యలో పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు.ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ పందేటి మాట్లాడుతూ భక్తుల సహకారంతో ప్రతినెలలో అమావాస్య తర్వాత వచ్చే ఆదివారం అన్నదాన కార్య క్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు.ఇంకా కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు పుప్పాల కోటేశ్వరరావు, శివాలయం పురోహితులు తెలిదేవరపల్లి శ్యామసుందరశాస్త్రి,గాయత్రి పరివార్ ప్రతినిధి పేర్ల వెంకటేశ్వరరావు,శ్రీకాశీ అన్నపూర్ణేశ్వరీ సేవా ట్రస్ట్ కార్యవర్గ సభ్యులు నంగళం ప్రసాద్,కర్నాటి శివ సత్యనారాయణ,కఠారి విష్ణుమూర్తి,దుంపల సోములు,ఖగ్గా శ్రీనివాసరావు,దామర్ల వీరాస్వామి,దామర్ల నాగరాజు,దామర్ల మల్లి,గుండా రామాంజనేయులు,శ్రీహరిరావు,పెరుమాళ్ళ సుబ్రహ్మణ్యం,పంచల శివన్నారాయణ,దామర్ల భిక్షారావు,దామర్ల శివ వెంకటరాజు,తాడేశెట్టి సాంబశివరావు,కొండా శివమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మట్టి ఖర్చులకు పదివేలు అందజేత

**ఎ కొండూరు, ఆగష్టు 12, ప్రభాతవార్త :** ఎ కొండూరు మండలం రామచంద్రాపురం గ్రామానికి చెందిన కొండసాని రత్నకుమారి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా చీమలపాడు పిఎసిఎస్‌లో అప్పుదారు కావడంతో కంభంపాడు కెడిసిసి బ్యాంక్ పరిధిలోని ఈ పిఎసిసిఎస్ ద్వారా ఆమెకు రూ.10వేలు మట్టి ఖర్చుల నిమిత్తం ఆర్థిక సాయం మంజూరు చేశారు. రూ.10వేలు ఈ ఆర్థిక సాయాన్ని కెడిసిసి బ్యాంక్ మేనేజర్ ఎన్‌వి సుబ్బారావు, చీమలపాడు పిఎసిఎస్ అఫీషియల్ పర్సన్ ఇన్‌చార్జ్ పివి రాంబాబు సిఈవో ఎలుగు కుటుంబరావు పాల్గొని మృతురాలి కుమార్డు విజయకుమార్‌కు సోమవారం అందచేశారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ మాజీ చైర్మన్ మండల టిడిపి అధ్యక్షుడు గడ్డి కృష్ణారెడ్డి, సిపిఎం నాయకులు ఆళ్ల అమ్మిరెడ్డి, పిఎసిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

**SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**
స్ట్రెస్సడ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, పరిపాలన కార్యాలయ ప్రాంగణం, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం

**అమ్మకము కొరకు ముందస్తు ప్రకటన**

**SARFAESI చట్టం 2002 యొక్క సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002 లోని రూల్ 9(1)తో చదువుకోవలసిన రూల్ 8 (6) ప్రకారం జారీ చేయడమైనది.**

టు, **తేది : 02-08-2024**

**ఋణగ్రహీత'ల చిరునామా: శ్రీ పర్వతనేని గంగయ్య చౌదరి,** తండ్రి: వెంకటేశ్వరరావు, పులుకొండ గ్రామం, నందివాడ మండలం, కృష్ణా జిల్లా-521327. **వేరొక చిరునామా: శ్రీ పర్వతనేని గంగయ్య చౌదరి,** తండ్రి: వెంకటేశ్వరరావు, డోర్ నెం.10/219, బైపాస్ రోడ్డు, గుడివాడ గ్రామం, కృష్ణా జిల్లా.

**సర్ / మేడమ్**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (2002 యొక్క 54) లోని సెక్షన్ 13(2) దీనితో చదువుకోలసిన సదరు రూల్స్‌లోని రూల్ 3 ప్రకారం ఋణగ్రహీతలకు **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** యొక్క అధీకృత అధికారి **తేది.06-08-2021న** జారీచేసిన డిమాండ్ నోటీసులో తెలిపిన విధంగా **తేది.05-08-2021** నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ.1,41,24,107.38 పై** (అక్షరాల ఒక కోటి నలభై ఒక్క లక్షల ఇరవై నాలుగు వేల నూట ఏడు రూపాయల ముప్పై ఎనిమిది పైసలు మాత్రమే) + **తేది.06.08.2021** నుండి కాంట్రాక్చువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు వసూలు నిమిత్తం పైన తెలిపినట్లు 60 రోజులలోగా చెల్లించవలసినదిగా తెలియజేయడమైనది.

మీరు మొత్తం ఋణాలను తిరిగి చెల్లించడంలో విఫలమైనందున సదరు ఆస్తులను సెక్షన్ 13(4) దీనితో సదరు రూల్స్‌లోని రూలు 8(1) ప్రకారం అధీకృత అధికారి సదరు తనఖా ఆస్తిని **తేది.28.10.2021న** స్వాధీనం చేసుకున్నారు. సదరు స్వాధీనత నోటీసును **తేది.30-10-2021న (సాక్షి : కృష్ణా జిల్లా ఎడిషన్ (తెలుగు)** మరియు **ఇండియన్ ఎక్స్‌ప్రెస్: విజయవాడ ఎడిషన్ (ఇంగ్లీష్))** దినపత్రికలలో రూలు 8(2) ప్రకారము ప్రచురించడమైనది.

తనఖా ఉంచిన దిగువ తెలిపిన ఆస్తులపై గల **తేది.06-08-2021న** డిమాండ్ నోటీసులో పేర్కొన్న బకాయి మొత్తమును ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా చెల్లించవలెను. లేని యెడల సదరు ఆస్తులు విక్రయించుటకు బహిరంగ వేలం కొరకు టెండర్లు / కొటేషన్లు సాధారణ ప్రజానీకం వద్ద నుండి ఆహ్వానించబడును.

**స్థిరాస్తి వివరములు**

కృష్ణా జిల్లా, గుడివాడ, నాగవరప్పాడు గ్రామం, సమీప డోర్ నెం.10/450, పాత ఆర్‌యస్ నెం.47/3బి, కొత్త ఆర్‌యస్ నెం.47/3బి-2లోని 2178.0 చ॥గ॥ల ఖాళీ భూమి శ్రీ పర్వతనేని గంగయ్య చౌదరి, తండ్రి: వెంకటేశ్వరరావుగారికి చెందినది. **(రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం. 514/1999, తేది.22-02-1999, యస్ఆర్ఓ గుడివాడ ప్రకారం). హద్దులు: తూర్పు:** పంటబోదె, **పడమర:** పర్వతనేని వెంకటేశ్వరరావు గారి భూమి, **దక్షిణం :** పంట కాలువ, **ఉత్తరం:** కుందేటి దాసు మరియు ఇతరుల భూమి.

**తేది: 12-08-2024**
**ప్రదేశం: విశాఖపట్నం**

సం/- అధీకృత అధికారి,
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

MN 6 PAGE-GNT:MN 6 PAGE-GNT 01/01/01 8:46 AM Page 1



## చేబ్రోలు ఎస్సైగా దండా వెంకటకృష్ణ

**పొన్నూరు, ఆగస్టు 12,(ప్రభాతవార్త):** చేబ్రోలు ఎస్సైగా దండా వెంకట కృష్ణ ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. సివిడి సైబర్ క్రైం నుంచి బదిలీపై ఇక్కడి వచ్చారు. గతంలో గన్నవరంలో ఇమిగ్రేషన్ ఆఫీసర్‌గా పనిచేశారు. పెదకాకాని, పట్టాభిపురం, దుర్గి పోలీస్ స్టేషన్లలో స్టేషన్ హౌస్ ఆఫీసర్‌గా విధులు నిర్వహించారు. ఎక్కడ పనిచేసినా అక్కడి ప్రజలు, ఉన్నతాధికారుల ప్రశంసలను అందుకుంటూ వచ్చారు. ఈ సందర్భంగా వెంకటకృష్ణ మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండి శ్రేయింపన లేకుండా సేవలు అందిస్తా మన్నారు. అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపుతామన్నారు. గంజాయి, పేకాట, కోడి పందాలు, దొమ్మీలు, దొంగతనాలు జరుగకుండా వాటి కట్టడికి కృషి చేస్తా నన్నారు. రౌడీషీటర్లపై ప్రత్యేక నిఘా ఉంచుతామన్నారు. చేబ్రోలు, నారాకోడూరు సెంటర్లలో ట్రాఫిక్ క్రమబద్దీకరణకు కృషి చేస్తానని చెప్పారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారానికి నేరుగా తనను కలవవచ్చని చెప్పారు. ప్రజలు, ప్రజాప్రతినిధుల సహకారంతో నూరుశాతం సుపరి పాలన అందించేవిధంగా చూస్తానన్నారు.



## బాపట్ల జిల్లా వార్త



## సిసి డ్రైన్ నిర్మాణానికి శంకుస్థాపన

**పిట్టలవానిపాలెం, ఆగస్టు12,(ప్రభాతవార్త):** పిట్టలవానిపాలెం మండలం కోడూరు గ్రామంలో సిసి డ్రైయిన్ శంకుస్థాపన కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొని శంకుస్థాపన చేసిన బాపట్ల శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు.ఈ కార్యక్రమంలో జనసేన సమన్వయ కర్త నామన శివన్నారాయణ, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అష్రఫ్, గ్రామ పార్టీ అధ్యక్షులు అశోక్, అధికారులు మరియు తెలుగుదేశం, జనసేన,బిజెపి నాయకులు, కార్యకర్త లు తదితరులు పాల్గొన్నారు.



# 15 నుంచి 30వ తేది వరకు రెవిన్యూ సదస్సులు: కలెక్టర్

బాపట్ల,ఆగస్టు12,(ప్రభాతవార్త): జిల్లాలో ఈ నెల 15వ తేది నుంచి 30వ తేది వరకు విస్తృతంగా రెవిన్యూ సదస్సులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జె.వెంకటమురళీ అధికారులకు సూచించారు. స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ జె.వెంకట మురళీ మాట్లాడుతూ బాధితులకు తక్షణమే మేలుజరిగే విధంగా అర్జీలను పరిష్కరించాలన్నారు.ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో నమోదవుతున్న అర్జీలలో 60 శాతం రెవిన్యూకి సంబంధించిన సమస్యలే ఉండటంతో ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తుందన్నారు. 277 రెవిన్యూ గ్రామాలలో 45 రోజుల పాటు ఈ సదస్సులు జరుగుతాయ న్నారు.రెవిన్యూ సదస్సుల నిర్వహణకై ముందస్తు ప్రణాళికలు రూపొందించుకోవాలని అధికారులను ఆయనఆదేశించా రు.మండల ప్రత్యేకాధికారులుగా గతంలో నియమితులైన జిల్లా అధికారులే సదస్సుల నిర్వహణ కొరకు అయా మండలాలకు ప్రత్యేక అధికారులుగా వ్యవహరిస్తారన్నారు. రెవిన్యూ దస్త్రాలు, రెవిన్యూ గ్రామ మ్యాప్‌లు ప్రజలకు అందుబాటులో ఉంచాలని స్పష్టం చేశారు.క్షేత్రస్థాయిలో ఈ కార్యక్రమాలను అధికారులు నిర్వహిం చడానికి ఏర్పాటు చేసుకోవాలన్నారు.తహశీల్దార్లు, ఎంపిడివో, అటవీ శాఖ,సర్వే,ల్యాండ్స్ రికార్డుల, దేవాదాయశాఖ అధికారులతో మండల స్థాయి బృందాలను నియమించాలన్నారు. రెవిన్యూ శాఖ నుంచి ఒకరు బాధ్యులుగా వ్యవహరించాలని ఆదేశించారు.గత ప్రభుత్వ హాయాంలో ప్రజలకు జారీ చేసిన పట్టా దారుపుస్తకాలు తిరిగి తీసుకోవాలన్నారు.వాటి స్థానంలో ప్రభుత్వచిహ్నంతో ముద్రించిన నూతనపుస్తకాలను వారికి పంపిణీ చేయాలనిఆదేశించా రు.బాపట్ల జిల్లాలో సదస్సుల నిర్వహణపై పరిశీలకునిగా సీనియర్ ఐఎఎస్ అధికారిని ప్రత్యేక అధికారిగా నియమిస్తా న్నారు.ఈ సేవప్రక్రియ వాట్సాప్‌లో ప్రత్యేక గ్రూప్ అధికారుల కోసం ఏర్పాటు చేయాలని సూచించారు. క్షేత్రస్థాయిలో జరిగే ఈ కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకునేలా చైతన్యం తీసుకురావాలన్నారు.జిల్లా నలుమూల లనుంచి అర్జీ దారు లు పాల్గొని తమ సమస్యలను పరిష్కరించాలంటూ కలెక్టర్‌కు వినతి పత్రాలను అందించారు.మొత్తంగా 155 అర్జీలు నమోదు అయ్యాయి.తమ పరిధిలోని వాటిని అక్కడికక్కడే పరిష్కా రం చూపారు. మిగిలిన పరిశీలన,విచారణ చేయాలంటూ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ వి.సుబ్బారావు,జిల్లా రెవిన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు, జిల్లా అధికారులు,తదితరులు పాల్గొన్నారు.



అర్జీదారుల సమస్యలను అడిగి తెలుసుకుంటున్న జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి

## 1.5 కిలోల గంజాయి స్వాధీనం

### -నాలుగురు యువకులు అరెస్ట్ -అర్బన్ సిఐ పొన్నూరు భాస్కర్

పొన్నూరు, ఆగస్టు 12,(ప్రభాతవార్త): గంజాయి విక్రయాలు నిర్వహించిన, గంజాయి సేవించిన కఠిన చర్యలు తీసుకోనున్నామని అర్బన్ సిఐ పొన్నూరు భాస్కర్ హెచ్చరించారు. నలుగురు



గంజాయికి సంబంధించిన వివరాలను వెల్లడిస్తున్న అర్బన్ సిఐ పొన్నూరు భాస్కర్

వ్యక్తులు గంజాయిని పంచుకొంటున్నారన్న సమాచారంతో వలపన్ని పట్టుకోవడం జరిగిందన్నారు. గుంటూరుకు చెందిన షేక్ జబిరుల్లా, ఉప్పు కార్తీక్ మద్యం, గంజాయి సేవిస్తూ ఉండే వారన్నారు. షేక్ జబిరుల్లా గంజాయి విక్రయాలు చేస్తుంటాడన్నారు. ఈ విషయం ఉప్పు కార్తీక్‌కు తెలిసింది. ఉప్పు కార్తీక్ చెడు వ్యసనాలకు బానిసై షేక్ జబిరుల్లా వద్ద రూ.4వేలకు 1.5కిలోల గంజాయిని కొనుగోలు చేసి తన వద్ద ఉంచుకున్నాడు. కార్తీక్ తన స్నేహితులైన ఇద్దరు చైతన్య, దేవరకొండ రాజకుమార్,షేక్ ఇషాక్‌లు మంచి స్నేహితులు అవడం వల్ల వీళ్లందరూ గుంటూరులో కలిసినప్పుడు మద్యం, గంజాయి తాగుతూ ఉండే వారు. ఈ నెల 11వ తేదీన ఉప్పుకార్తీక్ తన వద్ద ఉన్న గంజాయిని తీసుకొని పొన్నూరు వచ్చాడు. ఇంటూరు వెళ్లే రోడ్డులో ఉప్పు కార్తీక్, ఇద్దరు చైతన్య, దేవరకొండ రాజకుమార్, షేక్ ఇషాక్‌లు సదరు గంజాయిని వాటాలు వేసు కొని పంచుకుంటున్నారు. విషయం తెలుసుకున్న అర్బన్ సిఐ భాస్కర్ సంఘటనా స్థలంలో ఈ నలుగురిని అరెస్ట్ చేసి వారి వద్ద ఉన్న గంజాయిని స్వాధీనం చేసుకొని కోర్టులో హాజరు పరిచారు. షేక్ జబిరుల్లా పరారీలో ఉన్నాడు. ఇతన్ని పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు భాస్కర్ తెలిపారు. ఈ కేసు ఛేదింపులో ఎఎస్సై ఆంజనేయులు, పలువురు పోలీసు కానిస్టేబుళ్ళు ఉన్నారు.

## సర్పంచులు-కార్యదర్శులు సమన్వయంతో పనిచేయాలి : ఎంపిపి

**పొన్నూరు, ఆగస్టు 12,(ప్రభాతవార్త):** గ్రామాల అభివృద్ధికి సర్పంచులు, పంచాయితీ కార్యదర్శులు సమన్వయంతో పనిచేయాలని ఎంపిపి భవనం పద్మలీల కోరారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సర్పంచులకు, కార్యదర్శులకు జరిగిన శిక్షణా కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. పంచాయితీలు, వాటికి వచ్చే నిధులపై పూర్తి అవగాహన చేసుకొని గ్రామాభివృద్ధికి నిధులే కేటాయింపులు చేయాలన్నారు. గ్రామా ల్లో పారిశుద్ధ్య సమస్యలు తలెత్తకుండా చూడాలన్నారు. గ్రామాలలో సంపద సృష్టించడానికి ఏర్పాటు చేసిన సందప కేంద్రాలను వినియోగంలోకి తేవాలన్నా రు. సర్పంచులు, కార్యదర్శులు మాస్టర్ ట్రైనీలు చెప్పే విషయాలను క్షుణ్ణంగా పరిశీలించి, అవగాహన చేసుకొని నిధులను ఏ విధంగా ఉపయోగించాలో ఆలోచన చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ నారాయణ రావు, ఈఓఆర్డీ ప్రసాద్‌బాబు, సర్పంచులు, కార్యదర్శులు పాల్గొన్నారు.



## పిర్యాదు దారుల సమస్యలను పరిష్కరించడంలో నిర్లక్ష్యం వహిస్తే సహించేదిలేదు:ఎస్పీ


బాపట్ల,ఆగస్టు12,(ప్రభాతవార్త): పిర్యాదు దారుల సమస్యలను పరిష్కరించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సహించేది లేదని జిల్లా ఎస్పీ తుషార్‌డూడి పోలీస్ అధికారులను హెచ్చరించా రు.స్థానిక జిల్లా పోలీస్‌ప్రధాన కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కర వేదిక కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ తుషార్‌డూడి మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా వచ్చిన పిర్యాదులను చట్ట పరిదిలో త్వరిత గతిన విచారించి నిర్ధిష్ట సమయంలోగా పరిష్కరించాల న్నారు.మహిళ సంబందిత పిర్యాదులపై పోలీస్ అధికారులు వేగంగా స్పందించాలన్నారు. పోలీస్ స్టేషన్‌లకు వివిధ సమస్యల పరిష్కారం కోసం వచ్చే పిర్యాదుల పట్ల మర్యాద పూర్వకంగా వ్యవహరిఒంచాల న్నారు. సహృదయ భావంతో పిర్యాదుదారుల సమస్యలను అడిగి తెలుసుకుని వాటిపై చట్ట పరిదిలో చర్యలు తీసుకోవాల న్నారు. పిర్యాదు దారుల సమస్యలను పరిష్క రించడంలో నిర్లక్ష్యం గా వ్యవహరిస్తే ఉపేక్షించేది లేదన్నారు.జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజలు వారి సమస్యలను ఎస్పీ కి స్వయంగా విన్నవించుకుని ,వ్రాతపూర్వకమైన అర్జీలను



అందజేసారు.వారి సమస్యలను విని క్షుణంగా పరిశీలించి ఎస్పీ సంబందిత పోలీస్ అధికారులకు పోన్ చేసి చట్ట పరిదిలో విచారించి త్వతరిత గతిన పరిష్కరించాలని అదేశించా రు.భూవి వాదాలు,కుటుంబ కలహాలు,ఆర్ధిక లావాదేవీల మోసాలు, వంటి పలు సమస్యలపై 49 మంది పిర్యాదుదారులు ఎస్పీ కి సమస్యలను విన్న వించుకున్నారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ టి.పి విఠలేశ్వరరావు, ఇన్స్‌పెక్టర్ సిహెచ్ సింగయ్య,ఇతర పోలీస్ అధికారులు,సిబ్బంది ,తదితరులు పాల్గొన్నారు.

## రామినేని రమేష్ మరణం విద్యారంగానికి తీరని లోటు

**కర్లపాలెం,ఆగస్టు12,(ప్రభాతవార్త):** విశ్రాంత ఉపాధ్యాయులు రమేష్ అకాల మరణం చాలా భాదాకరమని బాపట్ల జిల్లా యుటిఎఫ్ కోశాధికారి వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు.సోమవారం ఉదయం సింగపూర్‌లో తమ పిల్లల వద్ద ఉంటున్న ఈయనకు గ్యాస్ ప్రాబ్లం వలన అకాల మరణం పొందారు.ఈ సందర్భంగా మండల యదూట ిఎఫ్ ఉపాధ్యాయుల సంఘము తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేసింది.ఈ సందర్భంగా బాపట్ల జిల్లా యుటిఎఫ్ నాయకులు సంతాపం తెలియజేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఉపాధ్యాయుల అభివృద్ధిక ఆయన కృషి గణనీయ మన్నారు.ఈ సందర్భంగా స్థానిక ఎమ్మార్వో కార్యాలయం వద్ద యుటిఎఫ్ స్థూపం దగ్గర ఘన నివాళులర్పించారు.



రామినేని రమేష్ (ఫైల్ ఫోటో)

## చందోలు ఎస్ఐ ను సన్మానించిన తెదేపా నాయకులు

**పిట్టలవానిపాలెం,ఆగస్టు12,(ప్రభాతవార్త):** పిట్టలవానిపాలెం మండలం లోని చందోలు పోలీస్ స్టేషన్‌లో నూతనంగా ఎస్ఐ బాధ్యతలు చేపట్టిన శ్రీనివాస్‌ను టిడిపీ నాయకులు నిజాం, మీరా మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు.ఈ సందర్భంగా ఆయనకు పిట్టలవానిపాలెం మండలం, చందోలు గ్రామ పరిస్థితులు గురించి వివరించారు.



## 16నుంచి రెవెన్యూ సదస్సులు

### -తహశీల్దార్ ఇసుకపల్లి ప్రశాంతి

**పొన్నూరు, ఆగస్టు 12,(ప్రభాతవార్త):** అపరిష్కృతంగా ఉన్న భూ సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 16వ తేదీ నుంచి వచ్చే నెల 30వ తేదీ వరకు గ్రామాల్లో రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్నట్లు తహ శీల్దార్ ఇసుకపల్లి ప్రశాంతి తెలిపారు. అన్ని పని దినాలలో ప్రతి రోజు ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు గ్రామ సచివాలయాల్లో అర్జీలను స్వీకరించడం జరుగుతుందన్నారు. అందుకు సంబంధించిన షెడ్యూల్‌ను విడుదల చేశారు. 16న మామిళ్ళపల్లి,17న బ్రాహ్మణకోడూరు, 20న జూపూడి, 21న వెల్లలూరు, 22న దండమూడి, కట్టెంపూడి, 23న ఆరెమండ, 27న మునిపల్లె, 28న పచ్చలతాడిపర్రు, 29న దొప్పలపూడి, 30న మన్నవ గ్రామాల్లో జరుగుతుం దన్నారు. వచ్చే నెల 3వ తేదీన ఉప్పరపాలెం, సీతారామపురం,4న కసుకర్రు, చింతల పూడి, 5న వల్లభరావుపాలెం, 6న పెద పాలెం, 10న నండూరు, ములు కుదురు, 11న మాచవరం, 12న కొండ ముది, 13జడవల్లి, వడ్డిముక్కల, 17న నిడుబ్రోలు, 18న పొన్నూరు పట్టణంలో రెవెన్యూ సదస్సులు జరుగుతాయన్నా రు. దండమూడి, కసుకర్రు, నండూరు, జడవల్లి గ్రామాల్లో ఉదయం9గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు, కట్టెం పూడి, చింతలపూడి, ములుకుదురు, వడ్డిముక్కల గ్రామాల్లో మధ్యా హ్నం 2గంటల నుంచి సాయ ంత్రం 5గంటల వరకు గ్రామ సభలు జరుగుతాయన్నారు. గ్రామ సభలు నిర్వహించే ప్రదేశాలలో పొన్నూరు, పొన్నూరు రూరల్ పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేయాలని తహశీల్దార్ ఆదేశించారు.



## ఎన్ఐఆర్ఎఫ్‌లో విజ్ఞాన్స్ యూనివర్సిటీకి 72వ ర్యాంకు

### -విజ్ఞాన్స్ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ పి.నాగభూషణ్

**పొన్నూరు, ఆగస్టు 12,(ప్రభాతవార్త):** కేంద్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ(ఎంహెచ్‌ఆర్‌డీ) సోమవారం విడుదల చేసిన 2024వ సంవత్సరం ఉన్నతస్థాయి విద్యాసంస్థల ఎన్ఐఆర్ఎఫ్(నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ర్యాంకింగ్ ఫ్రేమ్‌వర్క్) ర్యాంకులలో విజా ఒన్స్ యూనివర్సిటీకి జాతీయస్థాయిలో 7వ ర్యాంకు వచ్చిందని యూనివర్సిటీ వైస్ చాన్సలర్, ప్రొఫెసర్ పి.నాగభూషణ్ తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా ఉన్న విశ్వవిద్యాలయాల్లో విజ్ఞాన్స్ యూనివర్సిటీకి 72వ ర్యాంకు లభించిందన్నారు. అదేవిధంగా ఇంజనీరింగ్ విభాగంలో కూడా 91వ ర్యాంకు సాధించినట్లు తెలిపారు. టీచింగ్ లెర్నింగ్ రిసోర్సెస్, రీసెర్చ్ అండ్ ప్రొఫెషనల్ ప్రాక్టీస్, గ్రాడ్యుయేషన్ ఔట్‌కమ్స్, ఔట్‌రీచ్ అండ్ ఇంక్లూజివిటీ, పీఆర్ పర్‌సెప్షన్ కేటగిరీల్లో విజ్ఞాన్స్ యూనివర్సిటీ పనితీరను కేంద్రం పరిశీలించి 100పాయింట్ల స్కోర్ ప్రామాణికంగా ఈ ర్యాంకులను కేటాయించిందన్నారు. విజ్ఞాన్స్ యూనివర్సిటీకి ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకు లభించడం వల్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, ప్రైవేట్ ఏజన్సీల నుంచి గ్రాంట్లు అందుతాయన్నారు. విజ్ఞాన్స్‌కు ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకు లభించడం వల్ల ప్రముఖ బహుళజాతి కంపెనీలు వర్సిటీ విద్యార్థులకు ఎక్కువ ఉద్యోగ అవకాశాలను కల్పిస్తాయ న్నారు.



ఎన్ఐర్ ఎఫ్‌లో ఉత్తమ ర్యాంకు సాధించడానికి కృషి చేసిన ఐక్యూఏసీ టీంను విజ్ఞాన్స్ విద్యా సంస్థల ఛైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, వైస్ ఛైర్మన్ లావు శ్రీకృష్ణదేవరాయలు, వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ పి.నాగభూషణ్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్ ప్రత్యేకంగా అభినందించారు.

## రూ.7.50లక్షలు హుండీ ఆదాయం

**పొన్నూరు, ఆగస్టు 12,(ప్రభాతవార్త):** స్వర్ణపురి పట్టణంలో వేంచేసియున్న శ్రీ సహస్రలింగేశ్వరస్వామి, శ్రీ వీరాంజనేయ స్వామివారి దేవాలయంలో స్వామివారికి భక్తులు సమర్పించిన కానుకలను సోమవారం లెక్కించారు. దేవాలయంలోని మొత్తం 20హుండీలలోని కానుకలను లెకి ్కంచగా 45రోజుల కాల పరిమితికి రూ.7,50,854ఆదాయం సమకూరినట్లు కార్యనిర్వ హణాధికారి తుల్లిమిల్లి శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అర్చకులు, భక్తులు, భారత్ స్కౌట్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## సమన్వయంతో పనిచేయండి.. గ్రామాలను అభివృద్ధి పర్చండి : ఎంపిపి

**కొల్లిపర,ఆగస్టు 12 ప్రభాతవార్త:** ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేసి గ్రామాలను అభివృద్ధి చేయాలని ఎంపిపి భీమవరపు పద్మావతి అన్నారు.సోమవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సర్పంచ్‌ల శిక్షణా కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిధిగా పాల్గొన్నారు.ఇన్‌చార్జి ఎంపీడీఓ పూర్ణశంకరరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎంపిపి మాట్లాడుతూ గ్రామాలలో అంటు వ్యాధులు రాకుండా పారిశుద్ధ్యంపై దృష్టి పెట్టాలన్నారు.కార్యక్రమంలో పరిపాలనాది కారి చంద్రమోహన్,వివిధ శాఖాధికారులు పాల్గొన్నారు.

## పంచాయతీల ఆదాయం పెంపుకు కృషిచేయాలి: ఎంపిపి

**అమృతలూరు, ఆగస్టు 12, ప్రభాత వార్త:** గ్రామాల్లో ఉన్న వనరులను వినియోగించుకొని సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు గ్రామ పంచాయతీల ఆదాయాన్ని పెంచుకోవాలని ఎంపిపి రాపర్ల నరేంద్రకుమార్ తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం పంచాయతీల రిఫ్రెషర్‌పై మండల పరిధిలోని సర్పంచ్‌లకు, పంచాయతీ కార్యదర్శులకు శిక్షణ కార్యక్రమాన్ని ఎంపిపి ప్రారంభించారు. ఈ సందర్భంగా డా.బిఆర్.అంబేద్కర్, మహాత్మాగాంధీ చిత్రపటాలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు. శిక్షణలో శిక్షకులు పారిశుద్యం పట్ల సర్పంచ్‌లు, కార్యదర్శులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోని గ్రామా లను పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి డిఎల్‌పిఓ జి.నరసింహారావు, పంచాయతీరాజ్ ఎఇ హెచ్‌ఎం. రెడ్డి, ఎఓ కె.వాణి, శిక్షకులు కుమార్, గాయత్రీ, వీరేంద్ర, సర్పంచ్‌లు, కార్యదర్శులు, కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.


## ఈశ్వర్ ఇంజనీరింగ్ కళాశాలలో జాతీయ గ్రంథ పాలకుల దినోత్సవం

**నరసరావుపేట, ఆగస్టు 12 ప్రభాతవార్త :** స్థానిక ఈశ్వర్ ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం జాతీయ గ్రంథ పాలకుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న కళాశాల కార్యదర్శి కరీమ్, డైరెక్టర్ షేక్.మస్తాన్‌షరీఫ్‌లు మాట్లాడారు. గ్రంథాలయ పితామహుడు డాక్టర్ ఎన్.ఆర్. రంగనాథన్ 132వ జయంతిని పురస్కరించుకొని జాతీయ గ్రంథ పాలకుల దినోత్సవం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. 2001 సంవత్సరంలో లైబ్రరీ క్లైంట్ సర్వర్‌తో ప్రస్తుతం క్యాంపస్ వైడ్ నెట్‌వర్క్ అభివృద్ధి చేయబడుతుందన్నారు. 1900లకు పైగా ఆంగ్ల పుస్తకములు, డాక్యుమెంట్లు అందుబాటులో ఉన్నాయన్నారు. 3,20000 వేల పైలుకు పేజీలు డిజిటల్ చేయబడ్డాయని కార్యదర్శి షేక్.కరీమ్, డైరెక్టర్ షరీఫ్‌లతో పాటు ప్రిన్సిపాల్ జి.నాగమల్లేశ్వరరావు తెలియజేశారు.

## డ్యూటీలో ఉన్న డాక్టర్‌కు రక్షణ లేకపోవడం అమానుషం

### - ఐఎంఎ డాక్టర్ల నిరసన

**తెనాలి, ఆగస్టు 12 (ప్రభాతవార్త :** పశ్చిమ బెంగాల్‌లోని కోల్‌కత్తా మెడికల్ కళాశాలలో పిజి చదువుతూ అదే ప్రాంగణంలోని వైద్యశాలలో వైద్య సేవలు అందించే మౌనిక అనే పిజి స్టూడెంట్ పట్ల సెక్యూరిటీ కల్పించాల్సిన వారే కబళించి హత్య చేయడం అమానుషమని ఈ దురాగతాన్ని ఐఎంఎ విభాగం తీవ్రంగా ఖండిస్తుందని తెనాలి ఐఎంఎ అధ్యక్షురాలు డాక్టర్ విజయలక్ష్మీ తమ నిరసనను వ్యక్తం చేశారు. సోమవారం ఐఎంఎ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో విజయలక్ష్మీ మాట్లాడుతూ కోల్‌కత్తామెడికల్ కళాశాలలో రక్షణ కొరవడిందని, డ్యూటీలో ఉన్న డాక్టర్‌పై ఆఘాయిత్యం చేయడం అనంతరం హత్య చేయడం అత్యంత హేయమైన చర్య అని సభ్య సమాజం దీన్ని తీవ్రంగా ఖండించాలని మౌనికకు న్యాయం జరిగేలా చట్టపరంగా చర్యలు కఠినంగా తీసుకోవాలన్నారు. ఐఎంఎ ప్రధాన కార్యదర్శి డాక్టర్ పావని ప్రియాంక మాట్లాడుతూ ఐఎంఎ వైద్యులకు ఇది చీకటి రోజని డ్యూటీలో ఉన్న డాక్టర్‌కు రక్షణ లేని పరిస్థితి అమానుషమన్నారు. రక్షణ కల్పించే వారే ఘాతుకానికి పాల్పడటం అత్యంత హేయమైన చర్య అని తప్పు చేసిన వారికి శిక్ష పడాలన్నారు. మౌనికకు తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. డాక్టర్ చందు సాంబశివుడు మాట్లాడుతూ వైద్యశాలలో వైద్య సేవలు అందించే వైద్యుడికి రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేన్నారు. ముఖ్యంగా లేడీ డాక్టర్లు పని చేసే చోట సెక్యూరిటీగా మహిళలనే ఏర్పాట చేయాలన్నారు. ఈ సమావేశంలో ఐఎంఎ కోశాధికారి డాక్టర్ శ్యామ్‌ప్రసాద్, సెక్రటరీ డాక్టర్ జి.మధుబాబు, డాక్టర్లు సుబ్బారావు, రాధిక తదితరులు పాల్గొన్నారు.



## జనం సమస్యలు పార్లమెంట్‌లో ప్రస్తావనకు రాకపోవడం ఆందోళనకరం

**గుంటూరు కల్చరల్, ఆగస్టు 12,ప్రభాతవార్త :** జనం సమస్యలు పార్లమెంట్‌లో ప్రస్తావనకు రాకపోతే ఈ పార్లమెంట్ ప్రయోజనం ఏంటి అన్న ప్రశ్న దేశప్రజల్లో తలెత్తుతు ందని,జనం ఘోషే వినిపించడం మాయమై పోయిన పరిస్థితి ఆందోళనకరమని అవ గాహన సంస్థ నిర వ్రహించిన చర్చలో వక ్తలు అభిప్రా య పడ్డారు.రాజకీయ విశ్లేషకులు





చంద్రయ్య పార్ల మెంట్‌లో రైతుల సమస్యలపై చర్చ సక్రమంగా జరగటం లేదని, ఒక్కసారి ధరల పెరుగుదల ప్రసక్తి వచ్చిందిగానీ తగు చర్చ జరగలేదని నిరుద్యోగ సమస్య యువకుల నైరాశ్యం గురించి ఇసుమాత్రం ప్రసక్తి రాలేద న్నారు.చర్చలో రాడికల్ హ్యూమనిస్టు చంద్రశేఖర్,గుప్తా,ప్రజా చైతన్యవాణి కన్వీనర్ వి.వి.రావ్ తదితరులు ప్రసంగించారు.

## కళ్ళం కళాశాల్లో మత్తు పదార్ధాల రహిత ప్రతిజ్ఞ

గుంటూరు విద్య,ఆగస్టు 12,ప్రభాతవార్త : గుంటూరు రూరల్ చౌడవరంలోని కళ్ళం ఇంజనీరింగ్ కళాశాల్లో జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) ఆధ్వర్యంలో కళాశాల్లో ఘనంగా "డ్రగ్స్ రహిత ప్రతిజ్ఞ" కార్యక్రమాన్ని నిర్వహించారని కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎం.ఉమాశంకరరెడ్డి తెలిపారు.కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి.ఎస్.బి.రెడ్డి మాట్లాడుతూ డ్రగ్స్ వలన ఎన్నో జీవితాలు మధ్యలోనే నాశనం అవుతున్నాయన్నారు.విద్యార్థులు పొగాకు ,గుట్కా,డ్రగ్స్,మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా జాగ్రత్త వహించాలన్నారు."నషా ముక్త్ భారత్ అభియాన్" కింద ప్రతిజ్ఞ చేయడానికి ఐక్యంగా మన సమాజం,కుటుంబం,స్నేహితులు మాత్రమే కాకుండా,మనం కూడా మందు రహితంగా ప్రారంభించడం కోసం మన కళాశాల్లో,మన ఊరిలో,మన జిల్లాలో,మన రాష్ట్రంలో,మన దేశంలో డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం అని ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమానికి కళాశాల విద్యార్థినీ విద్యార్థులు ఉపాధి కల్పనాధికారి పి.ఎల్.మాధవరావు,ఎన్ఎస్ఎస్ అధికారి అసోసియేట్ ప్రొఫెసర్ దొరశీల శ్రీనివాసులు పాల్గొన్నారు.



## ఈ క్రాప్ నమోదు చేసుకోండి..సంక్షేమ పధకాలు పొందండి

### -మండల వ్యవసాయాధికారి వెంకట్రావు

**కొల్లిపర,ఆగస్టు 12 ప్రభాతవార్త:** ఈ క్రాప్ నమోదు చేయటం వలన ఉచిత పంట భీమా..వడ్డీలేని పంట రుణాలు..పంట నష్టం..పెట్టుబడి రాయితీ..పంట కొనుగోలు వంటి సంక్షేమ పథకాలు పొందే అవకాశం ఉందని మండల వ్యవసాయా ధికారి వెంకట్రావు అన్నారు.సోమవారం మండల పరిధిలోని తూములూరు,దావులూరు, కొల్లిపర, చివలూరు తదితర గ్రామాలలో వ్యవసాయాధి కారులు ఈ క్రాఫ్ నమోదు కార్యక్రమం నిర్వహించి ఈ క్రాప్ చేయటం వలన ఉపయోగాల గురించి వివరించారు.ఈ సందర్భంగా వెంకట్రావు మాట్లాడుతూ రైతులందరూ ఈ క్రాప్ తప్పనిసరిగా నమోదు చేసుకోవాలన్నారు.కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారులు,రైతులు తదితరులు పాల్గొన్నారు.



ఈ క్రాప్ నమోదు చేస్తున్న వ్యవసాయాధికారులు

## మత్తుకు బానిస అయ్యారో జీవితాలు నాశనం అవుతాయి: ఎంపీపీ

**కొల్లిపర,ఆగస్టు 12 ప్రభాతవార్త:** మత్తు పదార్ధాలకు బానిస అవటం వలన తమ జీవితాలు నాశనం అయ్యే అవకాశం ఉందని ఎంపీపీ భీమవరపు పద్మావతి అన్నారు.సోమవారం మండల కేంద్రం కొల్లిపరలో మత్తు పదార్ధాల నుంచి భారత దేశాన్ని రక్షించాలంటూ ప్రజా ప్రతినిధులు, అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్ధులు ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా పద్మావతి మాట్లాడుతూ తల్లి దండ్రులు తమ పిల్లలను ఎప్పుడూ గమనిస్తూ ఉండాలన్నారు. కార్యక్రమంలో తహశీల్ధార్ గుమ్మడి సిద్ధార్ధ,ఇన్‌చార్జి ఎంపీడీఓ పూర్ణశంకరరావు,ఎంఈవోలు సాల్మన్‌రాజు,ఝాన్సిలత,పరిపాలనాధికారి చంద్రమోహన్,ఆర్ఐ శ్రీనివాసరావు పాల్గొన్నారు.





## రాష్ట్ర ఐటిశాఖా మంత్రి నారా లోకేష్‌ను కలిసిన తెదేపా డాక్టర్ సెల్ ఉపాధ్యక్షులు కడియాల

**నరసరావుపేట, ఆగస్టు 12 ప్రభాతవార్త :** రాష్ట్ర ఐటిశాఖా మంత్రి నారా లోకేష్‌ను సోమవారం టిడిపి డాక్టర్ సెల్ ఉపాధ్యక్షులు డాక్టర్ కడియాల వెంకటేశ్వరరావు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డాక్టర్ సెల్ ఆధ్వర్యంలో జరుగుతున్న వివిధ కార్యక్రమాలను వారు వివరించారు. అనంతరం డాక్టర్ కడియాల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ దర్శి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్‌సాగర్, నరసరావుపేట నియోజకవర్గ నాయకులు డాక్టర్ కడియాల రమేష్‌బాబులతో కలిసి పార్టీ యువనేత లోకేష్‌ను కలవడం జరిగిందన్నారు. రాష్ట్ర విద్య, ఐటిశాఖామంత్రిగా ఆయన ఆయా రంగాల్లో అనేక సంస్కరణలు, సంక్షేమ కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్ళేందుకు ప్రణాళికలను ఇప్పటికే సిద్ధం చేసుకున్నారని తెలిపారు. దర్శి నియోజకవర్గానికి సంబంధించిన వివిధ అభివృద్ధి కార్యక్రమాలు, పల్నాడు జిల్లాకు సంబంధించిన రాజకీయ అంశాలను ఈ సందర్భంగా మాట్లాడినట్లు డాక్టర్ కడియాల వెంకటేశ్వరరావు తెలియజేశారు.



# ఎంతకాలం లేనిపోని మాటలతో ప్రజలను మభ్యపెట్టాలని చూస్తారు జగన్ :ఎమ్మెల్యే ప్రత్తిపాటి

చిలకలూరిపేట, ఆగష్టు 12, ప్రభాతవార్త: ఒకప్పుడు చేతులలో అధికారం ఉందికదా అని ప్రతిపక్షమే లేకుండా చేద్దామని విర్రవీగిన వైకాపాను ప్రజలు నేడు అదే ప్రతిపక్ష హోదా కోసం అడుక్కునే దుస్థితికి పడేసినా మాజీ సియం జగన్‌రెడ్డికి బుద్ధి మార కుంటే ఎలా అని మాజీమంత్రి, టిడిపి ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు చురకలు వేశారు. సోమవారం తన నివాస ంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎంతసేపు సోషల్‌మీడియాలో ఫేక్ పోస్టులు, కల్లబొల్లి మాటల తో సెంటిమెంట్ డ్రామాలు తప్ప వాస్తవంలోకి రాకపోతే ఎలా అని ప్రశ్నించారు. ఐదు సంవత్సరాల తన పాలనలో రైతుల పంటల భీమా ప్రీమియంను బకాయిలు పెట్టి వాటిని కొత్త ప్రభుత్వం చెల్లించలేదని దొంగ ఏడుపులు ఎడవటం ఆయనకే చెల్లిందని ప్రత్తిపాటి ఎద్దేవా చేశారు. అదే క్రమంలో ఇప్పుడు ఇసుక, గ్రావెల్, గ్రానైట్, రేషన్ బియ్యం అంటూ ఐదు సంవత్సరాల వైకాపా హయంలో జరిగిన దారుణాలన్నింటిని కూటమి నేతలకు ఆపాదించాలని, ఆ బురద వారిపై చల్లాలని విఫల ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. ఎంతకాలం లేనిపోని మాటలతో ప్రజలను మభ్యపెట్టాలని చూస్తారు అని ప్రత్తిపాటి ప్రశ్నించారు. జగన్‌రెడ్డిలాంటి అరాచకవాది, ముఖ్యమంత్రి చంద్రబాబు వంటి సంక్షేమసారధి, అభివృద్ధి దార్శనికుడికి మధ్యతేడాను ప్రజలంతా గమనిస్తున్నారని జగన్ గుర్తుంచుకోవాలన్నారు. రాష్ట్రంలో 84వేల మందికి పైగా ధాన్యం రైతులకు జగన్ బకాయిలను కూటమి ప్రభుత్వం ఇప్పుడు ఒక్కొక్కటిగా చెల్లిస్తుండటం నిదర్శనం కాదా అని నిలదీశారు. అయిన కాంట్రాక్టర్లకు బిల్లుల రూపంలో దోచి



పెట్టటానికి జగన్ ధాన్యం బకాయిలు రూ1674.47 కోట్లు బకాయిపెట్టి పోతే మానవతా దృక్పదంతో చంద్రబాబు ఆ సమస్యను పరిష్కరిస్తున్నాం"న్నారు. గతనెలలో వెయ్యి కోట్లు చెల్లించిన కూటమి మిగిలిన రూ674 కోట్లు ఈ నెలలో చెల్లించిందన్నారు. అంతే కాకుండా ఇకపై ధాన్యం అమ్మిన రైతులకు 48 గంటల్లో తమ బ్యాంకు ఖాతాలకు నిధులు జమయ్యేలాగా చర్యలు తీసుకుంటున్నారన్నారు. వర్షాకాలంలో ఇబ్బంది లేకుండా రైతులందరికి 90శాతం సబ్సిడీపై టార్పాలిన్‌లు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. త్వరలో రాష్ట్రంలోని కౌలు రైతులందరికి గుర్తింపు కార్డులు అందివ్వను న్నామని తెలిపారు. కళ్లముందు ఇవన్నీ జరుగుతున్నా కూటమి ప్రభుత్వంపై ఇంకా అవాకులు, చెవాకులు పేలితే ప్రజలు సరైన గుణపాఠం చెపుతారని హెచ్చరించారు. వైకాపాకు మిగిలిని 11మంది ఎమ్మెల్యేలను అయినా జాగ్రత్తగా కాపాడుకొని, ప్రజలకు ఇకనైనా దగ్గరయ్యే తీరు మార్చుకోవాలని, బెంగుళూరు ప్యాలెస్‌లో కాకుండా ప్రజల మధ్య ఉండేందుకు ప్రయత్నించాలని ప్రత్తిపాటి హితవు పలికారు.

# పల్నాడు జిల్లా వార్త



## హెచ్ఐవి-ఎయిడ్స్ పై ప్రజల్లో అవగాహన కల్పించాలి : కలెక్టర్ అరుణ్‌బాబు పిలుపు

నరసరావుపేట, ఆగస్టు 12 ప్రభాతవార్త : హెచ్ఐవి-ఎయిడ్స్ పై ప్రజల్లో అవగాహన కల్పించాలని పల్నాడు జిల్లా కలెక్టర్ పి అరుణ్‌బాబు పిలుపునిచ్చారు. సోమవారం నాక్ నేతృత్వంలో, రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాల మేరకు ఎనిమిది వారాలపాటు మీకు తెలుసా క్యాంపెయిన్ జరుగుతుందని ఆయన తెలిపారు. అంతర్జాతీయ యువజన దినోత్సవం కార్యక్రమాలను జిల్లాలోని ఎన్జీవోలు, హెచ్ఐవి పై పనిచేసే వారి సహకారంతో నిర్వహించడం జరుగుతుందన్నారు. హెచ్ఐవీ బాధితుల పట్ల చిన్న చూపు, వివక్షను తగ్గించి వారి జీవిత కాలాన్ని పెంచేందుకు కృషి చేయాలని కలెక్టర్ పిఅరుణ్‌బాబు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జేసి సూరజ్ గానోరె, డిఆర్ఓ వినాయకం, ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ జిల్లా పి.డి. ఉమారాణి,



గోడపత్రికలు అవిష్కరిస్తున్న జిల్లా కలెక్టర్, అధికారులు

సందర్భంగా హెచ్ఐవి పై రూపొందించిన వివిధ రకాల పోస్టర్స్, స్లోగన్లను కలెక్టర్ అవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 8రకాల అంశాలపై అవగాహన డిఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ రవి, డిఎల్‌ఏటిఓ మురళి, హాండ్స్ ఆఫ్ కంపాషన్ పీడీ ఆనంద బెంజిమన్ తదితరులు పాల్గొన్నారు.

# జవహర్ నవోదయలో హ్యాండ్ బాల్ స్పోర్ట్స్ మీట్‌ను ప్రారంభించిన కలెక్టర్ అరుణ్‌బాబు

**చిలకలూరిపేట, ఆగష్టు 12, ప్రభాతవార్త:** మండలంలోని మద్దిరాల గ్రామంలో ఉన్న జవహర్ నవోదయ విద్యాలయంలో మూడు రోజులపాటు జరగనున్న రీజినల్ హ్యాండ్‌బాల్ మీట్ 2024 పోటీలను పల్నాడుజిల్లా కలెక్టర్ అరుణ్‌బాబు ప్రారంభించారు. తొలుత కలెక్టర్ క్రీడా జ్యోతిని ప్రజ్వలన చేశారు. అనంతరం క్రీడాకారుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఈ పోటీలలో వివిధ రాష్ట్రాలకు చెందిన జవహర్ నవోదయ పాఠశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొంటున్నారు.




# సేవా కేంద్రాల ద్వారా రైతులకు మెరుగైన సేవలు: ఎమ్మెల్యే జీవి

**ఈపూరు, ఆగస్టు12, ప్రభాతవార్త:** రైతులను నట్టేట ముంచిన జగన్‌ను గద్దెదించి బుద్ధి చెప్పారని, వైకాపా పాలనలో రైతు భరోసా కేంద్రాలకు అక్రమాలకు నిలయాలుగా మారాయని ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు విమర్శించారు. మండలంలోని కొచ్చర్ల గ్రామంలో రైతులకు సబ్సిడీపై విత్తనాలు, ఎరువులు పంపిణీ కార్యక్రమం సోమవారం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే జీ.వీ మాట్లాడుతూ జగన్ రైతు భరోసా కేంద్రాలను దోపిడి కేంద్రాలుగా మార్చారని మండిపడ్డారు. జగన్ పాలనాలోపం వల్ల రైతుల ఆత్మహత్యలు పెరిగిపోయాయన్నారు. ప్రస్తుత



కూటమి ప్రభుత్వం సీఎం చంద్రబాబునాయుడు రైతు సంక్షేమాభివృద్ధికి పెద్ద పీట వేస్తున్నారని చెప్పారు. రైతు సేవా కేంద్రాల ద్వారా రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా మెరుగైన సేవలు ప్రభుత్వం కల్పిస్తుందని పేర్కొన్నారు. రైతులకు మంచి రోజులు వచ్చాయని వ్యవసాయం లాభసాటి కాబోతుందన్నారు. కార్యక్రమంలో ఏడిఏ రవిబాబు, ఏవో రామారావు, తెదేపా నాయకులు జగ్గారావు, జనసేన నాయకులు శ్రీనివాసరావు, వ్యవసాయ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నూతన బస్సు సర్వీస్‌లతో ప్రయాణికులకు సౌకర్యం : ఎమ్మెల్యే డాక్టర్ అరవిందబాబు

**నరసరావుపేట, ఆగస్టు 12 ప్రభాతవార్త :** నరసరావుపేట బస్సు డిపో నుండి సోమవారం నూతన బస్సు సర్వీస్‌ను ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి డిపో మేనేజర్ బత్తుల వీరాస్వామి అధ్యక్షత వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ స్థానిక డిపోనుండి హైదరాబాద్‌కు సూపర్ లగ్జరీ బస్సును ఏర్పాటు చేయటం సంతోషమన్నారు. సియం చంద్రబాబునాయుడు నాయకత్వంలోని ప్రభుత్వం ఏర్పాడిన తర్వాత జిల్లా కేంద్రం నుండి నూతన బస్సు సర్వీస్‌లు పలు ఏర్పాటు చేసుకోవటం జరుగుతుందన్నారు. త్వరలోనే ఆర్టీసీ బస్సులలో ఉచిత బస్సు పథకంఅమలులోకి వస్తుందని తెలిపారు. ప్రజలు చక్కగా ఆర్టీసీ సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆర్టీసీ తమది అని భావించి ప్రతి ఒక్కరు ఆదరించాలని కోరారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబుతో పాటు పార్టీ నాయకులు, డిపో అధికారులు పాల్గొన్నారు.



# నాదెండ్ల మండలంలో పలు గ్రామాలలో పర్యటించిన కేంద్ర అధికారుల బృందం

నాదెండ్ల, ఆగష్టు12, ప్రభాతవార్త: కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖలోని ఆర్థిక వ్యవహారాల విభాగ సంయుక్త కార్యదర్శి, సీనియర్ ఐఎఎస్ అధికారి సోలోమెన్ అరోకియారాజ్ తొలుత మండలంలోని ఆదర్శ గ్రామమైన చిరుమామిళ్లలో పర్యటించారు. జలశక్తి అభియాన్ కింద జలజీవన్ మిషన్ పథకం ద్వారా గ్రామంలో జరిగిన పలు అభివృద్ధి పనులను సోలోమేన్ అరోకియారాజ్ సారధ్యంలోని కేంద్రస్థాయి అధికారుల బృందం పరిశీలించారు. దీనిలో బాగంగా లింగారావుపాలెం రోడ్‌లో ఉన్న సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ మంచినీటి చెరువు వద్దకు చేరుకొని జలజీవన్ మిషన్‌ద్వారా చేపట్టిన పనులను ఆరా తీసారు. చెరువు రక్షణకొరకు ఇనుపకంచె ఏర్పాటు చేసినట్లు అధికారులు వారికి వివరించారు. చెరువు విస్తీర్ణం, పూర్తి స్థాయి నిల్వ సామర్ధ్యం, గ్రామంలో ఉన్న జనాభా వివరాలను ఆరోకియారాజ్



తూబాడు గ్రామంలో మంచినీటి చెరువును పరిశీలిస్తున్న కేంద్ర అధికారుల బృందం

అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఓవర్‌హెడ్ ట్యాంక్‌లో ఉన్న ప్రాంగణంలో అధికారుల బృందం మొక్కలు నాటారు. గ్రామ సచివాలయంలో మంచినీటి పారిశుధ్య కమిటి సభ్యులు, గ్రామస్తులతో ఏర్పాటుచేసిన సమావేశంలో పాల్గొని సభ్యులచేత నీటి నాణ్యత పరీక్షలు కూడా బృందం చేయించింది. గ్రామస్థులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర భూగర్భ జలవనరులశాఖ ఉన్నతాధికారి మాధవ్, జలజీవన్ మిషన్ జిల్లా అధికారి, ఆర్‌డబ్ల్యుయస్ ఎస్ఈ కిరణ్‌కుమార్, సురేష్, డ్రామాపీడి జోసఫ్‌కుమార్, డిఈ ఎదుకొండలు, యంపిడిఓ జాకీర్‌హుస్సేన్, ఎపిఒ పుష్పరాజ్, ఎపియం సాంబశివరావు, పంచాయితీ కార్యదర్శి స్వాతి, ముత్యాలరాజు, ఎఈ శ్రీనివాసరావు, రంగారావు, సూర్యతేజ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలు అట్టడుగు వర్గాలకు అందాలి

## సీనియర్ సివిల్ జడ్జి శ్రీనివాసరావు

**రెంటచింతల, ఆగస్టు 12 ప్రభాతవార్త:** ప్రభుత్వ పథకాలు, న్యాయం అట్టడుగు పేద వర్గాలకు అందాలని సీనియర్ సివిల్ జడ్జి వై శ్రీనివాసరావు కోరారు. గురజాల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యాన స్థానిక మండల పరిషత్, వైద్యశాఖ ఆధ్వర్యాన సోమవారం మండలంలోని జెట్టిపాలెంలో మెడికల్ క్యాంపు, న్యాయ అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు అట్టడుగు వర్గాలకు చేరాలన్న ఉద్దేశ్యంతో గ్రామంలో న్యాయ సదస్సు, మెడికల్ క్యాంపు నిర్వహించామన్నారు. అడిషనలన జూనియర్ సివిల్ జడ్జి కెవివి సత్యనారాయణ న్యాయ సాయంపై అవగాహన కల్పించారు. డాక్టర్ ప్రదీప్ ఆధ్వర్యాన ఉచిత వైద్య శిబిరం నిర్వహించి మందులను అందజేశారు. అనంతరం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి వసతి సదుపాయాలపై అడిగి తెలుసుకున్నారు. రెంటచింతల భవిత సెంటర్‌ను సందర్శించి విద్యార్థినికి వినికిడి యంత్ర పరికరం అందించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ మందపాటి శ్రీనివాసరెడ్డి, ఎస్కే జానీబాషా, రెంటచింతల స్టేషన్ హౌస్ ఆఫీసర్ ఆంజనేయులు, ఎంఈవో శివనాగేశ్వరరావు, ఈవోపీఆర్డీ కోటేశ్వరరావు, ప్రిన్సిపాల్ దేవరకొండ రాజకుమారి, పంచాయతీ కార్యదర్శులు బాలునాయక్, దానయ్య, నాగులునాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎమ్మెల్యే కన్నా జన్మదిన వారోత్సవాలు

**సత్తెనపల్లి, ఆగస్టు 12 ప్రభాతవార్త :** పట్టణంలో ఘనంగా ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ జన్మదిన వారోత్సవాలను నిర్వహించారు. నిరుపేదలకు భోజన ప్యాకెట్లను సోమవారం పంపిణీ చేశారు. నాయకులు డి.జానకి రామారావు, నరేంద్ర, కొత్త లక్ష్మయ్య, వనమా నాగేశ్వరరావు, దస్తగిరి తదితరులు ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. ఈ నెల 13న ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ జన్మదినాన్ని పురస్కరించుకొని 6వ రోజు నిరుపేదలకు భోజన ప్యాకెట్లను అందించడం జరిగిందన్నారు. పేదలకు సేవ చేయడంలో సంతృప్తి ఉంటుందని వారు తెలియజేశారు. ప్రజా ప్రతినిధిగా కన్నా లక్ష్మీనారాయణ చేసే కార్యక్రమాలు ఎంతో ఉత్తమమైనవని వక్తలు ఈ సందర్భంగా తెలియజేశారు.



# ఒయాసిస్ ఆధ్వర్యంలో కెజె ఆసుపత్రి ఆవరణలో ఉచిత వైద్య శిబిరం

**చిలకలూరిపేట, ఆగష్టు12, ప్రభాతవార్త:** స్వచ్ఛంద సేవాసంస్థ ఒయాసిస్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో పట్టణంలోని కెజె ఆసుపత్రి ఆవరణలో సోమవారం రక్తహీనత మీద (అనీమియా) ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో పాల్గొన్న రోగులకు ఉచితంగా రక్తపరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఒయాసిస్ సంస్థ అధ్యక్షురాలు డాక్టర్ కందిమళ్ల జయమ్మ మాట్లాడుతూ రక్తహీనత అంటే ఏమిటి, ఎందుకు వస్తుంది, దానివలన కలిగే బాదలు ఏంటి, దానికి ఏ విధంగా చికిత్స తీసుకోవాలి అనే దాని గురించి అవగాహన కల్పించారు. ఈ శిబిరంలో డాక్టర్ జయమ్మ కుమార్తె ఎన్ఆర్ఐ డాక్టర్ హిమబిందు, వారి మనవరాండ్రు డాక్టర్ త్రిషనైనిక, శ్రీయనియతి గర్భిణీ స్త్రీలకు గ్రూప్ డిస్కషన్ నిర్వహించారు. అనిమియా గురించి రోగులకు పూర్తిస్థాయిలో వారు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఇన్నర్‌వీల్ క్లబ్ అధ్యక్షురాలు గట్టు సరోజని, ఒయాసిస్ కార్యదర్శి కరణం విజయలక్ష్మీ, డైరక్టర్లు కోలా విజయలక్ష్మీ, డాక్టర్ ప్రఫుల్లా దేవి, ఇన్నర్‌వీల్ కార్యదర్శి జయలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# 16నుండి రెవెన్యూ గ్రామ సభలు : తహశీల్దార్

యడ్లపాడు, అగష్టు 13, ప్రభాతవార్త : మండల పరిధిలోని రెవెన్యూ గ్రామాలలో రెవెన్యూ గ్రామ సభలు ఈ నెల 16వ తేది నుండి నిర్వహించటం జరుగుతుందని తహశీల్దార్ జె విజయశ్రీ తెలిపారు. ఈ సందర్బంగా అమె వివరిస్తూ సిసిఎల్ఏ అంధ్రప్రదేశ్ మరియు జిల్లా కలెక్టర్, రెవెన్యూ విభాగపు అధికారి ఆదేశాలను సారంగా నిర్వహించనున్నామని, ఈ గ్రామ సభలలో మండల సర్వేయర్, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ సంబంధిత రెవిన్యూ అధికారి, గ్రామ సర్వేయర్ హాజరై గ్రామములో రెవెన్యూ సంబంధిత సమస్యలు అనగా నిషేదిత భూములు, చుక్కల భూములు, నోషనల్ ఖాతాలను రెగ్యులర్ ఖాతాలుగా మార్చుట, అసైన్డ్ భూములను మరియు లినేటెడ్ భూములు, ఖాతా నెంబర్లుకు అధార్ నమోదు, రైతు సేవలో రెవెన్యూ శాఖ విజయవంతం చేయాలని అదేశించడమైనదని తెలిపారు. సంబంధిత అంశములను స్వీకరించి, సమస్యలకు పరిష్కారములు చూపుతూ గ్రామ సభలను నిర్వహించటం జరుగుతుందన్నారు.

**.గ్రామ సభల వివరాలు :** 16వ తేది ఉదయం 9గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు రెవెన్యూ గ్రామం కొండవీడు, కొత్తపాలెం గ్రామంలోని గ్రామ సెక్రటరేట్ నందు. 20వ తేది చెంఘీస్ఖాన్‌పేట, 22వ తేది ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం 1గంటవరకు మైదవోలు, తదుపరి 4గంటల వరకు లింగారావుపాలెం గ్రామ సెక్రటరేట్‌లో, 27వ తేది సొలస, 29వ తేది తిమ్మాపురం, సెప్టెంబర్ 3వ తేది ఉన్నవ, 5వ తేది మర్రిపాలెం, 10వ తేది వంకాయలపాడు, బోయపాలెం, ఉప్పరపాలెం, 12వ తేది కారుచోల, 17వ తేది సందెపూడి, 19వ తేది తుర్లపాడు, 24వ తేది జాలాది, 26వ తేది యడ్లపాడు గ్రామాలలో నిర్వహించటం జరుగుతుందన్నారు. సదస్సులకు అయా గ్రామాల గ్రామ రెవెన్యూ అధికారులు, గ్రామ సర్వేయర్లు, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్, మండల సర్వేయర్, ఎండోమెంట్ డిపార్ట్‌మెంట్, వక్ఫ్ బోర్డు, రిజిస్ట్రేషన్ డిపార్ట్ మెంట్ మరియు పారెస్టు భూములు ఉన్నచోట ఫారెస్టు అధికారులు హాజరు కావాలని తెలపటం జరిగిందని, గ్రామ రెవెన్యూ అధికారులు, గ్రామ రెవెన్యూ రికార్డులు అనగా అర్ఎస్అర్, ఎఫ్ఎల్అర్, ఎమ్‌డిఅర్ డిఎల్అర్ తదితర రికార్డులతో హాజరవ్వవలెనని, గ్రామ ప్రజలకు రెవెన్యూ సదస్సులు విషయమై గ్రామములలో దండోరా మరియు మైక్‌లద్వారా తెలియజేయవలసిందిగా అదేశించటం జరిగిందన్నారు.

# మంత్రి నారా లోకేష్‌ను కలిసిన మల్లిబాబు

**సత్తెనపల్లి, ఆగస్టు 12 ప్రభాతవార్త :** రాష్ట్ర విద్య, ఐటిశాఖామంత్రి నారా లోకేష్‌ను సోమవారం సత్తెనపల్లి నియోజకవర్గ యువ నాయకులు మన్నెం శివనాగమల్లేశ్వరరావు (మల్లిబాబు) మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మల్లిబాబు మాట్లాడుతూ యువ నాయకులు నారా లోకేష్‌ను కలవడం సంతోషంగా ఉందన్నారు. మర్యాదపూర్వకంగా ఆయనను కలివడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సిఎం చంద్రబాబునాయుడు నాయకత్వంలో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు పరుగు పెడుతున్నాయని ఈ సందర్భంగా నాయకులు మల్లిబాబు తెలియజేశారు.



# వైకాపా నాయకులకు కన్నీటి వీడ్కోలు

## -పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి

**నరసరావుపేట, ఆగస్టు 12 ప్రభాతవార్త :** నరసరావుపేట నియోజకవర్గంలో వివిధ కారణాలతో కనుమూసిన వైకాపా నాయకులకు అంతిమయాత్రను సోమవారం నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. రొంపిచర్ల మండలం ఎడ్వర్డుపేట వైకాపా నాయకులు బొడ్డూరి రాజశేఖర్‌రెడ్డి అంతిమయాత్రలో ఆయన పాల్గొని స్వయంగా ట్రాక్టర్ నడిపారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. గ్రామంలో అంతిమయాత్ర కార్యక్రమానికి గ్రామ పెద్దలు, వైకాపా నాయకులు, మండల పార్టీ నాయకులు హాజరయ్యారు. అదే విధంగా కొండ కావూరు గ్రామంలో కనుమూసిన వైకాపా నాయకులు సారెడ్డి వెంకటేశ్వరరెడ్డి మృతదేహాన్ని ఆయన సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన మృతిపట్ల సంతాపాన్ని వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి వెంట పార్టీ మండల నాయకులు, ప్రజా ప్రినిధులు ఉన్నారు.



# సర్పంచ్‌లు, కార్యదర్శులకు శిక్షణా తరగతులు

**మాచర్ల, ఆగస్టు 12 ప్రభాతవార్త:** పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం మండల పరిధిలోని సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులకు మూడు రోజులపాటు శిక్షణా తరగతులను ప్రారంభించారు. మహాత్మాగాంధీ, అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఏపీఎస్ఐఆర్డీ రాష్ట్ర అబ్జర్వర్ మోహన్‌రావు ఈ తరగతులను ప్రారంభించి పలు సూచనలు చేశారు. పంచాయతీ పాలన, వ్యర్థాల నిర్వహణ, గ్రామాభివృద్ధి ప్రణాళిక తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సరోజినిదేవి, ఈవోపీఆర్డీ వీసం కోటేశ్వరరావు, సర్పంచ్‌లు, కార్యదర్శులు పాల్గొన్నారు.




# కౌలు రైతులకు సీసీఆర్సి త్వరితగతిన మంజూరు చేయాలి

**నూజెండ్ల, ఆగస్టు12, ప్రభాతవార్త:** అర్హులైన కౌలు రైతులకు పంట సాగుదారు హక్కు పత్రాలు త్వరితగతిన మంజూరు చేయాలని మండల తహశీల్దార్ జి. రమేష్‌కుమార్ ఆదేశించారు. మండల తహశీల్దార్ కార్యాలయంలో రెవిన్యూ, వ్యవసాయ శాఖ సిబ్బందితో సమీక్షా, సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీసీఆర్సిలతో కౌలు రైతులకు బహుల ప్రయోజనాలు ఉన్నాయని త్వరితగతిన మంజూరు చేయాలని చెప్పారు. సమావేశంలో వ్యవసాయాధికారి సుగుణాబేగం, డిటి అర్జున్‌నాయక్, ఏఈవో ఎలీషా తదితరులు పాల్గొన్నారు.



# సర్పంచ్‌లు, కార్యదర్శులకు శిక్షణ

**వినుకొండ, ఆగస్టు12, ప్రభాతవార్త:** వినుకొండ, నూజెండ్ల మండల ప్రజాపరిషత్ కార్యాలయం నందు గ్రామ సర్పంచ్‌లు, కార్యదర్శులకు ఈ నెల 12,13,14 తేదిల్లో మూడు రోజులు పాటు రిఫ్రెషర్ ట్రైనింగ్ క్లాసులు నిర్వహించడం జరుగుతుందని ఎంపిడివోలు నరసయ్య, వీరభద్రాచారిలు తెలియజేశారు. తప్పనిసరిగా ఈ క్లాసులకు హాజరై విధులు గురించి అవగాహన పెంపొందించుకోవాలని వారు కోరారు. కార్యక్రమంలో ఈవోపిఆర్డి రవికుమార్, మోహన్‌చందు, ట్రైనర్ ఉదయ్‌కుమార్, సర్పంచ్‌లు, కార్యదర్శులు పాల్గొన్నారు.



# పరిశుభ్రత ప్రాధాన్యత ప్రతి ఒక్కరు గుర్తించి పాటించాలి : ఎమ్మెల్యే డా.అరవిందబాబు

**నరసరావుపేట, ఆగస్టు 12 ప్రభాతవార్త :** నరసరావుపేట పట్టణంలో పరిశుభ్రత ప్రాధాన్యత ప్రతి ఒక్కరు గుర్తించాలని, అధికారులు నిర్వహిస్తున్న కార్యక్రమాలకు తమ వంతు సహకారం అందించాలని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు అన్నారు. సోమవారం పట్టణంలో నిర్వహించిన ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్‌లో పాల్గొని మాట్లాడారు. స్థానిక 24,25,26,33వార్డుల్లో ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్ ప్రారంభించి ఆయన స్వయంగా పాల్గొన్నారు. ఆయా వార్డుల్లో రోడ్లపైచెత్తను తొలిగించారు. డ్రైన్లలో సిల్ట్‌ను ఎమ్మెల్యే స్వయంగా తీసారు. అనంతరం మాట్లాడారు. దోమల నివారణ కొరకు ప్రత్యేక ఫాగింగ్ చేస్తున్నామన్నారు. ప్రజల ఆరోగ్యానికి అత్యధిక ప్రాధాన్యతను కల్పిస్తామన్నారు. గతంలో వైకాపా పాలన దారుణంగా ఉండేదని, అవినీతి మినహా ప్రజల ఆరోగ్యంపై ఎటువంటి శ్రద్ధ వారికి లేదన్నారు. అధికారులు, ప్రజలు సంయుక్తంగా ఎక్కడా అపరిశుభ్రత లేకుండా స్వచ్ఛ నరసరావుపేటను తయారు చేసుకోవాలని ఆరోగ్యమే మహాభాగ్యమని ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు. కార్యక్రమంలో ఆయన వెంట ఆయా వార్డుల పార్టీ నాయకులు, కమిషనర్ సి.రవిచంద్రారెడ్డి, మాజీ కౌన్సిలర్లు పాల్గొన్నారు.




# రాష్ట్ర చెస్ టోర్నమెంట్ విజేతలకు బహుమతులు

**నరసరావుపేట, ఆగస్టు 12 ప్రభాతవార్త :** ఎంఎఎం కళాశాల విద్యాసంస్థల ఛైర్మన్ ఎం.ఆర్.శేషగిరిరావు, నెల్లూరి సూపర్ స్పెషాలిటీ హాస్పటల్ అధినేత డాక్టర్ నెల్లూరి రమేష్, రాష్ట్ర చెస్ అసోసియేషన్ సంయుక్తంగా నిర్వహించిన రాష్ట్రస్థాయి టోర్నమెంట్ ముగిసింది. సోమవారం విజేతలకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ పోటీలలో సుమారు 350 మంది పాల్గొన్నట్లు వారు తెలిపారు. ఏపి, తెలంగాణ రాష్ట్రాల నుండి క్రీడాకారులు హాజరయ్యారన్నారు. మొదటి బహుమతిని హర్షవర్ధన్‌చారి, ద్వితీయ బహుమతిని వెంకటరమణ, తృతీయ బహుమతిని క్రాంతికిరణ్ గెలుపొందినట్లు ఛైర్మన్ ఎం.ఆర్.శేషగిరిరావు ఈ సందర్భంగా తెలియజేశారు.

ఎంఎఎం ఫార్మసీ కళాశాలలో నషా ముక్త్ భారత్ అభియాన్‌పై అవగాహన...


ఎంఎఎం ఫార్మసీ కళాశాలలో నషా ముక్త్ భారత్ అభియాన్‌పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రిన్సిపాల్ ఎం.ప్రసాదరావు అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథులుగా ఛైర్మన్ ఎం.ఆర్.శేషగిరిరావు, వైస్ ప్రిన్సిపాల్ వై.నరసింహారావు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు పాల్గొని మాట్లాడారు. ఏ దేశానికైనా యువశక్తి అవసరమన్నారు. డ్రగ్స్ రహితంగా ఉంటామని ప్రతిజ్ఞ చేయించారు. మత్తు పదార్థాల వలన కలిగే అనర్థాలను వివరించారు.

# గ్రాండ్‌గా 'డబుల్ ఇస్మార్ట్ ప్రి రిలీజ్ ఈవెంట్



**ఉస్తాద్ రామ్ పోతినేని**, డాషింగ్ డైరెక్టర్ పూరి జగన్నాథ్ డెడ్లీ కాంబినేషన్‌లో మోస్ట్ - వెయిటెడ్ పాన్ ఇండియా మూవీ 'డబుల్ ఇస్మార్ట్ సెన్సేషనల్ ప్రమోషనల్ కంటెంట్‌తో నేషనల్ వైడ్‌గా హ్యూజ్ బజ్ క్రియేట్ చేస్తోంది. ఈమూవీలో బాలీవుడ్ స్టార్ సంజయ్ దత్ పవర్‌ఫుల్ క్యారెక్టర్ చేస్తున్నారు. పూరి కనెక్ట్ బ్యానర్‌పై పూరి జగన్నాథ్, ఛార్మికౌర్ గ్రాండ్‌గా నిర్మించిన ఈ సినిమాలో రామ్ పోతినేనికి జోడిగా కావ్యథాపర్ నటించింది. డబుల్ ఇస్మార్ట్ ఆగస్టు 15న స్వాతంత్ర్యదినోత్సవం రోజున తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో వరంగల్‌లో 'డబుల్ ఇస్మార్ట్ ప్రీ రిలీజ్ ఈవెంట్ చాలాగ్రాండ్‌గా జరిగింది.
గ్రాండ్‌గా జరిగిన ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో ఉస్తాద్ రామ్‌పోతినేని మాట్లాడుతూ, ఇస్మార్ట్ శంకర్ ప్రీరిలీజ్ ఈవెంట్‌కి ఇక్కడికి వచ్చాం, మళ్లీ డబుల్ ఇస్మార్ట్ ఈవెంట్‌కి ఇక్కడి రావడం చాలా హ్యాపీగా వుంది. మణిశర్మ అద్భుతమైన ఆల్బం ఇచ్చారు. స్క్రీన్ మీద చూశాక పాటలు ఇంకా నెక్స్ట్‌లెవల్‌కి వెళ్తాయి. సంజయ్ దత్‌తో కలిసి పనిచేయడం ఆనందంగా వుంది. ఈ పాత్రని ఆయన తప్పితే మరొకరు చేయలేరు. కావ్యచాలా మంచి అమ్మాయి చాలా హార్డ్‌వర్క్ చేసింది. విష్ హానెస్ట్‌గా తనపని తను చేస్తూ ఉంటాడు. ఛార్మిగారు ఫైటర్ అమెలేకుంటే సినిమా పాజిబుల్ అయ్యేది కాదు. పూరీతో ఎనర్జీషేర్ చేసుకోవడం చాలా హ్యాపీగా వుంది. ఆయనతో కలిసి పనిచేసినప్పుడుకిక్ నెక్ట్‌లెవల్‌లో వుంటుంది. పూరి మోస్ట్ ఇన్‌స్పైరింగ్ డైరెక్టర్స్ ఆఫ్ తెలుగు సినిమా.
డైరెక్టర్ పూరి జగన్నాథ్ మాట్లాడుతూ,మీరు ఊరు రాకుండా మిమ్మల్ని కలవకుండా మిమ్మల్ని కలవకుండా మా సినిమా రిలీజ్ అవ్వవ్. డబుల్ ఇస్మార్ట్ సినిమా ఆగస్టు15న రిలీజ్ అవుతుంది. డబుల్ ఇస్మార్ట్ గురించి మాట్లాడాలంటే ఒకే ఒక పేరు.. రామ్ పోతినేని. ఇస్మార్ట్ శంకర్, డబుల్ ఇస్మార్ట్.. రామ్‌పోతినేని ఎనర్జీ. రామ్‌ని సెట్స్‌లో చూసినప్పుడు తన కసికనిపిస్తుంది. అది నన్ను చాలా ఎక్సయిట్ చేస్తుంది. తన క్యారెక్టర్, హెయిర్‌స్టయిల్, నడక, స్లాంగ్ .. ఇవన్నీ తను పెర్ఫార్మ్ చేయడం వలనే అవుతుంది. తన వెరీ గుడ్ యాక్టర్, డ్యాన్సర్.రామ్ పోతినేని లేకపోతే ఇస్మార్ట్ శంకర్ లేదు. థాంక్‌యూ రామ్. ఈ సినిమాలో పనిచేసిన యాక్టర్స్‌కి, టెక్నిషియన్స్‌కి థాంక్స్.చార్మికౌర్ మా కంపెనీ స్ట్రెంత్. ఏదైనా పని చెబితే చేసుకొస్తుంది. చాలా హార్డ్‌వర్కర్. ఫిలింమేకింగ్‌లో హార్డ్‌టైమ్‌లో తను,తన వెనుక విష్ వెనుకనిల్చుంటాడు. థాంక్‌యూ విష్. ఈ ఈవెంట్‌కు వచ్చిన అందరికీ. పోలీస్ డిపార్ట్మెంట్‌కి థాంక్స్.ఆగస్ట్ 15 సినిమా రిలీజ్ అవుతుంది. ప్లీజ్ వెళ్లి చూడండి.. రామ్ పోతినేని మిమ్మల్నిఎంటర్‌టైనర్ చేయడానికి రెడీగా వున్నారుఅని అన్నారు. హీరోయిన్ కావ్యథాపర్ మాట్లాడుతూ, మీ అభిమానం చూస్తుంటే ఒకడ్రీంలా వుంది. ఈ సినిమా నాకు చాలా స్పెషల్. ఈ జర్నీ వెరీ స్పెషల్. ఇందులో మంచి క్యారెక్టర్ ఇచ్చిన పూరీకి చాలా థాంక్‌యూ. అందరికీ పేరుపేరున థాంక్స్.ఆగస్టు 15న డబెల్ కామెడీ, డబుల్ యాక్షన్, డబుల్ మ్యూజి క్‌లా వుంటుంది. మార్ ముంత చోడ్ చింతా అని అన్నారు.

## యాభై సంవత్సరాల క్రితమే తయారైన తొలి దళిత చిత్రం 'కాలం మారింద్ధి



1972 సంవత్సరం తెలుగు సినిమా చరిత్రలో ఒక మరుపురాని మధుర ఘట్టం. సంవత్సరానికి దాదాపు నలభై నుండి ఏభై చిత్రాలు తయారవుతున్న రోజులవి. సగటు నిర్మాత లక్షల కొద్దీ పెట్టుబడి పెడతారు కనుక, మనసంతా వ్యాపారం, విజయావకాశాల మీదే కేంద్రీకృతం కావటం సహజమే. దర్శకుడు కూడా బాక్సాఫీసును సంచనలనం చేయగల చిత్రమే ఆశిస్తారు. అందుకు తగిన కథలు రాయిస్తారు. శతదినోత్సవాలు ఆనందోత్సవాలుగా వేయిదీపాలు వెలిగించిన తెలుగు సినిమా అప్పుడే మూడు పువ్వులు ఆరుకాయలుగా విరబూసి, సంతోష సాగరంలో తేలియాడుతున్న వ్యాపార ప్రధాన రోజుల్లో : చరిత్రకు భిన్నంగా, ఆనవాయితీకి అతీతంగా, పండిత పామరులు సైతం ముక్కున వేలేసుకున్న సందేశాత్మక చిత్రం 'కాలం మారింద్ధి. దళిత సంక్షేమమే ప్రధాన ఆశయంగా తయారైన ఈ చిత్రాన్ని ఆనాటి యువ పాత్రికేయుడు వాశిరాజు ప్రకాశం నిర్మాణం చేశారు. ఒక పాత్రికేయుడు తన ఆశయాలకు హారతి పడుతూ, తాను నిర్మించే చిత్రం చిరకాలం సజీవంగా వుండాలన్న కమ్మని కలతో ఈ 'కాలం మారింది'. ఈ చిత్రానికి కళాతపస్వి కె. విశ్వనాథ్ దర్శకత్వం వహించారు. ఈకథ వినగానే 'కళాతపస్వి ఎంతగానో ముచ్చట పడ్డారని, అదే గంటలో ఆయన ఈ చిత్రానికి అంగీకారం తెలియజేయటం తను మరవలేని ఆనందకరమని నిర్మాత తెలియజేశారు.
ఆరోజుల్లో చలన చిత్ర రాజధాని చెన్నై నగరమని అంటే అలనాటి మదరాసు, దక్షిణాదికి చెందిన నాలుగు భాషలు : తెలుగు, తమిళం, కన్నడం, మలయాళం భాషల్లో చిత్రాలన్నీ మదరాసులోనే తయారవుతుండేవి. ఈ నాలుగు భాషలవారి మధ్య భాషా భేదాలు వుండేవి కాదు. అందరికీ అన్ని భాషల్లో ప్రావీణ్యం వుండేది. స్టూడియోలు అందరికీ సమానమే. అలాగే లాబోరేటరీలు కూడా. అన్నీ ఒకటే. ఒక ఆదర్శకుటుంబంగా విరాజిల్లేది. ఆ పరిస్థితిలో నిర్మాత ప్రకాశం 'కాలం మారింద్ధి చిత్రాన్ని అక్కడే నిర్మించారు. తన చిత్రానికి బాసటగా మూడుసార్లు ఊర్వశి అందుకున్న ప్రతిభాశాలి శారద ఈ చిత్రానికి ఎంతో సహకారం అందించారు. అలాగే కథనాయకుడు ఆంధ్రుల అందగాడు శోభన్‌బాబు హీరోగా ఎంతోగానో సహకరించారు. తతిమ్మా పాత్రలలో గుమ్మడి, అంజలీదేవి, చంద్రమోహన్, గీతాంజలి, సాక్షి రంగారావు తోపాటు ఒక అరుదైన ఎంఎల్ఎ కామేశ్వరరావ్ పాత్రలో అల్లు రామలింగయ్య ఆ పాత్రకు జీవం పోయటం తాను, ప్రేక్షకులు మరువలేరన్న వాస్తవాన్ని నిర్మాత ప్రకాశం తెలిపారు. నాటి ముఖ్యమంత్రి బంగారు నందులను బహుకరించిన ఈ చిత్రం పట్ల దళిత కథాంశం పట్ల మక్కువ పెంచుకున్న నిర్మాత ప్రకాశం ఏభై సంవత్సరాల తర్వాత మరోసారి 'కాలం మారింద్ధి చిత్రాన్ని నిర్మించాలన్న ఆశను, ఆశయాన్ని పరవశంతో తెలిపారు. నాటి సామాజిక పరిణామాలలో నైతికంగానే 'కాలం మారింద్ధి అన్న ఆనందం వ్యక్తం చేశారు నిర్మాత ప్రకాశం.

## 'మట్కా ఫస్ట్‌లుక్ రిలీజ్



**మోగా ప్రిన్స్** వరుణ్ తేజ్ తనమోస్ట్ ఎక్స్‌పెన్సీవ్ మూవీ 'మట్కాతో పాన్ ఇండియాలో అడుగుపెడుతు న్నారు. కరుణకుమార్ దర్శకత్వంలో వైర ఎంటర్‌టైన్‌మెంట్స్, ఎస్ఆర్‌టి ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకాలపై డాక్టర్ విజయేందర్ రెడ్డి తీగల, రజనీ తాళ్లూరి మూవీని మ్యాసీవ్ స్కేల్‌లో నిర్మిస్తున్నారు. ప్రస్తుతం హైదరాబాద్‌లో ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి.
ఈ రోజు ఈ సినిమా ఫస్ట్‌లుక్ పోస్టర్‌ని విడుదల చేశారు. మేకర్స్. ఇది వరుణ్ తేజ్ యంగ్ స్టర్, అండ్ మిడిల్ ఏజ్ మ్యాన్‌గా రెండు డిఫరెంట్ అవతార్స్‌లో ప్రజెంట్ చేసింది. సినిమాలో నాలుగు డిఫరెంట్ గెటప్‌లలో హీరో 24 ఏళ్ల జర్నీని అద్భుతంగా చూపించనున్నారు. ఫస్ట్‌లుక్ పోస్టర్‌లో అండర్ డాగ్ నుంచి ఓవర్‌లార్డ్ వరకు రెండు షేడ్‌లు కనిపిస్తున్నాయి. అతను తన టెరిటరీకి రాజు ఎదుగుతాడు.
సిగార్ తాగుతూ ఇంటెన్స్‌గా కనిపించిన హీరో డాన్ ఇమేజ్‌లో యూత్, డాషింగ్‌గా కనిపించారు. అతని డ్రెస్సింగ్ స్టైల్ వింటేజ్ వైబ్‌లో అదిరిపోయాయి. రెండు లుక్స్ రిచ్‌అండ్ స్టయిలిష్‌గా వున్నాయి. తన టేబుల్ మీద తుపాకీ ఉంది. ప్లే కార్డులలో కింగ్ కార్డ్ బ్యాక్ డ్రాప్‌గా వుంది. వరుణ్ తేజ్ డిఫరెంట్ షెడ్స్‌లో కనిపించిన ఈ ఫస్ట్‌లుక్ డబుల్ ఇంపాక్ట్ క్రియేట్ చేసింది. ఈ పీరియాడికల్ బ్యాక్‌డ్రాప్‌లో సాగిన ఈ సినిమాలో మీనాక్షిచౌదరి, నోరా ఫతహీ హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఈ చిత్రానికి టాప్ టెక్నీషియన్స్ పని చేస్తున్నారు. జివి ప్రకాష్‌కుమార్ మ్యూజిక్ అందిస్తున్నారు. ఎ కిషోర్‌కుమార్ డీవోపీ పనిచేస్తుండగా, కార్తీక శ్రీనివాస్ ఆర్ ఎడిటర్. తెలుగు, హిందీ, తమిళం, మలయాళం, కన్నడ భాషల్లో ఈ సినిమా విడుదల కానుంది.

## 'ధూం ధ్హాం టీజర్ విడుదల



**చేతన్ కృష్ణ**, హెబ్బాపటేల్ హీరోహీరోయిన్లుగా నటిస్తున్న సినిమా 'ధూం ధ్హాం. సాయికుమార్, వెన్నెల కిషోర్, పృధ్వీరాజ్, గోపరాజు రమణ ఇతరకీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రాన్ని ఫ్రైడే ఫ్రేమ్ వర్క్ బ్యానర్‌పై ఎంఎస్ రామ్‌కుమార్ నిర్మిస్తున్నారు.'ధూం ధ్హాం సినిమాను లవ్,ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా దర్శకుడు సాయికిషోర్ మచ్చా రూపొందిస్తున్నారు. గోపీమోహన్ స్టోరీ స్క్రీన్‌ప్లే అందిస్తున్నారు. ఈ సినిమా సెప్టెంబర్ 13న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. ఈ నేపథ్యంలో ఈ రోజు 'ధూం ధ్హాం టీజర్‌ను స్టార్ హీరో గోపీచంద్, సక్సెస్‌ఫుల్ డైరెక్టర్ శ్రీను వైట్ల చేతుల మీదుగా రిలీజీ చేశారు.
ఈ సందర్భంగా..డైరెక్టర్ శ్రీను వైట్ల మాట్లాడుతూ, 'ధూం ధ్హాం సినిమా టీజర్ చాలా బాగుంది. 'ధూం ధ్హాం సినిమాకు పనిచేసిన టీమ్‌లో చాలా మంది నాకు దగ్గరి వాళ్లు. గోపీ మోహన్ ఈ సినిమాకు మంచి స్టోరీ స్క్రీన్ చేశారు. డైరెక్టర్ సాయికిషోర్ నాదగ్గర డైరెక్షన్ డిపార్ట్‌మెంట్‌లోదుబాయ్ శీనునుంచి బాద్‌షా వరకు వర్క్ చేశారు. నిర్మాత రామ్‌కుమార్ ఫ్యాషన్, డెడికేషన్ ఉన్న డైరెక్టర్. ఈ సినిమా రామ్‌కుమార్, హీరో చైతన్‌కు మంచి సక్సెస్ ఇవ్వాలని కోరుకుంటున్నాని అన్నారు. హీరో గోపీచంద్ మాట్లాడుతూ, 'ధూం ధ్హాం సినిమా టీజర్ ఆకట్టుకునేలా ఉంది. సెప్టెంబర్ 13న 'ధూం ధ్హాం సినిమా రిలీజ్ చేయబోతున్నారు. ఈ సినిమా సక్సెస్ అయ్యి రామ్ కుమార్‌కి, సాయికి, చేతన్‌కృష్ణకు మంచి పేరు తీసుకురావలి. రామ్‌కుమార్ నిర్మాతగా మరిన్ని మూవీస్ చేయాలని అన్నారు.

## 'తంగలాన్ష్ అన్ని ఎమోషన్స్ ఉన్న మూవీ

### -హీరో చియాన్ విక్రమ్



**చియాన్ విక్రమ్** హీరోగా నటిస్తున్న పీరియాడిక్ యాక్షన్ మూవీ 'తంగలాన్ష్ ఈ చిత్రాన్ని దర్శకుడు పారంజిత్ రూపొందిస్తున్నారు. నీలమ్ ప్రొడక్షన్స్‌తో కలిసి స్టూడియో గ్రీన్ ఫిలింస్ బ్యానర్‌పై ప్రముఖ నిర్మాత కేఈ జ్ఞానవేల్ రాజా నిర్మిస్తు న్నారు. 'తంగలాన్ష్ సిని మాలో పార్వతి తిరువోతు, మాళవిక మోహనన్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. కోలార్ గోల్డ్ ఫీల్డ్ నేపథ్యంలో యాదార్థ ఘటనల ఆధారంగా ఈ సినిమా రూపొందింది. 'తంగలాన్ష్ సినిమా స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఈ నెల 15న వరల్డ్‌వైడ్‌గా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రాబోతోంది. తెలుగులో ఈచిత్రాన్ని మైత్రీ మూవీస్ డిస్ట్రిబ్యూషన్ రిలీజ్ చేస్తోంది. విజయవాడలో 'తంగలాన్ష్ చిత్ర ప్రెస్‌మీట్ నిర్వ హించింది. ఈ కార్యక్రమంలో హీరో విక్రమ్ మాట్లా డుతూ, మా 'తంగ లాన్ష్ మూవీ ప్రమోషన్ కోసం విజయ వాడ రావడం హ్యాపీగా ఉంది. బాబాయ్ హోటల్‌లో ఫుడ్ చాలా టెస్టీగా ఉంది. వీవీఐటీ కాలేజ్‌లో విజిట్ చేశాం. అక్కడస్టూడెంట్స్ ఎనర్జీ సర్‌ప్రైజ్ చేసింది. అక్కడి ఆడియెన్స్ మంచి సినిమాకు ఎంతగా సపోర్ట్ చేస్తారో నాకు తెలుసు నా 'అపరిచితుడ్ణు సినిమా దేశంలోనే విజయవాడలో అత్యధిక రోజులు ఆడింది. మీఅందరికీ థ్యాంక్స్ చెబుతున్నా. ఇదిబ్యూటిఫుల్ అడ్వెంచర్ మూవీ .డైరెక్టర్ రంజిత్ అందంగా రూపొందించారు. ఒక మంచి సినిమా ఆగస్టు 15 థియేటరులో చూడండిని అన్నారు. హాలీవుడ్ నడుటు డేనియల్ మాట్లాడుతూ, 'తంగలాన్ష్ మూవీ నేనొక ఇంపార్టెట్ రోల్ చేస్తున్నాను. గ్రేషేడ్స్ ఉన్న క్యారెక్టర్ నాది.ఈ మూవీలోకి తీసుకొచ్చిన నిర్మాత జ్ఞానవేల్ రాజాకు థాంక్స్ అన్నారు. హీరోయిన్ మాళవిక మాట్లాడుతూ, 'తంగలాన్ష్ ప్రమోషన్ కోసం విజయవాడ రావడం సంతోషంగా వుంది. ఇందులో 'ఆరత్షి అనే క్యారెక్టర్ చేస్తున్నాను. నా కెరీర్‌లో బెస్ట్ రోల్ ఇలాంటి గొప్పమూవీలో నటించడం సంతోషంగా వుంద న్నారు.నిర్మాత ధనుంజయ్ మాట్లాడుతూ 'తంగలాన్ష్ సినిమా నుంచి ఇప్పటిదాకా చూసినటీజర్ ట్రైలర్‌కొంత మాత్రమే. సినిమాలో మెస్మరైజింగ్ కంటెంట్ ఉంది. ఛియాన్ విక్రమ్ అద్భుతమైన పర్‌ఫార్మెన్స్ మిమ్మల్ని ఆకట్టుకుంటుంది. ఆయన ఈ క్యారెక్టర్ ఎలా నటించారని ఆశ్చర్యపోతారు. అంత డేడీకేషన్‌తో నటిం చారు. తప్పకుండా థియేటర్‌లోచూసి ఎంజాయ్ చేస్తారని ఆశిస్తున్నాను అన్నారు.




## 'వీక్షణ్ణం ఫస్ట్‌లుక్ విడుదల



**యువకథానాయకుడు** రామ్ కార్తీక్, కశ్వి జంటగా రూపొందుతోన్న చిత్రం'వీక్షణ్ణం. పద్మనాభ సినీ ఆర్ట్స్ బ్యానర్‌పై మనోజ్ పల్లేటి దర్శకత్వంలో పి.పద్మనాభ రెడ్డి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ సినిమా ఫస్ట్‌లుక్‌ను మేకర్స్ విడుదల చేశారు. చిమ్మచీకటి బైనాకులర్స్ నుంచి వస్తోన్న కాంతిలో హీరో రామ్ కార్తీక్ నిలుచుని ఉన్నారు. పోస్టర్‌తోనే మేకర్స్ సినిమా కంటెంట్ డిఫరెంట్‌గా ఉండబోతుందనే నమ్మకాన్ని క్రియేట్ చేశారు.
ప్రస్తుతం సినిమా చిత్రీకరణను పూర్తి చేసుకుంది. ఫస్ట్‌కాపీ కూడా సిద్ధమైంది. సాయిరామ్ ఉదయ్ సినిమాటోగ్రఫీ అందిస్తోన్న ఈ చిత్రానికి సమర్థ్ గొల్లపూడి సంగీతాన్ని అందిస్తున్నారు. త్వరలోనే సినిమాకు సంబంధించిన అప్‌డేట్స్‌ను అందిస్తామని మేకర్స్ తెలియ జేశారు.

## 'కంగువ్ష ట్రైలర్ రిలీజ్

**స్టార్ హీరో సూర్య** నటిస్తున్న ప్రెస్టీజియన్ మూవీ 'కంగువ్ష. ఈ చిత్రాన్ని భారీ పీరియాడిక్ యాక్షన్ ఫిల్మ్‌గా దర్శకుడు శివ రూపొందిస్తున్నారు. దిశా పటానీ, బాబీ డియోల్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. 'కంగువ్ష సినిమాను హ్యూజ్ బడ్జెట్‌తో ప్రముఖ నిర్మాణ సంస్థలు స్టూడియో గ్రీన్, యువీ క్రియేషన్స్ బ్యానర్స్‌పై కేఈ జ్ఞానవేల్‌రాజా, వంశీ, ప్రమోద్ నిర్మిస్తున్నారు. అక్టోబర్ 10న దసరా పండుగ సందర్భంగా ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు వస్తోంది. తాజాగా ఈ చిత్రం ట్రైలర్ రిలీజ్ చేశారు. మెస్మరైజింగ్ మేకింగ్‌తో 'కంగువ్ష ట్రైలర్ ఆకట్టుకుంది. 'కంగువ్ష ట్రైలర్ ఎలా ఉందో చూస్తే- ఒక అందమైన దీవిని పరిచయం చేస్తూ ట్రైలర్ ప్రారంభమైంది. రహస్యాలెన్నో ఆ దీవిలో దాగి వున్నాయి. యుద్ధాలు, ఆక్రమణలు చేస్తూ ఎదురొచ్చిన వారిని క్రూరంగా చంపే భయంకరమైన బాబీ డియోల్ కనిపించారు. అతనే ఒక సైన్యం లాంటి కంగువ పాత్రలో సూర్య మేకోవర్, ఫెరోషియస్ పర్ ఫార్మెన్స్



ట్రైలర్‌కు హైలెట్‌గా నిలుస్తోంది. నాయకుడిగా తన వారిని కాపాడుకునేందుకు కంగువ చూపించే ధీరత్వం, చేసే సాహసోపేత పోరాటాలు చూపు తిప్పుకోలేకుండా ఉన్నాయి. భారీ నౌకలపై జరిగే యుద్ధ సన్నివేశాలు వరల్డ్ సినిమాను గుర్తు చేసేలా ఉన్నాయి.
హై క్వాలీ విజువల్ ఎఫెక్టులు మరో ప్రధాన ఆకర్షణగా నిలుస్తున్నాయి.ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీ నుంచి వస్తున్న మరో బిగ్గెస్ట్ మూవీ 'కంగువ్ష అక్టోబర్ 10 వరల్డ్‌వైడ్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. ఈ సినిమాను నైజా ఏరియాలో ప్రముఖ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ మైత్రీ మూవీ డిస్ట్రిబ్యూటర్స్ రిలీజ్ చేయబోతున్నారు.

## మురుగదాస్ మూవీలో బిజుమీనన్



**శివకార్తికేయన్** హీరోగా, ఏఆర్ మురుగదాస్ దర్శకత్వంలో శ్రీ లక్ష్మీ మూవీస్ నిర్మిస్తున్న మ్యాసీవ్‌పాన్ ఇండియా ఎంటర్‌టైనర్ షూటింగ్ శరవేగంగా జరుగుతుంది. తెలుగు, తమిళ్‌లో గ్రాండ్‌గా రూపొందుత్ను ఈ మూవీలో మలయాళ సూపర్‌స్టార్ బిజు మీనన్ పవర్‌ఫుల్ రోల్‌లో నటిస్తున్నట్లు మేకర్స్ తాజాగా ఎనౌన్స్ చేశారు. ప్రస్తుతం జరుగుతున్న షూటింగ్ షెడ్యూల్‌లో బిజు మీనన్ జాయిన్ అయ్యారు. ఈ మేరకు మేకర్స్ విడుదల చేసిన మేకింగ్ వీడియోలో బిజుమీనన్ ప్రెజెన్స్ సినిమా పై చాలా క్యూరియాటిసిటీ పెంచింది. దర్శకుడు ఏఆర్‌మురుగదాస్ తన పాపులర్ స్టోరీ టెల్లింగ్ స్టయిల్,యూనిక్ సెట్టింగ్‌తో ఈ మూవీని రూపొందిస్తున్నారు.
ఈ చిత్రం హై యాక్షన్ -ప్యాక్డ్ ఎక్స్ పీరియన్స్‌ని అందిస్తుంది. వరుసగా బ్లాక్‌బస్టర్ హిట్‌లను అందిస్తున్న హీరో శివకార్తికేయన్ కెరీర్‌లో ఇది బెగ్గెస్ట్, మ్యాసీవ్ మూవీ. శివకార్తికేయన్ యూనిక్,స్టైలిష్ అవతార్‌లో కనిపిస్తారు. ట్యాలెంటెడ్ కన్నడ యాక్ట్రస్ రుక్మిణి వసంత్ ఈ చిత్రంలో హీరోయిన్‌గా నటిస్తున్నారు. శ్రీలక్ష్మి మూవీస్ సంస్థ పాన్ ఇండియా స్థాయిలో భారీఎత్తున ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది. సెన్సేషనల్ మ్యూజిక్ కంపోజర్ రాక్‌స్టార్ అనిరుధ్ ఈ చిత్రానికి సంగీతం సమకూరుస్తున్నారు. సినిమాటోగ్రాఫర్ సుదీప్ ఎలామన్ సినిమాటోగ్రఫీ, శ్రీకర్ ప్రసాద్ ఎడిటింగ్, అరుణ్ వెంజరమూడు ఆర్ట్ డైరెక్షన్ వహిస్తున్నారు. ఈ చిత్రానికి మాస్టర్ సుబ్బరాయన్ యాక్షన్ కొరియోగ్రాఫ్ అందించారు.

# జాతీయ రహదారులు ట్రాక్టర్ల పార్కింగ్ కోసం కాదు..

**తీవ్రంగా స్పందించిన 'సుప్రీం'**



**న్యూఢిల్లీ, ఆగస్టు 12:** శంభు సరిహద్దును పాక్షికంగా తెరవడంపై సర్వోన్నత న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తం చేసింది. సరిహద్దులు తెరవాలని ఆదేశించింది. ఈవిషయంలో పంజాబ్, హర్యానా డిజిపిలు వారంలోగా సమావేశం నిర్వ హించి. సమస్యకు పరిష్కారం చూపాలని ఆదేశించింది. వాస్తవానికి గత కొంతకాలంగా ఎంఎస్‌పి చట్టం డిమాండ్ చేస్తూ రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్న విషయం తెలిసిందే. ఈ యేడాది ఫిబ్రవరిలో రైతులు ఢిల్లీకి వెళ్లేందుకు యత్నించగా.. హర్యానా సర్కార్ రైతులను శంభు సరిహద్దులో బారికేడ్లు ఏర్పాటు చేసి అడ్డుకున్నది. అప్పటి నుంచి రైతులు అక్కడే బైఠాయించిన విషయం తెలిసిందే. ఈ విషయంపై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. శంభు సరహద్దులో ఒక లైన్ సాధారణ ప్రయాణికుల కోసం తెరవవచ్చని సుప్రీంకోర్టు తెలిపింది. పాటియాలా, అంబాల జిల్లాల ఎస్పీలతో వారంలోగా సమావేశం కావాలని హర్యానా, పంజాబ్ డిజిపిలను సుప్రీంకోర్టు ఆదేశించింది. ట్రాక్టర్లను రోడ్లపై నుంచి తొలగించేందుకు రైతులను ఒప్పించాలని హర్యానా సర్కారును సూచించింది. న్యాయమూర్తులు జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ ఉజ్జల్ భూయాన్‌తో కూడిన ధర్మాసనం పంజాబ్, హర్యానా ప్రభుత్వాలు రాజకీయేతర వ్యక్తులతో కమిటీని ఏర్పాటు చేసి రైతులతో సమావేశాలు నిర్వహించడంపై సుప్రీంకోర్టు అభినందించింది. హైవేలు ఉన్నది ట్రాక్టర్ల పార్కింగ్ కోసం కాదని ధర్మాసనం తీవ్రంగా స్పందించింది. అంబులెన్స్‌లు, అవసరమైన సేవలు, సీనియర్ సిటిజన్లు, మహిళలు, బాలిక విద్యార్థులు, సమీప ప్రాంతాల స్థానిక ప్రయాణికుల రాకపోకలను సులభతరం చేయడానికి శంభు వద్ద రహదారిని పాక్షికంగా తెరవడం అవసరమని పేర్కొన్నది. రైతులు పండించిన పంటలకు మద్దతు ధరకు సంబంధించిన చట్టాన్ని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 13 నుంచి రైతులు నిరసన తెలుపుతున్నారు. శంభు సరిహద్దులో బారికేడ్లను వారంలోగా తొలగించాలని పంజాబ్, హర్యానా హైకోర్టు ఆదే శించడాన్ని సవాల్ చేస్తూ హర్యానా ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఈ పిటిషన్‌పై సర్వోన్నత న్యాయస్థానం విచారణ జరిపింది. ఫిబ్రవరిలో అంబాలా-న్యూఢిల్లీ జాతీయ రహదారిపై సంయుక్త కిసాన్ మోర్చా (నాన్ పొలిటికల్), కిసాన్ మజ్దూర్ మోర్చా ఆధ్వర్యంలో రైతులు ఢిల్లీ కవాతు నిర్వహించనున్నట్లు ప్రకటించిన విషయం విదితమే.



## బంగ్లాదేశ్‌లో అస్థిరత.. మధ్యప్రదేశ్‌కు భారీ నష్టం

**భోపాల్, ఆగస్టు 12:** బంగ్లాదేశ్‌లో కొనసాగుతున్న రాజకీయ సంక్షోభం వల్ల.. ఆ దేశంతో వాణిజ్యం నిర్వహిస్తున్న భారతీయ రైతుల పరిస్థితి ఆందోళనకరంగా మారింది. మధ్యప్రదేశ్‌లోని ఆవాల పంటను వేసే రైతులకు ఇప్పుడు ఇక్కట్లు వచ్చాయి. ఎందుకంటే.. ఆవాలకు చెందిన పంట.. గ్వాలియర్-ఛంబల్ లోయల్లో ఎక్కువగా పండుతుంది. అయితే ఆ ఆవాల నుంచి తీసిన డీ ఆయిల్ కేక్ (డిఓసి)ను ఎక్కువగా బంగ్లాదేశ్‌కు ఎగుమతి చేస్తారు. ప్రస్తుతం రెండు దేశాల మధ్య రాకపోకలు నిలిపోవడంతో.. ఆవాలకు చెందిన డీ ఆయిల్ కేక్ ఎగుమతి నిలిచిపోయింది. ఇప్పటికే మధ్యప్రదేశ్‌లో సుమారు 15 కోట్ల నష్టం వాటిల్లింది. ఇంకా సుమారు 20 వేల మంది రైతుల జీవనం దెబ్బతింటోంది. ఆవాలకు చెందిన డిఓసిని.. బంగ్లాదేశ్‌లో పౌల్ట్రీ, ఫిష్, యానిమల్ ఫీడ్‌గా వాడతారు. ఛంబల్ ప్రాంతంలో సుమారు 50 ఆవాల ఆయిల్ మిల్స్ ఉన్నాయి. దీంతోపాటు రాజస్థాన్, యుపిలో మరో 150 మిల్లులు ఉంటాయి. ఈ మిల్లుల్లో తయారయ్యే 90 శాతం డిఓసి బంగ్లాదేశ్‌కు ఎగుమతి అవుతుంది. బంగ్లాదేశ్‌తో వ్యాపారం నిలిచిపోవడంతో.. తమ వద్ద మిల్స్ స్తంభించిపోయినట్లు మిల్లర్ల సంఘం అధ్యక్షుడు సంజీవ్ జిందాల్ తెలిపారు. గ్వాలియర్ ప్రాంతంలో ప్రతిరోజు సుమారు 3500 టన్నుల డిఓసిని ఉత్పత్తి చేస్తారు. సాంకు, రైల్వే స్టేషన్ ద్వారా ఆ ఉత్పత్తులను బంగ్లాదేశ్ తరలిస్తారు. ప్రతినెలా ఆ ఎగుమతి విలువ సుమారు 150కోట్లు ఉంటుంది. దీంతోపాటు రైల్వే శాఖకు సుమారు 5కోట్ల నష్టం వస్తోంది. అకస్మాత్తుగా ఉత్పత్తి నిలిచిపోవడం, ఎగుమతి స్తంభించడంవల్ల వేలసంఖ్యలో ఉద్యోగుల్ని ఇళ్లకు పంపాల్సి వచ్చినట్లు సంజీవ్ జిందాల్ తెలిపారు.

## జైలు నుంచి ఎల్జీకి కేజ్రీవాల్ లేఖ..

### అధికార దుర్వినియోగమేనంటున్న అధికారులు



**న్యూఢిల్లీ, ఆగస్టు 12:** ఢిల్లీ మద్యం కేసులో జైల్లో ఉన్న ఢిల్లీ ముఖ్యమంత్రి, ఆప్ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ గవర్నర్ వికె సక్సేనాకు లేఖ రాయడం చర్చనీయాంశంగా మారింది. ఆయన అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారంటూ జైలు అధికారులు పేర్కొన్నట్లు సంబంధిత వర్గాల సమాచారం. జైల్లో ఉన్న కారణంగా ఆగస్టు 15న జరగనున్న స్వాతంత్య్ర వేడుకల్లో తన స్థానంలో ఢిల్లీ మంత్రి అతిశీ జెండా ఎగర వేస్తారని పేర్కొంటూ గవర్నర్ వికె సక్సేనాకు కేజ్రీవాల్ లేఖ రాశారు. జైలు అధికారులు సిఎం చర్యలను ఖండించారు. ఆయన జైలు నిబంధనలను ఉల్లంఘించారని పేర్కొన్నారు. నిబంధనల ప్రకారం జైల్లో ఉన్న వ్యక్తి తన వ్యక్తిగత విషయాలను మాత్రమే లేఖలో పేర్కొనాల్సి ఉంటుంది. కానీ ఢిల్లీ సిఎం కేజ్రీవాల్ ఎల్జీకి లేఖ రాశారు. స్వాతంత్య్ర వేడుకల గురించి అందులో ప్రస్తావించారు. ఇది పూర్తిగా నిబంధనలను ఉల్లంఘించడమే అవుతుంది. అందుకే ఈ లేఖ బయటకు వెళ్లలేదు అని వర్గాలు వెల్లడించాయి. అయితే లేఖ ఎల్జీ కార్యాలయానికి చేరుకోలేదు. అయినప్పటికీ అందులోని విషయాలు ఎలా లీక్ అయ్యాయన్న విషయం చర్చనీయాంశంగా మారింది. దీంతో కేజ్రీవాల్ తన అధికారాన్ని దుర్వినియోగం చేస్తున్నారని ఆరోపిస్తున్నారు. జైలు నిబంధనలకు అనుగుణంగా ప్రవర్తించకపోతే చర్యలు చేపడతామని అధికారులు చెబుతున్నారు. కాగా జైలు నుంచి తనను విడుదల చేయాలని కోరుతూ కేజ్రీవాల్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. తన అరెస్టును సవాల్ చేస్తూ సర్వోన్నత న్యాయస్థానంలో కేజ్రీవాల్ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై అత్యవసర విచారణ జరపాలని ఆయన తరఫు న్యాయవాది కోర్టును కోరారు. తమకు మెయిల్ అభ్యర్థన పంపాలని భారతప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్ సూచించారు.

## రాహుల్ గాంధీ ప్రమాదకరమైన వ్యక్తి

### ఎంపి కంగనారనౌత్



**న్యూఢిల్లీ, ఆగస్టు 12:** సినీనటి, బిజెపి ఎంపి కంగనారనౌత్ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై తీవ్ర విమర్శలు చేశారు. సెబీ చైర్‌పర్సన్ మాధవీ పురి బచ్‌పై హిండెన్‌బర్గ్ ఆరోపణల నేపథ్యంలో రాహుల్ చేసిన వ్యాఖ్యలను ఆమె ఖండించారు. రాహుల్‌గాంధీ చాలా ప్రమాకరమైన వ్యక్తి. అతడు ప్రధాని కాలేదనే నిరాశలో దేశ ఆర్థిక పరిస్థితిని అస్థిర పరచడానికి ప్రయత్నిస్తున్నారు. హిండెన్‌బర్గ్ నివేదికను ఆధారంగా చేసుకుని, స్టాక్ మార్కెట్ గురించి అసంతృప్తికర వ్యాఖ్యలు చేస్తున్నారు. ప్రజలు ఆయనను ఎప్పటికీ గెలిపించరు. రాహుల్ ఎప్పటికీ ప్రతిపక్షంలోనే ఉండిపోతారు అంటూ కంగన ఎక్స్ వేదికగా రాసుకొచ్చారు. రాహుల్ వ్యాఖ్యలపై బిజెపి నేత రవిశంకర్ ప్రసాద్ మండిపడ్డారు. భారతీయ స్టాక్ మార్కెట్ క్రాష్ అవ్వాలని, ఎకానమీని ధ్వంసం చేయాలని కాంగ్రెస్ కోరుకుంటుందని దుయ్యబట్టారు. కాగా హిండెన్‌బర్గ్ నివేదికపై రాహుల్‌గాంధీ స్పందిస్తూ సెబీ పవిత్రత దెబ్బతిందని విమర్శించారు. చైర్‌పర్సన్‌పై వచ్చిన ఆరోపణలతో సెబీ పవిత్రత మసకబారింది. దేశవ్యాప్తంగా ఉన్న పెట్టుబడిదారులు ప్రస్తుతం ప్రభుత్వానికి మూడు ప్రశ్నలు వేస్తున్నారు. సెబీ చైర్‌పర్సన్ మాధవీ పురి ఇంకా ఎందుకు రాజీనామా చేయలేదు. ఒకవేళ ఇన్వెస్టర్లు తాము కష్టపడి సంపాదించిన డబ్బును కోల్పోతే ఎవరు జవాబుదారిగా ఉంటారు. ప్రధాని మోడీనా, సెబీ చైర్‌పర్సనా? లేదా అదానీనా? ఈ అంశాన్ని సుప్రీంకోర్టు మరోసారి సుమోటోగా పరిశీలిస్తుందా? అని ఎక్స్ వేదికగా పశ్నలు లేవనెత్తారు. దీనివల్ల భారతీయ స్టాక్ మార్కెట్‌లో గణనీయమైన ప్రమాదం పొంచి ఉందనే విషయం ప్రజల దృష్టికి తీసుకురావడం లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడిగా తన బాధ్యత అని పేర్కొన్నారు.



### జపోరిజియా అణువిద్యుత్ కేంద్రంలో భారీగా మంటలు..

## నిందించుకొంటున్న రష్యా, ఉక్రెయిన్

**కీవ్, ఆగస్టు 12:** ఐరోపాలో అతిపెద్ద అణువిద్యుత్ కేంద్రాల్లో ఒకటైన ఉక్రెయిన్‌కు చెందిన జపోరిజియాలో భారీగా మంటలు ఎగసిపడుతున్నాయి. ప్రస్తుతం ఈ ప్లాంట్ నియంత్రణ రష్యా అధీనంలో ఉంది. ఈ ప్లాంట్‌లో మాస్కో దళాలే పేలుళ్లకు పాల్పడ్డాయని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ ఆరోపించారు. వారు కీవ్‌ను బ్లాక్ మెయిల్ చేసేందుకు ఈ చర్యకు పాల్పడ్డారన్నారు. మరోవైపు రష్యా మాత్రం ఉక్రెయిన్ దళాలు ప్రయోగించిన ఫిరంగి గుండ్ల కారణంగానే మంటలు వ్యాపించాయని చెబుతోంది. ప్రస్తుతం ఆ ప్రదేశంలో అంతర్జాతీయ అణుశక్తి సంస్థ సిబ్బంది కూడా ఉన్నారు. ప్రస్తుతానికి ఎటువంటి అణు లీక్‌చోటుచేసుకోలేదని చెప్పారు. మంటలు వ్యాపించిన ప్రదేశానికి తమను వెళ్లనీయాలని కోరారు. మరోవైపు ఆ అణువిద్యుత్ కేంద్రానికి సంబంధించిన కూలింగ్ టవర్‌లో భారీగా మంటలు చెలరేగాయి. ఈ విషయాన్ని అక్కడ విధులు నిర్వహిస్తున్న రష్యా నియమిత గవర్నర్ యూవ్‌గెవ్‌నీ బాలిటెస్కీ పేర్కొన్నారు. తమ దళాలు వాటిని సోమవారం నాటికి పూర్తిగా ఆర్పేశాయని వెల్లడించారు. 2022లో రష్యా దళాలు ఈ అణుకేంద్రాన్ని తమ ఆధీనంలోకి తీసుకొన్నాయి. దీంతో రెండేళ్ల నుంచి ఇక్కడ విద్యుదుత్పత్తిని నిలిపివేశారు. మొత్తం ఆ రియాక్టర్లను ఈ ఏడాది ఏప్రిల్ నుంచి కోల్ట్ షట్‌డౌన్‌లో ఉంచారు. తాజాగా ఈ ప్లాంట్ కూలింగ్ టవర్‌పై డ్రోన్ దాడిని అంతర్జాతీయ అణుశక్తి సంస్థ నిపుణులు ఎక్స్‌లో వెల్లడించారు.



## అవినీతి కేసులో నిర్దోషిగా యూనస్

**ఢాకా, ఆగస్టు 12:** బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వ సారథిగా మూడు రోజుల క్రితం బాధ్యతలు చేపట్టిన ముహమ్మద్ యూనస్‌కు ఓ అవినీతి కేసు నుంచి విముక్తి లభించింది. కేసులో ప్రాసిక్యూషన్‌ను ఉపసంహరించుకునేందుకు అనుమతి ఇవ్వాలని 'అవినీతి నిరోధక మిషన్' దాఖలు చేసిన దరఖాస్తును ఢాకాలోని ప్రత్యేక న్యాయస్థాన న్యాయమూర్తి మహ్మద్ రబిల్ ఆలం ఆమోదించారు. కార్మిక చట్టాల ఉల్లంఘనపై ఉన్న మరో కేసులోనూ యూనస్‌ను ముగ్గురు ఉన్నతాధికారులను నిర్దోషులుగా తేలుస్తూ ఢాకాలోని మరో న్యాయస్థానం ఈ నెల 7న ఉత్తర్వులిచ్చింది. షేక్ హసీనా పాలనలో యూనస్‌పై డజన్లకొద్దీ కేసులు నమోదైన విషయం తెలిసిందే. 2007లో సైనిక మద్దతులో ఏర్పడిన ప్రభుత్వం హసీనాబంగ్లాదేశ్‌లో ఉన్నప్పుడు హసీనా కారాగారం పాలయ్యారు. తానోక పార్టీ పెడతానని యూనస్ ఆ సమయంలో ప్రకటించడం హసీనాకు ఆగ్రహం కలిగించిందని, అందుకే పలుకేసులు మోపారని ప్రచారంలో ఉంది.

## వరుసగా ఆరోసారి అగ్రస్థానంలో 'ఐఐటి మద్రాస్'




**న్యూఢిల్లీ, ఆగస్టు 12:** దేశంలో ఉత్తమ విద్యాసంస్థల జాబితాను కేంద్ర విద్యాశాఖ సోమవారం విడుదల చేసింది. ఇందులో 'ఐఐటి మద్రాస్' మరోసారి ది బెస్ట్ అనిపించుకుంది. అత్యుత్తమ విద్యాసంస్థగా వరుసగా ఆరో ఏడాది అగ్రస్థానంలో నిలిచింది. ఇక, ఉత్తమ విశ్వవిద్యాలయాల విభాగంలో ఐఐఎస్‌సి బెంగళూరు మొదటి స్థానాన్ని కైవసం చేసుకుంది. నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ర్యాంకింగ్ ఫ్రేమ్‌వర్క్ కింద రూపొందించిన ఈ జాబితాను కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రదాన్ నేడు విడుదల చేశారు. యూనివర్సిటీలు, కాలేజీలు, రీసర్చ్‌ఇన్‌స్టిట్యూషన్లు, ఇంజినీరింగ్, మేనేజ్‌మెంట్, ఫార్మసీ, మెడికల్ ఇలా మొత్తం 13 విభాగాల్లో ర్యాంకులను ప్రకటించారు. విద్యాసంస్థల్లో అందిస్తోన్న విద్యాబోధన, కల్పిస్తున్న సౌకర్యాల ఆధారంగా 2016 నుంచి ఈ ర్యాంకులను కేంద్రం ప్రకటిస్తోంది. మొత్తంగా ఉన్నత విద్యాసంస్థల్లో ఐఐటి మద్రాస్ మొదటి స్థానంలో ఉండగా ఐఐఎస్‌సి బెంగళూరు రెండు, ఐఐటి బాంబే మూడో స్థానంలో ఉన్నాయి. టాప్ 10లో ఎనిమిది ఐఐటీలు, ఎయిమ్స్ ఢిల్లీ, జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్సిటీకి చోటు దక్కింది. విశ్వవిద్యాలయాల పరంగా ఐఐఎస్‌సి బెంగళూరు, జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్సిటీ, జామియా మిలియా ఇస్లామియా మొదటి మూడు స్థానాలు దక్కించుకున్నాయి. కళాశాలల విభాగంలలో హిందూకాలేజీ, మిరాండా కాలేజీ, సెయింట్ స్టీఫెన్ కాలేజీ టాప్ 3లో ఉన్నాయి. ఇవన్నీ ఢిల్లీలోనే ఉన్నాయి. ఇంజనీరింగ్ విభాగంలో ఐఐటి మద్రాస్ వరుసగా 9వ సారి మొదటి స్థానం దక్కించుకుంది. ఐఐటి ఢిల్లీ, ఐఐటి బాంబే తర్వాతి స్థానాల్లో నిలిచాయి. ఐఐటి హైదారబాద్ ఎనిమిదో స్థానంలో ఉంది. ఫార్మసీ విభాగంలో జామియా హమ్‌దర్ద్ మొదటి స్థానంలో ఉంది. హైదారబాద్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ రెండోస్థానం దక్కించుకుంది. బిట్స్ పిలానీ మూడో స్థానంలో నిలిచింది.

## అసోంలో భక్తులతో వెళుతున్న కారును ఢీకొన్న ట్రక్కు

## ఐదుగురు దుర్మరణం, మరో ముగ్గురికి తీవ్రగాయాలు



**కోక్రాఝార్, ఆగస్టు 12:** అసోంలోని కోక్రాఝార్ జిల్లాలో సోమవారం ఉదయం భక్తులతో వెళుతున్న ట్రక్కును కారు ఢీకొన్న ప్రమాదంలో అయిదుగురు మృతి చెందగా మరో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారని పోలీసులు తెలిపారు. గోస్సియాగాన్ పోలీసు స్టేషన్ పరిధిలోని కాచుగాన్‌లో జాతీయ రహదారి 27పై మహామాయ ఆలయ సమీపంలో వేగంగా వెళుతున్న ట్రక్కు భక్తులతో వెళుతున్న కారును బిష్మూరి వద్ద ఢీకొన్నది. ఈ ప్రమాదంలో అయిదుగురు భక్తులు ఘటనా స్థలంలోనే మృతి చెందగా మరొకరు గాయపడ్డారని పోలీసులు తెలిపారు. కాగా ఈ ప్రమాదంలో తన ట్రక్కుతో వేగంగా కారును ఢీకొట్టి వాహనంతో సహా డ్రైవర్ పారిపోయాడని వారు తెలిపారు. ఈ ప్రమాదంలో కారులోని మరో ఇద్దరు కూడా తీవ్రంగా గాయపడ్డారు. మృతులను సుక్రాన్ రాయ్ (20), జైరాయ్ (11), బప్పి ఘోష్ (21), వాసుదేవ్ రాయ్(22), నబా ఘోష్(26)గా పోలీసులు గుర్తించారని, వీరంతా గోస్సాయిగాన్ సబ్‌డివిజన్ పరిధిలోని హాథీగఢ్ గ్రామానికి చెందిన వారుగా గుర్తించారు. కాగా ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వారిని సమీపంలోని ఆస్పత్రిలో చేర్పించారని, వారి పరిస్థితి ప్రమాదకరంగానే ఉన్నట్లు పోలీసులు తెలిపారు. కాగా ప్రమాదస్థలికి పోలీసులు చేరుకుని పరిస్థితిని పర్యవేక్షించారని, కేసును దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## 130 మంది ఆచూకీ కోసం ఎడతెగని గాలింపు



**వయనాడ్, ఆగస్టు 12:** కేరళలోని వాయనాడు జిల్లాలో కనీవినీ ఎరుగని రీతిలో నెలకొన్న ప్రకృతి భీభత్సంలో ఇప్పటికీ కానరాని 130 మంది ఆచూకీకోసం ఇప్పటికీ గాలింపుచర్యలు కొనసాగుతూనే ఉన్నాయి. 200కిపైగా మృతదేహాలను గుర్తించారు. ఇప్పటికీ మరికొందరి జాడ కనిపించలేదు. దీనితో రెండు వారాలుగా రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతూనే ఉంది. సుమారు 130 మంది ఆచూకీ ఇంకా లభించలేదని అధికారులు వెల్లడించారు. వీరికోసం చలియార్‌నది పరిసర అటవీప్రాంతాల్లో ముమ్మరగాలింపు చేపట్టినట్లు వెల్లడించారు. వయనాడ్‌లో జులై 30న కొండచరియలు విరిగిపడిన ఘటనలో 229 మంది చనిపోయినట్లు రాష్ట్ర ప్రభుత్వం పేర్కొంది. వీరిలో 51 మందిని ఇంకా గుర్తించాల్సి ఉందని తెలిపింది. వీరికి సంబంధించిన డిఎన్ఎ నివేదిక ఆగస్టు 13లోగా వచ్చే అవకాశం ఉంది. మరోవైపు 130 మంది ఆచూకీ ఇంకా లభించలేదని ప్రభుత్వం ప్రకటించింది. వీరికోసం గడచిన రెండు వారాలుగా ముమ్మరగాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. ఎన్డీఆర్ఎఫ్, పోలీస్, అగ్నిమాపక అటవీశాఖలకు చెందిన 100 మంది సభ్యుల బృందం వరదలు చోటుచేసుకున్న ప్రాంతాన్ని జల్లెడపడుతున్నాయి. చలియార్‌నది పరీవాహకప్రాంతాలు, సమీప అడవులపై దృష్టిసారించినట్లు ఎడిజిపి ఎంఆర్ అజిత్‌కుమార్ పేర్కొన్నారు. అన్ని ప్రాంతాలను ఇప్పటికే ఒకసారి గాలించామని తాజాగా నది దాని తీరప్రాంతాలపై దృష్టిపెడుతున్నట్లు చెప్పారు. ఎగువ ప్రాంతం మొత్తం పూర్తికాగా ప్రస్తుతం దిగువన తమ సెర్చ్ ఆపరేషన్ కొనసాగుతు న్నదన్నారు. అయితే నీటిస్థాయిలు తగ్గడంతో మృతదేహాలు బయటకు వస్తున్నాయని చెప్పారు. భారీ వర్షం కారణంగా సెర్చ్ ఆపరే షన్‌కు అంతరాయం కలుగుతోందన్నాయి. అయితే సోమవారం చేపట్టిన గాలింపులో పలు శరీరభాగాలు లభించినట్లు స్థానికంగా ప్రత్యక్ష సాక్షులు కొందరు వెల్లడించారు.

## అతిపెద్ద పౌరరవాణా డ్రోన్‌ను పరీక్షించిన చైనా




**బీజింగ్, ఆగస్టు 12:** చైనా అతిపెద్ద పౌర రవాణా డ్రోన్‌ను పరీక్షించింది. ఇది రెండు టన్నుల సరుకులను తీసుకొని ప్రయాణించగలదు. చైనా డ్రోన్ల విషయంలో వేగంగా పురోగతి సాధిస్తోంది. తాజాగా అతిపెద్ద పౌర రవాణా డ్రోన్‌ను పరీక్షించింది. దీనిని ఆ దేశానికి సిచువాన్ టెంగ్డెన్ సైన్స్ టెక్ ఇన్నోవేషన్ సంస్థ తయారు చేసింది. ఇప్పటికే ప్రపంచవ్యాప్తంగా డ్రోన్ల తయారీ, విక్రయాల్లో చైనా అగ్రస్థానంలో ఉంది. రెండు ఇంజిన్లతో పనిచేసే ఈ గ్రోన్ ఏకంగా 2 టన్నుల పేలోడ్‌ను మోసుకెళ్లగలదు. సిచవాన్ ప్రావిన్సులో జరిగిన ఈప్రయోగం సందర్భంగా దాదాపు 20నిమిషాల పాటు అది ప్రాయణించింది. ఈ డ్రోన్ రెక్కల పొడవు 16 మీటర్లు ఎత్తు15 అడుగులు ఉంది. పూర్తిగా ప్రభుత్వ నిధులతోనే దీనిని నిర్మించారు. ప్రపంచ వ్యాప్తంగా వినియోగించే సెస్నా 172 విమానం కంటే కొంచెం ఎక్కువ పొడవే ఉంటుంది. ఇప్పటికే చైనా జూన్‌లో ఏవియషన్ ఇండస్ట్రీ కార్పొరేషన్ తయారు చేసిన హెచ్100 అనే కార్గో డ్రోన్‌ను పరీక్షించింది. ఇది దాదాపు 700 కేజీల బరువు తీసుకొని ..520 కిలోమీటర్లు ప్రయాణించింది. వచ్చే ఏడాది టీపీ 2000 అనే యూఏవీని పరీక్షించేందుకు సన్నాహాలు చేస్తోంది. ఇది 2 టన్నుల పేలోడ్‌తో 2,000 కిలోమీటర్లు ప్రయాణించగలదని అంచనాలు వేస్తున్నారు. చైనా ప్రభుత్వం ఇటీవల కాలంలో ఆల్టిట్యూడ్ ఎకానమీ (తక్కువ ఎత్తులో కార్యకలాపాలు నిర్వహించే ఆర్థిక వ్యవస్థ)ను కూడా బలోపేతం చేయాలని నిర్ణయించింది. ఇది 2023 నాటికి నాలుగు రెట్లు పెరిగి 270 బిలియన్ డాలర్లకు చేరుతుంది. ఆ దేశ ఏవియేషన్ రెగ్యులేటరీ అంచనా వేసింది. దీనిని ప్రయాణికులను, సరుకులను రవాణా చేయాలని పేర్కొంది. దీంతో ఈ ఏడాది ఏప్రిల్ గ్వాంగ్జకు చెందిన ఈ హంగ్ హోల్డింగ్స్ అనే సంస్థకు చెందిన మానవ రవాణా డ్రోన్‌కు అనుమతులిచ్చింది. 2023 నాటికి చైనాలో దాదాపు 2,000కు పైగా సంస్థలు డ్రోన్ల తయారీ డిజైన్‌లో పనిచేస్తున్నాయి.

## తుర్కియేలో బయటపడిన 13,000 యేళ్లనాటి రాతి క్యాలెండర్!



**అంకారా, ఆగస్టు 12:** తుర్కియేలో పరిశోధనలు చేస్తున్న సమయంలో 13,000 ఏళ్లనాటి రాతి క్యాలెండర్ బయటపడినట్లు పురావస్తు శాస్త్రవేత్త తెలిపారు. ప్రపంచంలోని అతిపురాతనమైన క్యాలెండర్ దక్షిణ తుర్కియోలో లభ్యమైంది. అంతర్జాతీయ మీడియా తెలిపిన వివరాల ప్రకారం తుర్కియేలోని గ్లోబెక్లి టెపే వద్ద పురావస్తు శాస్త్రవేత్తలు పరిశోధనలు చేస్తున్న తుర్కియేలోని గ్లోబెకి టేపె వద్ద పురావస్తు శాస్త్రవేత్తలు పరిశోధనలు చేస్తున్న సమయంలో ఒక రాతి స్తంభం బయట పడింది. దానిపై సూర్యచంద్రులకు సంబంధించినవని పేర్కొన్నారు. ఇటువంటి చిహ్నాలను సుమారు 10, 850 బి.సి.లో చెక్కి ఉంటారని భావిస్తున్నారు. అప్పట్లో దీనిని ఓ క్యాలెండర్‌గా ఉపయోగించి ఉండొచ్చన్నారు. ఈ స్తంభంపై 365 వి-ఆకారపు చిహ్నాలు చెక్కి ఉన్నాయని, అందులో ఒక్కోవి ఒక్కోరోజును సూచిస్తోందని పేర్కొన్నారు. ఇందులో 12 చంద్ర నెలలు అదనంగా 11 రోజులు ఉన్నట్లు వివరించారు. అంతే కాకుండా ఓ పక్షిలాంటి ఆకారం చెక్కి దాని దానిచుట్టూ ఒకే విధమైన వి ఆకారపు చిహ్నాలు రూపొందించారని ఇవి అప్పటి కాలాలను సూచిస్తున్నాయని వెల్లడించారు. ఇటువంటి క్యాలెండర్ల ద్వారా అప్పటి వారు కాలాలను, వాతావరణాన్ని అంచనా వేసి ఉంటారని తెలిపారు. ఎడిన్‌బర్గ్ విశ్వవిద్యాలయంలో అధ్యయనం చేస్తున్న రచయిత మార్టిన్ స్వెట్‌మాన్ ఈ స్తంభం గురించి మాట్లాడుతూ, ఇందులోని చిహ్నాలు అప్పటి పర్యావరణ వ్యవస్థలకు ఆధారాలు అని పేర్కొన్నారు. వీటి ఆధారంగా ఆదిమానవులు ప్రపంచాన్ని ఎలా గమనించేవారు? తిదితర విషయాలు, వారి ఖగోళ, సాంస్కృతిక పద్ధతులు తెలుస్తాయని పేర్కొన్నారు.

## నిందితుడు ఆసుపత్రి ఉద్యోగి కాదు..పోలీస్ వలంటీర్



**కోల్‌కత్తా, ఆగస్టు 12:** నగరంలోని ఆర్జీకార్ వైద్య కళాశాల బోధనాసుపత్రిలో జూనియర్ డాక్టర్‌పై అత్యాచారంచేసిన యువకుడు సంజయ్‌రాయ్ ఆసుపత్రి ఉద్యోగి కాదని బయటి వ్యక్తిని అయితే తరచూ క్యాంపస్‌లోని భవనాల్లో కనిపిస్తుండేవాడని పోలీసుల దర్యాప్తులో తేలింది. కోల్‌కత్తా పోలీసులకు సంజయ్‌రాయ్ సివిల్ వలంటీరుగా పనిచేసాడని తేలింది. సివిక్ వలంటీర్లు అంటే వివిధ రకాల పనులకోసం ట్రాఫిక్ మేనేజ్‌మెంట్, ప్రకృతి ఉపద్రవాల్లో సహకరించేందుకుగాను కాంట్రాక్టు పద్ధతిలో నియమించుకుంటుంటారు. నెలసరి 12వేల రూపాయలు చొప్పున చెల్లింపులు చేస్తారు. ఈ వలంటీర్లు రెగ్యులర్ పోలీసులకు వర్తించే ఎలాంటి సదుపాయాలు ఉండవు. 2019లో కోల్‌కత్తా పోలీస్ శాఖలో డిజాస్టర్‌మేనేజ్‌మెంట్ వలంటీరుగా నియమితుడయ్యాడు. ఆ తర్వాత ఆర్జీకార్ మెడికల్‌కళాశాల ఆసుపత్రి పోలీస్ ఔట్‌పోస్టుకు బదలీ అయ్యాడు. ఇక కళాశాలలో అన్ని విభాగాల్లో అందరితోనూ పరిచయాలు పెంచుకున్నాడు. రోగుల ప్రవేశానికి సంబంధించి పై అధికారుల వద్ద పైరవీలుచేసి కొంతమేర రాకెట్ నడిపించాడని పోలీసుల దర్యాప్తులో తేలింది. అలాగే నర్సింగ్‌హోం సమీపంలోనే రోగుల బంధువులకు పడకలు ఏర్పాటుచేసి వారినుంచి ఛార్జీలు వసూలు చేసేవాడు. రెగ్యులర్ పోలీస్ కాకపోయినా రాయ్ తన పలుకుబడిని ఉపయోగించి పోలీస్ బ్యారక్‌లలోనే ఉండేవాడు. కోల్‌కత్తాపోలీస్ అని రాసి ఉన్న టిషర్టు ధరించి తిరుగుతుండేవాడు. ఆతడి బైక్‌కు కూడా కెపిట్యాగ్ ఉండేది. తనకుతానుగా కోల్‌కత్తాపోలీస్ అని చెప్పుకుని తిరుగుతుండేవాడు. అరెస్టుచేసిన పోలీసులకు వెంటనే నేరం అంగీకరించాడు. కావాలనుకుంటే నన్ను ఉరితీయండి అంటూ బదులిచ్చినట్లు తెలుస్తోంది. ఆతని ఫోన్ మొత్తం పోర్న్ విడియో క్లిప్‌లతో నిండిపోయి ఉందని పోలీసులు తెలిపారు.

## రూ. 32వేలు పంపాలని బ్లాక్‌మెయిల్: సుప్రీయా సూలే



**ముంబయి, ఆగస్టు 12 :** సైబర్ కేసులు ఇటీవల కాలంలో పెరిగిపోతున్నాయి. నేరగాళ్ల బారిన ప్రముఖ వ్యక్తులు పడుతున్నారు. నంబర్ తీసుకొని, బెదిరిస్తున్నారు. భయపడ్డారో ఇక అంతే సంగతులు ఎన్సీపీ నేత, భారమతి ఎంపీ సుప్రియా సూలే కూడా సైబర్ నేరగాళ్ల బారిన పడ్డారు. ఆమె వాట్సప్ నంబర్ హ్యాకయ్యింది. సోషన్ మీడియాలో ట్వీట్ చేశారు. 400 డాలర్లు పంపించాలని కోరారట. మన కరెన్సీలో రూ.32వేలు పంపించాలని అడిగారట. అకౌంట్ నెంబర్ కూడా పంపించారని సుప్రియా సూలే వివరించారు. సుప్రియా సూలే ఒక్కరే కాదు ఎన్సీపీ జనరల్ సెక్రటరీ అదితి వాట్సప్ నంబర్ కూడా హ్యాకయ్యింది. రూ.10 వేలు పంపించాలని ఆమెను అడిగారట. నగదు పంపిస్తామని వారికి చెప్పామని, దాంతో 10వేలు పంపించాలని ఆమెను అడగారట. నగదు పంపిస్తామని వారికి చెప్పామని, దీంతో బ్యాంక్ ఖాతా వివరాలు అందజేశారని సుప్రియా సూలే వివరించారు. వాట్సప్ హ్యాక్ అయ్యిందని యావత్ పోలీసు స్టేషన్‌లో సుప్రియా సూలే ఫిర్యాదు చేశారు. ప్రస్తుతం నా ఫోన్ చక్కగా పని చేస్తోంది. వాట్సప్ వర్క్ అవుతోంది. వాట్సప్ బృందం మంచి సహకారం అందజేశారు. పుణే రూరల్ పోలీసుల సహాయం మరిచిపోలేను. నిన్న ఎవరైనా నాకు మేసేజ్ చేసి ఉంటే క్షమించగలరు. ఎందుకంటే ఆ సయంలో మీకు సమాధానం ఇవ్వలేను. ఇప్పుడు, వాట్సప్ పని చేస్తుంది అని సుప్రియా సూలే ఎక్స్‌లో ట్వీట్ చేశారు. బడ్జెట్ సమావేశాల తర్వాత తనకే ఆదాయపు పన్ను శాఖ నుంచి నోటీసులు వచ్చాయని సుప్రియా సూలే వివరించారు. అదేంటో తెలియదు. నేను పార్లమెంటులో మాట్లాడిన ప్రతిసారి నోటీసులు వస్తాయి. అదే కేసు గురించి నోటీసులు ఇస్తారు. వారికి వివరణ ఇస్తా. ఏమి జరగదు. దీనికి సంబంధించిన సమాచారం మీకు కూడా అందజేస్తాను. నేను ఊరికే ఆరోపణలు చేయడంలేదని సుప్రియా సూలే స్పష్టం చేశారు.

## దిగివచ్చిన రిటైల్‌ద్రవ్యోల్బణం జులై నెలలో 3.54% నమోదు



**న్యూఢిల్లీ, ఆగస్టు 12:** రిటైల్‌ద్రవ్యోల్బణం జులై నెలలో 3.54శాతానికి దిగివచ్చింది. రిజర్వుబ్యాంకు అంచనాలు నాలుగుశాతం కంటే తగ్గింది. గడచిన ఐదేళ్లలో మొట్టమొదటిసారి రిజర్వుబ్యాంకు అంచనాలకంటే దిగివచ్చిందని తెలుస్తోంది. ఆహార ఉత్పత్తులధరలు కొంతమేర నెమ్మదించడమే ఇందుకుకారణమని ప్రభుత్వం చెపుతోంది. వినియోగరంగధరలసూచీ ఆధారిత రిటైల్ ద్రవ్యోల్బణం ఈ ఏడాది జూన్‌నెలలో 5.08శాతంగా ఉన్న సంగతి తెలిసిందే. అదే గత ఏడాది జులై నెలలో 7.44శాతంగా నమోదయింది. ఆహార ఉత్పత్తుల విభాగంలో జులై నెల ద్రవ్యోల్బణం 5.42 శాతంగా ఉంది. జూన్‌లో 9.36 శాతంగా ఉందని జాతీయ అర్థగణాంకశాఖ ప్రకటించింది. 2019 సెప్టెంబరులో ఒక్కసారి మాత్రమే రిటైల ద్రవ్యోల్బణం నాలుగుశాతంగా నమోదయింది. భారతీయ రిజర్వుబ్యాంకు ద్రవ్యోల్బణం నాలుగుశాతానికి రెండు పాయింట్లు అటూ ఇటూగా ఉండేవిధంగా కార్యాచరణ చేపట్టాలన్న లక్ష్యాలకు అనుగుణంగానే ఉందని మార్కెట్ నిపుణలు చెపుతున్నారు.

13-8Pg6exHMNWJQE.qxd:13-8Pg6exHMNWJQE.qxd 01/01/01 9:04 AM Page 1



# ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్స్ లో మెరిసిన ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,ఆగస్టు 12,ప్రభాతవార్త :** జాతీయస్థాయి యూనివర్సిటీ ర్యాంకింగ్‌లో ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం మెరిసింది.గతంతో పోల్చుకుంటే తన సత్తాను మెరుగుపరచుకొని జాతీయ ర్యాంకుల్లో టాప్ 100లో నిలవడం గమనార్హం.నాగార్జున విశ్వవిద్యాలయం దినదినాభివృద్ధి చెందుతూ బోధన,పరిశోధన,ఇన్నోవేటివ్,క్రీడ,సాంస్కృతిక రంగాల్లో తనకుంటూ ప్రత్యేకస్థానాన్ని ఏర్పాటుచేసుకొని నేడు జాతీయస్థాయిలో నిలిచింది.దేశంలో ప్రతిష్టాత్మకంగా భావించే నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ర్యాంకింగ్ ఫ్రేమ్ వర్క్ (ఎన్ఐఆర్ఎఫ్-2024) ర్యాంకులు సోమవారం సాయంత్రం విడుదలయ్యాయి. ఇందులో ఓవరాల్ యూనివర్సిటీ కేటగిరిలో ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం 97వ స్థానాన్ని కైవశం చేసుకొని మరోకసారి జాతీయస్థాయిలో తన ప్రత్యేకతను చాటుకుంది.అలాగే యూనివర్సిటీలో కేటగిరిల్లో 59వ ర్యాంకును,స్టేట్ యూనివర్సిటీ కేటగిరిల్లో 20ర్యాంకును కైవశం చేసుకున్న యూనివర్సిటీ ఫార్మసీ కళాశాలల విభాగంలో 63వ ర్యాంకు పదిలపరచుకుంది.ఈ సందర్భంగా విశ్వవిద్యాలయ ఇన్‌చార్జి వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ కంచర్ల గంగాధరరావు,ఇన్‌చార్జి రెక్టార్ ప్రొఫెసర్ కె.రత్న షీలామణి,ఇన్‌చార్జి రిజిస్ట్రార్ ప్రొఫెసర్ జి.సింహాచలం లు హర్షం వ్యక్తంచేశారని ర్యాంకింగ్ కోఆర్డినేటర్ డాక్టర్ రవి తెలిపారు.

# తుంగభద్ర డ్యాం భద్రతలో ఇబ్బంది లేదు

## నీటిపారుదల నిపుణులు

**అనంతపురం, ఆగస్టు 12 ప్రభాతవార్త బ్యూరో** తుంగభద్ర ప్రాజెక్టు గేటు గల్లంతు కావడం దురదృష్టకరం. నీటి పారుదల నిపుణుడు కన్నయ్య నాయుడు వెల్లడించారు. అయినా తుంగభద్ర ప్రాజెక్టు సేఫ్టీకి ఎలాంటి ఇబ్బంది లేదు అని స్పష్టం చేశారు. సోమవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. సాధారణంగా 45 ఏళ్ల తర్వాత ప్రాజెక్టు గేటు మార్చాలి. తుంగభద్ర ప్రాజెక్టు నిరిర్మంచి 70 ఏళ్లు అవుతోంది అన్నారు. నారాయణపూర్, జూరాల ప్రాజెక్టులలో ఇలాగే గేట్లు మార్చారు. ఇప్పటిదాకా టిబి డ్యాం గేట్లు ఎందుకు గేట్లు మార్చలేదో చూడాలి అని కన్నయ్య నాయుడు అభిప్రాయ పడ్డారు.

# తుంగభద్ర ప్రాజెక్టు గేటు గల్లంతు ప్రభుత్వ వైఫల్యమే

**- కర్ణాటక బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు విజయేంద్ర**



**అనంతపురం, ఆగస్టు 12 ప్రభాతవార్త బ్యూరో** తుంగభద్ర ప్రాజెక్టు గేటు గల్లంతు, కర్ణాటక రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యమే అని కర్ణాటక బిజెపి రాష్ట్ర అధ్యక్షులు విజయేంద్ర ఆరోపించారు. సోమ వారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. తుంగభద్ర నీటి వృథా రైతులకు తీరని నష్టం అన్నారు. రైతులకు హెక్టార్‌కు 50వేల రూపాయల పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. టిబి డ్యాంలో 16 నుంచి 33 గేట్ల దాకా నిర్వహణ బాధ్యత కర్ణాటక ప్రభుత్వానిదే. డిప్యూటీ సీఎం డికె.శివకుమార్ బాధ్యతారాహిత్యంగా వ్యవహరి స్తున్నారు ఆరోపించారు. తుంగభద్ర ప్రాజెక్టులో దిద్దుబాటు చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

# రాష్ట్రంలోని సహజ వనరుల్ని కాపాడుకుంటాం

## మైనింగ్ శాఖను పటిష్ట పరిచేలా చర్యలు:మంత్రి కొల్లు రవీంద్ర

**సచివాలయం. ఆగస్టు 12. ప్రభాతవార్త.** రాష్ట్రంలో అంతులేని సహజ వనరులు ఉన్నాయని, వాటిని రాష్ట్ర అభివృద్ధికి వినియోగిస్తామని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు మరియు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. ఢీల్లీలో కేంద్ర గనులు, బొగ్గు శాఖ మంత్రి కిషన్‌రెడ్డి, అను శాఖ సహాయ మంత్రి డా.జితేంద్ర సింగ్, కేంద్ర మైనింగ్ శాఖ సహాయ మంత్రి సతీష్ చంద్ర దుబే ఆధ్వర్యంలో నిర్వహించిన నేషనల్ మినలరల్ ఎక్స్ ప్లోరేషన్ ట్రస్ట్ 6వ సమావేశంలో మంత్రి కొల్లు రవీంద్ర పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో అపారమైన సహజ వనరులు, విభిన్నమైన ఖనిజ వనరులు ఉన్నాయని, వాటిని సరైన మార్గంలో వినియోగించుకుంటే రాష్ట్రం అభివృద్ధిలో దేశానికే మార్గదర్శిలా నిలుస్తుందన్నారు. వనడియం, టైటానియం, నికెల్, ఫోస్ఫోరైట్, ఫాస్ఫేట్, గ్రాఫైట్, లిథియం, ప్లాటినం లాంటి విలువైన వనరులు ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నాయన్నారు. రాష్ట్రంలో ఉన్న వనరులని సాంకేతికంగా వినియోగించుకోవడమే లక్ష్యంగా 1996లో నేషనల్ మినరల్ ఎక్స్ ప్లోరేషన్ ట్రస్టు ఏర్పాటు చేసిందన్నారు. మినరల్స్ తవ్వకాలలో 2 శాతం సీనరేజ్ ఫీజుగా నిర్ణయించారన్నారు. ఆ సొమ్మునే రాష్ట్ర ఖనిజన్వేషణకు వినియోగిస్తున్నారన్నారు. ఈ వ్యవస్థ సేవలను సమగ్రంగా వినియోగించుకోవడం, మెరుగు పరుచడమే లక్ష్యంగా ప్రయత్నాలు చేస్తున్నామన్నారు. అదే సమయంలో రాష్ట్రంలోని మైనింగ్ కార్యకలాపాలపై సమగ్ర నిఘా కోసం ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటు చేశామని. అందుకు కేంద్ర ప్రభుత్వ గనుల శాఖ కార్యదర్శి కాంతారావుని సహకారం అందించాలని కోరారు. ఆంధ్రప్రదేశ్‌కు దాదాపు 972 కి.మీ తీర ప్రాంతం ఉన్నందున సముద్ర ప్రాంతంలో వనరుల అన్వేషణకు కేంద్ర సహకారం అందించాలని కోరారు. తద్వారా పాలీమోటాలిక్ నోడ్యూల్స్, పాలీమోటాలిక్ సల్ఫైడ్‌లు మరియు ఇతర వనరులు కూడా అందుబాటులోకి వస్తాయన్నారు. ఆఫ్‌షోర్ మైనింగ్ యాక్ట్ 2002కి ఇటీవల సవరణలు, ఆఫ్‌షోర్ ఖనిజాలున్న ప్రాంతాలను కేంద్ర ప్రభుత్వం వేలం వేయడానికి వీలు కల్పించడంపై చర్చించారు. తీర ప్రాంత రాష్ట్రాల ప్రయోజనాలను కాపాడేందుకు రాబోయే ఆఫ్‌షోర్ మైనింగ్ నిబంధనలను పరిశీలించాలని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిని కోరారు. ఆఫ్‌షోర్ మైనింగ్ వేలంలో పాల్గొనేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆసక్తిగా ఉందని, అందుకోసం ప్రత్యేకంగా సీ బెడ్ మైనింగ్ కార్పొరేషన్ ఏర్పాటు కోసం కేంద్ర ప్రభుత్వం సహకారం అందించాలని మంత్రి కొల్లు రవీంద్ర కోరారు. ఈ కార్యక్రమంలో అస్సాం మైన్స్ అండ్ మినరల్ డెవలప్‌మెంట్ శాఖ మంత్రి జోగన్ మోహన్, ఛత్తీస్ ఘర్ ఆరోగ్య శాఖ మంత్రి శ్యాం బిహారి జైస్వాల్, గుజరాత్ పరిశ్రమల శాఖ మంత్రి బల్వంత్ సింగ్ రాజ్‌పుత్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ప్రపంచ పటంలో తెలంగాణకు పర్యాటకంగా గుర్తింపు తెస్తాం

## ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

### బౌద్ధస్తూపం, భక్త రామదాసు ధ్యాన మందిరాలను సందర్శించిన డిప్యూటీ సిఎం భట్టి, మంత్రులు పొంగులేటి, జూపల్లి కృష్ణారావు



బౌద్ధ స్తూపం వద్ద పూజలు చేస్తున్న డిప్యూటీ సిఎం భట్టి, మంత్రులు పొంగులేటి, జూపల్లి కృష్ణారావు

**నేలకొండపల్లి, ఆగస్టు 12, ప్రభాతవార్త:** ప్రపంచ పటంలో తెలంగాణ రాష్ట్రానికి పర్యాటకంగా గుర్తింపు తెచ్చే ఒదుకు ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని ఉపముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రి మల్లు భట్టి విక్రమార్క వెల్లడించారు. టూరిజం అభివృద్ధికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పారు. సోమ వారం నేలకొండపల్లిలోని దక్షిణాదిలోనే అతిపెద్ద బౌద్ధస్తూపాన్ని ఉపవముఖ్య మంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు జూపల్లి కృష్ణారావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఖమ్మం ఎంపి రామసహాయం రఘు రామరెడ్డిలతో కలిసి సందర్శించారు. అనంతరం నేలకొండపల్లిలోని భక్తరామదాసు ధ్యాన మందిరాన్ని వారు సందర్శించి ప్రత్యేక పూజలు చేసారు. నూతనంగా నిర్మాణం జరుగున్న భక్తరామదాసు ఆడిటోరియాన్ని సందర్శించి పరిశీలించారు అంతకుముందు బౌద్ధస్తూపం వద్ద జరిగిన మీడియా సమావేశంలో భట్టి విక్రమార్క మాట్లాడుతూ బౌద్ధస్తూపం, పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి నిధుల కొరత లేదన్నారు. ప్రణాళికా ప్రకారం చర్యలు చేపడతామని చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న బౌద్ధ ప్రచారకులను ఇక్కడికి ఆహ్వానించాలని, బౌద్ధ పర్యాటక ప్రాంతాలను ప్రపంచపటంలో నిలపాలని ఆయన చెప్పారు. బుద్దిస్ట్ సర్క్యూట్ అభివృద్ధి కోసం ప్రభుత్వం ఇప్పటికే రూ.10కోట్లు నిధులు మంజూర్ చేసిందని ఆయన చెప్పారు. ప్రస్తుతం ఉన్న కట్టడాలను కాపాడుకుంటూ పాత ఆనవాళ్లను వెలికితీసి రక్షణ చర్యలు చేపట్టాలని ఆయన అన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఇక్కడి బౌద్ధస్తూపాన్ని అభివృద్ధిచేస్తే గొప్ప పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చెందుతుందని చెప్పారు. ఈ ప్రాంతంలో బుద్దిస్ట్ మ్యూజియాన్ని ఏర్పాటు చేయాలని, అభివృద్ధికి సంబంధించిన సమగ్ర నివేదిక తయారు చేయాలన్నారు. అండర్‌గ్రౌండ్‌లో ఆనాటికి సంబంధించిన శిలలు ఉన్నాయన్నారు. ఇక్కడి భక్తరామదాసు మందిరం ప్రాంతంలో మ్యూజియం ఏర్పాటు చేసి భక్త రామదాసు ధ్యాన మందిరాన్ని అభివృద్ధి చేయడమే కాక పర్యాటకులను ఆకర్షించేలా అన్ని రకాల ఏర్పాట్లు చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. రాష్ట్ర పర్యాటక, ఎక్సైజ్ శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ ప్రభు త్వం పర్యాటక రంగం అభివృద్ధి కోసం పెద్దపీట వేస్తోందని ఆయన చెప్పారు. ప్రతి నెలలో మంత్రులు, శాసనసభ్యులు ఇకరోజు పర్యాటక ప్రాంతాలకు వెళ్లే విధంగా కార్యాచరణ చేయాలని ఆయన చెప్పారు.

# సెల్‌ఫోన్ మాట్లాడుతూ చంకలో వాటర్ హీటర్

## ఖమ్మంలో ప్రాణాలు కోల్పోయిన చిరువ్యాపారి



**ఖమ్మం, ఆగస్టు 12, ప్రభాతవార్త:** చిన్న నిర్లక్ష్యం నిండు ప్రాణాన్ని తీసింది. వాటర్ హీటర్ ఆన్ చేసి ఫోన్ వచ్చిన హడావుడిలో హీటర్ చంకలో పెట్టుకున్నాడో వ్యక్తి. కరెంట్ షాక్ కొట్టి అతడు ప్రాణాలు కోల్పోయాడు. ఈ ఘటన ఖమ్మం నగరంలో చోటు చేసుకుంది. సెల్ ఫోన్ మాట్లాడుతూ చంకలో వాటర్ హీటర్, ఖమ్మంలో ప్రాణాలు కోల్పోయిన చిరువ్యాపారి సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనం నడపడమే కాదు. ఫోన్ చెవిలో పెట్టుకుని ఏ పనిచేసినా అందులో ప్రమాదం పొంచి ఉంటుందని చెప్పడానికి ఖమ్మంలో చోటు చేసుకున్న ఈ ఘటన చక్కటి ఉదాహరణ.

వాటర్ హీటర్‌తో నీళ్లు కాచుకునేందుకు సిద్ధమైన ఓ వ్యక్తి సెల్ ఫోన్ కారణంగా ప్రాణాలు కోల్పోయిన ఘటన ఖమ్మంనగరంలో చోటు చేసుకుంది. కాల్వొడ్డు ప్రాంతానికి చెందిన దోనపూడి మహేష్‌బాబు (40) తొమ్మిది సంవత్సరాలుగా కొబ్బరికాయల వ్యాపారం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. కాగా ఆదివారం రాత్రి తన ఇంట్లో ఉన్న కుక్కపిల్లకు స్నానం చేయించే క్రమంలో వేడినీళ్లు కాక పెట్టేందుకు ప్రయత్నించాడు. ఈ క్రమంలో వాటర్ హీటర్‌తో నీళ్లు కాచుకునేందుకు బకెట్లో నీళ్లు పెట్టి వాటర్ హీటర్ పెట్టేందుకు యత్నించాడు.

సరిగ్గా ఇదే సమయంలో అతని ఫోన్ మోగింది. దీంతో సెల్‌ఫోన్ చెవిలో పెట్టుకొని వాటర్ హీటర్ స్విచ్ ఆన్ చేసి దానిని బకెట్లో పెట్టకుండా ఏమరుపాటుగా చంకలో పెట్టుకున్నాడు. దీంతో ఒక్కసారిగా విద్యుదాఘాతానికి గురై కిందపడి విలవిల్లాడాడు. ఎంత ప్రయత్నించినా ప్రాణాలు దక్కలే తన తండ్రికి కరెంట్ షాక్ కొట్టిన విషయాన్ని గమనించిన కూతురు వెంటనే బయటికి వచ్చి చుట్టుపక్కల వారికి సమాచారం అందించింది. దీంతో స్పందించిన స్థానికులు అతడిని రక్షించేందుకు తీవ్ర ప్రయత్నాలు చేశారు. సీపిఆర్‌తో పాటు కాళ్లు, చేతులు రుద్ది ప్రాణాలు కాపాడేందుకు శ్రమించారు. ఆ తర్వాత హాస్పిటల్‌కు తీసుకువెళ్లతుండగానే మహేష్ ఊపిరి కోల్పోయాడు. అనూహ్యంగా జరిగిన ప్రమాదంలో మహేష్ ప్రాణాలు కోల్పోవడంతో భార్య దుర్గాదేవి కన్నీరు మున్నీరుగా విలపిస్తోంది. కేవలం సెల్‌ఫోన్ కారణంగా ప్రమాదం చోటు చేసుకుని మహేష్ తన నిండు ప్రాణాలు కోల్పోయిన విషాద ఘటనతో స్థానికులు నిర్ఘాంతపోయారు.

# టి.కాంగ్రెస్‌లో కష్టపడిన వారికి విలువలేదు

## మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు భావోద్వేగం

**హైదరాబాద్, ఆగస్టు 12, ప్రభాతవార్త:** తెలంగాణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మొగిలి సునీత సోమవారం మీడియాతో ముందు భావోద్వే గానికి గురైనారు. కాంగ్రెస్ పార్టీలో కష్టపడినవారికి విలువలేదని ఆమె ఆవేదన వ్యక్తంచేశారు. రాష్ట్రమహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలుగా తనను తప్పిం చాలని చూస్తున్నారని ఆరోపించారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయే గోషా మహల్ సీటు తనకు కేటాయించి చేతులు దులుపుకున్నారని అన్నారు.

# టమాటా ధరలు పతనం: కిలో రూ.20

**హైదరాబాద్, ఆగస్టు 12 ప్రభాతవార్త:** టమాటా ధరలు పతనం అయ్యాయి. జూలై నెలలో కిలో టమాటా 100 రూపాయలు కాగా, సామాన్యులు దాని జోలికి వెళ్లడం మానుకున్నారు. గత కొన్ని రోజులుగా వర్షాలు పడుతుండటం, కొత్త సరుకు మార్కెట్లలోకి వస్తుండటంతో టమాటా ధరలు అమాంతం తగ్గిపోయాయి. హోల్‌సేల్ మార్కెట్లో కిలో టమాటా 20 రూపాయలకు పడిపోయింది. ఇక సూపర్ మార్కెట్లు, రిటైల్ మార్కెట్లలో కిలో టమాటా 30 రూపాయల వరకూ ధర పలుకుతోంది. కేవలం పది హేను రోజుల్లో టమాటా ధరలు 100రూపాయల నుండి 20 రూపాయలకు పడిపోవడంతో రైతాంగంలో ఆందోళన వ్యక్తమవుతోంది. పంట మార్పిడి కింద టమాటాకు ఉన్న డిమాండ్ దృష్ట్యా ఈ సారి టామాటా సాగును రైతులు చేపట్టారు. తీరా కొత్త పంట చేతికి వచ్చిన తర్వాత మార్కెట్లకు తీసుకొస్తే ధర మాత్రం ధమాల్ అనడంతో రైతాంగానికి మింగుడు పడటం లేదు.

# నాగ్‌పూర్‌లో రూ.78 కోట్ల విలువైన డ్రగ్స్ పట్టివేత



**ముంబయి, ఆగస్టు 12:** మత్తు ఉత్పత్తులను గుట్టుచప్పుడు కాకుండా తయారుచేస్తున్న ఫ్యాక్టరీపై నార్కొటిక్స్ నియంత్రణ బ్యూరో ఆకస్మిక దాడులు నిర్వహించి 78 కోట్లవిలువైన డ్రగ్స్ తయారీలో వినియోగించే ముడిసరుకును స్వాధీనంచేసుకున్నారు. ఇందుకు సంబంధించి ముగ్గురిని అరెస్టుచేసినట్లు ఎన్సీబీ అధికారులు తెలిపారు. డిఆర్ఐ అధికారులకు స్పష్టమైన సమాచారం అందడంతో నాగ్‌పూర్‌కు సమీపంలోని పాచ్‌పాల్లి ప్రాంతంలో మెఫెడ్రోన్ అనే నిషేధిత మత్తుమందు తయారుచేస్తున్నట్లు తేలింది. నిర్దిష్టమైన సమాచారం అందడంతో డిఆర్ఐ ముంబయి విభాగం పూర్తిస్థాయిలో ఉన్న లేబరేటరీని గుర్తించారు. నిర్మాణంలో ఉన్న ఒకభవనంలో ఈ ల్యాబ్ ఉంది. వందకిలోల మెఫెడ్రోన్ అనే మత్తుమందును తయారుచేస్తున్నట్లు తేలింది.

దీనితో ఎన్‌డిపిఎస్ చట్టం 1985 ప్రకారం కేసులు నమోదుచేసారు. ఇందుకు ఉపయోగించే ముడిసరుకు, యంత్రాలు, అప్పటికే తయారయిన మెఫెడ్రోన్‌ను స్వాధీనంచేసుకున్నారు. సిండికేట్ మాస్టర్‌మైండ్ ఆతనితో ఉన్న ముగ్గురు వ్యక్తులను అరెస్టుచేసామని డిఆర్ఐ అధికారులు తెలిపారు.

# అబద్ధపు హామీల్లో కాంగ్రెస్ నంబర్ వన్

## మీడియా సమావేశంలో ఎంపీ డీకే అరుణ



**మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 12, ప్రభాతవార్త:** అబద్ధపు హామీలు, అంకెల గారడీతో తెలంగాణ ప్రజలను కాంగ్రెస్ మోసం చేస్తుందని మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ ఆరోపించారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని బీజేపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. ఇచ్చిన ప్రతి హామీలో కోత పెడుతున్న కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి ఉంటే పూర్తి స్థాయిలో రుణమాఫీ చేయాలని, రైతుభరోసాతోపాటు ఇతర హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. గతంలో కేసీఆర్ కేంద్రంపై విమర్శలు చేసి ఎక్కడికి వెళ్లారో చూశామని, ఇప్పుడు కూడా అంతే అని విమ ర్శించారు. రాబోయే ఐదేండ్లలో 4కోట్ల ఇండ్లు నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. హైదరాబాద్-బెంగళూరు గ్రీన్ ఫీల్డ్ జాతీయ రహదారి నిర్మింబోతున్నట్లు వెల్లడించారు. నారాయణపేట, గద్వాలకు మెడికల్ కళాశాలలు అనుమతులు ఇచ్చామన్నారు. కేంద్రం నుంచి ఏం కావాలో అవి తప్పకుండా తీసుకొస్తామని పేర్కొన్నారు. కేంద్రం విడుదల చేసిన నిధులను గ్రామపంచాయతీల్లో బకాయిలు చెల్లించాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు పి శ్రీనివాస్‌రెడ్డి, పద్మజారెడ్డి, సాహితీరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మాజీ హెల్త్ డైరెక్టర్ గడల శ్రీనివాసరావు విఆర్ఎస్ ఆమోదం: ఉత్తర్వులు జారీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఆగస్టు12:** ప్రజారోగ్య మాజీ డైరెక్టర్ గడల శ్రీనివాసరావు స్వచ్ఛంద ఉద్యోగ విరమణ(విఆర్ఎస్)ను ప్రభుత్వం ఆమో దించింది. ఈ మేరకు హెల్త్ సెక్రటరీ క్రిస్టినా చొంగ్తూ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. చాలా కాలంగా ప్రభుత్వం ఆమోదం కోసం మాజీ డిహెచ్ శ్రీనివాస్‌రావు వేచి చూస్తుండగా... ఈ క్రమంలో ఆయన విఆర్ఎస్‌ను ప్రభుత్వం ఆమోదించింది. శ్రీనివాసరావు ప్రజారోగ్య విభాగంలో జాయింట్ డైరెక్టర్ కేడర్‌లో పనిచేశారు. కాగా, ప్రభుత్వం ఆయనను గత నెల 27న మహ బూబాబాద్ అడిషనల్ డిస్ట్రిక్ పబ్లిక్ హెల్త్ ఆఫీసర్‌గా నియమించింది. కానీ, గడల శ్రీనివాస్‌రావు ఆ పోస్టింగ్‌లో జాయిన్ అవ్వలేదు. ఆయన ఇంచార్జ్ డిహెచ్ పోస్ట్ నుంచి తప్పుకున్నాక లాంగ్ లీవ్‌లోనే ఉన్నారు. ఈ క్రమంలోనే శ్రీనివాస్‌రావు రెండుసార్లు విఆర్ఎస్‌కు దరఖాస్తు చేసుకున్నారు. తాజాగా ఆయన విఆర్ఎస్‌ను ఆమోదిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులిచ్చింది. శ్రీనివాసరావు విఆర్ఎస్‌తో పాటు మరో ముగ్గురు ఏడీపిహెచ్‌వోలను కూడా బదిలీ చేస్తూ హెల్త్ సెక్రటరీ క్రిస్టినా చొంగ్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

# ముగిసిన ఇంజినీరింగ్ కౌన్సెలింగ్

**తుది విడతలో 81,904 సీట్ల కేటాయింపు**

**మరో 5039 సీట్లు ఖాళీ**

**90 కాలేజీల్లో 100 శాతం సీట్ల కేటాయింపు**

**కంప్యూటర్ సైన్స్ కోర్సుల్లో 98 శాతం సీట్ల కేటాయింపు**

**మొత్తం సీట్లలో 94.20 శాతం సీట్ల కేటాయింపు**

**సీటు పొందిన వారు 15 లోగా సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాలి.. 17లోగా కాలేజీల్లో చేరాలి**

**సాంకేతిక విద్యా శాఖ కమిషనర్ శ్రీదేవసేన**

**హైదరాబాద్, ఆగస్టు 12, ప్రభాతవార్త:** ఎప్ సెట్-2024 ఇంజనీరింగ్ కౌన్సెలింగ్ ముగిసింది. కౌన్సెలింగ్‌లో భాగంగా తుది విడత సీట్ల కేటాయింపును పూర్తి చేశారు. సోమవారు ఎప్ సెట్-2024 ఇంజనీరింగ్ తుది విడత సీట్ల కేటాయింపు చేశారు. మొత్తం కన్వీనర్ కోటా సీట్లలో 94.20 శాతం సీట్లను తుది విడతలో కేటాయించారు. రాష్ట్రంలోని 6 యూనివర్సిటీ ఇంజ నీరింగ్ కాలేజీలతోపాటు, 84 ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీల్లో 100 శాతం సీట్ల కేటాయింపు చేశారు. రాష్ట్రంలో 175 ఇంజనీరింగ్ కాలేజీల్లో 86,943 సీట్లు కన్వీనర్ కోటాలో అందుబాటులో ఉండగా వాటిలో 81,904 సీట్లను తుది విడతలో కేటాయించినట్టు సాంకేతిక విద్యా శాఖ కమిషనర్ శ్రీదేవసేన ఒక ప్రకటనలో తెలిపారు. మరో 5039 సీట్లు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. మొత్తం సీట్లలో 94.20 శాతం సీట్లను మూడు విడతల్లో కేటాయించినట్టు తెలిపారు. రాష్ట్రంలో 99,006 మంది సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కు హాజరయ్యారు. వారిలో తుది విడతలో 48,532 మం ది వెబ్ ఆప్షన్లను ఇచ్చారు. మొత్తం 81,904 మందికి సీట్ల కేటాయింపు చేశారు. తుది విడతలో 9881 మందికి సీట్ల కేటాయింపు చేయగా.. 16,981 మందికి స్లైడింగ్‌కి అనుమతించారు.

**81,904 మందికి సీట్ల కేటాయింపు..** రాష్ట్రంలో 18 యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజీలు ఉండగా వాటిలో 5933 సీట్లకు గానూ 4877 సీట్లను కేటాయించారు.. మరో 1056 సీట్లు ఖాళీగా ఉన్నాయి. మొత్తం సీట్లలో 82.20 శాతం సీట్లు కేటాయించారు. కోస్గిలో కొత్తగా ప్రారంభించిన ప్రభుత్వ ఇంజనీరింగ్ కాలేజీలో 198 సీట్లు అందుబాటులో ఉండగా.. వాటిలో 105 సీట్లను కేటాయించారు. మరో 93 సీట్లు ఖాళీగా ఉన్నాయి. మొత్త సీట్లలో 53.03 శాతం సీట్లను కేటాయించారు. 2 ప్రైవేటు యూనివర్సిటీల్లో 1386 సీట్లు అందుబాటులో ఉండగా.. వాటిలో 1367 సీట్లను కేటాయించారు. మరో 19 సీట్లు మాత్రమే ఖాళీగా ఉన్నాయి. మొత్తం సీట్లలో 98.63 శాతం సీట్లను కేటాయించారు. ఇక రాష్ట్రంలో ఉన్న 154 ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీల్లో కన్వీనర్ కోటాలో 79,426 సీట్లకు గానూ 75,555 సీట్లను కేటాయించారు. మరో 3871 సీట్లు ఖాళీగా ఉన్నాయి. మొత్తం సీట్లలో 95.13 సీట్లను కేటాయించారు. మొత్తంగా రాష్ట్రంలో ఉన్న 175 ప్రభుత్వ, ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీల్లో 86,943 కన్వీనర్ కోటా సీట్లకు గానూ.. 81,904 సీట్లను కేటాయించారు. తుది విడత సీట్ల కేటాయింపులో 6460 సీట్లు ఈడబ్ల్యూఎస్ కోటా సీట్లు ఉన్నాయి. సీట్లు పొందిన విద్యార్థులు ఈ నెల 15 లోపుగా ఫీజు చెల్లించి ఆన్‌లైన్‌లో సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాలని సూచించారు. సీటు పొందిన విద్యార్థులు ఫైనల్‌గా ఈ నెల 17 లోపు ఆయా కాలేజీల్లో చేరాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. కాలేజీల్లో చేరకపోతే సీటున రద్దు అవుతుందని ప్రకటించారు. కంప్యూటర్ సైన్స్ విభాగంలో మొత్తం 61,587 సీట్లు ఉండగా వాటిలో మూడు విడతల్లో 60,362 సీట్ల కేటాయింపు చేశారు. మరో 1225 సీట్లు మాత్రమే ఖాళీగా ఉన్నాయి.మొత్తం కంప్యూటర్ సైన్స్‌లో 98.01 శాతం సీట్లు కేటాయించారు. ఎలక్ట్రానిక్స్ అండ్ ఎలక్ట్రి కల్స్ లో 16,692 సీట్లు ఉండగా.. వాటిలో 14,907 సీట్లు కేటాయించారు. మరో 1785 సీట్లు ఖాళీగా ఉన్నాయి. మొత్తం సీట్లలో 89.31 శాతం సీట్లను కేటాయించారు. ఇక కోర్ కోర్సులైన సివిల్, మెకానికల్ ఇంజనీరింగ్‌కు సంబంధించి 7458 సీట్లు ఉండగా.. వాటిలో 5782 సీట్లను కేటాయించారు. మరో 1676 సీట్లు ఖాళీగా ఉన్నాయి. ఈ కోర్సుల్లో 77.53 శాతం సీట్లను కేటాయించారు. ఇతర ఇంజనీరింగ్ కోర్సుల్లో 1206 సీట్లుఉండగా..వాటిలో 853 సీట్లను కేటా యిం చారు. మరో 353 సీట్లు ఖాళీగా ఉన్నాయి. మొత్తం సీట్లలో 70.73శాతం సీట్లను కేటాయించారు. ఓవ రాల్‌గా రాష్ట్రంలో కన్వీనర్ కోటాలో 86,943 సీట్లకు గానూ 81,904 సీట్లను కేటాయించారు. మొత్తం సీట్లలో 94.20 శాతం సీట్లను కేటాయించారు.

# పేదలపై టిడిపి కూటమి ప్రభుత్వం కక్ష

## వైఎస్సార్సీ ఎస్సీసెల్ రాష్ట్ర అధ్యక్షుడు జూపూడి ప్రభాకర్‌రావు

**హైదరాబాద్, ఆగస్టు 12,ప్రభాతవార్త:** ఏపీలో పేదలపై కూటమి ప్రభుత్వం కక్ష సాధింపులకు దిగిందని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు జూపూడి ప్రభాకర్ రావు అన్నారు. ప్రభుత్వం అసైన్‌చేసి 20ఏళ్ల పూర్తయినా అసైన్డ్ భూములపై అసైనీలకు పూర్తి హక్కులు కల్పిస్తూ గత ప్రభుత్వం నిర్ణ యం తీసుకుంటే..ఇప్పుడు ఆభూముల రిజిస్ట్రేషన్ ఆపాలంటూ ఆదేశాలివ్వడం అత్యంత దుర్మార్గమని ఆయన స్పష్టం చేశారు. ఈమేరకు సోమవారం హైద రాబాద్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లా డుతూ దీర్ఘకాలంగా భూములు సాగు చేసుకుంటున్న రైతులకు వాటిపై ఎలాంటి హక్కులు లేక నానా ఇబ్బందులు పడుతున్న పరిస్థితుల్లో 20ఏళ్లునిండిన అసైన్డ్ భూములపై, వాటిని సాగు చేసుకుంటున్న రైతులకు పూర్తి హక్కులు కల్పిం చాలని నాడు వైస్ జగన్‌మోహన్ రెడ్డి చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నా రన్నారు. ఒరిజినల్ అసైనీ ఎవరో వారిపేరుపై మాత్రమే రిజిస్టర్ చేసి వారికి మాత్రమే అమ్ముకునే అవకాశం ఇచ్చారని తెలిపారు. చుక్కల భూములకు సంబంధించి చంద్రబాబు హయాంలో 22ఏ జాబితాలో పెడితే వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని తొలగించిందని జూపూడి గుర్తుచేశారు. ఎన్నికల మెనిఫెస్టోలో చెప్పిన హామీలను అమలు చేయలేక, ప్రజల దృష్టి మళ్లిం చేందుకు చంద్రబాబు ప్రయత్నిస్తున్నారని జూపూడి విమర్శించారు.

# అల్లంత దూరంలో ఇరానీ చాయ్: రూ.25కు పెంపు

**హైదరాబాద్, ఆగస్టు 12, ప్రభాతవార్త:** బిర్యానీ అన్నా, ఇరానీ చాయ్ అన్నా ఫస్ట్ గుర్తుకు వచ్చేది హైదరాబాదీయే. అయితే అనూహ్యంగా ఇటీవల హైదరాబాదీ చాయ్ రేటు అమాంతం పెరిగిపోయింది. గతంలో 5 రూపాయలకే లభించిన ఇరానీ చాయ్ ప్రస్తుతం ఐదింతలకు ఎగబాకింది. ఓ నలుగురు కలిసి ఇరానీ చాయ్ తాగితే ఓ సింగిల్ బిర్యానీ బిల్లు అవుతుంది. పెరిగిన ధరల నేపథ్యంలో ఇరానీ చాయ్ ధరను 25రూపాయకు పెంచుతూ హోటల్ నిర్వహకులు నిర్ణ యం తీసుకున్నారు. ఇప్పటి వరకూ ఇరానీ చాయ్ ధర 15 రూపాయల నుండి 20 రూపాయల వరకూ ఉండేది. అయితే గత మూడు రోజులుగా దీని ధరను 25 రూపాయలకు పెంచారు. ఇటీవల లేబర్ చార్జీలు పెరగడంతో పాటు, టీ పొడి,చక్కెరధరలు పెరిగాయని గిట్టుబాటు కాకపోవడంతో ధరలు పెంచాల్సి వచ్చిందన్నారు.




సోమవారం గాంధీభవన్‌లో మాట్లాడుతున్న ఎంపి కిరణ్‌కుమార్‌రెడ్డి

## కెటిఆర్ బంధువులు పెట్టుబడులతో వస్తే ఆహ్వానిస్తాం

### సుంకిశాల, కాళేశ్వరం పాపం బిఆర్ఎస్‌దే: ఎంపి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి

**హైదరాబాద్, ఆగస్టు 12, ప్రభాతవార్త:** దేశంలో ఎక్కడలేని విధంగా తెలంగాణలో కుటుంబపాలన జరగడంతో అనేక విధాలుగా రాష్ట్రం నష్టపోయిందని ఇప్పుడు రాష్ట్ర అభివృద్ధి కోసం కెటిఆర్ బంధువులైనా పెట్టుబడులతో వస్తే స్వాగతిస్తామని ఎంపి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి అన్నారు. గాంధీభవన్‌లో ఆయన మాట్లాడుతూ పెట్టుబడులే లక్ష్యంగా రేవంత్ పర్యటన కొనసాగగా రూ.31,500 కోట్లు పెట్టుబడులు పెట్టడానికి కంపెనీలు ముందుకు వచ్చాయని ఆయన తెలిపారు. ఐటి ఫార్మ కంపెనీలు అత్యధికంగా ముందుకొచ్చాయని ఆయన తెలిపారు. ఎనిమిదినెలలలో రెండు సార్లు ముఖ్యమంత్రి విదేశిపర్యటనకు వెళ్ళితే దానిపై కూడా బురదచల్లే ప్రయత్నంచేస్తున్నారని దుయ్యబట్టారు. మేం తప్పుచేస్తే నిలదీయండి కానీ బురదచల్లకండి అని చామల కిరణ్‌కుమార్‌రెడ్డి ఆవేదన చెందారు. జాబ్‌క్యాలెండ్ ప్రకటించిన ఘనత కాంగ్రెస్ అని అన్నారు. కాళేశ్వరం సుంకిశాల కూలడానికి మేమే కారణమా అని అని ప్రశ్నించారు. బిఆర్ఎస్ తప్పిందమే సుంకిశాల కాళేశ్వరం అని ఆయన అన్నారు. బిజెపి ఎనిమిది మంది ఎంపి, కాంగ్రెస్ ఎంపిలు 8మంది కలిసిమెలిసి నిధులు తెచ్చుకొందామని తెలిపారు. తెలంగాణ భవిష్యత్ కోసం అందరం కలిసిపోదామని ఆయన తెలిపారు. దావోస్ పర్యటనలో ఎంవోయు కుదుర్చుకున్న కంపెనీలు రాష్ట్రంలో ఏర్పాటుకు కసరత్తుజరుగుతోందని కిరణ్ కుమార్‌రెడ్డి తెలిపారు. విదేశి కంపెనీలలో పనిచేయడానికి ఇక్కడ శిక్షణ ఇస్తున్నాం అని ఎంపి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ఫేక్ పోస్టులు పెడితే జైలుపాలే అని ఆయన హెచ్చరించారు. చిల్లరపైసల కోసం ఆశపడి సోషల్ మీడియాలో ఫేక్ పోస్టులు పెట్టకూడదని ఆయన తెలిపారు.

## విదేశీ కంపెనీలను రాష్ట్రానికి క్యూకట్టిస్తున్న సిఎం రేవంత్

### తెలంగాణకు సిఎంగా 20 యేళ్లు కొనసాగుతారు

### టిపిసిసి అధికార ప్రతినిధి జ్ఞానసుందర్ జోస్యం

**హైదరాబాద్, ఆగస్టు 12, ప్రభాతవార్త:** విదేశీ కంపెనీలు తెలంగాణలో పెట్టుబడి పెట్టేందుకు క్యూ కట్టినిలుచొనేలా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విజన్ ఉపయో గపడుతోన్నదని టిపిసిసి జ్ఞానసందర్ అన్నారు. సోమవారం గాందీ భవన్‌లో మీడియాతో మాట్లాడుతూ చెప్పినట్లుగానే ముఖ్యమంత్రి రెండులక్షల రుణమాఫీ చేశారని అయితే కొందరి పేర్లు స్పెలింగ్ తప్పులు ఉండటంతో రుణమాఫీ నిధులు జమ కాలేదని లోపాలు సవరించుకొంటే రుణమాఫీ అవుతుందని ఆయన తెలిపారు. రైతులకు రుణమాఫి జరగకపోతే అధికా రులపై చర్యలు తీసుకొంటామని తెలిపారు. వ్యవసాయం ను పండగ చేశారని వ్యవసాయంతోపాటు ఉద్యోగా అవకాశాలు తెలంగాణలో మెరుగు పరిచారని ఇప్పటికే 30వేల ప్రభుత్వ ఉద్యోగాలను నియమకం చేశారని గుర్తుచేశారు. మరో ఇరువై యేళ్లు ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి కొనసాగుతారని, రాజకీయాల్లో ఆయనే కీలకంగా ఉంటారని జోస్యం చెప్పారు. బిఆర్ఎస్ హయాంలో పంచాయతీలకు నిధులు ఇవ్వలేదని బిఆర్ఎస్ నేతలు విమర్శలు మాని కాంగ్రెస్ పాలనకు సహకరించాలని కోరారు. రాష్ట్రంలో సాగునీరు తాగునీరు పుష్కలంగా ఉందని అన్నారు.

## ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల సమస్యలను పరిష్కరించాలి

### తీర్మానం చేసిన 53 సంఘాల టిజెఎసి

**హైదరాబాద్, ఆగస్టు 12, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల సమస్యలను పరిష్కరించాలని, సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ స్కీమ్‌ను అమలు చేయాలని.. 53 సంఘాల టీ జేఏసీ తీర్మానం చేసింది. 53 సంఘాల టీజేఏసీ సమావేశం సోమవారం టీఎన్‌జీవో భవన్‌లో టీజేఏసీ ఛైర్మన్ మారం జగదీశ్వర్, సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాస్ అధ్వర్యంలో 53 సంఘాల సమావేశం జరిగింది. సమావేశంలో పలు తీర్మానాలు చేసినట్టు వారు తెలిపారు. ఉద్యోగుల చందాతో కూడిన ఆరోగ్య పథకాన్ని ప్రవేశపెట్టి అమలు చేయాలని, బకాయిపడ్డ కరువు బత్యం(4)(డీఏ) బకాయిలను విడుదల చేయాలని తీర్మానం చేసినట్టు తెలిపారు. రాష్ట్రంలోని ఉపాధ్యాయులకి ఏకీకృత సర్వీస్ నిబంధనలను అమలు చేయాలి. జిల్లా ప్రజాపరిషత్ పరిధిలో కారుణ్య నియామకాలను వెంటనే చేపట్టాలని, గచ్చిబౌలి టీఎన్‌జీవో రెండో ఫేస్‌లో 101.02 ఎకరాల స్థలాన్ని సొసైటీకి యాజమాన్య హక్కులు కల్పించాలని తీర్మానం చేశారు.




## అలౌకికవాదులు, అభివృద్ధి నిరోధకులపై క్విట్ ఇండియా స్ఫూర్తితో పోరాటం

### పిసిసి మాజీ అధ్యక్షుడు విహెచ్, టి మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీత

**హైదరాబాద్, ఆగస్టు 12, ప్రభాతవార్త:** దేశంలో విద్వేషం పెంచుతూ అభివృద్ధినిరోధకులుగా అలౌకివాదులుగా చెలరేగేశక్తులపై క్విట్ ఇండియా స్ఫూర్తితో పోరాటం చేయడానికి యువత కదలిరావాలని పిసిసి మాజీ అధ్యక్షుడు వి.హనుమంతరావు, తెలంగాణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మొగిలి సునీతారావు పిలుపునిచ్చారు. సోమవారం గాంధీభవన్‌కు రాజీవ్‌జ్యోతి చేరుకున్న సందర్భంగా గాంధీభవన్ ఆవరణలో మాజీ ఎంపి పిసిసి మాజీ అధ్యక్షుడు హనుమంతరావు మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మొగిలి సునీతారావు ఆధ్వర్యంలో రాజీవ్ జ్యోతి యాత్రకు ఘన స్వాగతం పలికారు. ఈనెల 8న తమిళనాడు పెరంబుదూర్ నుంచి రాజీవ్ జ్యోతి యాత్ర బయలుదేరింది. రాజీవ్ జయంతి సందర్భంగా ప్రతి ఏటా పెరంబదూర్ నుంచి ఢిల్లీ వరకు రాజీవ్ జ్యోతి యాత్ర చేపట్టడం ఆనవాయితీగాజరుగుతోన్నది. నిజామాబాద్, ఆదిలాబాద్, నాగపూర్ మీదుగా ఈనెల 20న ఢిల్లీకి రాజీవ్ యాత్ర కొనసాగుతోంది. 20న ఢిల్లీలోని రాజీవ్ వీర్‌భూమి దగ్గర సోనియా రాహుల్‌గాంధీలకురాజీవ్ గాంధీజ్యోతిని అందజేస్తారు. ఈ సందర్భం పురస్కరించుకొని మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మొగిలి సునీత మాట్లాడుతూ దేశసంపద కేవలం ఒక్కరిద్దరు పెట్టుబడిదారుల చేతిలోకి పోతుందని ఇది విశాల భారత ప్రజావనికి మంచిదికాదని సంపదకేంద్రీకరణపై కూడా ప్రజలు క్విట్‌ఇండియాస్ఫూర్తి కాంగ్రెస్‌కు బాసటగానిలవాలని కోరారు. వి.హనుమంతరావు మాట్లాడుతూ దేశంలో నవోదయ విద్యాలయాలతో మంచి నైపుణ్యం కలిగిన మానవ వనరులసృష్టికి రాజీవ్ బాటలు వేశారన్నారు. రాజీవ్‌స్ఫూర్తితో శాస్త్రసాంకేతిక రంగాలలో దేశాన్ని అగ్రగామిగా నిలపడానికి యువత ముందుకు రావాలని కోరారు.

## క్రెస్ట్‌గేట్ల వద్ద వాక్‌వే బ్రిడ్జి తాళం ధ్వంసం చేసిన ఆంధ్ర నీటిపారుదల అధికారులు

### వారిని యథేచ్ఛగా అనుమతిస్తున్న సిఆర్‌పిఎఫ్ బలగాలు

### తెలంగాణ ఇంజినీర్ల విధులకు ఆటంకాలు

**హైదరాబాద్, ఆగస్టు 12,ప్రభాతవార్త:** నాగార్జున సాగర్ డ్యామ్‌పై నుంచి క్రస్ట్ గేట్ల సమీపానికి వెళ్ళడానికి అనుకూలంగా కొన్నేండ్ల క్రితం వేసిన వాక్‌వే బ్రిడ్జి గేట్లను ఆదివారం ఆంధ్రప్రదేశ్ నీటిపారుదల ఇంజనీరింగ్ అధికారులు ధ్వంసం చేశారు. క్రస్ట్‌గేట్ల సమీపానికి వెళ్లడానికి వాక్‌వేకు ఆంధ్రవైపు నుంచి ఒక ద్వారం, తెలంగాణ నుంచి మరోద్వారం రెండు వైపులా ఉన్నాయి. ఈ గేట్ల నిర్వహణ పూర్తిగా తెలంగాణ అధికారులు చేపడుతున్నారు. ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి పేషీ నుంచి వచ్చిన 20 మంది అధికారులు వాక్‌వే బ్రిడ్జి గేట్ తాళం కావాలని తెలంగాణ ఎస్ఎస్‌పి అధికారులను కోరారు. తాళం చెవి ఇవ్వడానికి కొంత సమయం పడుతుందని చెప్పడంతో ఆంధ్ర అధికారులు దౌర్జన్యంగా గేట్ తాళం పగలగొట్టి బ్రిడ్జిపైకి వెళ్లారని తెలంగాణ నీటి పారు దల అధికారులు ఆరోపిస్తున్నారు. నాగార్జునసాగర్ డ్యామ్‌పై పహారా కాస్తున్న సిఆర్‌పిఎస్ సిబ్బంది కూడా ఆంధ్రప్రదేశ్ నుంచి ఎవరువచ్చినా అనుమతి ఇస్తు న్నారు.

మరోవైపు 13వ గేట్ వరకు తమ ఆధీనంలో ఉందని తెలంగాణ ఎస్ఎస్‌పి అధికా రుల విధులను ఆటంకపరచడం కూడా ఇటీవల పెరిగిందని ఉద్యోగులు ఆవేదన చెందుతున్నారు. డ్యామ్‌పై కంట్రోల్ రూమ్ 26వ గేట్ అవతల ఉందని అక్కడికి వెళ్లి డ్యూటిచేయలేని పరిస్థితులు ఉన్నాయని ఉద్యోగులు వాపోతున్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రాంతం నుంచి వచ్చిన ఇరువై మందితో కూడిన ఒక మూక తాళం పగల గొట్టినట్లు తన దృష్టికి వచ్చిందని ఉన్నతాధికారుల ఆదేశం మేరకు చర్యలు తీసుకొంటామని ఎస్ఎస్‌పి ఇఇ మల్లికార్జురావు వివరించారు. ఫొటోలు విడియోలు ఉన్నతాధికారులకు పంపినట్లు తెలిసింది. ఇదిలా ఉండగా నాగార్జునసాగర్‌కు వరద కొనసాగుతున్నది. నాగార్జునసాగర్ పదిగేట్లు ఎత్తి కిందికి నీటిని వదలుతున్నారు. ఐదు అడుగుల ఎత్తుకు గేట్లు ఎత్తి 1,43,518 క్యూసెక్కుల నీరు దిగువకు వదులుతుండగా జలాశయంలోకి లక్షా 81వలే 716 క్యూసెక్కులు నీరు వరదగా వస్తున్నది. ఎస్ఎస్‌పి నీటి మట్టం 588.80 అడుగులకు చేరింది. ఇక్కడ గరిష్టంగా 312.5050 టిఎంసిలు నీటని నిల్వచేసే అవకాశం ఉన్నది కానీ అందులో ప్రస్తుతం 308.4658 టిఎంసిలు నీరు నిలిపినారు.

## కవితకు సుప్రీం కోర్టులో చుక్కెదురు

### మధ్యంతర బెయిల్ నిరాకరణ

**హైదరాబాద్, ఆగస్టు 12, ప్రభాతవార్త:** ఢిల్లీ లిక్కర్ స్కాంలో అరెస్టయి ఐదు నెలలుగా తీహాడ్ జైల్లో వున్న బిఆర్ఎస్ ఎంఎల్‌సి కవితకు సుప్రీం కోర్టులోనూ చుక్కెదుర య్యింది. ఆమె దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌ను జస్టిస్ గవాయి, జస్టిస్ విశ్వనాథన్‌లతో కూడిన ద్విసభ్య ధర్మాసనం సోమవారం డిస్మిస్ చేసింది. ఈ సందర్భంగా అ టు కవిత తరపున వాదించిన సీనియర్ న్యాయవాది ముకుల్ రోహిద్గి, ఈడీ, సిబిఐల తరపున వాదించిన న్యాయవాదుల మధ్య హోరాహోరీగా వాదనలు జరిగాయి. మొదట ముకుల్ రోహిద్గి తన వాదనలు వినిపిస్తూ కవిత అరెస్టయి ఐదు నెలవుతుందని, లిక్కర్ స్కాంలో ఆమె పాత్రను ఇప్పటి వరకు ఈడీ, సిబిఐ నిర్ధారించలేదని, ఏదో కట్టుకథలు చెప్పినట్లుగా కొందరు సాక్షుల పేర్లు చెబుతున్నారు తప్పించి సరైన ఆధారాలు ఇవ్వలేక పోయారని వాదించారు. లిక్కర్ స్కాంలో కేజ్రీవాల్‌కు మధ్యంతర బెయిల్ ఇచ్చినట్లు, మనీష్ సిసోడియాకు రెగ్యులర్ బెయిల్ ఇచ్చినట్లు కవితకు వెంటనే మధ్యంతర బెయిల్ ఇవ్వాలని ఆయన వాదించారు. ఒక మహిళను ఇంతకా లం జైల్లో వుంచడం సరైంది కాదని ఆయన వాదించారు. బెయిల్ పొందేందుకు ఆమె అర్హురాలని ఆయన వాదించారు. అయితే ఈ వాదనలను ఈడీ, సిబిఐ తరపు న్యాయవాదులు తోసిపుచ్చారు. లిక్కర్ స్కాంలో కవిత పాత్ర వుందనడానికి అనేక ఆధారాలు వున్నాయని, వీటన్నింటిని ఇప్పటికే ఛార్జిషీట్ల రూపంలో కోర్టుకు సమర్పిం చడం జరిగిందని, ఈ ఛార్జిషీట్లను ట్రయల్ కోర్టు ఆమోదించడం కూడా జరిగిందని వారు తెలిపారు. లిక్కర్ స్కాంలో కవిత ముమ్మాటికీ దోషిగా వున్నారని, మహిళ అ యినంత మాత్రానా నేరాలు చేస్తే మినహాయింపులు వుండబోవని ఈడీ, సిబిఐ తరపు న్యాయవాదులు వాదించారు. లిక్కర్ స్కాంలో తాను దోషి అనే విషయం కవిత కు కూడా తెలుసునని, సిబిఐ, ఈడీలు సేకరించిన 493 సాక్షులు సైతం ఈ విషయాన్ని వెల్లడించారని వారు తెలిపారు. దీనిపై స్పందించిన జస్టిస్ గవాయి, జస్టిస్ వి శ్వనాథన్‌లతో కూడిన ద్విసభ్య ధర్మాసనం కవిత బెయిల్ పిటిషన్‌పై తమ అభ్యంతరాలు తెలపాలని సిబిఐ, ఈడీకి నోటీసులు ఇచ్చారు. అయితే ఈ సందర్భంగా కవిత తరపున మరోసారి వాదించిన ముకుల్ రోహిద్గి ఈడీ, సిబిఐకి వెంటనే నోటీసులు ఇవ్వాలని, వీటికి వెంటనే సమాధానం చెప్పాలని ఆదేశించాలని సుప్రీం కోర్టును కోరా రు. దీనికి న్యాయమూర్తులు అంగీకరించలేదు. ఈడీ, సిబిఐకి నోటీసులు ఇవ్వడం అనేది ఒక పద్ధతి ప్రకారం జరుగుతుందని, దానికి ఆ విభాగాల అధికారులు సమా ధానం ఇవ్వడం కూడా పద్ధతి ప్రకారమే జరుగుతుందని తెలిపారు. కవితకు ఇప్పటికిప్పుడు మధ్యంతర బెయిల్ ఇవ్వడం కుదరదని న్యాయ మూర్తులు తేల్చిచెప్పారు. తర్వాత కవిత బెయిల్ పిటిషన్‌ను డిస్మిస్‌చేస్తూ దీనిపై తదుపరి విచారణను ఈ నెల 20వ తేదీకి వాయిదా వేశారు.

## ఇష్టారాజ్యంగా నిర్మాణాలు చేస్తే కఠినచర్యలు

### ఎఫ్‌టిఎల్, బఫర్ జోన్‌లలో ఎవరూ స్థలాలు కొనవద్దు

### త్వరలో చెరువులు, కుంటలకు పునర్జీవనం తీసుకొస్తాం

### హైడ్రా కమిషనర్ ఎ.వి. రంగనాథ్

**హైదరాబాద్, ఆగస్టు 12,ప్రభాతవార్త:** హైదరాబాద్ మహానగరంలో జరుగుతున్న ఆక్రమణలు అడ్డుకోకపోతే హైదరబాద్ భవిష్యత్ ప్రశ్నార్థకంగా మారే అవకాశం ఉందని ఈనేపథ్యంలోనే ప్రభుత్వం ప్రభుత్వ స్థలాలు, చెరువులు, నాలాలను కాపాడేందుకు ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేసిందని హైడ్రా కమిషనర్ రంగనాథ్ తెలిపారు. ఈమేరకు సోమవారం బుద్దభవన్‌లోని కమిషనర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నగరంలో ఇష్టారాజ్యంగా నిర్మాణాలు చేస్తే చర్యలు తప్పవని చెరువు ఎఫ్‌టిఎల్, బఫర్‌జోన్‌లో అక్రమంగా నిర్మాణాలు కట్టాలంటే భయపడే స్థితిని తీసుకువస్తామన్నారు. ప్రజలు ఎవరూ ఆయా పరిధిలల్లో స్థలాలు, ఇండ్లు కొనుగోలు చేయవద్దని సూచించారు. జిహెచ్ఎంసి పరిధిలో చెరువులను హైడ్రా ప్రధానంగా తీసుకుంటుందని మొదటి దశలో అక్రమణలు అడ్డుకోవడం, రెండో దశలలో ఆక్రమించి నిర్మించిన భవనాలపై చర్యలు, అనుమతుల నిరాకరణ ఉంటుం దన్నారు. మూడోదశలో చెరువుల పూడిక తీసి వాననీటిని మళ్ళించి పునర్జీవనం తెచ్చి గొలుసుకట్టు చెరువులన్నీ పునరుద్దరిస్తామన్నారు. హైడ్రా పరిధిలో చెరువులు, కుంటలు కలిపి 400లకుపైగా ఉన్నాయని ఎన్ఆర్ఎస్సీ నివేదిక ప్రకారం 44ఏళ్లలో చాలా చెరువులు కనుమరుగయ్యాయని కొన్ని ప్రాంతాల్లో 60శాతం, మరికొన్ని ప్రాంతాల్లో 80శాతం కబ్జాలకు గురయ్యారని చెప్పారు. తమ సిబ్బంది ఎప్పటికప్పుడు చెరువుల పరిధిల్లోని ఆక్రమణలను గుర్తిస్తున్నారని వాటిపై దశలవారీగా చర్యలు తీసుకుంటామన్నారు. అవకాశం వాదం వల్ల గొలుసుకట్టు చెరువులన్నీ మాయమయ్యాయని చెరువులలోని నీటిని మళ్ళించే నాలాలన్నీ పూడుకుపోయాయని వెల్లడించారు. నగరంలోని చెరువుల పరిరక్షణకు అందరితో కలిసి మేథోమదనం చేస్తామని పార్కుస్థలాలు పరిరక్షించే కాలనీ సంఘాలను సమర్థిస్తూ పార్కు స్థలాల్లో పెన్సింగ్ వేసేందుకు కాలనీ సంఘాలకు సహకరిస్తామని తెలిపారు. అలాగే నందగిరి హిల్స్ సొసైటీతో తమకు ఎలాంటి ఒప్పందం లేదన్నారు...అలాగే చందానగర్‌లో గతేడాది బఫర్‌జోన్‌లో నిర్మాణాలకు అనుమతిచ్చారని తెలిపారు. అక్రమంగా నిర్మించే నిర్మాణాలకు అనుమతిలు ఇస్తే సంబంధిత అధికారులపై విచారణచేసి చర్యలు తీసుకుంటామని రంగనాథ్ హెచ్చరించారు.



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న కమిషనర్ ఎ.వి రంగనాథ్

## ఇవిడివిఎం అధికారుల ఫిర్యాదుతో ఎమ్మెల్యే దానంపై జూబ్లీహిల్స్ పిఎస్‌లో కేసు నమోదు

**హైదరాబాద్ (పంజగుట్ట), ఆగస్టు 12, ప్రభాతవార్త:** జూబ్లీహిల్స్ డివిజన్‌లోని నందగిరిహిల్స్‌లోగల ఖాళీ ప్రదేశంలో ప్రహరీ కూల్చివేత వ్యవహారం చిలికి చిలికి గాలివాన మాదిరిగా పెద్ద ఎత్తున దుమారం రేపుతున్నది. స్థానికంగా ఉన్న గురుబ్రహ్మనగర్ వాసులతో పాటు ఏకంగా అధికార పార్టీ సభ్యుడిగా ఉన్న ఎమ్మెల్యే దానం నాగేందర్‌పై కూడా పోలీసులు కేసునమోదు చేశారు. ఘటనకు సంబంధించి వివరాల్లోకెళితే.. జూబ్లీహిల్స్ రోడ్డునంబర్ 52 లోనినందగిరిహిల్స్ లేఅవుట్ సొసైటీని ఆనుకుని ఖాళీ స్థలం ఉంది. ఈ స్థలంలో ఎప్పటినుంచో కొందరు గుడిసెలు వేసుకుని నివశిస్తున్నారు. గురుబ్రహ్మనగర్ బస్తీ పేరుతో వీరు గత కొన్ని సంవత్సరాలుగా ఇక్కడే నివశిస్తున్నారు. అయితే గతంలోకొందరికి ఇక్కడ పట్టాలు కూడా మంజూరు చేశారని స్థానికులు చెబుతుండగా వందల్లో పట్టాలు ఇస్తే వేలల్లో గుడిసెలు వేశారని సొసైటీ వారు అంటున్నారు. ఉన్నవారికి, బీదవారికి మధ్య జరుగుతున్న ఘర్షణగానే ఇంతకాలం అధికారులు చూస్తూ వచ్చారు. అయితే గత రెండు రోజుల క్రితం కాలనీ వాసులు ఎదురుగా గ్రీన్‌బెల్ట్ స్థలం ఉందంటూఈ బస్తీకి వెళ్ళే రాకపోకలు నిలిపివేస్తూ మూడు వైపులా ప్రహరీ గోడ నిర్మించారు. దీంతో బస్తీ వాసులు ఆగ్రహంతో గోడను కూల్చివేశారు. విషయం బస్తీవాసులు వెంటనే ఎమ్మెల్యే దానం నాగేందర్ దృష్టికి తీసుకువెళ్ళడంతో ఆయన ప్రహరీగోడ కూల్చివేసిన ప్రాంతానికి సందర్శించి బస్తీవాసుల న్యాయమైన కోర్కెలను సమర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బస్తీవాసులకు న్యాయం చేస్తానని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి సమస్య తీసుకువెళ్ళి పరిష్కరించడం జరకుగుతుందని బస్తీవాసులకు హామీ ఇచ్చారు. కాగా ఈ విషయమై ఎన్‌ఫోర్స్ మెంట్ డిపార్ట్‌మెంట్ అధికారి వి.పాపయ్య జూబ్లీహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదులో ..నందగిరిహిల్స్ ప్రభుత్వ భూమిలో ఉన్న ఒక అక్రమ కాంపౌండ్ గోడను గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేయడంపై ఫిర్యాదు చేశారు. 10 వ తేదీన గురుబ్రహ్మనగర్ సమీపంలోని నివాశితులు అక్రమంగా ఆ స్థలం లోకి చొరబడి కాంపౌండ్ గోడనుధ్వంసం చేయగా ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ కూడా ఈ చర్యను ప్రత్యక్షంగా వీక్షించి వారిని ప్రోత్స హించారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తులపై తక్షణ చర్యలు తీసుకోవలసిందిగా ఫిర్యాదులో పేర్కొన్నారు. కాగా ఈ విషయమై జూబ్లీహిల్స్ ఏసీపీ వెంకటగిరిని వివరణ కోరగా జీహెచ్ఎంసీ అధికారుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు.

## అమెరికాకు సరికొత్త తెలంగాణను పరిచయం చేసిన రేవంత్

### ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**హైదరాబాద్, ఆగస్టు 12, ప్రభాతవార్త:** రాష్ట్రం కోసం చిత్తశుద్ధితో పనిచేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై సామాజిక మాధ్యమాలలో కారు కూతలు కూస్తున్నారని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. అసెంబ్లీలో ఆయన సోమవారం మీడియాతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమెరికాకు సరికొత్త తెలంగాణను పరి చయం చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. పెట్టుబడులకు తెలంగాణను స్వర్గంగా మార్చు తున్నారన్నారు. రేవంత్ అమెరికా పర్యటన విజయవంతం కావడంతో బిఆర్ఎస్ నేతలు తట్టుకోలేకపోతున్నారని, సూటూబూటు వేసుకొని దావోస్ వెళ్ళిన కెటిఆర్ ఎన్ని కంపెనీలను తెలంగాణకి తెచ్చారని ఆదిశ్రీనివాస్ ప్రశ్నించారు. కెటిఆర్ ఎంవోయు కుదుర్చుకున్న కంపెనీలన్నీ ఇతర రాష్ట్రాలకు వెళ్ళిపోయాయని ఒప్పందం చేసుకున్న కంపెనీలకు గత ప్రభుత్వం సరైన వసతులు కల్పించలేదని ఆదిశ్రీనివాస్ ఆరోపించారు. రేవంత్‌రెడ్డి అమెరికాలో సక్సెస్ అవడంతో ఆయనను తక్కువ చేసి చూపించే ప్రయత్నం బిఆర్ఎస్ సామాజిక మాధ్యమం మొదలు పెట్టిందని ఆవేదన వ్యక్తంచేశారు.

బుర్రలేని వాళ్లు కెటిఆర్ రాసిచ్చిన స్క్రిప్ట్ చదువుతున్నారని ఆయన ఆరోపించారు. అంగుళం బూమి కేటాయించకముందే మనీ లాండరింగ్ జరిగిందని ఆరోపించడం హాస్యస్పదం అని ఆయన వ్యాఖ్యానించారు. తప్పులు చేసి తీహార్ జైలులో ఎవరు ఉన్నారో ప్రజలకు తెలుసు అని ఆయన వ్యాఖ్యానించారు. కెటిఆర్ పదేళ్ళుగా సూటూబూటూ వేసుకొని చేసిన హడావిడికి రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఎనిమిదినెలలలోనే సమాధానం చెప్పారని ఆయన వివరించారు. ఒవైపు ప్రైవేటు ఉద్యోగ కల్పన మరోవైపు ప్రభుత్వ ఉద్యోగ కల్పన చేస్తూ సిఎం రేవంత్ ప్రజలకు సంక్షేమం అభివృద్ధి రుచి చూపుతుంటే బిఆర్ఎస్ తట్టుకోవడంలేదని అన్నారు. తెలంగాణ అభివృద్ధి మా లక్ష్యం అని ఆయన ప్రకటించారు. మూడు సార్లు దావోస్ వెళ్లి ఎంతమందికి ఉద్యోగాలు ఇచ్చావని కెటిఆర్‌ను నిలదీశారు. విదేశీ పర్యటనలతో దుబాయిలో బిల్డింగ్‌లు కొన్నది మీరు అని ఆయన అన్నారు. రేవంత్ పాలనకు బిఆర్ఎస్ పాలనకు పోలీకా అని నిలదీశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇలాపనిచేస్తూ పోతే మీ పార్టీ ఖతం అవుతుందని కెటిఆర్ స్క్రిప్ట్ బిఆర్ఎస్‌నేతలు చదివి వారి రాజకీయ జీవితం పాడుచేసుకోవద్దని హితవు చెప్పారు.

## యువతకు సిఎం అంతర్జాతీయ యువజన దినోత్సవ శుభాకాంక్షలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 12:** అంతర్జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి రాష్ట్ర యువతీ యువకులకు శుభాకాంక్షలు తెలియజేశారు. రేపటి భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తూ యువత సన్మార్గంలో పయనిస్తూ దేశానికి మార్గనిర్దేశకులు కావాలని ఒక సందేశంలో ఆకాంక్షించారు. తెలంగాణ యువత రాణించేలా ప్రజా ప్రభుత్వం అన్ని రంగాల్లో కార్యాచరణ తీసుకుందని సిఎం తెలిపారు. పెద్ద ఎత్తున ఉద్యోగాల భర్తీతో పాటు స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు, ఐటీఐలను అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లుగా మార్చడం, పెడదారులను నియంత్రిస్తూ క్రీడల పట్ల ఆసక్తి పెంచడం తదితర నిర్ణయాలు అందులో భాగమే అని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

## మంత్రి పొన్నంతో ఎమ్మెల్యే కోమటిరెడ్డి భేటీ

### నియోజకవర్గ సమస్యలపై వినతిపత్రం

**హైదరాబాద్, ఆగస్టు 12, ప్రభాతవార్త :** రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి కలిశారు. నియోజకవర్గంలో ఆర్టీసీ, బీసీ సంక్షేమ శాఖకు సంబంధించిన పలు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం ఇచ్చారు. సోమవారం బంజారాహిల్స్‌లోని మినిస్టర్స్ క్వార్టర్స్‌లో మంత్రి పొన్నంతో భేటీ అయిన సందర్భంగా రాజగోపాల్‌రెడ్డి మునుగోడు నియోజకవర్గంలో 21 కొత్త రూట్లలో పలు గ్రామాలను కలుపుతూ ఆర్టీసీ బస్సులు నడిపించాలని కోరారు. నియోజకవర్గానికి కొత్త బస్సులు మంజూరు చేయాలనీ, ప్రతీ మండల కేంద్రంలో ఉన్న బస్ స్టేషన్ల పనులను అప్ గ్రేడేషన్‌తో పాటు శానిటేషన్ ఫండ్ మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. అలాగే, మునుగోడు నియోజకవర్గంలోని నాంపల్లి, నారాయణపూర్ మండలాలలకు నూతన బస్ షెల్టర్లను నిర్మాణం చేయాలని కోరారు. కాగా, ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి ఇచ్చిన వినతులపై మంత్రి పొన్నం సానుకూలంగా స్పందించారు.

## మేడిగడ్డ డ్రోన్ ఘటన కేసు విచారణ సెప్టెంబర్ 5కు వాయిదా

**హైదరాబాద్, ఆగస్టు 12, ప్రభాతవార్త:** మేడిగడ్డ బ్యారేజిపై ఎలాంటి అనుమతి లేకుండా డ్రోన్‌తో చిత్రీకరణ చేసిన ఘటనలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, బాల్కసుమన్‌లపై వేసిన కొట్టివేయాలని బిఆర్ఎస్ నేతలు వేసిన క్వాష్ పిటీషన్‌పై సోమవారం విచారణ చేపట్టి హైకోర్టు సెప్టెంబర్ 5కు వాయిదా వేసింది. కోర్టు హాజరుకు మినహాయింపు ఇచ్చిన హైకోర్టు కౌంటర్ దాఖలు చేయాలని పోలీసులకు ఆదేశించింది. కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ బ్యారేజిపై ఏలాంటి అనుమతి లేకుండా డ్రోన్‌తో చిత్రీకరణ చేశారని మహదేవ్‌పూర్ పోలీసులు బిఆర్ఎస్ నేతలపై కేసును నమోదు చేశారు. మేడిగడ్డ పర్యటనలో కేటీఆర్‌పై నమోదైన కేసుపై హైకోర్టు స్టే విధించడంతో ఈ కేసును కూడా కొట్టివేయాలని కోరుతూ హైకోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు చేయగా హైకోర్టు విచారణ చేపట్టింది.

## దోస్త్ స్పెషల్ ఫేస్ సెల్ఫ్ రిపోర్టింగ్‌కు నేడు తుదిగడువు.. 44,683 మందికి సీట్ల కేటాయింపు

**హైదరాబాద్, ఆగస్టు 12, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు డిగ్రీ కాలేజీల్లో మొదటి సంవత్సరంలో ప్రవేశాల కోసం నిర్వహించే డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్ తెలంగాణ(దోస్త్)-2024 స్పెషల్ ఫేజ్‌లో సీటు పొందిన విద్యార్థులు ఆయా కాలేజీల్లో సెల్ఫ్ రిపోర్టింగ్ చేయడానికి నేడు(ఆగస్టు 13) తుది గడువు. స్పెషల్ ఫేజ్‌లో భాగంగా ఈ నెల 7న సీట్ల కేటాయింపు చేశారు. స్పెషల్ ఫేజ్‌లో 44,683 మంది విద్యార్థులకు సీట్ల కేటాయింపు చేశారు. సీట్లు పొందిన విద్యార్థులు సెల్ఫ్ రిపోర్టింగ్ చేయడానికి మొదట ఈ నెల 9 వరకు అవకాశం కల్పించగా.. ఆ తరువాత గడువును కాస్త 13 వరకు పెంచారు. నేటితో గడువు ముగియనుంది. దోస్త్-2024 స్పెషల్ ఫేజ్‌లో 46,538 మంది వెబ్‌ఆప్షన్లను ఇవ్వగా వారిలో.. 44,683 మందికి సీట్ల కేటాయింపు చేశారు. మరో 1855 మందికి సీట్ల కేటాయింపు చేయలేదు. స్పెషల్ ఫేజ్ సీట్ల కేటాయింపులో భాగంగా కామర్స్ విద్యా ర్థులు 16,200 మందికి కేటాయించారు. లైఫ్‌సైన్సెస్ 9151 మం దికి, ఫిజికల్ సైన్స్‌లో 7624మంది ఉన్నారు. ఆర్ట్స్‌లో 7490 మందికి సీట్ల కేటాయింపు చేశారు. 886 కాలేజీల్లోన 3,84,748 సీట్లు అందుబాటులో ఉన్నాయి.

## టి.నాబ్ ఆధ్వర్యంలో డిఅడిక్షన్ కేంద్రాలు

### డ్రగ్స్, మద్యం వ్యసనపరులకు పునరావాసం

**హైదరాబాద్, ఆగస్టు 12, ప్రభాతవార్త:** రాష్ట్రంలో మాదకద్రవ్యాలతో పాటు మద్యం మహమ్మారిన పడి తమ జీవితాలను పాడుచేసుకుంటున్న యువతను సన్మార్గంలో తెచ్చేందుకు తెలంగాణ యాంటీ నార్కోటిక్ బ్యూరో (టి.నాబ్) నిర్వహిస్తున్న 11 పునరావాస కేంద్రాలు (డి..ఆడిక్షన్ సెంటర్స్) సత్ఫలితాలనిస్తున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా 11 చోట్ల పునరావాస కేంద్రాలుండగా మరో ఐదుచోట్ల కొత్తగా ఏర్పాటు చేసేందుకు టి. నాబ్ ఏర్పాట్లు చేసింది. ఇప్పుడున్న 11 పునరావాస కేంద్రాలలో 2018 నుంచి ఇప్పటి వరకు 1178 మంది డ్రగ్స్, మద్యం బారినపడ్డ వారిని తిరిగి సాధారణ జీవితం గడిపేలా చేశారు. ఈ మేరకు టి.నాబ్ డైరెక్టర్ సందీప్ శాండిల్యా సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఖమ్మంలోని మదిర, నల్లగొండలోని చిట్యాల, రంగారెడ్డి జిల్లాలోని ఎల్‌బి నగర్, అమంగల్, కొత్తూరు, వికారాబాద్ జి ల్లాలోని తాండూరు, మెదక్ జిల్లాలోని నర్సాపూర్, అమంగల్, మేడ్చల్ జిల్లాలోని బొల్లారం, వరంగల్ జిల్లాలో హనుమకొండ, కరీంనగర్ జిల్లాలో అశోక్‌నగర్, ఆదిలా బాద్ జిల్లాలో ఆదిలాబాద్ పట్టణంలో పునరావాస కేంద్రాలు పనిచేస్తున్నాయని ఆయన తెలిపారు. వీటితో పాటు కొత్తగా పెద్దపల్లి, భద్రాద్రి కొత్తగూడెం, సిద్దిపేట్, యా దాద్రి భువనగిరి, మహబూబ్‌నగర్ జిల్లాలలో త్వరలో పునరావాస కేంద్రాలను ప్రారంభిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. పునరావాస కేంద్రాలకు వచ్చే వారికి అక్కడి ని పుణులైన వైద్యులతో పాటు మానసిక వైద్యులు సరైనరీతిలో చికిత్స అందించడంతో పాటు కౌన్సిలింగ్ ఇస్తూ బాధితులను మళ్లీ చెడు మార్గంలో వెళ్లకుండా చూస్తున్నారని సందీప్ శాండిల్యా తెలిపారు. రాబోయే రోజుల్లో ఈ కేంద్రాలను మరింత పటిష్టపరుస్తామని తెలిపారు.



ఉమెన్స్ క్రికెటర్స్‌తో హెచ్‌సిఎ ప్రెసిడెంట్ జగన్మోహన్‌రావు తదితరులు

## తొలిసారిగా హెచ్‌సిఎ ఉమెన్స్ క్రికెట్ లీగ్

### హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ జగన్మోహన్‌రావు

**హైదరాబాద్ ఆగస్టు 12, ప్రభాతవార్త:** హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సిఏ) చరిత్రలో తొలిసారిగా మహిళా క్రికెట్లర్లకోసం ఉమెన్స్ లీగ్‌ను ప్రారంభించినట్లు ఆసంఘం అధ్యక్షులు అర్శనపల్లి జగన్మోహన్‌రావు వెల్లడించారు. సోమవారం ఉప్పల్ స్టేడియంలో జరిగిన ఉమెన్స్‌లీగ్ ప్రారంభోత్సవంలో జగన్మోహన్ రావు మాట్లాడుతూ అండర్ -15లో 12జట్లు, అండర్- 17లో 12జట్లు అండర్- 19లో ఆరు జట్లు పోటీపడనున్నాయని తెలిపారు. 15రోజులపాటు జరగనున్న ఈలీగ్‌లో సుమారు 450 మంది మహిళా క్రికెటర్లు ఆడనున్నారని తెలిపారు. మ్యాచ్‌లన్నీ హైదరాబాద్ కేంద్రంగానే జరుగనున్నాయని, అయితే ప్రతి జట్టు ఒక్కమ్యాచ్‌అయినా ఉప్పల్‌లో ఆడేలా షెడ్యూల్ రూపొందించామని అన్నారు. భారత జట్టు మాజీ కెప్టెన్, హైదరాబాద్ దిగ్గజ క్రికెటర్ మిథాలీరాజ్ వంటి మేటి క్రికెటర్లను తయారు చేయాలనే ఆశయంతో ఈలీగ్‌కు రూపకల్పన చేశామన్నారు. భవిష్యత్‌లో టీమిండియా, డబ్ల్యూపిఎల్‌కు తెలంగాణ ఆడబిడ్డలను ఆడించడమే తమ లక్ష్యమని తెలిపారు. అలాగే తన సహచర అపెక్స్ కౌన్సిల్ సభ్యులతో చర్చించి ,అన్ని సదుయాపాలున్న మహిళా క్రికెట్ అకాడమీ కూడా స్థాపించేందుకు కృషి చేస్తానని జగన్మోహన్‌రావు పేర్కొన్నారు.

13-8pg10.qxd:13-8pg10.qxd 01/01/01 7:57 AM Page 1





# విండీస్ తొలి టెస్టు డ్రా

## దక్షిణాఫ్రికా కొంప ముంచిన వరుణుడు

### 15 నుండి రెండో టెస్టు ప్రారంభం

**ఢిల్లీ:** ట్రినిడాడ్ వేదికగా దక్షిణాఫ్రికా మధ్య జరిగిన తొలి టెస్టు డ్రాగా ముగిసింది. అయితే ఈ మ్యాచ్‌లో వెస్టిండీస్‌పై దక్షిణాఫ్రికా మాత్రం పూర్తి ఆధిపత్యం సాధించింది. కానీ దురదృష్టవశాత్తూ పదే పదే వర్షం అంతరాయం కలిగించడంతో మ్యాచ్‌ను డ్రాగా ముగించాల్సి వచ్చింది. ఈ మ్యాచ్‌లో తొలి ఇన్నింగ్స్‌లో దక్షిణాఫ్రికా 357 పరుగులు చేయగా, ఆతిథ్య విండీస్ 233 పరుగులకే ఆలౌట్ అయింది. తొలి ఇన్నింగ్స్‌లో దక్షిణాఫ్రికా బ్యాటర్లలో కెప్టెన్ టెంబా బావుమా 86 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలవగా, టోనీ డి జోర్జి 78 పరుగులు, బవెర్రెయిన్నే 39 పరుగులతో రాణించారు. అనంతరం తొలి ఇన్నింగ్స్‌లో 124 పరుగుల ఆధిక్యం దక్కించుకున్న దక్షిణాఫ్రికా రెండో ఇన్నింగ్స్‌ను 173/3 వద్ద డిక్లేర్ చేసింది. ప్రొటీస్ సెంకడ్ ఇన్నింగ్స్‌లో స్టబ్స్ 68 పరుగులతో హాఫ్ సెంచరీ చేసి మెరిశాడు. 298 పరుగుల లక్ష్యంతో నాలుగో ఇన్నింగ్స్ ఆరంభించిన విండీస్ ఆఖరి రోజు ఆట ముగిసే సమయానికి 5 వికెట్లు కోల్పోయి 201 పరుగులు చేసింది. దీంతో మొదటి టెస్టు డ్రాగా ముగిసింది. కరేబియన్ సెకండ్ ఇన్నింగ్స్‌లో ఆలిక్ అథానాజ్ 92 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలిచాడు. కాగా ఇరు జట్ల మధ్య రెండో టెస్టు ఈ నెల 15వ తేదీన గయానా వేదికగా ప్రారంభం కానుంది.

## పాకిస్థాన్ టెస్ట్ సిరీస్‌కై బంగ్లా జట్టు ఖరారు

**ఢిల్లీ:** పాకిస్థాన్‌తో జరిగే రెండు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్ కోసం బాంగ్లాదేశ్ జట్టు ఖరారైంది. తొలి టెస్టు ఈ నెల 21వ తేదీ నుండి 25వ తేదీ వరకూ రావల్పిండి వేదికగా జరగనుంది. రెండో టెస్ట్ ఈ నెల 30వ తేదీ నుండి సెప్టెంబరు 3వ తేదీ దరకూ కరాచీలో నిర్వహిస్తోంది. ఈ మేరకు బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు 15 మంది సభ్యులతో కూడిన జట్టును ప్రకటించింది. ఈ జట్టులో సీనియర్లు షకీబ్ అల్ హసన్, తస్కిన్ అహ్మద్, ముష్ఫికరల్ రహీం, షక్షరిపుల్ ఇస్లాం, మొమినుల్ హక్ చోటు





దక్కించుకోగా, నజ్ముల్ హసన్ షాంటో జట్టుకు సారథిగా వ్యవహరించనున్నాడు. బంగ్లాదేశ్ జట్టులో నజ్ముల్ హోస్సిన్ శాంటో (కెప్టెన్), మహ్మదుల్ హసన్ జాయ్, జాకీర్ హసన్, షద్మాన్ ఇస్లాం, మోమినుల్ హక్, ముష్ఫికర్ రహీమ్, షకీబ్ అల్ హసన్, లిట్టన్ కుమార్ దాసన, మెహిదీ హషన్ మిరాజ్, తైజుల ఇస్లాం, నయీమ్ హసన్, నహిద్ రానా, షోరీఫుల్ ఇస్లాం,హసన్ మహముద్, తస్కిన్ అహ్మద్, సయ్యద్ ఖలీద్ అహ్మద్ ఉన్నారు.

**పాకిస్థాన్ జట్టు:** షాన్ మసూద్ (కెప్టెన్), సైమ్ అయూబ్, మహ్మద్ హురైరా, బాబర్ అజామ్, అబ్దుల్లా షఫీక్, అఘాసల్మాన్, సౌద్‌షకీల్, కమ్రాన్‌గులామ్, అమెర్‌జమాల్,మహ్మద్ రిజ్వాన్, సర్ఫ రాజ్‌అహ్మద్,మీర్‌హమ్జా, మహ్మద్‌అలీ, నసీంషా,అబ్రార్‌అహ్మద్,ఖుర్రమ్‌షెహజాద్, షాహీన్‌అఫ్రిది.

# భారత్‌కు 7 పతకాలు జస్ట్ మిస్

## ఒలింపిక్స్‌లో విఫలమైన అథ్లెట్లు

**ఢిల్లీ:** పారిస్ ఒలింపిక్స్‌లో స్వర్ణాలతో పాటు, రెండంకెల మీద పతకాలను సాధిస్తారని భారత్ అథ్లెట్లపై పెట్టుకున్న ఆశలన్నింటినీ అడియాశాలు చేశారు. ఈసారి ఒలింపిక్స్‌లో భారత్ క్రీడాకారులు మంచి ప్రదర్శన చేస్తారని భావించినా విఫలమయ్యారు. గత టోక్యో ఒలింపిక్స్‌లో భారత్ స్వల్పంగా 7 పతకాలను సాధించినా, ఈ పారిస్ ఒలిపింక్స్‌లో దాని కంటే రెండంకెల మీద పతకాలు తెస్తారనుకున్నా, కనీసం గతం కంటే పతకాల సంఖ్య దిగజారడం భారత్ క్రీడాకారుల వైఫల్యం కొట్టొచ్చినట్లు కన్పిస్తోంది. మరో 7 పతకాలకు అవకాశం వచ్చినా భారత్ అథ్లెట్లు వాటిని తృటిలో మిస్ అయ్యారు. అటువంటి తృటిలో పతకం మిస్ అయినా వారిలో మను బాకర్ ఒకరు. మను అద్భుత ప్రదర్శన చేసి 2 కాంస్య పతకాలు సాధించింది. అయితే మను మరో పతకం సాధించే అవకాశం ఉంది. ఆమ ఎ 25 మీటర్ల ఎయిర్ రైఫిల్ షూటింగ్‌లో తృటిలో పతకం సాధించే అవకాశాన్ని కోల్పోయింది. ఇక బ్యాడ్మింటన్ స్టార్ షట్లర్ లక్ష్యసేన్ సెమీ ఫైనల్స్‌కు చేరాడు. అయితే ఇందులో ఓటమిని చవిచూశాడు. ఆ తర్వాత కాంస్య పతక మ్యాచ్‌లో ప్రారంభంలోనే ఆధిక్యం సాధించాడు. ఆపై తన లయను కోల్పోయాడు. 13-21, 21-16, 21-11 తేడాతో మలేషియాకు చెందిన లీ జి జియా చేతిలో ఓటమి చెందాడు. అలాగే మహేశ్వరి చౌహాన్, అనంత్‌లకు షూటింగ్ పోటీల్లో భారత్ తరపున పతకం సాధించే అవకాశం లభించింది. కాంస్య పతక పోరులో రెండు జోడీలు చైనాకు చెందిన జియాంగ్ యుటింగ్, లియు జియాలిన్‌లతో తలపడ్డాయి. కానీ కేవలం 1 పాయింట్ తేడా




ఉండటంతో ఈ ద్వయం నాలుగ స్థానంలో నిలిచి పతక అవకాశాన్ని కోల్పోయింది. కాగా మిక్స్‌డ్ ఆర్చరీ టీమ్‌లో బొమ్మదేవర ధీరస్, అంకిత భకత్ ద్వయం మరో పతకాన్ని తెస్తుందని అంతా భావించారు. కానీ అమెరికాకు చెందిన కేసీ కౌఫక్షల్డ్, బ్రాడీ ఎలిసన్ జంట 2-6తో పరాజయం చెందారు. ఇక్కడా కడా ఈ భారత్ జోడీ నాలుగో స్థానం దక్కించుకుంది. ఇక భారత్ షూటర్ అర్జున్ బాబుటాకు కూడా పతకం సాధించే అవకాశం వచిచంది. 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ షూటింగ్‌లో కాంస్య పతక మ్యాచ్ ఆడాడు. అయితే క్రొయేషియాకు చందిన మారిసిక్ మిరాన్ చేతిలో ఓటమి చెంది జెస్ట్ పతకం మిస్సయ్యాడు. అదేవిధంగా స్టార్ మహిళా అథ్లెట్ మీరాబాయి చాను నుండి కోట్లాది మంది క్రీడాభిమానులు పతకం ఆశించారు. టోక్యో ఒలిపిక్సలో రజత పతకం సాధించిన ఈ మె ఈసారి బంగారు పతకం తెస్తుందని ఎదురు చూశారు. అయితే కేవలం 1 కేజీ తేడాతో నాలుగో స్థానంతో సరిపెట్టింది. కాగా రెజ్లింగ్ మహిళల 50 కేజీల విభాగంలో వినేష్ ఫోగట్ ఫైనల్‌కు చేరింది. అయితే 100 గ్రాములు బరువు పెరగడంతో అనర్హతకు గురైంది. లేకుంటే బంగారు లక రజత పతకం అయినా వచ్చి ఉండేది.

# ముగ్గురు భారత్ కీలక ప్లేయర్లు రిటర్న్

## పాత జట్లుకు వచ్చేందుకే సిద్ధం

### బెంగళూరు, హైదరాబాద్, ముంబై ఇండియన్స్ వైపు చూపు


**ఢిల్లీ:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)-2025 మెగా వేలానికి సంబంధించి వివిధ ఫ్రాంచైజీలు కసరత్తు ముమ్మరం చేశాయి. ఎవరిని రిలీవ్ చేయాలి, ఎవరిని రిటైన్ చేయాలి అనే విషయంలో ఒక్కో టీమ తనదైన వ్యూహం సిద్ధం చేసుకుంటున్నాయి. ఈ నేపథ్యంలో చాలా మంది కీలక ఆటగాళ్ల టీమ్‌లలో కూడా పునర్వ్యవస్థీకరణ చేసే పనిలో నిమిగ్నమయ్యాయి. ఈ వేలం కారణంగా చాలా మంది ఆటగాళ్లు విడుదల కానున్నారు. ఇటువంటి పరిస్థితుల్లో ఈ ఆటగాళ్లు వారు ఇంతకు ముందు ఆడిన జట్లకు వెళ్లే అవకాశాలు కనిపిస్తున్నాయి. పాత జట్టుకు తిరిగి రాగల అటువంటి వారిలో కెఎల్ రాహుల్ ఒకటిగా ఉన్నాడు. రాహుల్ తన ఇండియన్ ప్రీమియర్ లీగ్ కెరీర్‌ను 2013లో రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు తరపున ప్రారంభించాడు. అతడు చాలా సీజన్లలో రాయల్ ఛాలెంజర్స్‌లో భాగంగా ఉన్నాడు. ఆ తర్వాత రాహుల్ ఆ ఫ్రాంచైజీ నుండి విడుదలయ్యాడు. దీని తర్వాత పంజాబ్ కింగ్స్‌లో వెళ్లడంతో ఆ ఫ్రాంచైజీ యాజమాన్యం



అతడిని కెప్టెన్‌గా చేసింది. అక్కడ కొన్ని సీజన్లు ఆడిన తర్వాత, రాహుల్ లక్నో సూపర్ జెయింట్స్ కెప్టెన్ అయ్యాడు. ఇప్పుడు అక్కడి నుండి కూడా విడుదల కావచ్చనే ప్రచారం జరుగుతోంది. ఇదే జరిగితే రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు జట్టుకు మళ్లీ రాహుల్‌ని అహ్వానించే అవకాశం పుష్కలాంగా ఉన్నాయి. ఇక కృనాల్ పాండ్యా తన ఇండియన్ ప్రీమియర్ లీగ్ కెరీర్‌ను ముంబై ఇండియన్స్ కోసం ప్రారంబించాడు. చాలా సీజన్లలో ఆ జట్టు తరపున ఆడాడె. ముంబై ఇండియన్స్‌కు అనేక టైటిళ్ల సాధించడంలో కృనాల్ పాండ్యా అందించిన సహకారం ఎంతో ఉంది. అయితే ఐపీఎల్-2022 నుండి అతను లక్నో సూపర్ జెయింట్స్ జట్టులో చేరాడు. ఇప్పుడు మెగా వేలానికి ముందే విడుదలై మళ్లీ ముంబై జట్టులోకి వెళ్లేందుకు సంప్రదింపులు జరుగుతున్నట్లు సమాచారం. మరో కీలక ఆటగాడైన లెఫ్టార్మ్ ఫాస్ట్ బౌలర్ ఖలీల్ అహ్మద్ గత సీజనులో ఢిల్లీ క్యాపిటల్స్‌లో భాగంగా ఉన్నాడు. 2016లో ఢిల్లీ క్యాపిటల్స్‌తో తన కెరీర్‌ను కూడా ప్రారంభించాడు. అయితే ఆ తర్వాత అతను సన్ రైజర్స్ హైదరాబాద్‌కు వెళ్లి అనేక సీజన్లలో వారి కోసం ఆడాడు. ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2019లో ఖలీల్ 19 వికెట్లు పడగొట్టాడు. ఖలీల్ అహ్మద్ ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2022కు ముందు విడుదలయ్యాడు. అతను మళ్లీ ఢిల్లీ జట్టుకు తిరిగి వచ్చాడ. అఇయతే ఇప్పుడు అతను వచ్చే సీజను నుండి మరోసారి సన్ రైజర్స్ హైదరాబాద్‌కు తిరిగి రావచ్చని భావిస్తున్నారు.

# వరల్డ్ టాప్ 10 సంపన్న దేశాలు ఇవే..

**న్యూఢిల్లీ, ఆగస్టు 12:** ప్రపంచంలోని ప్రతి దేశం ఆర్థిక వ్యవస్థ ఒకదానికొకటి భిన్నంగా ఉంటుంది. తలసరి ఆదాయంతో సహా అంశాలు ఇందులో ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. ఈ 10 దేశాలు ప్రపంచంలోనే అత్యంత సంపన్న దేశాలు. ప్రపంచంలోనిఅత్యంత సంపన్న దేశాల జాబితాలో అమెరికా మొదటి స్థానంలో నిలిచింది. దీని ప్రకారం ప్రస్తుతం 813 మంది బిలియనీర్లు ఉన్నారు. ప్రపంచంలో ధనిక దేశాల్లో చైనా 2వ స్థానంలో ఉంది. ఇక్కడ దాదాపు 495 మంది బిలియనీర్లు ఉన్నారు. ప్రపంచంలోని ధనిక దేశాల్లో భారత్ 3వ స్థానంలో ఉంది. దీని ప్రకారం గతేడాది 169 మంది ఉన్న బిలియనీర్ల సంఖ్య ఈ యేడాది 200కి పెరిగింది. ప్రపంచంలోని ధనిక దేశాల్లో జర్మనీ 4వ స్థానంలో ఉంది. గత యేడాది 126 మంది ఉన్న బిలియనీర్ల సంఖ్య ఈ యేడాది 132కి పెరిగింది. ప్రపంచంలోని అత్యంత సంపన్న దేశాల్లో రష్యా 5వ స్థానంలో ఉంది. ఇక్కడ కోటీశ్వరుల సంఖ్య గతేడాది 105 కాగా, ఈ యేడాది 120కి పెరిగింది. అదేవిధంగా సంపన్నదేశాల్లో ఇటలీ 6వ స్థానంలో ఉంది. ఇక్కడ కోటీశ్వరుల సంఖ్య గతేడాది 64గా ఉంటే ఈ యేడాది 73కి పెరిగింది. అత్యంత సంపన్న దేశాల్లో బ్రెజిల్ 7వ స్థానంలో ఉంది. ఇక్కడ కోటీశ్వరులసంఖ్య గతేడాది 51 ఉండగా ఈ యేడాది 69కి పెరిగింది. 8వ సంపన్న దేశంగా కెనడా ఉంది. గతేడాది 63 మంది ఉన్న బిలియనీర్ల సంఖ్య ఈ యేడాది 67కి పెరిగింది. ఇక అత్యంత సంపన్న దేశాల్లో హాంకాంగ్ 9వస్థానంలో ఉంది. ఇక్కడ కోటీశ్వరుల సంఖ్య గతేడాది 66 ఉండగా ఈ యేడాది 67కి పెరిగింది. ప్రపంచంలో అత్యంతసంపన్న దేశాల్లోఇంగ్లండ్ 10వ స్థానంలో ఉంది. గత యేడాది 52మంది ఉన్న బిలియనీర్లసంఖ్య ఈయేడాది 55కి పెరిగింది.



# పసిడి ధర పెరిగినా తగ్గని డిమాండ్

**ముంబై, ఆగస్టు 12:** బంగారానికి మన దేశంలో ఎంత క్రేజ్‌ఉందో ప్రపంచవ్యాప్తం గా కూడా అంతే డిమాండ్ ఉంది. వాస్తవానికి బంగారం శక్తి, రాజ భోగాలు, సంపదకు చిహ్నం. బంగారాన్ని వేల సంవత్సరాలుగా ఉపయోగిస్తున్నారు. గతంలో బంగారం వాణిజ్యం, అంతర్గత వ్యవహారాలకు కూడా ఉపయోగించే వారు. పూర్వకాలంలో కొంతమంది రాజులు బంగారాన్ని కరెన్సీగా ఉపయోగించారు. బంగారు నాణేలతో వర్తకం చేసేవారు కరెన్సీ విషయంలోఆంక్షలుఉంటాయి. ఏ దేశానికి చెందిన కరెన్సీ అంటే నోట్లు నాణేలు ఆ దేశంలోనే వాడాలి. అయితే బంగారానికి అలాంటి నిబంధమేది ఉండదు. ఏ దేశంలో అయినా బంగారంతో లావాదేవీలు జరపొచ్చు. దీని వల్ల ఒక దేశపు కరెన్సీ విలువ తగ్గిపోతే బంగారాన్ని కరెన్సీగా ఉపయోగించవచ్చు. అందువల్ల అనేక దేశాల సెంట్రల్



బ్యాంకులు ఎల్లప్పుడూ తమ వద్ద బంగారు నిల్వలను ఉంచుతాయి. చాలా దేశాలు బంగారాన్ని తాకట్టు పెట్టి రుణాలు తీసుకుంటాయి. భారతదేశం కూడా స్వేచ్ఛా ఆర్థిక వ్యవస్థను స్వీకరించడానికి ముందు టన్నుల కొద్దీ బంగారాన్ని తాకట్టు పెట్టవలసి వచ్చింది. బంగారం రేటు అంతకంతకూ పెరుగుతూనే ఉన్నా, దానికున్న డిమాండ్ ఏ మాత్రం తగ్గడం లేదు. అయితే బంగారం ధరను ఎవరు నిర్ణయిస్తారు? ఈ ప్రశ్న చాలా మందికి వచ్చే ఉంటుంది. బంగారం ధరను ఒక సంస్థ కానీ, ఒక ప్రభుత్వంకానీ నిర్ణయించదు. సాధారణ మార్కెట్ పై ఆధారపడి బంగారం ధర ఉంటుంది. వాస్తవానికి బంగారం వెలికి తీయాలంటే చాలా శ్రమతో కూడుకున్నది. పైగా ప్రాసెసింగ్ కూడా చాలాఖర్చుఅవుతుంది. అందువల్ల దీని ధర అధికంగా ఉంటుంది. రిజర్వ్ బ్యాంకు 200 కోట్ల డిపాజిట్ కలిగి ఉంది. అయితే ఈ రూ.200 కోట్లలో కేవలం నగదు మాత్రమే ఉండదు. ఇందులో ఎక్కువభాగం బంగారమే ఉంటుంది. ఈ 200 కోట్ల డిపాజిట్‌లో రూ.115 కోట్ల విలువైన బంగారం ఉంది. మిగిలినది ఇతరదేశాల కరెన్సీ. బంగారాన్ని కరిగించి దానికి ఎలాంటి ఆకారాన్నైనా తయారు చేయొచ్చు. ఇది హైగ్రేడ్‌ఎలక్ట్రానిక్స్, డెంటిస్ట్రీ, మెడికల్, డిఫెన్స్ ఏరోస్పేస్ పరిశ్రమల్లో వాడుతారు. ఆటోమోటివ్ పరిశ్రమలో కూడా బంగారాన్ని వినియోగిస్తున్నారు.

# నయా పాలసీలను ప్రకటించిన ఎల్ఐసి



**న్యూఢిల్లీ, ఆగస్టు 12:** మారుతున్న కాలంతో పాటు ఎల్ఐసి ఎప్పటికప్పుడు వినియోగదారులకు మేలుచేసేలా వివిధ పాలసీలను ప్రకటిస్తుంది. ముఖ్యంగా ప్రైవేట్‌బీమాసంస్థల పోటీని తట్టుకునేలా కస్టమర్ల ఆదరణను పొందేలా ఎల్ఐసి తాజాగా రెండు నయా పాలసీలను ప్రకటించింది. ముఖ్యంగా తక్కువ పెట్టుబడితో అధిక లాభాలను ఇచ్చేలా ఈ పాలసీలను రూపొందించింది. టర్మ్ ఇన్సూరెన్స్, లోన్ రీపేమెంట్‌లకు వ్యతిరేకంగా సేఫ్టీ నెట్‌కు అందించడానికి కొత్త బీమాప్లాన్‌లను ప్రారంభించినట్లు ప్రకటించింది. ఎల్ఐసి యువ టర్మ్ ప్లాన్ కేవలం ఎల్ఐసి ఏజెంట్ల ద్వారా ఆఫ్‌లైన్‌లో అందుబాటులోఉంటాయి. అలాగే ఎల్ఐసి డిజి టర్మ్ ఆన్‌లైన్‌లో ఎల్ఐసి వెబ్‌సైట్ ద్వారా మాత్రమే అందుబాటులో ఉంటుంది. ముఖ్యంగా కొత్తగా ఉద్యోగంలో చేరిన యువకులను ఆకర్షించేలా ఈ రెండు పాలసీలను రూపొందించారని మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. పెరుగుతున్న ఖర్చులకు అనుగుణంగా ప్రజలు వివిధ అవసరాల కోసం అందుబాటులో ఉన్న రుణ సౌకర్యాలను ఉపయోగిస్తున్నారు. బీమా చేసిన కుటుంబానికి రుణ చెల్లింపులకు వ్యతిరేకంగా భద్రతా వలయాన్ని అందించడానికి గృహ/విద్య/వాహనం వంటి రుణ బాధ్యతలను కవర్ చేయడానికి ఎల్ఐసి టర్మ్ బీమా పథకాన్ని ప్రారంభించింది. యువ డిజిటర్మ్ అనేది నాన్-పార్, నాన్-లింక్డ్, లైఫ్, ఇండివిజువల్, ప్యూర్ రిస్క్ ప్లాన్. ఇది పాలసీ వ్యవధిలో బీమాచేసిన వ్యక్తి మరణించిన సందర్భంలో బీమాచేసిన కుటుంబానికి ఆర్థిక రక్షణను అందిస్తుంది. ఇది నాన్-పార్ ప్రొడక్ట్, దీని కింద మరణంపై చెల్లించే ప్రయోజనాలు హామీ ఇస్తాయి. ఈ పాలసీ తీసుకోవడానికి కనీస వయస్సు 18 సంవత్సరాలుగా ఉంటే గరిష్ట వయస్సు 45 సంవత్సరాలుగా ఉంది. మెచ్యూరిటీలో కనీస వయస్సు 33 సంవత్సరాలుగా ఉంటే గరిష్ట మెచ్యూరిటీ వయస్సు 75 సంవత్సరాలుగా ఉంది. ఈ పాలసీలో కనీస ప్రాథమిక హామీ మొత్తం రూ.50లక్షలు, అలాగే గరిష్ట ప్రాథమిక హామీ మొత్తం రూ.5 కోట్లు.

# పిఎన్‌బి ఖాతాదారులకు అలర్ట్..

**ముంబై, ఆగస్టు 12:** భారతదేశంలో బ్యాంకింగ్ రంగం వేగం వృద్ధి చెందుతుంది. పెరిగిన టెక్నాలజీస్‌కు అనుగుణంగా బ్యాంకుల్లో ఖాతా తీసుకోవడం అనేది సర్వసాధారణంగా మారింది. ఒక్కో వ్యక్తికి రెండు నుంచి మూడు బ్యాంకు ఖాతాలుంటున్నాయంటే వాటి డిమాండ్ ఎలా ఉందో మనం అర్థం చేసుకోవచ్చు. అయితే అధికంగా ఖాతాలు ఉండడంవల్ల వాటా నిర్వహణ అనేది కష్టసాధ్యంగా మారిందని కొంతమంది చెబుతూ ఉంటారు. అయితే తాజాగా ప్రముఖ బ్యాంకు అయిన పంజాబ్‌నేషనల్ బ్యాంకు తన ఖాతాదారులకు పలు హెచ్చరికలను జారీచేసింది. దాదాపు 3,25,000పిఎన్‌బి ఖాతాదారులు తమ కెవైసి వివరాలను ఇంకా అప్‌డేట్ చేయలేదని, ఖాతాదారులు తమ కెవసి అప్‌డేట్‌లను పూర్తి చేయడానికి ఆగస్టు12 వరకు సమయం ఉందని పిఎన్‌బి అధికారులు వివరించారు. ఒక వేళ కెవైపి అప్‌డేట్ చేయక పోతే ఖాతా కార్యకలాపాలు నిలిపివేస్తామని హెచ్చరించారు. రిజర్వ్‌బ్యాంకు ఆఫ్ ఇండియా మార్గదర్శకాలనుఅనుసరించి, అన్ని బ్యాంకులు తమ ఖాతాదారులను వారి కెవైసి వివరాలను అప్‌డేట్‌చేయాల్సి ఉంటుంది. మార్చి 31నాటికి తమ ఖాతాలను అప్‌డేట్‌చేసుకోని దాదాపు 3,25,000 ఖాతాదారులను పిఎణ్‌బి గుర్తించింది. ఈ కస్టమర్‌లు తమ కెవైసిసమాచారాన్ని అప్‌డేట్ చేయడానికి బ్యాంకు ఆగస్టు 12వరకు గడువువిధించింది. గడువులోగా వారు ఇ-కెవైసి వారు తమ ఖాతాలతో సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించింది. మార్చి 31లోపు తమ కెవైసి అప్‌డేట్ చేసుకోని వారికి మాత్రమే ఈ మార్గదర్శ కాలు వర్తిస్తాయని పిఎన్‌బి స్పష్టం చేసింది.




# ఆన్‌లైన్ షాపింగ్‌లో మెలకువలు..

**ముంబై, ఆగస్టు 12:** ఆన్‌లైన్ షాపింగ్ ప్లాట్‌ఫాంలు మళ్లీ కళకళలాడుతున్నాయి. వినాయక చవితి, దసరా, దీపావళి వరకూ సేల్స్ కొనసాగుతూనే ఉంటాయి. ఇక్కడ పెద్ద సంఖ్యలో ఆఫర్లు ఉంటాయి. కాబట్టి కొనుగోలుదారులు కూడా వీటిపై ఆసక్తి చూపుతారు. అయితే ఇటువంటి సేల్స్‌లో మీరు మరింత ఎక్కువగా చేసుకునే అవకాశాలుంటాయి. అవగాహన లేకపోతే నష్టపోయే ప్రమాదం కూడా ఉంటుంది. అందుకే ఆన్‌లైన్ ప్లాట్‌ఫారంలలో షాపింగ్ చేసే వారికి ఇటువంటి బిగ్ సేల్స్ సమయంలో మోసపోకుండా, ఎక్కువగా ఆదా చేసుకోవడానికి అవసరమయ్యే టిప్స్ మీకోసం. ప్లాట్ ఫాం ఏదైనా గానీ అది అసలుదా, నకిలీదా అనేది తనిఖీ చేసుకోవాలి. డిజిటల్ మార్కెటింగ్ బాగా పెరిగాక, ఆఫర్లు, డీల్స్ పేరిట సోషల్ మీడియాపోస్టులు పెరిగిపోతున్నాయి. వాటిపై క్లిక్ చేస్తే నకిలీ వెబ్‌సైట్‌లలోకి మిమ్మల్ని తీసుకెళ్లి మోసం చేస్తాయి. అందుకే అధికారిక విక్రయ పేజీల్లో మాత్రమే షాపింగ్ చేయండి. అందులోనే ఆఫర్లు, తగ్గింపులు, క్యాష్‌బ్యాక్‌లను తనిఖీ చేసి, సద్వినియోగం చేసుకోవచ్చు. చాలా ఆన్‌లైన్ మార్కెట్‌ప్లేస్‌లు పండుగ విక్రయాల సమయంలో ఉత్సాహభరితమైన గేమ్‌లు, పోటీలను కలిగి ఉంటాయి. వీటిలో ఉచితంగా పాల్గొవచ్చు. మీరు గెలిచినప్పుడు కాయిన్స్, వాలెట్ బ్యాలెన్స్, రివార్డు పాయింట్‌లు వస్తాయి. వాటిని రిడీమ్ చేసుకోవడం ద్వారా మీ బిల్లు తగ్గుతుంది. కొన్ని సందర్భాల్లో నగదు బహుమతులు వస్తాయి. మెంబర్‌షిప్, సబ్‌స్క్రిప్షన్ కలిగి ఉండడం వల్ల ప్రత్యేకమైన ఆఫర్‌లు, మెరుగైన తగ్గింపులు, విక్రయానికి ముందస్తు యాక్సెస్ వంటి అద్భుతమైన ప్రయోజనాలులభిస్తాయి. కంపెనీలు తరచుగా నిర్దిష్టవినియోగదారులకు విక్రయానికి ముందు ఉచిత ట్రయల్ సభ్యత్వాన్ని అందిస్తాయి. ఈ సమయంలో వివిధ సబ్‌స్క్రిప్షన్‌కూపన్‌లు, ఆఫంలను కూడా కనుగొనవచ్చు. ఇది కూడా మీబిల్లును తగ్గించేందుకు ఉపకరిస్తుంది. ఆన్‌లైన్ మార్కెట్ ప్లేస్‌లు వారి మార్కెటింగ్ అండ్ ప్రమోషనల్ స్ట్రాటజీల ప్రకారం పెద్ద పండుగ విక్రయాల సమయంలో చాలా కూపన్ కోడ్‌లతో వస్తాయి. ఈ కూపన్ కోడ్‌లు మీకు అదనపు డిస్కౌంట్‌లు, క్యాష్ బ్యాక్, ఇతర రివార్డులను అందిస్తాయి. వీటితో సేల్ డిస్కౌంట్‌ల కంటే ఎక్కువలాభం పొందవచ్చు. మీరు ఉత్పత్తి పేజీలు, అధికారిక విక్రయ వెబ్‌పేజీలు, డీల్ సైట్‌లలో కూపన్ కోడ్‌లను చూడొచ్చు. ప్రయోజనాలను పొందడానికి యాప్‌లో మాత్రమే వర్తించే ఆఫర్‌లు ఉంటాయి. ఎందుకంటే ఎక్కువ మందికొనుగోలుదారులను షాపింగ్ చేసేది మొబైల్లోనే. అందువల్ల, పండుగసేల్‌వ్యవధిలో ఎల్లప్పుడూ అదికారిక యాప్‌లను తనిఖీ చేయాలి. అక్కడ ఏమైనా ప్రత్యేకమైన ఆఫర్లుఉండే అవకాశం ఉంది.




# వాణిజ్యం

## యేడాదిలో 42వేల మంది ఉద్యోగులు రాజీనామా..

**ముంబై, ఆగస్టు 12:** ఆసియాలోనే అత్యంత ధనవంతుడు ముఖేష్ అంబానీ నేతృత్వంలోని రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ (ఆర్ఐఎల్)లో ఉద్యోగులు సంఖ్య తగ్గిపోయింది. గతేడాదితో పోలిస్తే ఈ యేడాది 42,052 మంది తమ ఉద్యోగాలకు రాజీనామా చేశారు. ఆర్ఐఎల్ వార్షిక నివేదిక ప్రకారం 2024 ఆర్థిక సంవత్సరంలో మొత్తంశ్రామికశక్తి 3,47,362గా ఉంది. ఇది అంతకుముందు యేడాదిలో 3,89,414గా ఉండేది. అయితే రాజీనామా చేసిన 42,052 మంది ఉద్యోగుల్లో 38,029 మంది రిలయన్స్ రిటైల్ నుంచే ఉన్నారని నివేదికలో పేర్కొన్నారు. కంపెనీ నివేదికలోని వివరాల ప్రకారం, రిటైల్ రంగంలోని వ్యాపారానికి నైపుణ్యాలు కలిగిన ఉద్యోగుల కొతర తీవ్ర అంతరాయంగా



మారుతోంది. సాధారణంగా రిటైల్ రంగంలోని ఉద్యోగుల అట్రిషన్ రేటు ఎక్కువగా ఉంటుంది. దాంతో రిలయన్స్ రిటైల్ నుంచి 2024 ఆర్థిక సంవత్సరంలో అధికంగా 38,029మంది రాజీనామా చేశారు. అందులోనూ జియోలో అత్యధికంగా ఉద్యోగం వీడారు. జియోలో 43శాతం కాంట్రాక్ట్ ఉద్యోగులున్నారు. రిలయన్స్ రిటైల్‌లో పని చేస్తున్న మొత్తం శ్రామికశక్తిలో సగానికి పైగా 30యేళ్ల కంటే తక్కువ వయసు ఉన్న వారేనని సంస్థ పేర్కొంది. ఇదిలా ఉండగా, రిలయన్స్ గ్రూప్ ఉద్యోగుల్లో 53.9శాతం మంది 30సంవత్సరాల కంటే తక్కువ వయసు ఉన్నవారని వార్షిక నివేదికలో వెల్లడించారు. అందులో 21.4శాతం మహిళలున్నారు. అలాగే కొత్తగా నియమితులైన వారిలో 81.8శాతం మంది 30యేళ్లలోపు వారు కాగా, 24.0శాతం మంది మహిళలు. ఉద్యోగం మానేసిన వారిలో 74.9శాతం మంది 30 యేళ్ల కంటే తక్కువ వయసు ఉన్నవారే కావడం విశేషం. అందులో 22.7శాతం మంది మహిళలున్నారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14